ఈనాడు
పశ్చిమ గోదావరి

ఆదివారం 31 డిసెంబరు 2017 | 16 పేజీలు

కోట్లున్నా.. పాట్లే!

- వట్లూరు వద్ద పనులు నత్తనడక
- శృంగవృక్షం వద్ద సర్వే లేదు
- ఆర్థిక అనుమతుల దశలో నిడదవోలు గేటు
- జిల్లాలో మూడు కీలక ప్రాంతాల్లో పైవంతెనలు లేక తిప్పలు

ఏలూరుకు సమీపంలోని వట్లూరు రైల్వే గేటు నిత్యం అత్యంత రద్దీగా ఉంటుంది. ఇక్కడ గంటకు సుమారు 10 వేల మంది ప్రయాణిస్తుంటారని అంచనా. దీనికి తోడు అత్యంత భారీ వాహనాలు కూడా ఇదే మార్గంలో పయనిస్తుంటాయి. శ్రీకాకుళం నుంచి విజయవాడకు ఏలూరు మీదుగా వెళ్లాలన్నా, రావాలన్నా కూడా ఈ మార్గమే ప్రధానం. ఇక్కడ మూడేళ్ల క్రితం చేపట్టిన పై వంతెన పనులు ఒక అడుగు ముందుకు, నాలుగడుగులు వెనక్కి అన్న చందంగా మారాయి. ఇలాగే నిడదవోలు, శృంగవృక్షం రైల్వే గేటు వద్ద పైవంతెనల పరిస్థితి ఇదేవిధంగా తయారైంది. కొన్నింటికి నిధులు విడుదలై పనులు జరక్కపోగా మరికొన్ని భూసేకరణ దశలోనే ఆగిపోతున్నాయి.



వట్లూరు వద్ద రైల్వేగేటు పైవంతెన పనులు

ఈనాడు, ఏలూరు

జిల్లా కేంద్రం ఏలూరుకు అత్యంత సమీపంలో వట్లూరు ఉంటుంది. వాస్తవానికి విజయవాడ వెళ్లాలంటే గతంలో ఏలూరు నగరంలోంచే ప్రయాణించాల్సిన పరిస్థితి ఉండేది. జాతీయ రహదారి లేకపోవడంతో ఏలూరులోని మూడు ప్రాంతాల్లో రైల్వేగేట్లు దాటుకుని విజయవాడ రోడ్డు ఎక్కాలంటే ఒక్కోసారి మూడు నుంచి నాలుగు గంటలు.. ఒక్కో సందర్భంలో పూట కూడా పట్టిన సమయాలు అనేకం ఉండేవి. జాతీయ రహదారి **(మిగతా 2లో)**



జిల్లా యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సాంస్కృతిక ఉత్సవాన్ని ఏలూరు ఇండోర్ స్టేడియంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యువతుల గరగ నృత్యం. -వివరాలు 13లో

సర్కారు స్థలానికి ఎసరు!

- పేర్ల మార్పునకు వక్రమార్గం
- తాడేపల్లిగూడెం విమానాశ్రయ స్థలాల పేరిట అక్రమాలు

అనగనగా గాదె. గాదె బయటకు చూడ్డానికి బాగానే కనిపిస్తుంది. కానీ అందులో ధాన్యం మాయమవుతుంటాయి. ఎలా అంటే కలుగులో నుంచి వెళ్లిన ఎలుకలు ధాన్యం తినేస్తుంటాయి. ఇది అందరికీ తెలిసిన సాధారణ కథ. తాడేపల్లిగూడెం పురపాలక సంఘంలో కూడా ఇలాంటి సంఘటనే జరుగుతోంది. అక్కడ అధికారులకు తెలియదు. పురపాలక సంఘ ప్రజాప్రతినిధులకు అంతకంటే తెలియదు. బయట వ్యక్తుల ప్రమేయంతో పురపాలక సంఘ పరిధిలో ఉన్న ఇళ్ల యజమానుల పేర్లు మారిపోతున్నాయి. ఈ ఆశ్చర్యకర సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశంలో ఈ విషయమై రభస చోటు చేసుకుంది.



రిజిస్ట్రేషన్ లేకుండానే నామమాత్రంగా రూ. 100 స్టాంపు పత్రాలపై రాతలు

ఈనాడు డిజిటల్, తాడేపల్లిగూడెం, తాడేపల్లిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే

తాడేపల్లిగూడెం పురపాలక సంఘ పరిధిలో 1, 2, 3, 4, 5, 6, 32, 33 వార్డుల్లో విమానాశ్రయ భూముల్లో చాలామంది ఇళ్లు నిర్మించుకున్నారు. 1954 నుంచే చాలామంది ఆక్రమించుకుని నివాసం ఉంటున్నారు. వీరెవ్వరికీ పట్టాలు లేవు. దాంతో పురపాలక సంఘం అధికారులు కూడా వీరికి పన్నులు విధించలేదు. కాలం అలా గడిచిపోతోంది. ఇందులో చాలామంది మరొకరికి అమ్మేసుకున్నారు. ప్రభుత్వ స్థలం కాబట్టి అమ్ముకోవడానికి అవకాశం లేదు. దాంతో నామమాత్రంగా స్టాంపు పత్రాలపై రాసుకుని అమ్మేసుకున్నారు. గతంలో ఎవరి పేర్లతో ఉన్నాయో వారి పేర్లే కొనసాగుతున్నాయి. ఇలాంటి వారికోసమే ప్రభుత్వం క్రమబద్ధీకరణ విధానాన్ని తీసుకొచ్చింది. దీనికి సంబంధించి జీఓ విడుదలైంది కానీ మార్గదర్శకాలు రాలేదు. ఇది జరగాలన్నా.. కొంతసొమ్ము **(మిగతా 2లో)**



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

బాలల హక్కుల పరిరక్షణకు కార్యాచరణ

ఏలూరు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: బాలల హక్కుల పరిరక్షణకు సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.సునీత పేర్కొన్నారు. ఏలూరులోని న్యాయసేవాసదన్‌లో పోలీసు అధికారులు, బాలల ప్రత్యేక విభాగం సభ్యులు, బాలల సంక్షేమ అధికారులకు శిక్షణ తరగతులను ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలలకు సంబంధించిన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. బాలల భవిష్యత్తు వారు పెరిగే వాతావరణంపై ఆధారపడి ఉంటుందన్నారు. తల్లిదండ్రులు, గురువులు చిన్నారులకు విద్యాబుద్ధులు అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి.గోపి మాట్లాడుతూ చట్టాలను సక్రమంగా అమలు చేయటం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చన్నారు. ఫోక్సో, జేజే చట్టాలపై పోలీసు అధికారులు, బాలల సంక్షేమ సమితి సభ్యులు, ఇతర అధికారులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కుటుంబ న్యాయస్థానం జిల్లా న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి, జిల్లా న్యాయసేవాధికారసంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె.శైలజ, జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం(పెదవేగి) ప్రిన్సిపల్ కె.రాజేశ్వరరెడ్డి, ప్రొబేషన్ అధికారిణి ఎం.మాణిక్యవీణ, న్యాయవాదులు కానాల రామకృష్ణారావు, కూన కృష్ణారావు తదితరులు మాట్లాడారు.

ఏలూరు క్లబ్‌పై పోలీసుల మెరుపు దాడి

● 16 మంది జూదరుల అరెస్టు ● రూ.21.59 లక్షల నగదు స్వాధీనం ● తప్పించుకున్న పలువురు 'పెద్దలు'

ఏలూరు నేరవార్తలు న్యూస్‌టుడే: ఏలూరు నగరంలో ఉన్న ది ఏలూరు క్లబ్ టౌన్‌హాలుపై శనివారం రాత్రి పోలీసులు మెరుపుదాడి చేశారు. ఏలూరు డీఎస్పీ ఈశ్వరరావు ఆధ్వర్యంలో నగరంలో సీఐలు, ఎస్సైలు నాలుగు బృందాలుగా విడిపోయి ఈ దాడులు నిర్వహించారు. పేకాట, బెట్టింగ్‌లకు పాల్పడుతున్న 16 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.21,59,460 నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాటలో నగదుకు బదులుగా వినియోగించే మూడు కాయిన్ బాక్సులతో పాటు కొన్ని సెల్‌ఫోన్‌లను కూడా స్వాధీనం చేసుకున్నారు. అయితే పోలీసుల ఉదాసీనత కారణంగా పలువురు 'పెద్దలు' తప్పించుకున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఏలూరు డీఎస్పీ ఈశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం. . ఎస్పీ రవిప్రకాష్ ఆదేశాల మేరకు టౌన్‌హాలుపై దాడిచేశామన్నారు. అక్కడ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారితో పాటు మూడు బల్లల వద్ద పేకాటాడుతున్న 16 మందిని అరెస్టు చేశామన్నారు. వీరిని కోర్టులో హాజరుపరుస్తామని, ఎంత పలుకుబడి ఉన్నవారినైనా వదిలేప్రసక్తే లేదన్నారు. అరెస్టు అయినవారిలో నగరంతో పాటు సమీప ప్రాంతాలకు చెందిన నరుకుల కృష్ణారావు, వేపుగుంట సత్యవరప్రసాద్, జాస్తి శివస్వరూప్, మారినీడి వెంకటేశ్వరరావు, బుట్టా నాగేశ్వరరావు, సుంకర మల్లికార్జునరావు, కొసరాజు వెంకటేశ్వరరావు, ముత్తు సురేంద్ర, మరీదు గిరీష్‌బాబు, గొట్టుముక్కల రంగారావు, కొవ్వూరు నాగేంద్రరెడ్డి, చింతమనేని వీరవెంకట వరప్రసాద్, పన్నీరు వెంకట రవి, కూటమర్తి బాబూరావు, రెడ్డి శ్రీనివాసరావు, అప్పిడి శ్రీనివాసరెడ్డి ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. వీరిలో కొందరు న్యాయవాదులు, ప్రముఖులతో పాటు ఓ ప్రజా ప్రతినిధి సోదరుడు ఉన్నట్లు తెలుస్తోంది.



ఏలూరు క్లబ్ వద్ద హడావుడి



దాడి అనంతరం క్లబ్ నుంచి వస్తున్న డీఎస్పీ ఈశ్వరరావు తదితరులు



పోలీసుల దాడిలో పట్టుబడిన నగదు, చెక్‌బుక్కులు, ఇతర సామగ్రి

పోలీసుల ఎదుటే తప్పించుకున్నారు..

పోలీసులు టౌన్‌హాలుపై దాడి చేసి లోపల పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. భవనంపై భాగంలో కూడా పేకాట జరుగుతుండటంతో కొందరు పోలీసులు అక్కడికి వెళ్లారు. ఈలోగా చాలా మంది టౌన్‌హాలు లోంచి పోలీసుల ముందే దర్జాగా బయటికి వచ్చారు. గేటు వద్ద ఉన్న పోలీసులు కూడా వారిని ఆపలేకపోయారు. మరికొందరు వెనుక వైపున ప్రహరీ దూకి పరారయ్యారు. పేకాడుతున్న చాలా మంది ఈ విధంగా తప్పించుకున్నట్లు తెలుస్తోంది. వారి వద్ద కూడా అధిక మొత్తంలో సొమ్ము ఉన్నట్లు సమాచారం. దీనిపై డీఎస్పీ ఈశ్వరరావు మాట్లాడుతూ పేకాట, బెట్టింగ్‌కు పాల్పడే మూడు బల్లల వద్ద ఉన్న వ్యక్తులనే అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ తతంగాన్ని వీడియో కెమెరాతో చిత్రీకరించామని.. దానిని కూడా కోర్టులో ప్రవేశపెడతామన్నారు. సీఐలు నాగమురళి, మధుబాబు, శ్రీనివాసరావు, పలువురు ఎస్సైలు ఈ దాడిలో పాల్గొన్నారు.

కోట్లున్నా.. పాట్లే!

(మొదటిపేజీ తరువాయి) నిర్మాణం జరిగాక ఈ సమస్యలు దాదాపుగా తగ్గిపోయాయి. సరకు రవాణా వాహనాలు నగరం బయట ఉన్న జాతీయ రహదారి మీదగా వెళ్లిపోతుండగా ప్రయాణికుల వాహనాలు మాత్రం రైల్వే గేట్లను దాటుకుని వెళ్లాల్సి వచ్చేది. దీంతో మినీ బైపాస్ రోడ్డు నిర్మించడంతో ఈ సమస్య మరికొంత తగ్గింది. పాతబస్టాండ్ సెంటర్ వద్ద నుంచి రైల్వే స్టేషన్‌కు పైవంతెన నిర్మించడంతో కష్టాలు తగ్గాయి. విజయవాడ వెళ్లాలంటే ఏలూరు మీదగా వెళ్లే వాహనం ఎక్కాల్సి వస్తే ప్రయాణికులు వణికిపోతున్నారు. ఇక్కడ వట్లూరు రైల్వే గేటు ఉండగా దశాబ్దాల కాలం నుంచి కూడా దీనిమీదగానే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఉండేది. అత్యంత రద్దీగా మారిపోవడం, సుమారు 150 వరకూ రైళ్లు ఈ మార్గం మీదగా ప్రయాణిస్తుండటంతో ఇక్కడ పైవంతెన నిర్మించాలని ప్రతిపాదించారు. ఎట్టకేలకు ఉమ్మడి రాష్ట్రంలో దీనికి శంకుస్థాపన చేశారు. రూ. 29 కోట్ల వ్యయంతో నిర్మించాల్సిన ఈ పనులను 2013 మేలో ప్రారంభించగా ఇప్పటికి దాదాపుగా నాలుగున్నరేళ్లు గడిచిపోయాయి. పనులు వేగంగా జరుగుతున్నట్లుగా కనిపిస్తున్నా ఇక్కడ రద్దీని దృష్టిలో పెట్టుకుంటే ఇది అంత వేగంకాదనే విషయం అర్థం చేసుకోవచ్చు. గంటకు సుమారు 10 వేల మంది ప్రయాణించే ఈ మార్గంలో వాహనాలను సుమారు పది నెలల క్రితం మినీబైపాస్ మీదగా మళ్లిస్తున్నారు. దీంతో అధికశాతం బస్సులు ఏలూరు లోపలికి రాకుండా నేరుగా జాతీయరహదారి మీదుగా వెళ్లిపోతున్నాయి. కొత్త బస్టాండ్ మీదుగా వెళ్లకుండా పాత బస్టాండ్ మీదుగా వెళ్లడం, ఆ మార్గంలోనైనా వస్తాయో రావో తెలియక నగర ప్రజలకు నానా యాతన పడుతున్నారు. దీనికి తోడు ఇలా ఇన్ని మలుపులు తిరిగి ఏలూరు లోపలికి వచ్చి తిరిగి ప్రధాన మార్గంలోకి వెళ్లడానికి గంట వరకూ సమయం పడుతుంది. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, ఇటు తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రస్తుతం అనుకున్న పనుల్లో వేగం పెంచడం ద్వారా రెండు నెలల్లో పని పూర్తిచేసే అవకాశం ఉన్నా ఆ దిశగా పనులు జరుగుతున్న దాఖలాలు కనిపించడం లేదు. త్వరితగతిన పనులు పూర్తిచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



గేటు మూత, పనులు పూర్తికాకపోవడంతో వట్లూరు వద్ద ఇక్కడే పట్టాలు దాటాలి

మంజూరయినా సర్వే దశలోనే....

వీరవాసరం మండలం శృంగవృక్షం గ్రామం వద్ద రైలు పైవంతెన నిర్మాణం ఆ ప్రాంతవాసుల ఎన్నో ఏళ్ల కల. దీనిని నిజం చేస్తూ వంతెన మంజూరు చేశారు. దీనికి సర్వే చేయమని ఆదేశాలు కూడా జారీచేశారు. ఇది జరిగి రెండేళ్లు గడిచిపోతుండగా ఇప్పటికీ పనులు మాత్రం జరిగిన దాఖలాలు లేవు. సర్వేలో ఎంత విస్తీర్ణం సేకరించాలి... దీనికి రైతులు, గ్రామల వారీగా సభలు ఎక్కడ నిర్వహించాలి.. ఇలాంటి అధికారిక తంతు చాలా ఉంటుంది. భూసేకరణ తంతును రెవెన్యూ విభాగం చేపట్టాక తర్వాత టెండర్లు పిలవడం పనులు ప్రారంభించడం చేయాలి. కాని ఎక్కడా ఆ దిశగా చర్యలు కనిపించడం లేదు. 165వ నెంబర్ జాతీయ రహదారిగా ఇది ఉండటంతో దీనిమీదగా అటు తూర్పుగోదావరి, విశాఖకు వెళ్లే మార్గంగా గుర్తింపు ఉంది. దాదాపుగా గంటకు ఈ మార్గంలో 15 వేల వాహనాలు వరకూ వెళుతుంటాయి. అటువంటి ఈమార్గంలో పైవంతెన పనులు పెద్దగా జరక్కపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

నిధులున్నా అనుమతులు కరవు...

జిల్లాలో నిడదవోలు రైల్వే గేటు అత్యంత కీలకమైనది. ఇటు తాడేపల్లిగూడెం, ఇటు రాజమండ్రి వెళ్లాలంటే ఇది దగ్గర మార్గం కావడంతో దాని మీదగానే అధికశాతం మంది ప్రయాణిస్తుంటారు. దీనిని గుర్తించిన నాయకులు, అధికారులు దీనిపై ప్రతిపాదనలు పంపారు. పైవంతెన నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేశారు. రైల్వే శాఖ వద్ద పెండింగ్‌లో ఉండగా ఆర్థిక అనుమతులు కోసం ఇటీవల ఎంపీ మురళీమోహన్ ఇతర నాయకులు కలసి వినతి సమర్పించారు. సుమారు 150 నుంచి 170 వరకూ రైళ్లు ప్రయాణిస్తుండగా గంటకు 25 వేల మంది ఈ రైల్వేగేటు మీదుగా వెళుతున్నందున ఈ పనులను త్వరగా ప్రారంభించి పూర్తిచేయాలని కోరుతున్నారు.

సర్కారు స్థలానికి ఎసరు!

(మొదటిపేజీ తరువాయి) చెల్లించాల్సి ఉంటుంది. ఇవన్నీ ఎందుకు అనుకున్నారో.. సులువుగా ఇబ్బందులు పడకుండా పనైపోయే మార్గం కనిపెట్టారు కొంతమంది అక్రమార్కులు. ప్రస్తుతం ఉన్న యాజమానుల పేరిట మార్చాలంటే కచ్చితంగా రిజిస్టర్ అయిన డాక్యుమెంటు ఉండాలి. కానీ అవేమీ లేకుండానే ప్రస్తుత యజమానుల పేర్లతో మార్చేశారు. దొంగపత్రాలు సృష్టించి పేర్ల మార్పు ప్రక్రియ చేసేశారు. దీనికిగాను ఇంటి యజమాని నుంచి రూ. 6 వేల చొప్పున వసూలు చేశారు. దీనికి స్థానికంగా ఉండే ఓ ఆర్‌ఎంపీ వైద్యుడు కథ నడిపిస్తున్నారు. దీనికి పురపాలక శాఖలో పనిచేసి పదవీవిరమణ పొందిన ఓ ఉద్యోగి హైదరాబాదులో ఉంటూ మొత్తం ప్రక్రియ చేస్తున్నాడని చెబుతున్నారు. స్థానిక అధికారుల ప్రమేయం లేకుండానే ఇదంతా జరుగుతుందా అనేది కొందరి అనుమానం. ఇలా పేర్లు మార్చేసినా ఇంటిపన్ను వేయడానికి వెళ్లినప్పుడు ఈ విషయం వెలుగులోకి వస్తుంది. ఇప్పటివరకు ఎందుకు వెలుగులోకి రాలేదనేది మరో అనుమానం. ఇలా ఎన్ని జరిగాయనేది లెక్క తేలలేదు. ఈ సంఖ్య ఎక్కువగానే ఉంటుందనేది కౌన్సిలర్లు చెబుతున్నారు.

కౌన్సిల్ సమావేశంలో చర్చ

పురపాలక కౌన్సిల్ సమావేశంలో శనివారం ఇదే చర్చనీయాంశంగా మారింది. కౌన్సిలరు ఒకరు ఈ విషయాన్ని లేవనెత్తారు. ఇలా అక్రమంగా జరిగిపోతుంటే ఎందుకు గుర్తించలేకపోయారని ప్రశ్నించారు. అధికారులు, కౌన్సిలర్లు కూడా కంగుతిన్నారు. దాంతో ఛైర్మన్ శ్రీనివాసరావు దీనిపై విచారణ జరిపించాలని కమిషనరుకు ఆదేశించారు.

విలువైన ప్రదేశంగా ఈ ప్రాంతం

పేరుకు విమానాశ్రయ భూముల కింద ఉన్నా. ఎవరికీ పట్టాలు లేకపోయినా.. పురపాలక సంఘంలో విలువైన ప్రాంతంగా మారిపోయింది. ప్రస్తుతం గజం విలువ రూ. 8 వేల నుంచి 18వేల వరకు పలుకుతోంది. ఇటీవలే ఓ వ్యక్తి రూ. 75 లక్షలకు ఒక స్థలం అమ్మారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రాంతంలో గాంధీబొమ్మ కూడలి, మామిడితోట, దాలమ్మగుడి, కొండాలమ్మ గుడి, రిక్షాపుంత రోడ్డు, వీకర్సు కాలనీ, విమలానగర్, కొమ్మరెడ్డి నగర్, కోతిబొమ్మ సెంటరు, కరకట్ట ఉన్నాయి. ఇందులో గాంధీబొమ్మ కూడలి, ఆర్టీసీ డిపో వెనక ప్రాంతం అత్యంత విలువైన ప్రదేశాలుగా పేరొందాయి.

పురపాలక ఆదాయానికి గండి

విమానాశ్రయ భూముల్లో ఇళ్ల కారణంగా పురపాలక సంఘ ఆదాయానికి గండి పడుతోంది. దశాబ్దాలుగా ఇళ్లు ఉన్నాయి. ఇవి అనేక చేతులు మారిపోయాయి. ఇందులో కొంతమందికి ఇంటిపన్నులు వసూలు చేసేవారు. కానీ 2013 నుంచి ఇంటిపన్నులు వసూలు చేయడం మానేశారు. రూ.లక్షలు పెట్టి కొనుగోలు చేసుకుంటున్నా యజమాని పేరు ఉండడం లేదు. దాంతో యజమానులు సైతం అక్రమ మార్గాన్ని అన్వేషించారు. దీన్ని అవకాశంగా చేసుకుని కొంతమంది తప్పుడు పత్రాలతో పేర్లు మార్పులు చేసేశారు. పట్టణంలో ఈ ప్రాంతాలకు సమీపంలో ప్రైవేటు స్థలాలు కూడా ఉండడంతో ఇలా మార్పులు చేసుకుని సొంత స్థలాలుగా చలామణి చేసుకుంటున్నారు. అసెస్‌మెంటు నంబరు పొందితే సొంత ఆస్తిగా ఉంటుందనే ఆతృతతో ఇలా ఈ మార్గాన్ని అనుసరించినట్లు తెలుస్తోంది. ఇది చాలా కాలంగా జరుగుతుందేమోనని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఇది సైబర్ నేరం

ఈ విషయమై ఏం జరిగిందో తెలియదు. ఆరోపణలు వచ్చాయి కాబట్టి పురపాలక పరిపాలనా డైరెక్టరు దృష్టికి తీసుకెళ్లి విచారణ జరిపిస్తాం. ఇది సైబరు నేరం కింద వస్తుంది. కంప్యూటరు (సిస్టం) అనేది అన్ని చోట్ల ఉంది. ఇలాంటిది మన దగ్గరే జరుగుతోందో? రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందో తెలియని పరిస్థితి. కంప్యూటరులో ఏ రకమైన ధ్రువపత్రాలు సృష్టించి చేస్తున్నారో అంతు పట్టడం లేదు.

- బ్రహ్మాజీ, పురపాలక సంఘ కమిషనరు (ఎఫ్ ఏసీ), తాడేపల్లిగూడెం



❖ ఇది పాలకొల్లు యడ్లబజారు పశువుల ఆసుపత్రి సమీప ప్రాంతంలో మురుగు కాలువ. పురపాలక కార్యాలయం నుంచి రూ.40 లక్షలతో చేపట్టిన ఈ పనులు నత్తతో పోటీ పడుతున్నాయి. పలుమార్లు చతికిలపడుతూ చివరకు ఈ మధ్యనే పూర్తయ్యాయి. మరో రూ. 20 లక్షలతో ఇక్కడ నుంచి మరికొంత దూరం చేపట్టాల్సిన మురుగు కాలువ నిర్మాణ పనులు ఎదురుచూస్తున్నాయి. మరో రూ. 50 లక్షలతో కాలువ చివరకు దమ్మయ్యపర్తి మురుగుకాలువలో కలిసేలా నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదించారు. మొత్తంగా మురుగు కాలువ నిర్మాణం జరిగితేనే మురుగునీరు పారుదల సవ్యంగా సాగుతుంది. ఇక్కడ ఇలా ముక్కముక్కలుగా నిర్మాణాలు చేపట్టడంతో నీరు ఎక్కడికక్కడ నిలిచి కొత్త సమస్యను తెచ్చిపెడుతోంది. పట్టణవాసులు ఇవేం పనులంటూ ముక్కున వేలేసుకుంటున్నారు.

నిర్మాణాల కనికట్టు.. నాణ్యత తీసికట్టు

❖ వెక్కిరిస్తున్న ప్రణాళిక లేమి ❖ రూ.కోట్లు వెచ్చించినా లోపభూయిష్ఠం ❖ పుర పట్టణాల్లో తీరు ఇది

పాలకొల్లు, న్యూస్‌టుడే

ఏలూరు నగరపాలక సంస్థతోపాటు అన్ని పట్టణ ప్రాంతాల్లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగానే ఉంది. చిన్నపాటి వర్షం కురిస్తే చాలు పట్టణాలు జలాశయాలుగా మారిపోతున్నాయి. కదలని మురుగునీటికి వాన నీరు తోడై పలు పల్లపు నివాసాలు ముంపున బారినపడుతున్నాయి. ఏటా రూ.కోట్లు వెచ్చిస్తున్నా మార్పు మాత్రం పెద్దగా కనిపించడంలేదు. గడిచిన మూడున్నర ఏళ్లలో రూ.వంద కోట్లు పైనే వ్యయం చేశారు. 13వ ఆర్థికసంఘ నిధులు, ఎస్సీ ఉపప్రణాళిక నిధులతో పాటు ప్రత్యేక నిధులు, సొంత నిధులను పెద్దఎత్తున వెచ్చించారు. ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం అమృత పట్టణాలకైతే కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు అదనంగా వచ్చాయి. అన్ని పట్టణాల్లో కొన్ని పనులు ప్రణాళికయుతంగా జరగకపోవడంతోపాటు అసంపూర్తిగా నిలిచిపోవడంతో స్థానికులు కంపు భరించలేకపోతున్నారు. కొన్నిచోట్లయితే జరుగుతున్న తీరు ఇంజినీరింగ్ అధికారుల పనితీరును విమర్శిస్తున్నారు.

❖ పాలకొల్లు పురపాలక సంఘ విషయానికొస్తే మరీ దారుణం ఉంది. ఇక్కడ దాదాపు అన్ని పనులు వెక్కిరిస్తున్నాయి. రూ.లక్షలు వెచ్చించి డ్రెయిను నిర్మాణాలు చేపడతారే కానీ ఎక్కడా సవ్యంగా మురుగు ముందుకు కదలడం లేదు. పురపాలక కార్యాలయం, సుబ్బారాయుడు ఆలయ ప్రాంతం, యడ్లబజారు, కనకదుర్గమ్మ ఆలయం గుండా దమ్మయ్యపర్తి మురుగు కాలువ వరకు రూ.2 కోట్లతో ప్రతిపాదించిన మురుగు కాలువల నిర్మాణ పనులు ముక్కలుగానే జరుగుతున్నాయి. దీంతో ఎటువంటి ఉపయోగం కనిపించడంలేదు. దేశాలమ్మ ఆలయ ప్రాంతంలో చిన్నపాటి డ్రెయిన్ల నీరు పాత లాకుల సమీపంలో పెద్ద డ్రెయిను వద్ద కలిసేందుకు రూ.1.30 లక్షలతో ఎత్తుగా గోడ నిర్మించడంతో మురుగునీరంతా వెనక్కి తన్నుతోంది.

❖ భీమవరం పురపాలక సంఘంలో డ్రెయినేజీ వ్యవస్థ ఘోరంగా కన్పిస్తోంది. ఇక్కడ రూ.కోట్లతో పనులు జరిగినా మురుగు సమస్య వేధిస్తోంది. రూ.లక్షల విలువైన పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా పట్టణంలోని పలు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి.

❖ కొవ్వూరు పురపాలక సంఘంలో శ్రీనివాసపురం, నందమూరు రహదారికి ఇరువైపులా ప్రధాన రహదారుల నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోవడంతో మురుగునీరు పారుదల నోచుకోక పలు వార్డుల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మొత్తంగా రూ.1.50 కోట్ల పనులు ఈ తరహా దశలోనే కనిపిస్తున్నాయి.

❖ నిడదవోలు పురపాలక సంఘంలో గతంలో సెయింట్స్ ఆన్స్ పాఠశాల ఎదురుగా నిర్మించిన ప్రధాన రహదారి సాంకేతిక లోపంతో నిరుపయోగంగా మారింది. దీనివల్ల రెండు, మూడు వార్డుల ప్రజలకు ఇబ్బంది కలుగుతోంది. దీనిస్థానంలో కొత్త నిర్మాణం చేపట్టడంగాని, ప్రక్షాళనతో ఉపయోగపడేలా పనులు చేసేందుకు దృష్టిపెట్టకపోవడంతో దీనికి వెచ్చించిన సొమ్ము వృథా అయినట్లే కన్పిస్తోంది.

❖ నరసాపురంలో పుష్కర నిధులు రూ.10 కోట్లతో చేపట్టిన పలు ప్రాంతాల్లోని మురుగు డ్రెయిన్ల నిర్మాణాలకు అవుట్‌లెట్ నిర్మాణాలు నోచుకోకపోవడంతో జరిగిన పనులతో కొత్తగా ముంపు సమస్యను తెస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో మురుగు నీరు కదలక చిన్నపాటి వర్షం కురిసినా ఇబ్బందులు తప్పడం లేదు. ఆర్టీసీ డిపో ప్రాంతంలో ఇదే సమస్యతో ప్రధాన రహదారులు సైతం జలాశయాలుగా మారుతున్నాయి.

❖ తాడేపల్లిగూడెం పురపాలక సంఘంలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన భూగర్భ డ్రెయినేజీ పనులు అసంపూర్తిగా నిలిచాయి. అప్పట్లో రూ.25 కోట్లు వరకు వెచ్చించారు. దీనికి అవసరమైన నిధులు కేంద్రం నుంచి రాకపోవడంతో ముందుకు కదలడంలేదు. దీంతో జరిగిన కొద్దిపాటి పనులు వల్ల ఎటువంటి ఉపయోగంలేకపోగా కొత్త ఇబ్బందులు తలెత్తాయి.



వర్షం కురిస్తే పాలకొల్లు దేశాలమ్మ ఆలయ ప్రాంతంలో ఇలా (దాచిన చిత్రం)

జిల్లాలో రూ.కోట్లతో పట్టణాల్లో జరిగే పనుల్లో ముందుచూపు కొరవడటంతోపాటు పాటు ప్రణాళిక ప్రకారం చేపట్టకపోవడంతో లోపాలు బహిర్గతమవుతున్నాయి. పాలకుల ఉదాశీన వైఖరి, అధికారుల నామమాత్రపు పర్యవేక్షణ, గుత్తేదారుల ఇష్టానుసారం వెరసి నాణ్యత ప్రమాణాలు తీసికట్టు అవుతున్నాయి. ప్రధానంగా మురుగు కాలువల పనుల్లో ఈ పరిస్థితులు అధికంగా చోటుచేసుకుంటున్నాయి. పట్టణ ప్రాంతాల్లో మురుగునీరు పారుదల సమస్యను తీర్చేందుకు పక్కా సిమెంటు డ్రెయిను నిర్మాణాలు చేపడుతున్నా ఫలితాల మాట అలాఉంచి కొత్త సమస్యను తెచ్చిపెడుతున్నాయి.



కొవ్వూరు శ్రీనివాసపురంలో నిలిచిన మురుగు డ్రెయిను

అంచనాల్లో.. కిరికిరి

డ్రెయిన్ల నిర్మాణాలకు సంబంధించి అధిక మొత్తాల్లో అంచనాలు తయారు చేస్తున్నారనేది బహిరంగ విమర్శ. పాలకొల్లులో సాయిబాబా ఆలయ ప్రాంతంలో చేపట్టిన మురుగు కాలువ పనుల్లో ఇదే ఆరోపణలు వచ్చింది. ఇతర పనులదీ ఇదే పరిస్థితి. మిగిలిన పట్టణాల్లోనూ ఇంజినీరింగ్ అధికారులు గుత్తేదారుల నుంచి వాటా సొమ్ములను అధికంగా రాబట్టేందుకు ఇలా చేశారని సమాచారం.

ప్రణాళికతో పనులు చేపట్టాలి

పట్టణాల్లో డ్రెయిను నిర్మాణ పనులు ప్రణాళికతోనే చేపట్టాలి. ఆయా పురపాలక మురుగు డ్రెయిను నిర్మాణాలతో సమస్య తీరాలే కానీ కొత్త సమస్య తలెత్తకూడదు. ముక్కముక్కలుగా నిర్మాణాలు చేపట్టడం తగదు. డ్రెయిను నిర్మాణమంతా ఒకేసారి జరగాలి. అసంపూర్తి పనులను పూర్తిచేయాలి. ఎక్కడైనా లోపభూయిష్ట పనులు జరిగితే అవసరమైతే ప్రత్యక్షంగా పరిశీలిస్తా. అటువంటివి నా దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటాను.

- వై.సాయిశ్రీకాంత్, పురపాలక ఆర్డీ, రాజమహేంద్రవరం

❖ ఈ చిత్రం ఇంజినీరింగ్ అధికారుల ముందుచూపు లేమికి నిదర్శనం. పురపాలక కార్యాలయ సమీప ప్రాంతంలో రూ.30 లక్షలతో డ్రెయిను నిర్మాణ పనులు జరిగాయి. ఇక్కడ గతంలో పాత డ్రెయినుపై ఉన్న కల్వర్టును ధ్వంసం చేసి కొత్తగా నిర్మాణం చేపట్టారు. ఇలా ఈ డ్రెయినుపై ఉన్న మూడు కల్వర్టులను ధ్వంసం చేశారు. శంభునిపేట ప్రాంతంలో రూ.25 లక్షలతో చేపట్టిన జరిగిన డ్రెయిన్లపై గల పాత కల్వర్టులు ధ్వంసమయ్యాయి. వీటిలో కొన్ని కల్వర్టుల నిర్మాణం రెండేళ్ల క్రితం జరిగినవే. అప్పట్లో అన్నికలిపి రూ.5 లక్షలు మాత్రమే వెచ్చించారు. ఇప్పుడు మళ్లీ అదే స్థానంలో కొత్త కల్వర్టు నిర్మాణాలను రూ.లక్షలు వెచ్చించి జరిపారు. కొత్తగా నిర్మాణం జరిపిన డ్రెయిన్లకు పాత కల్వర్టులు కలిసేలా ప్రణాళికాయుతంగా పనులు చేపడితే రూ.లక్షల నిధులు మురుగుపాలయ్యే పరిస్థితి ఉండేది కాదని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.



ఆర్భాటాలు వద్దు: కలెక్టర్

ఈనాడు, ఏలూరు: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం తనను కలవడానికి వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పూలు, పండ్లు, బొకేలు తీసుకురావద్దని కలెక్టర్ భాస్కర్ సూచించారు. ఇలాంటి ఆర్భాటాల వల్ల వ్యయం తప్ప ఏమీ ఉండదన్నారు. ఈ ఖర్చుతో పేదలకు, అనాథలకు భోజనం పెడితే బాగుంటుందని పేర్కొన్నారు. పూలు, పండ్లు కంటే విజ్ఞానం ముఖ్యమని పుస్తకాలు ద్వారా అది పెంపొందుతుందన్నారు. మంచి పుస్తకం ఇస్తే స్వీకరిస్తానని చెప్పారు.



ఎంపికైన క్రికెట్టు జట్టుతో స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి డాక్టరు త్రిమూర్తి, పీడీలు

ఎన్టీఆర్ విశ్వవిద్యాలయ క్రికెట్టు జట్టు ఎంపిక

దెందులూరు, న్యూస్‌టుడే: దక్షిణ భారతదేశ అంతర విశ్వ విద్యాలయాల పోటీలకు డాక్టరు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం పురుషుల క్రికెట్టు జట్టు ఎంపిక ఏలూరులోని ఆశ్రం వైద్య విద్య కళాశాలలో శనివారం నిర్వహించారు. రెండు రోజులు పాటు జరిగిన ఎంపికలలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన పలు వైద్య విద్య కళాశాలలు, దంత వైద్య కళాశాలలు నుంచి విద్యార్థులు హాజరయ్యారు. కమిటీ పర్యవేక్షణలో జట్టు ఎంపికను పూర్తి చేశారు. కార్యక్రమంలో ఆశ్రం వైద్య విద్య కళాశాల డైరెక్టరు డాక్టరు కె. అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టరు కె. ఉమా మహేశ్వరరావు, సీఏవో కె.హనుమంతరావు, డాక్టరు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయ స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి డాక్టరు త్రిమూర్తి, ఆశ్రం పీడీ వివిఎస్ఎం శ్రీనివాసరాజు, ఆయా కళాశాలలకు చెందిన పీడీలు పి.సుబ్బారావు, జి.గురునాథం, ఎన్. నల్లయ్య, ఎండీ ఇర్ఫాన్, జె. సెల్విబాబులు పాల్గొన్నారు. జట్టుకు ఎంపికైన వారి వివరాలు ఇలా ఉన్నాయి.

☆ ఆర్.గౌతమ్, ఎస్‌విఎస్ సందిప్, జి.హర్ష (ఎన్‌ఆర్ఐ వైద్య విద్య కళాశాల, గుంటూరు), కె. వెంకట సాయిరామ్, కె.ఆకాష్ (సిద్ధార్థ వైద్య విద్య కళాశాల, విజయవాడ), ఆర్. హరిచరణ్, కె.గోపీనాధ్ (కాటూరి వైద్య విద్య కళాశాల, కాటూరు), ఎం.మహేష్, సీహెచ్. పాండురంగారెడ్డి (ఆశ్రం వైద్య విద్య కళాశాల, ఏలూరు), ఎల్.గోకుల్ సాయి బాలాజీ, కె. అశ్విత్ (జీఎస్ఎల్ వైద్య విద్య కళాశాల, రాజమహేంద్రవరం), పి.రోహిత్ (రంగరాయ వైద్య విద్య కళాశాల, కాకినాడ), జెఐ ఫ్రిజెన్ (కస్తూరి ఫిజియోథెరపీ కళాశాల, అనంతపురం), జి. సంతోష్‌కుమార్ (కోనసీమ వైద్య విద్య కళాశాల, అమలాపురం), ఎస్‌విఎస్ షణ్ముఖ (ఆంధ్ర విశ్వ విద్యాలయం వైద్య విద్య కళాశాల, విశాఖపట్టణం), జీఎస్‌వీఎన్ సోమిక్ చౌదరి (మహరాజ వైద్య విద్య కళాశాల, విజయనగరం)లు ఎంపికయ్యారు. స్టాండ్‌బైగా: జి.అమర్‌నాధ్ (నారాయణ, దంతవైద్య విద్య కళాశాల, నెల్లూరు), సాయి ప్రకాష్ (సిబార్ దంతవైద్య విద్య కళాశాల, గుంటూరు), పి.సచిన్ (జీఎస్ఎల్ వైద్య విద్య కళాశాల, రాజమహేంద్రవరం), ఎన్‌విఎస్ అఖిల్ తేజ (ఆశ్రం వైద్య విద్య కళాశాల, ఏలూరు), ఎన్.కిషోర్ (రంగరాయ వైద్య విద్య కళాశాల కాకినాడ)లు ఎంపికయ్యారు.

దెందులూరు



ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే చింతమనేని

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలి

పెదవేగి, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించేందుకు పటిష్ఠ కార్యాచరణ రూపొందించామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ కోసం మండలవ్యాప్తంగా వివిధ గ్రామాల్లోని మహిళా సంఘాల నుంచి సాధికారమిత్రలను ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో వారందరికీ మూడు రోజులుగా పెదవేగిలో శిక్షణ ఇచ్చారు. ఈ సదస్సుకు చింతమనేని ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ 35 కుటుంబాలకు ఒకరు చొప్పున సాధికారమిత్రలను ఎంపిచేశామన్నారు. సాధికారమిత్రలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను అర్హులకు అందేలా చూడాలన్నారు. ఏవైనా సమస్యలుంటే 1100 కాల్‌సెంటర్‌కు ఫిర్యాదుచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మాగంటి సురేంద్రనాథ్, ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య, ఉండవల్లి వెంకట్రావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



అమృతలింగంపేటలో సంపద కేంద్రం నిర్మాణం

పనులు తిరిగి ప్రారంభించారు

'ఈనాడు' కథనానికి స్పందన

అమృతలింగంపేట, వసంతవాడ (పెదపాడు), న్యూస్‌టుడే: నత్తనడకన సంపద కేంద్రాల నిర్మాణాలపై ఈనెల 28న 'ఈనాడు'లో 'చెత్త శుద్ధి... కానరాని చిత్తశుద్ధి' శీర్షికన కథనం ప్రచురితం అయ్యింది. దీనికి స్పందించిన అధికారులు మండలంలోని పలు గ్రామాల్లో నిర్మాణాల పనులను తిరిగి ప్రారంభించారు. వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో ఎస్.ఆశీర్వాదం తెలిపారు. కొత్తముప్పర్రులో కేంద్ర నిర్మాణం పూర్తి అవ్వగా, వసంతవాడలో ప్రాథమిక స్థాయి ఉంది. దీన్ని అధికారులు ప్రారంభించి పిల్లర్లు పోశారు. వేగవంతంగా పనులు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీవో తెలిపారు.



పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో సుబ్రహ్మణ్యేశ్వరి

పెదవేగి పీహెచ్‌సీ తనిఖీ

పెదవేగి, న్యూస్‌టుడే: పెదవేగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి సుబ్రహ్మణ్యేశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వైద్యసౌకర్యాలు, మరుగుదొడ్లు, రక్తపరీక్షా కేంద్రం, వార్డులను ఆమె పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు మరింత పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రులలో కాన్పులను పెంచాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. పీహెచ్‌సీ వైద్యుడు మనోజ్‌కుమార్, సీహెచ్‌వో ఫణికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు రాట్నాలమ్మ చీరల వేలం

పెదవేగి, న్యూస్‌టుడే: నేడు రాట్నాలమ్మవారి ఆలయంలో అమ్మవారి చీరల వేలంపాట కార్యక్రమం నిర్వహిస్తామని ఈవో అరుణ్‌కుమార్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఈ కార్యక్రమం జరుగుతుందని భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

వేసవి వచ్చే వరకు

విలువ తెలియదా..?

❒ గ్రామాల్లో వృథాగా తాగునీరు ❒ పట్టించుకోని పాలకులు, అధికారులు



పెదపాడులో కుళాయి నుంచి వృథాగా పోతున్న తాగునీరు

పెదపాడు, న్యూస్‌టుడే

మండు వేసవిలో చుక్క నీటి కోసం అష్టకష్టాలు పడుతుంటాం. నీటి సరఫరా కాకపోతే గొంతు తడవడం కానాకష్టంగా ఉంటుంది. తాగునీటి విలువ అప్పుడే తెలుస్తుంది. కానీ ఇప్పుడు అదేనీరు వృథాఅవుతున్నా ఎవ్వరూ పట్టించుకోరు. పలు పంచాయతీల్లో తాగునీరు కుళాయిల నుంచి పైపుల నుంచి నీరు వృథా అవుతున్నా పట్టించుకోవడం లేదు. నీరంతా మురుగునీటిలో కలిసి ప్రజలు కలుషిత నీరు తాగుతున్నారు. పెదపాడులోని గాంధీవనంలో ఉన్న సురక్షిత మంచినీటి పథకం నుంచి 13 గ్రామాలకు సురక్షిత మంచినీరు సరఫరా అవుతోంది. ఇది ఎంపీడీవో కార్యాలయ ముందే లీకవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంతో లీకైన నీటిలో కలుషితనీరు కలిసి 13 గ్రామాల ప్రజలకు సరఫరా అవుతోంది. అదే నీటిని తాగి ఆయా గ్రామాల ప్రజలు రోగాలను కొనితెచ్చుకుంటున్నారు. పలు గ్రామాల్లోని కుళాయిలకు ట్యాప్‌లేకపోవడంతో నీరు లీకై లక్షల లీటర్ల నీరు వృథా అవుతోంది. పంచాయతీ కుళాయిలకు ఉన్న ట్యాప్‌లను సక్రమంగా వినియోగించకుండా వాటిని ఇష్టారాజ్యంగా వాడుతున్నారని సిబ్బంది చెబుతున్నారు.



వీరమ్మకుంట వద్ద నీరు లీకవుతున్న దృశ్యం



కొత్తూరు: ఓవర్ హెడ్‌ట్యాంక్ నుంచి లీకవుతూ..



ఏపూరులో రహదారిపై నీరు

కలుషిత నీరు సరఫరా..

మురుగుతటకాలను తలపిస్తున్న వాటిలో నీటి కుళాయిలను ఏర్పాటు చేయడంతో ప్రజారోగ్యానికి తిలోదకాలు ఇచ్చినట్లు అవుతోంది. పెదపాడు నుంచి జయపురం వరకు సరఫరా అవుతున్న పైపులు వీరమ్మకుంట, పాతముప్పర్రు గ్రామాల మధ్య పలు చోట్ల లీకవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. నెలలుగా సమస్య ఉన్నా పట్టించుకోవడంలేదని వారు విమర్శిస్తున్నారు. పలు చోట్ల ఉన్న వాల్వుల వద్ద నీటిని చేపల చెరువులపై కాపలాదారులుగా నివాసం ఉంటున్నవారు దుస్తులు ఉతుకుతూ నీటిని కలుషితం చేస్తున్నారు. ఏమాత్రం అధికారులు పట్టించుకోక పోవడంతో సంవత్సరాల తరబడి సురక్షిత మంచినీరు కలుషితం అవుతూనే ఉంది.

కార్యదర్శులకు ఆదేశాలు ఇస్తాం

గ్రామాల్లోని నీటి కుళాయిలన్నింటికి ట్యాప్‌లు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇస్తాం. నీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటాం. ప్రజలకు సురక్షిత నీరు సరఫరా చేసేలా ప్రణాళికను రూపొందించి అమలు చేస్తాం.

-ఎస్.ఆశీర్వాదం, ఎంపీడీవో, పెదపాడు



సైకిల్‌పై వస్తున్న డీజీ ప్రతాప్

సైకిల్ ర్యాలీకి దెందులూరులో స్వాగతం



పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న డీఎస్పీ ఈశ్వరరావు

దెందులూరు, న్యూస్‌టుడే: ప్రతీ ఇంట వ్యక్తిగత మరుగుదొడ్డు ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళ డైరెక్టరు జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ-ఆరోగ్య సంరక్షణ అనే నినాదంతో శ్రీకాకుళం నుంచి బయలుదేరిన అవగాహన సైకిల్ ర్యాలీ శనివారం దెందులూరు చేరుకుంది. సైకిల్‌పై వచ్చిన ప్రత్యేక రక్షణ దళ డీజీకి ఏలూరు డీఎస్పీ ఈశ్వరరావు, భీమడోలు సీఐ నాయక్ తదితరులు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. దెందులూరు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సైకిల్ ర్యాలీ చేసేవారికి స్వాగతం పలకడానికి చెక్‌పోస్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా డీజీ విద్యార్థులతో మాట్లాడుతూ ఇంట్లో మరుగుదొడ్డు లేకపోతే తల్లిదండ్రులపై ఒత్తిడి పెంచి కట్టేలా చేయాలన్నారు. పోషకాలున్న కూరగాయలను విద్యార్థులు ఎక్కువగా తీసుకోవాలన్నారు. అప్పుడు ఎత్తుకు తగిన విధంగా పెరుగుతారన్నారు. విద్యార్థులు బాగా ఆటలు ఆడటంతో పాటు బలమైన ఆహారం తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో వారానికి మూడు రోజులు గుడ్లు పెడుతున్నట్లు ప్రధానోపాధ్యాయిని సునీత తెలిపారు. పాఠశాలతో పాటు ఇంటి వద్ద కూడా వారికి పౌష్టికాహారం అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించాలన్నారు. విద్యార్థులు అందరితో కరచాలనం చేశారు. ఉన్నత పాఠశాల విద్యార్థులుతో పాటు కెఏహెచ్‌ఎల్ ఐటీఐ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దెందులూరు పోలీసులు ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపట్టారు.



కేక్ కోస్తున్న సుగ్గిశెట్టి సత్యనారాయణ

డీఎడ్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు

దెందులూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రతీ ఒక్కరు సర్వమత సమానత్వం పాటించాలని సీనియర్ సిటిజన్ సుగ్గిశెట్టి సత్యనారాయణ అన్నారు. దెందులూరులోని విజయ నగేష్ ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు శనివారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మంచి లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించాలన్నారు. క్రీస్తుశకంపై వివరించారు. కేక్ కోసి అందరికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎస్. నూకరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిబద్ధతతో పనిచేస్తే మంచి గుర్తింపు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: నిబద్ధతతో సేవలు అందించే వారికి ఎప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎ.సుబ్రహ్మణ్యేశ్వరి అన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారులు చదలవాడ నాగేశ్వరరావు, విష్ణుమూర్తిలు బదిలీ అయిన సందర్భంగా శనివారం ఏలూరులోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో సుబ్రహ్మణ్యేశ్వరి వారిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

సినిమా

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	హలో
విజయలక్ష్మి విమ్యాక్స్2	మళ్లీ రావ..
అంబిక లిటిల్	టైగర్
అంబిక డీలక్స్	రాజా ది గ్రేట్
అంబికామినీ	జుమాంజీ
సత్యనారాయణ మినీ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
సాయిబాలాజీ	2 కంట్రీస్
బాలాజీ	ఖాకి
క్రాంతి	ఒక్క క్షణం

దెందులూరు



అంగన్‌వాడీ కేంద్రంలో కోడిగుడ్డును పరిశీలిస్తున్న తహశీల్దార్ కుమార్

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్

పాతముప్పర్రు (పెదపాడు), న్యూస్‌టుడే: పాతముప్పర్రులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తహశీల్దార్ జి.జె.ఎస్.కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులకు అందిస్తున్న కోడిగుడ్లను, పౌష్టికాహారాన్ని ఆయన పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం చిన్నారులకు అందించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలదేనని సూచించారు. కార్యక్రమంలో వీఆర్వో కె.శ్రీకాంత్, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

విద్యార్థులకు దంత వైద్యపరీక్షలు

ఏపూరు (పెదపాడు), న్యూస్‌టుడే: ఏపూరులోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యమే మహాభాగ్యం కార్యక్రమంలో భాగంగా శనివారం దంత వైద్యపరీక్షలు నిర్వహించారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ కె.వి.రమేష్ తెలిపారు. ఏలూరుకు చెందిన స్టార్ దంతవైద్యశాల వైద్యుడు డాక్టర్ కె.కిషోర్‌కుమార్ విద్యార్థులకు దంతపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దంతాల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన ఆరోగ్య సూత్రాల గురించి వివరించారు. కార్యక్రమంలో డీన్ కిరణ్‌కుమార్, ఏవో రమణ, సీఈవో మరియన్న తదితరులు పాల్గొన్నారు.



పెదపాడు:మాట్లాడుతున్న ఏపిఎం వేణుగోపాల్

ప్రజలకు పథకాలు అందేలా చర్యలు

పెదపాడు, న్యూస్‌టుడే: ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా సాధికార మిత్రలు చర్యలు తీసుకోవాలని వెలుగు ఏపీఎం కోరారు. మండల పరిషత్తు కార్యాలయంలో జరుగుతున్న సాధికార మిత్రల శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయో లేదో ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సమాచారం అందించాలన్నారు. ప్రతి కుటుంబానికీ కనీసం రూ. 10 వేలు ఆదాయం వచ్చేలా చేయడమే లక్ష్యమన్నారు. ప్రతి 35 కుటుంబాలకు ఒకరు చొప్పున నియమితులైన సాధికార మిత్రలు పథకాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.ఆశీర్వాదం, సాధికార మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుపై దౌర్జన్యం చేసిన వ్యక్తులపై కేసు

కొత్తూరు, పాతముప్పర్రు (పెదపాడు), న్యూస్‌టుడే: విధులు ముగించుకొని ఇంటికి వెళుతున్న హోంగార్డును దారికాచి అటకాయించి దౌర్జన్యం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పెదపాడు ఎస్సై కె.రామకృష్ణ తెలిపారు. పోలీసుల కథనం మేరకు... పాతముప్పర్రు గ్రామానికి చెందిన నున్న చినసుబ్బయ్య ఏలూరు గ్రామీణ పోలీసుస్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్నారు. ఈ నెల 29న విధులు ముగించుకొని ఏలూరు నుంచి పాతముప్పర్రు ద్విచక్రవాహనంపై వస్తుండగా కొత్తూరు వద్ద పాతముప్పర్రుకు చెందిన సుధీర్, మరో ఇద్దరు వ్యక్తులు అటకాయించారు. ద్విచక్రవాహనాన్ని ఆపి చినసుబ్బయ్యపై దౌర్జన్యం చేశారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

ఆత్మ గౌరవ దీక్ష

కొత్తూరు (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: కొత్తూరులో ఆత్మ గౌరవదీక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. విద్యార్థులు ప్లెక్సీలు పట్టుకుని చెంబు చచ్చింది గౌరవం వచ్చింది అంటూ నినాదాలతో పల్లెవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఆరుబయట మలవిసర్జన వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచి ముదుగురు సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు పిల్లగోళ్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి డి.వి. భాస్కర్‌కుమార్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



కొత్తూరులో ఆత్మగౌరవదీక్షలో పాల్గొన్న సర్పంచి, ఎంపీటీసీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు

దెందులూరులో..

దెందులూరు, న్యూస్‌టుడే: మరుగుదొడ్డు ఉన్న ప్రతీ ఒక్కరు దానిని వినియోగించడం ద్వారా సంపూర్ణ పారిశుద్ధ్యానికి సహకరించాలని ఎంఈడీవో శ్రీదేవి అన్నారు. దెందులూరులో ఆత్మగౌరవ దీక్ష ప్రదర్శన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరుబయట మలవిసర్జన వల్ల పలు రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి విస్తరణాధికారి హరిప్రసాద్, కార్యదర్శి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

పోతునూరు (దెందులూరు), న్యూస్‌టుడే: దెందులూరు మండలం పోతునూరు ఉన్నత పాఠశాలలో సంతూర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గులు పోటీలు శనివారం నిర్వహించారు. పలు రకాలైన రంగులతో అందమైన ముగ్గులు వేశారు. పోటీల్లో గెలుపొందిన వారికి వారికి బహుమతులు అందించారు. ఎస్.రక్షిత, కె.భార్గవిలు ప్రథమ బహుమతి, టి. అంజలి, జి.యశస్వినిలు ద్వితీయ బహుమతి, ఎ. సింధు, ఎం.ఇందులు తృతీయ బహుమతి పొందారు. సేల్స్ ఆపీసర్ బలుసు వీర్రాజు, సుబ్రహ్మణ్యం, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు అప్పారావు, ఎస్ఎంసీ చైర్మన్ ఎం. రంగారావు తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బైండోవర్ కేసులు నమోదు

ఏపూరు (పెదపాడు), న్యూస్‌టుడే: కోడి పందెలు అడ్డుకునే క్రమంలో భాగంగా కోడికి కత్తులు కట్టే ఇద్దరు వ్యక్తులపై శనివారం బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు పెదపాడు ఎస్సై కె.రామకృష్ణ తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. ఏపూరుకు చెందిన బెజవాడ రాటాలు, ధూళిపాళ చినవెంకటేశ్వరరావులు కోడిపుంజలకు కత్తులు కడుతుంటారు. ముందస్తు చర్యల్లో భాగంగా వారిని అదపులోకి తీసుకొని సొంత పూచికత్తుపై వారిని విడుదల చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

వైభవంగా తిరుకల్యాణ మహోత్సవం

ఆర్ఆర్‌పేట ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆర్ఆర్ పేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో త్రిసప్తాహ బ్రహోత్సవాల సందర్భంగా శనివారం శ్రీవారి తిరుకల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా ఉదయం తిరుప్పావై దివ్యప్రబంధ పారాయణ, విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. సాయంత్రం చల్లపల్లి లక్ష్మీనారాయణ వీణ కచేరి, తాడిమేటి శుభ గానం చేసిన శ్రీహరికీర్తనలు అలరించాయి. ప్రణవ పీఠాధిపతి వద్దిపర్తి పద్మాకర్ సప్తగిరుల మహత్యంపై ప్రవచనాలు చేశారు. డాక్టర్ బీఎస్ఆర్ సుబ్రహ్మణ్యం శ్రీరామ పట్టాభిషేకం హరికథ గానం చేశారు.

వైకాపా రాష్ట్ర నాయకుల ఎంపిక

పెదవేగి, దెందులూరు, న్యూస్‌టుడే: దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలానికి చెందిన చల్లగుళ్ల తారకరామనాథ్ చౌదరి(తేజ) వైకాపా రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. అలాగే వైకాపా యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దెందులూరు మండలం శ్రీరామవరానికి చెందిన కామిరెడ్డి నరసింహారావు(నాని) నియమితులయ్యారు. వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో పార్టీ కేంద్రకార్యాలయం నుంచి వారికి లిఖితపూర్వకంగా సమాచారం అందింది. ఈ సందర్భంగా వారిని పలువురు వైకాపా నాయకులు అభినందించారు. తమ నియామకానికి సహకరించిన వైకాపా జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ ఆళ్లనాని, దెందులూరు సమన్వయకర్త కొఠారు రామచంద్రరావు, ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కోటగిరి శ్రీధర్, యువనేత కొఠారు అబ్బయ్య చౌదరి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజాకు వారు ధన్యవాదాలు తెలిపారు.



జగన్‌తో చల్లగుళ్ల తేజ, కామిరెడ్డి నాని

వాసుదేవస్వామికి విశేష పూజలు

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా పవర్‌పేటలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీవాసుదేవస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు చేశారు. అర్చకుడు కందుకూరి విజయకుమార్ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు విశేష అలంకారం, సహస్రనామార్చన చేశారు. స్వామి వారిని మత్స్యావతారమూర్తిగా అలంకరించారు.



మాట్లాడుతున్న సత్యనారాయణ, హాజరైన వీఆర్వోలు, మీసేవా కేంద్రాల నిర్వాహకులు

ఫిర్యాదులను నమోదు చేయాలి

దెందులూరు, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో ప్రజలు నుంచి వచ్చిన ఫిర్యాదులను ఏరోజుకారోజు ఆన్‌లైన్ చేయాలని తహశీల్దారు సత్యనారాయణ అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో వీఆర్వోలు, మీసేవా కేంద్రాల నిర్వాహకులతో సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారులకు రసీదులు ఇవ్వాలన్నారు. స్థానికంగా పరిష్కరించడానికి అవకాశం సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఉప తహశీల్దారు శేషగిరి, ఆర్ హరి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు మీరితే చర్యలు తప్పవు

ఏలూరు నేరవార్తలు న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అపశృతులు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టామని టూటౌన్ సీఐ మధుబాబు అన్నారు. టూటౌన్ స్టేషన్ వద్ద శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 31న రాత్రి ప్రత్యేక పోలీసు బృందాలతో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యకూడళ్లు అయిన తంగెళ్లమూడి, పాతబస్టాండ్, ఖండ్రికగూడెం, పవర్‌పేట తదితర ప్రాంతాల్లో పోలీసుపికెట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 31న రాత్రి 10 గంటల నుంచే వాహనదారులకు శ్వాసనిర్ధరణ పరీక్షలు చేస్తామన్నారు. నిబంధనలు అతిక్రమించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, మ్యూజికల్‌నైట్‌లకు అనుమతులు పొందిన వారు రాత్రి 12 గంటలకే వాటిని ముగించాలన్నారు. యువతులు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సహాయం అవసరమైన వారు 100 నెంబరుతో పాటు 94407 96606 నెంబరుకు ఫోన్ చేయవచ్చన్నారు.

CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

బస్సు అమ్మకమునకు కలదు. 2014 మోడల్ TATA (టాటా) బస్సు మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్నది అమ్మబడును. ✆ 99896 86537, 91009 87908.

BUSINESS SERVICES

BUSINESS OFFER

బయో-డేటా కలెక్షన్ చేస్తూ షాపులకు అధిక ఆదాయం. నిరుద్యోగులు ఫ్రీటైంలో పెళ్ళి సంబంధాలకు ప్రచారం, యాడ్స్ కలెక్షన్ చేస్తూ సంపాదించండి. 8985811875

EDUCATION

For Discontinued 10th/ Inter/ B.A/ B.Com/ B.Sc/ M.Sc/ MA/ Diploma/ B.Tech/ MBA/ MCA. Rajiv Academy, Since 33 yrs, NTR Circle, VJA. ✆ 93927-62257/ 96189-41525

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్ ఇవ్వబడును. కోర్సు అనంతరం జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్ ఫ్రీ. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



REAL ESTATE

FLAT FOR SALE

2BHK Flat for Sale. ఏలూరు సత్రంపాడులో 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ కేవలం 22 లక్షలకే. అమ్మబడును. ✆ 70758 25805.

ఏలూరు- అశోక్‌నగర్ - SBI e కార్నర్ దగ్గర 2BHK డీలక్స్ ఫ్లాట్స్ రడీ టూ ఆక్యుపై. బ్యాంక్ లోన్ సౌకర్యం. ✆ 98859 98101, 99667 61122.

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

HOUSE FOR SALE

Independent House for Sale at Guntur Jute Mill Area East Facing, Plot Area. 354. Sq.Yds, Builtup Area. 1060 Sq.Ft, Located at. 3-3-19, Jute Mill Area, Guntur-6, for More Details Contact: 9440052462

TOLET

తాడేపల్లిగూడెం కొండాలమ్మ గుడిరోడ్ మణిబైల్స్ పైన బ్యాచిలర్స్, స్టూడెంట్స్ కొరకు భోజన సదుపాయాలతో సహా డిలక్స్ ఫ్లాట్స్ అద్దెకి కలవు. సంప్ర॥ 98484 81133, 98486 74159.

JOBS

స్వాతి శర్మ హోమియో హాల్ నందు పనిచేయుటకు సేల్స్‌బాయ్స్ & గర్ల్స్ కావలెను. అర్హత: ఇంటర్ ఆపైన. ఏలూరు వారు మాత్రమే సంప్రదించగలరు. సెల్ నెంబర్: ✆ 93983 23908.

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లోపని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్ : 8096183999. " గమనిక: విజిటింగ్ వీసా లేనిచో దయచేసి కాల్‌చేయవద్దు."

శ్రీవెంకట సుబ్రహ్మణ్యం ఇండస్ట్రీస్, పెనుగొండ ప॥గో॥జిల్లా రైస్‌మిల్‌లో మిల్లు, సాటెక్స్ అనుభవంగల డ్రైవర్ కావలెను. 99490 22335, 99490 22336.

ఏలూరు చిల్డ్రన్స్ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం గల నర్సులు కావలెను. అర్హత: A.N.M., GNM, B.Sc నర్సింగ్ R.R.పేట, ఏలూరు. 82974 75599, 244599.

APలోని అన్ని పట్టణాలలో సుమధుర ఫుడ్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేయుటకు రిప్రజెంటేటివ్స్ కావలెను. sumadhurafoods@yahoo.com ✆ 90596 80822.

ఏలూరు డి.బి.ఫ్యాషన్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ & హెల్పర్స్ కావలెను. బయోడేటాతో సంప్రదించండి. ✆70938 42260.

AGRIBUSINESS

Supplying Murraha Buffaloes from Haryana through all AP & TS States ✆ 8985414857 Venue: Kachiguda, Hyderabad

AUTOMOTIVE

విజయ్ కార్ సేల్స్: అన్ని కంపెనీల లగ్జరి కార్లు కొన/అమ్మబడును. కార్‌వాష్, ఇంటీరియర్ క్లీనింగ్, టెఫ్లాన్ పాలిష్. సినిమా రోడ్, Kkd, J.N.రోడ్, Rjy. ✆ 9348 555 188.

మీ కారు అమ్మాలనుకుంటున్నారా. అయితే దానికి సరియైన ధర ఇవ్వగలము మరియు ఎక్చేంజ్ కూడా చేస్తాము. మీ కారు అమ్మాలన్నా కొనాలన్నా సంప్ర: 9866319454

VEHICLES FOR SALE

2017 NEW ASHOK Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.

2014 Fortuner-AT 70,000 Km, 21 Lacs, 2011 Tavera Silver (6+1) Lifetax Paid 1,00,000 Km Single Owner, Seald Tyres. Good Running Rs. 5.50 Lacs. ✆ 9866319454

రవితేజ కార్స్: 15 హోండా అమేజ్ (P), 15 i10 గ్రాండ్ (P), 13 హోండా బ్రియో, 12 వెర్నా, 12 నిషాన్ మైక్రా (D) కార్లు కొన/అమ్మాలన్నా సంప్ర॥ రాజమండ్రి, ✆ 99126 36701, 99516 54444.

2014 మోడల్ హప్పి ట్రక్ ఆటో అన్ని పేపర్స్ ఫోర్స్‌లో ఉన్నవి మంచి రన్నింగ్ కండిషన్ గలది ఏలూరులో అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 99121 37057.

2016 డిసెంబర్ మోడల్ రెనాల్ట్ కిడ్ ఫర్ సేల్. కాంటాక్ట్ సెల్: 99123 05500, 82472 22263.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో... లక్ష్మీ హుండాయ్ రాజమండ్రి వారి మెగా పాతకార్ల మేళా మరియు అమ్మకం. అతి తక్కువ తగ్గింపు ధరలు. 65 కార్లు స్టాకు కలవు. Grand-7 కార్లు, I20-5, Santro-6 కార్లు, Eon-3, I10-2, Swift-2, Nano-1, Indica-1, Alto-8, Zen-4, Fordikon-2, Beat-1, Honda City-4, M-800-5, Ritz-3, Duster-2012, Tiago-2016, Micra-2012, Spark-2008, Xcent-2014, Indigo-1. ✆ 88866 53393, 80966 66196.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

TV11 న్యూస్ ఛానల్ డెవలప్‌మెంట్ కొరకు సీమాంధ్రలో ఫైనాన్షియల్ పార్టనర్ కావలెను. ఆసక్తి ఉన్నవారు మాత్రమే ✆ 9390888606/ 8142322214

BUSINESS OFFER

Time కొరియర్ డెలి పార్సిల్ సర్వీస్, ఇంటర్‌నేషనల్ నెట్‌వర్క్ కలిగిన కంపెనీకి మండలాలు / ప్రాంతాలవారీగా ఫ్రాంచైజీ / డీలర్స్ కావలెను. సంప్ర: 9505570642

Investors Needed for Recycling and Product Design Company. Contact: ✆ 91829 69576.

అద్భుత అవకాశం, ప్రముఖ న్యూట్రిషన్ కంపెనీలో మీ ఏరియానుంచే బిజినెస్ చేసుకుంటూ అధిక ఆదాయం పొందవచ్చు, అందరూ అర్హులే, చలపతిరావు ✆ 93470 63794.

అదృష్టం తలుపుతట్టండి, అద్భుత వ్యాపార అవకాశం ద్వార, పెట్టుబడి లేకుండా, MLM లీడర్లు, చిరునిరుద్యోగులు, అందరూ అర్హులే. 9550165100

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919

SMD, బజార్ రీచార్జ్ బపర్ ఆఫర్: 13,000/-లతో మీ ఇంటివద్దనే మా సర్వీస్ సెంటర్ ప్రారంభించండి. 21,000/- రీచార్జ్ పొందండి. నెలకు 10,000/- సంపాదించండి. ★ షరతులు వర్తిస్తాయి ★ రీచార్జ్, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్, కరెంట్ బిల్స్, గ్యాస్ బిల్, బస్, ట్రైన్ టికెట్స్ బుకింగ్, 4 నెలల తరువాత మీ పెట్టుబడి లోన్ రూపంలో 1-50 వడ్డీకి ఇప్పించబడును. Cont: 91824 96336, Rjy.

శ్రీ లక్ష్మీగణపతి ఎంటర్‌ప్రైజెస్, మావద్ద ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు హైడ్రాలిక్ & హ్యాండ్ మౌల్డింగ్ మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. Rjy, ✆ 95054 06246, (నో ఛార్జెస్).

BUILDING & CONSTRUCTION

WATER PROOFING

లీకేజీ సమస్యలా 15 సం॥ల అనుభవంతో మీ గృహములోని బాత్రూమ్ స్లాబ్ లీకేజీని అత్యాధునిక పద్ధతుల ద్వారా సత్వరమే నివారించబడును. సంప్ర॥ ✆ 95817 33666, 95533 07221.

గృహములోని బాత్‌రూమ్స్ పగలగొట్టకుండా శ్లాబ్స్, వాటర్ ట్యాంక్స్, గోడపగులు అత్యాధునిక పద్ధతుల ద్వారా వెంటనే నివారించబడును. ✆ 94921 69483.

COMPUTER EDUCATION

నిరుద్యోగ యువతీ యువకులకు, వికలాంగులకు, వితంతువులకు, దారిద్ర్యరేఖ దిగువన వున్నవారికి ఉచితముగా ఫోటోషాపి, ఫోటోగ్రఫీ, వీడియో షూటింగ్, వీడియో మిక్సింగ్, ఉచితముగా నేర్పించి ఉపాధి కల్పించబడును. ఏలూరు. ✆ 80082 55455.

EDUCATION

Tantra Offers Coaching in Tally with GST, CPT, Spoken English and Lawyers Training. Contact: 9553937265

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.

JOB TRAINING

Online & Inhouse Medical Transcription Training along with placement assistance. Batch start: 2nd Jan 2018 www.medtranzacademy.com ✆ 8333843817, 8367665511.

HEALTH CARE

WEIGHT LOSS CENTER

3999 Rs. కి 5 Kgలు వరకు బరువు తగ్గించుకోండి. రిజిస్ట్రేషన్ మీద 10000 విలువ గల బ్యూటీ సర్వీసెస్ ఉచితంగా పొందండి. గమనిక: ఈ ఆఫర్ కేవలం కలర్స్ భీమవరంలో డిసెంబర్ 31 వరకు మాత్రమే. వివరములకు సంప్రదించండి. 95422 22000.

HOME NEEDS

MOSQUTTO SCREENS

దోమలు రాకుండా అల్యూమినియం ఫ్రేమ్‌తో S.S.మెస్‌తో డోర్స్ & విండోస్, వాల్ పేపర్స్ అన్నిరకాల విండో బ్లైండ్స్ చేయబడును. Cell: 98668 33457, Rjy.

PEST CONTROL

తరుణ్ పెస్ట్ ★ 25 సం. అనుభవం, 5 సం. గ్యారంటీ ★ వాసనలేని ★ మరకలుపడని బేయర్ కెమికెల్స్‌తో చెదలు ★ బొద్దింకలు నివారణ. ✆ 94940 02285/ 99516 07504.

INDUSTRY

MACHINERY FOR SALE

BM 3 (1 Ton) Capacity Rollar pulveriser Grinding Mill for sale. with 2 No.s 30 HP Motores & Accessories. ✆ 83091 85792.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీ సౌత్ ఇండియా గ్రూప్ ఓల్డేజ్ హోమ్ & హోమ్ కేర్ సర్వీస్. చివరి దశలో ఉన్న పేషెంట్స్‌ను మా హోమ్‌లో జాయినింగ్ & అటెండర్‌లను మీ ఇంటికి పంపబడును. రాజమండ్రి, ✆ 99851 25809.

చేయూత హోంకేర్ & ఓల్డేజ్ హోమ్ వృద్ధులకు, మంచాన వున్న వార్కి 24 గం॥ నర్సులు, ఆయాలు, అటెండర్స్‌తో సేవలు & మీ ఇంటి వద్దకే సేవలు,. ✆ 89779 27555, 94936 36855.

సత్యనారాయణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవచేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96035 47766, 96035 87766.

విజయ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

భవాని ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99120 68855, 99121 08855.

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

REAL ESTATE

తాడేపల్లిగూడెం పరిసరప్రాంతాలలో స్థలములు అమ్మాలన్నా! కొనాలన్నా, ఖాళీ స్థలములు మట్టి గ్రావెల్స్‌తో పూడ్చాలన్నా సంప్ర॥ శ్రీ సువర్ణ భూమి ఎర్త్‌మూవర్స్, సెల్: 86881 11188, 86881 11199.

రాజధాని అమరావతి రాయపూడి, వెలగపూడి అతి దగ్గరలో గ॥7700/- ఇళ్ళు కట్టుకుంటే 23వేలు రెంటు వచ్చును. అపార్ట్‌మెంట్ 18లక్షలు. 70%లోన్ కలదు. ✆ 92464 70909.

విశాఖపట్నంలో ఇండ్లు / స్థలాలు / Flats కొనాలన్నా / అమ్మాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా / తీసుకోవాలన్నా కన్‌స్ట్రక్షన్ & ఇంటీరియర్ వర్క్స్ కొరకు సంప్ర. @ Sunil ✆ 7993034455.

FLAT FOR SALE

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి పాదపద్మముల చెంత తిరుపతిలో బస్టాండ్‌కి 8 1/2 కి॥మీ॥ దూరంలో అన్ని వసతులు కలిగిన ఫ్లాట్లు అమ్మకమునకు కలవు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 93939 32718, 70135 29951.

ఏలూరు-విద్యానగర్ సాయిబాబా గుడి వద్ద అన్నపూర్ణ రెసిడెన్సీలో 3BHK ఫ్లాట్స్‌లో POP, వాల్‌కేర్ మరెన్నో టాప్ క్లాస్ ఎమినిటీస్‌తో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. ✆ 98495 49535.

ఏలూరు - NR పేట ఫైర్ స్టేషన్ రోడ్ వెంకట సాయితేజ రెసిడెన్సీ 5th ఫ్లోర్ N.F.-2250 Sft ఫ్లాట్ (BPS రెగ్యులరైజ్డు) 55 L. సెల్: 80084 45588.

ఏలూరు-1 టౌన్ వైభవ్ పోర్ట్‌లో-3 బెడ్‌రూమ్ ఫ్లాట్ SMR గ్రీన్ సిటీ దెందులూరులో ప్లాట్లు అమ్మకమునకు కలవు. సెల్: 94401 30706.

ఏలూరు NR పేట సింగ్ వీధిలో PVR అపార్ట్‌మెంట్ నందు 3 BHK ఫ్లాట్ కార్‌పార్కింగ్ అన్ని వసతులతో అమ్మబడును. సంప్రదించగలరు సెల్: 77300 51777.

నల్లజర్లలో కేవలం 3 లక్షలతో 2 BHK +డైనింగ్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ మిగిలిన అమౌంట్‌కి బ్యాంక్‌లోన్ సదుపాయం. Cell: 90594 33302, 93968 39353.

ఏలూరు తంగెళ్ళమూడి లునాని నగర్ దగ్గర తూర్పు ఫేసింగ్ డ్యూప్లెక్స్ 3 బెడ్‌రూమ్స్ బిల్డింగ్ 125 చ॥గ॥ అమ్మకమునకు కలదు. Ph: 94403 73398, 80999 55806.

HCL, L&T, IT పార్క్, గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు అతి దగ్గర్లో, NHకు 0.2 KM దూరంలో 432 ఫ్లాట్లుతో క్లబ్‌హౌస్, స్విమ్మింగ్ పూల్, సూపర్ మార్కెట్, మొ॥ సౌకర్యాలతో గృహప్రవేశానికి సిద్ధమవుతున్న 2&3 BHK ఫ్లాట్లు లోన్ సౌకర్యంతో కలవు. ✆ 74161 61515.

రాజమండ్రి, మోరంపూడి, సాయినగర్-2లో Veertulsi అపార్ట్‌మెంట్ నందు నార్త్/ఈస్ట్ ఫేసింగ్‌తో 1st & 2nd & 3rd ఫ్లోర్‌లో 3B/R 6 ఫ్లాట్స్ అమ్మకం. నో బ్రోకర్స్. ✆ 89192 21277.

ఏలూరు- రామకృష్ణపురం-మినీబైపాస్ రోడ్ K.K.రాజు గ్రీన్ సిటీలో రక్షిత రెసిడెన్సీలో 3 BHK 1475 sft, అక్షయ ఎవెన్యూలో 2 BHK 1225 sft ఫ్లాట్స్ అమ్మకము. ✆ 94401 88188, 95539 66666.

తణుకు-నరేంద్ర థియేటర్ దగ్గర న్యూ విజయ మెస్ సందులో నిర్మాణంలో ఉన్న 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ 100% వాస్తు తూర్పు, ఉత్తర, ఈశాన్యం ఫ్లాట్లు అమ్మకమునకు కలవు. ✆ 94405 23525.

ఏలూరు శాంతినగర్ 4, 7 వ రోడ్‌లో విజయశ్రీ అపార్ట్‌మెంట్ చైతన్య టెక్నో స్కూల్ ప్రక్కన ఫస్ట్ ఫ్లోర్ 2BHK, 3BHK గృహ ప్రవేశమునకు సిద్ధముగా అతి తక్కువ ధరల్లో అమ్మకమునకు కలవు. ✆ 98493 47829.

ఏలూరు తూర్పువీధిలో విజయశ్రీ అపార్ట్‌మెంట్స్ చైతన్య టెక్నో స్కూలు ప్రక్కన తూర్పు, ఉత్తర గుమ్మాలతో 2BHK గృహ ప్రవేశమునకు సిద్ధంగా అతి తక్కువ ధరల్లో అమ్మకము. ✆ 98493 47829.

ఏలూరు R.R.పేట కట్టా సుబ్బారావు వీధిలో సాయిచిట్టీ రెసిడెన్సీ నందు 2 BHK ఫ్లాట్ (2nd ఫ్లోర్) అన్ని వసతులతో కార్ పార్కింగ్‌తో అమ్మబడును. సంప్రదించగలరు. ✆ 98661 72035.

HOUSE FOR SALE

పొలాలు, స్థలాలు, ఇళ్లు, ఫ్లాట్స్, లేఅవుట్స్ అమ్ముటకు, కొనుటకు, వెంచర్స్ మార్కెటింగ్ చేయుటకు, రెంట్‌కు, లీజుకు, కన్‌స్ట్రక్షన్స్‌కు, డెవలప్‌మెంట్‌కు మరియు లోన్స్‌కు www.fidfeet.com సంప్రదించండి: 89190 69372, 91549 41849.

తాడేపల్లిగూడెం, సత్యవతినగర్, రాకెట్‌పార్క్ దగ్గర, 266 చ.గ.లో గల గ్రౌండ్ మరియు మొదటి అంతస్థుగల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్ర: 084519 08877, 094919 68971.

ఏలూరు దక్షిణపు వీధిలో 191 చ॥గ॥లో దక్షిణం ఫేసింగ్ గల గ్రౌండ్ ఫ్లోర్+ఫస్ట్ ఫ్లోర్ అమ్మకమునకు కలదు. నోబ్రోకర్. సంప్ర॥ 91331 55916, 89850 45916.

ఏలూరు హనుమాన్‌నగర్ వాటర్ ట్యాంక్ ప్రక్కన 160 చ॥గ॥ స్థలం అందుగల బిల్డింగ్ అమ్మకం. నోబ్రోకర్స్. తూర్పు, దక్షిణం ఫేసింగ్ రోడ్డు 94410 41122, 96667 46707.

W.G.Dt. వట్లూరు హౌసింగ్‌బోర్డులో 307 గ॥లో ఉత్తర ఫేసింగ్ బిల్డింగ్ విడిగా, కలిపి గాని అమ్మబడును. ✆ 95422 89191, 86869 66713.

ఏలూరు లక్ష్మీవారపుపేటలో ప్రశాంత కుమారి హాస్పిటల్ ప్రక్కన 288 చ॥గ॥లో అన్ని వసతులు గల 3 స్టేర్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 83674 11411, 93919 57040.

LAND FOR SALE

రాజా నగరం గానుగూడెం - ముర్రారి మధ్య నేషనల్ హైవేను ఆనుకొని ఉన్న (గేదెల ఫారం ఎదురు) ఒక ఎకరం స్థలం అమ్మకంనకు కలదు. 96184 44469.

ఖమ్మంజిల్లా దమ్మపేట మం॥ లింగాలపల్లి గ్రా॥లో తారు రోడ్‌కు ఆనుకొని 10 సం॥రాల వయస్సుగల 4 ఎ॥టేకు తోట (బోరు, డ్రిప్, ఫెన్సింగ్‌తో) అమ్మకం. సంప్ర॥ 99490 77264.

134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH 15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. 94401 83778, 94917 79999.

అన్నిరకాల ల్యాండ్స్ & ప్రోపర్టీస్ అవసరాలకు ఒకే కన్సల్టెన్సీ వేదిక. (Lands upto 100's in Acres, Properties upto 100's in Crores) A.P. & Hyd. @ 9063399660/1.

PLOT FOR SALE

Amaravathi CRDA Approved Gated Layout Near Mangalagiri Adj to Software Companyes 150 Acrs 60% Bank Loan spot Reg sizes 183-1000 SqYds ✆ 7799334555.

Rajahmundry 288Sq.Yds S/F Plot clear title on Danavaipeta Main Road in between Shops Twills & Arrow. Near to Commercial Tax Office (Jetty Towers). Direct Parties only. No Brokers ✆ 7989342550.

COST TO COST Sale of Independent Flats to Houses allowed this opportunity with Nominal on Sale at adjustable Deposit at Fast Development Corporation of Rjy with 90% Loan Facility. ✆ 81428 17959, 92462 16550.

Sri Ramapuram Karanamgari Street, Bhimavaram, 159 sqyd, W/F Open plot for sale.✆ 9866473843, 8500570450, 7981668935.

"Vizag": VUDA Plots & 2 BHK @ Anandapuram - R. Talavalasa in GVMC Limits with full Development. Ready to Construct House. ✆ 9866844433.

ఏలూరు, తూర్పు వీధి, విజయలక్ష్మి టాకీసు ప్రక్క సందులో ఈశాన్యం బ్లాకు 184 చ॥గ॥ల స్థలం అమ్మకానికి కలదు. Cell: 98490 90667, 84999 65977.

ఏలూరు-తంగెళ్లమూడి లునాని నగర్‌లో 266 చ॥గ॥ స్థలము Hyd లేఅవుట్ కలది అమ్మబడును. సెల్: 98495 53498, 08812-241775.

అల్లూరిమా రామ్‌రైజ్ డ్రీమ్‌సిటీ-2 మా క్రొత్త వెంచర్ ప్రారంభం సందర్భంగా Rjy, GSL మెడికల్ కాలేజీకి అతిచేరువలో DTCP లేఅవుట్ ప్లాట్స్ అమ్మకం. 25 వేలకే బుకింగ్, ప్రారంభం రోజు బుక్ చేసుకున్న వారికి 20 తులాల వెండి ఫ్రీ. 90% బ్యాంక్ లోన్. Cont: 81436 33335.

తాడేపల్లిగూడెంలో విజయటాకీసు కమర్షియల్ స్థలం సుమారు 2000 చ॥గ॥ E/F 100' రోడ్డు ఫేసింగ్‌తో అమ్మకమునకు కలదు. 9885438399.

RJY GSL మెడికల్ కాలేజ్‌కి ఎదురుగాను నన్నయ్య యూనివర్శిటీ ప్రక్కన DTCP స్థలములు అమ్మకం. Cont: 94937 48127.

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 9848589182/ 9392303122

గణపవరం మండలంలోని 1.96 సెంట్లు ద్వారకాతిరుమల కుంకుళ్ళమ్మ గుడి ఎదురుగా తూర్పు పడమర ఫేసింగు గల 200 చ॥గ॥ లే అవుట్ స్థలములు అమ్మబడును. ✆ 93999 54580.

ఏలూరు దొండపాడు సాయిబాబా గుడి దగ్గర 5 బిల్డింగ్స్ సిమెంట్ రోడ్డులో 210 చ॥గ॥ 37.6 X 50 నార్త్, వెస్ట్ ఫేస్ కార్నర్ స్థలము అమ్మకము. ✆ 94416 11483. నోబ్రోకర్స్.

నూతన రాజధాని అమరావతిలో అతి తక్కువ ధరలలో CRDA అప్రూవ్డ్ మరియు ఇతర ప్లాట్స్ స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. ✆ 91606 04648.

ఆచంటలో DTCP layout, 4 సెంట్లు ఉత్తరం ఫేసింగ్ స్థలము అమ్మబడును. సెల్ : 9036231506, 9986834599.

ఏలూరు - చాటపర్రు రోడ్డు గుడ్ షెపర్డ్ స్కూలు (వెల్ డవలప్ ఏరియా) ఎదురుగా తూర్పు ఫేసింగ్ గల 300 చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర॥ 89192 81722.

కాకినాడ మున్సిపాలిటీ కంచికచర్ల హైవే ఫేసింగ్ (30 x 45 కొ॥) గల 150 గ॥, 117 గ॥ అమ్మకము. ఔటర్‌కి 0.5 KM, NH9కి 2వ బిట్, ఐకాన్ బ్రిడ్జికి 7 KM ✆ 95507 63551.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

విశాఖపట్నం, భీమిలి బీచ్‌కు అతి చేరువలో VUDA అప్రూవ్డ్ ప్లాట్లు అండర్ గ్రౌండ్ డ్రైన్స్, ఎలక్ట్రిసిటి, పార్క్స్ మొ॥ డెవలప్‌మెంట్స్ & బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. ✆ 93983 09489.

విశాఖ అరకురోడ్డు బొద్దంకు అతి దగ్గర్లో అన్ని సదుపాయాలతో 100 గ॥ కేవలం 1 లక్ష రూపాయలకే లభించును. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 73960 51444.

శాంతినగర్ ఏలురు 9th Cross 600 Sq.Y N/E Corner Plot for Sale. Call 7382070784, 9666679089.

తాడేపల్లిగూడెం-బాదంపూడి సుందరమ్మ పౌల్ట్రీఫారమ్ వద్ద 25 సెంట్లు ఇండస్ట్రియల్ ఉపయోగపడు స్థలము అమ్మకం. సంప్ర॥ 89786 49924, 98498 43077.

అమరావతి సీడ్ క్యాపిటల్ ఆనుకొని ఎలక్ట్రానిక్ సిటీ ఎదురుగా శ్రీసిటీలో CRDA అనుమతితో వెయ్యబడిన వెంచర్ ప్లాట్‌లు అమ్మబడును. ✆ 98499 63494, 89198 60212.

నిడదవోలు పంగిడి రోడ్డులో చింతచెట్టు వీధి వద్ద మెయిన్‌రోడ్డు ఫేసింగ్ గల 106 చ॥గ॥ స్థలం అమ్మకం. Cont: 75691 97777.

వేల్పూరు తణుకు మండలం కామదేనునగర్ అప్రూవ్డ్ లేఅవుట్‌లో 4 ప్లాట్లు తూర్పు, పడమర ఫేస్ 183, 166 చ॥గ॥ అమ్మకమునకు కలవు. ✆ 97018 56245.

తణుకు NH-5 దగ్గర నెక్ కళ్యాణమండపం ప్రక్కన 1102 చ॥గ॥ తూర్పు ఫేసింగ్ స్థలాలు (2) అమ్మకం. సెల్: 94907 50907.

రాజమహేంద్రవరంలో అల్లూరిమా ఇన్‌ఫ్రా వారి నూతన DTCP వెంచర్ నేషనల్ హైవేకు దగ్గరలో GIET, నన్నయ యూనివర్శిటీకి అనుకుని Open Plots, 90% బ్యాంక్‌లోన్, దివాన్‌చెరువు నేషనల్ హైవేకు దగ్గరలో DTCP హౌసింగ్ ప్రాజెక్ట్‌లో అన్ని వసతులతో Independent & Duplex ఇళ్లు (IT Returns లేకపోయినా Loan), ఫ్రీ విజిట్. సెల్: 84639 95599.

ఏలూరు దుగ్గిరాల, సత్రంపాడు మార్గ మధ్యలో వాసవి వెంచర్ నందు తూర్పు మరియు పడమర ఫేసింగ్ గల 588 చ॥గ॥ విడిగా/మొత్తంగా గాని అమ్మకం. ✆ 99896 44742.

తాడేపల్లిగూడెం RTC డిపోవెనుక FCI కాలనీ Rd No-6 వద్ద లేఅవుట్లైన 300 చ॥గ॥ E/F (2) ప్లాట్లు అమ్మకము. Flats, Complex కి అనువైంది. ✆ 8179727899.

ఖమ్మం నగరం ఇల్లెందు రోడ్డు గెస్ట్‌హౌస్కు ఆనుకుని మెయిన్ రోడ్డుకి 7వ ప్లాటు ఖాళీ స్థలం 130 చ॥గ అమ్మబడును. గజము కేవలం రూ 12000/- మాత్రమే నో బ్రోకర్స్ సంప్ర: 9866769901

ఏలూరు-పవర్‌పేట ఐడీటీ వారి వీధిలో 80 గజాల తూర్పుముఖం గల కమర్షియల్ స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 96663 81959

ఏలూరు - కలపర్రు టోల్ ప్లాజా దగ్గర ద్వారకా ఎస్టేట్ ఫ్లాట్ నెం.181 పడమర ఫేసింగ్ 200 గజాల స్థలంలో అమ్మకమునకు కలదు. ✆ 99852 11272, 97052 70043.

7 లక్షలకే ప్లాట్లు
AP రాజధాని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు దగ్గరలో వెంటనే ఇల్లు కట్టుకొనడానికి అనువైన ప్లాట్లు తెల్లాపూర్‌లో అమ్మకానికి కలవు.
72860 67999
77801 60699
78429 26143

LEASE/SALE

ప॥గో॥ జిల్లా, గోపీపట్నం, ఆరాలమ్మ క్వారీలో రన్నింగ్‌లో ఉన్న 40 ఎకరాల క్వారీ భూమి లీజుకు లేదా అమ్మకమునకు కలదు. ✆ 94405 97308, 97015 55838.



ఇల్లు అద్దెకు: ఏలూరు పత్తేబాద శాంతినగర్ ఈ.సేవ Ist & III ఫ్లోర్ 2BHK, 1BHK పోర్షన్స్ సింగిల్ ఫ్లోర్ 24 గం॥ నీరు. కారు పార్కింగ్. అల్మారాలు. Ph: 94919 75461.

ఏలూరు చాటపర్రు రోడ్డు శివశామాక్షి కాలనీలో తూర్పు ఫేసింగ్ గల 2BHK ఇండివిడ్యువల్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 99128 11666.

ఏలూరు-అశోక్‌నగర్‌లో 600 చ॥గ॥ స్థలంలో అన్ని వసతులు కలిగిన పెద్ద అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 94418 87496.

COMMERCIAL

ఏలూరు మెయిన్‌బజార్‌లో రోడ్ ఫేస్ 42 అడుగులతో G+3 బిల్డింగ్ మాల్స్, షోరూంలకు అద్దె/లీజ్‌కు కలదు. Cont: 74166 67816.

ఏలూరు-పవర్‌పేట- కరూర్‌వైశ్య బ్యాంక్ రోడ్‌లో గ్రౌండ్ & 1st ఫ్లోర్ బ్యాంక్స్, వ్యాపార సంస్థలకు అద్దెకు కలవు. సెల్: 93983 12369.

ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్ టూటౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఫుడ్‌వేవ్స్ రెస్టారెంట్ పైన 2nd ఫ్లోర్ 1700 Sft గల హాలు, లిఫ్ట్, పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు కలదు. ✆ 99485 44444, 94482 55455.

ఏలూరు సత్రంపాడు పెట్రోల్‌బంక్ ప్రక్కన 1700 చ॥అ॥ బిల్డింగ్ లాస్ట్ కార్ యార్డ్‌రీస్ పైన బ్యాంకులకు, జిమ్‌లకు, ఇంటర్‌నెట్, ట్యూషన్ సెంటర్లకు, బట్టల షాపులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 98669 27666, 96661 79378.


WANTED

ద్వారకా తిరుమల, తిమ్మాపురం, గొల్లగూడెం గ్రామాలలో అన్ని వసతులతో కూడిన ఇల్లు/ పోర్షన్ వెంటనే అద్దెకు కావలెను. ✆ 9440524616.

Delhi Global Schools CBSE International Schools కొరకు 15000 నుండి 25,000Sft బిల్డింగ్ అద్దెకు కావలెను. టీచర్లు, పిఆర్‌ఓలు, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. delhiglobalschools@gmail.com, ✆ 8121780333



సిమెంట్ స్తంభాలు, బెల్గిరీలు, నాపరాయి 5 వేల అడుగులు, ఐరన్ పైపులు అమ్మబడును. ✆ 98493 33017, 93984 97002.



WANTED 1.M.B.A.-HR, 2.M.B.A.-Marketing & Finance, 3.Hardware & Networking, 4.Web Developer, 5.Telecallers only Freshers. Send to Email: resume.vmc@gmail.com Cont: 76749 99905, Rjy.

368 VACANCY in MNC Branch. Attractive income + Free Accommodation, no Experience age below 28 (Only Males) any Degree. 27, 29, 31 East & West. ✆ 97037 68251, 91003 60506.

Urgently Required Lady House Maid for Small Family in Australia for Cooking & Take Care of 2Years Baby. ✆ 9848719433

Wanted Teachers for spot Appt. to Teach upto 8th (Eng/Soc/Gen Sci/ PET/ Hindi & Lady Warden to Work at Tanuku & in W.G.Dt. Cont: 85229 52752.

Wanted Instrumentation Technician for 1mW power Plant. Exp. 4 to 5 Years. Sri Satyanarayana Raw and Boiled Rice Mill Pvt Ltd. Bhimavaram. ✆ 81214 47844.

Wanted Stewards: Stewards in (F&B Services. Chitturi Heritage Tanuku. Cont: 87901 66566. Careers@gmail.com

PART - TIME Lady Graduate with E.M back ground to take nursery in a reputed School in Eluru. ✆ 94407 11899.

హైదరాబాద్‌లో అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు, బెడ్‌రెస్ట్ చిన్నపిల్లలను చూసుకొనుటకు కేర్ టేకర్స్ ఆయమ్మలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం: 12,000/- నుండి 15,000/- వరకు . Age: 25-35 Y, 1 సం॥ Exp కల్గి ఉండాలి. కూకట్‌పల్లి. ✆ 9963489661/ 9966568882

శ్రీ సాత్‌ఇండియా ఓల్డేజ్ హోమ్‌లో ముసలివారికి, పేషెంట్‌లకు సేవ చేయుటకు 1 సం॥ అనుభవం, 20-40 సం॥ వయస్సు స్త్రీ/పు కావలెను. వసతి + భోజనం, జీ: 10 వేలు. రాజమండ్రి. ✆ 77308 88377.

వీనస్ డయోగ్నస్టిక్స్ నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ టైపిస్టు మరియు X-రే టెక్నీషియన్స్ (M/F) కావలెను. R.R.పేట పార్కు వెనుక, ఏలూరు. 240977-89785 74748.

గాయత్రి ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం కలదు. భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 97051 51122, 95531 71122, 97051 31122, 95429 61122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 95052 87788, 91330 91188, 99486 73322, 99486 93322.

రామకృష్ణ హోంహెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది మార్కెటింగ్ సిబ్బంది స్త్రీ/పు OC/ BCలు మాత్రమే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం కలదు. వ: 30-50 సం॥లు. చదువు: 10th to డిగ్రీ. ✆ 99631 91122, 99484 63322.

వృద్ధాశ్రమంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆94936 36855, 89779 27555.

ప్రముఖ హోర్డింగ్ సంస్థకు ఆయా జిల్లాలలో వర్క్ సూపర్‌వైజర్లు కావలెను. (ఇంటర్/ITI Civil). అనుభవమునుబట్టి జీతము.✆ 99634 71011. మెయిల్: kalyaniadsresumes.1986@ gmail.com

శ్రీ సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్, తణుకు వారి, 6 వ తరగతి పాస్, 26 సం॥ లోపు వయస్సు వున్న వర్కర్లు, సెక్యూరిటీ గార్డులు, ITI Fitter అప్రెంటిస్‌లు కావలెను.

పాలకొల్లు-నరసాపురం రోడ్‌లో గల తిరుమల ఫర్నీచర్ షోరూమ్ నందు పనిచేయుటకు అబ్బాయి, అమ్మాయిలు కావలయును. సంప్రదించువేళలు: ఉ॥11-00 to మ॥ 1-00.

హైదరాబాద్‌లోని ఒక చిన్న కుటుంబానికి ఇంటిలో ఉండి పసిబిడ్డను చూసుకోవటానికి మరియు వంట చేయటానికి ఇద్దరు మహిళలు కావలెను. వయసు 30 సం॥లు, అనుభవం 2-3 సం॥లు, జీతము: 10,000 - 12,000, 9848069663కు కాల్ చేయండి.

RJYలో హాస్టల్‌లో పనిచేయుటకు ఏ బాదరబందీ లేని స్త్రీ వార్డెన్, వంట మనుషులు కావలెను. జీతం + వసతి + భోజనం. వర్క్ ఇన్ యుక్త్, H.No.107, మున్సిపల్ కాలనీ, ✆ 73860 96289.

భీమవరం కల్చర్‌లో పనిచేయుటకు కౌన్సిలర్స్, ఫిజియోథెరపిస్ట్స్, డైటీషియన్స్, బ్యూటీషియన్స్ (M/F), రిసెప్షనిస్ట్ కావలెను. వివరములకు సంప్రదించండి. 95422 22000.

ఒక ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థనందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన లేడీ మార్కెటింగ్ టీమ్ కావలెను. వయసు 18 to 25 సం॥లోపు ఉండాలి. జీతం & ఇన్‌సెంటివ్, 84999 69606.

నిరుద్యోగ యువతీయువకులకు DTP, Hardware కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, వసతి మరియు ఉపాధి కల్పించబడును. ✆ 7032256333, 7680801780.

గుంటూరులో ప్రముఖ లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు లేడీ వంట మాస్టర్లు, హెల్పర్లు, క్లర్క్ కావలెను. ఫ్రీ రూమ్ + ఫ్రీ భోజన సదుపాయం. ✆ 99087 70909.

2 వీలర్స్ ఫైనాన్స్ కంపెనీ కొరకు హనుమాన్ జంక్షన్ ఏలూరు, ఆకివీడులలో కలెక్షన్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 88866 35777.

చింటూస్, ఏలూరు, R.R. పేటలో ఫ్యాన్సీ & గిఫ్ట్ షాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, బాయిస్ (అనుభవమున్న/ లేకపోయిన) కావలెను. Cont: 98666 79256.

ఏలూరు మాదేపల్లి రోడ్డులో వున్న ప్రేమాలయం వృద్ధాశ్రమము నందు వంట చేయుటకు సేవాదృక్పథం గల మనిషి కావలెను. వసతి, జీతము ఇవ్వబడును. ✆ 237128, 94945 70277.

పెద్దల పరిచర్య, చిన్నపిల్లల సంరక్షణ కొరకు స్త్రీ/ పురుషులు కావలెను. జీతం: 9000 నుండి 12000/- ఉచిత వసతి + భోజనం ✆ 7680002923.

హైస్కూల్ తెలుగు, ఇంగ్లీషు, లెక్కలు టీచర్లు, రెసిడెన్షియల్ వార్డెన్స్ స్త్రీలు అభ్యర్థులు వెంటనే కావలెను. శ్రీ రెసిడెన్షియల్ స్కూల్, శ్రీరామ్ నగర్, ఏలూరు. ✆ 98667 35746, 98493 33017.

రెడ్‌రోజ్ ఇ..మీ.. స్కూల్ పెరవలి 3rd-10th ఇంగ్లీష్ మీడియం క్లాసులకు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ బోధించుటకు టీచర్స్ కావలెను. 99634 62474.

తణుకులో ప్రముఖ ల్యాబ్‌లో పనిచేయుటకు ల్యాబ్ టెక్నీషియన్స్, ఎక్స్‌రే టెక్నీషియన్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. కాంటాక్ట్ సెల్: 94944 01339.

హైదరాబాద్‌లోని రెస్టారెంట్‌కు అనుభవంగల సూపర్‌వైజర్స్ & క్లెషర్స్ (Q: డిగ్రీ), వెజ్ వంట మాస్టర్లు (భార్యభర్తలు ఐనా సరే) & స్టాల్ బాయ్స్ కావలెను. మంచి జీతం +వసతి +భోజనం ✆ 9666934949

ఖాదీ గ్రామోద్యోగ్ (KVIC, Govt. of India) ఆధ్వర్యంలో పని చేయుటకు సేల్స్ ఆఫీసర్స్ మరియు ఏజెన్సీ నిర్వహించు నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావలెను. ✆ 95335 55588

డాక్టర్‌గారి ఇంటిలో పనిచేయుటకు ఏ బాదరబందీలేని భార్యభర్తలు కావలెను. ఆకర్షణీయ జీతం + ఉచిత వసతి కలదు. సంప్ర: ✆ 93984 47679, కాకినాడ.

భీమవరం వివేకానంద E.M స్కూల్‌లో " కంప్యూటర్ సబ్జెక్ట్" చెప్పుటకు టీచర్స్ కావలెను. ఓవర్ బ్రిడ్జి ప్రక్కన Cont: 79897 61662.

భీమవరం ప్రముఖ హోటల్‌లో చైనీస్ తందూరి, గ్రిల్‌చికెన్, మాస్టర్స్ కావలెను. జీ: 21000/- సప్లయర్స్ జీ: 12000 ఉచిత భోజన, వసతి సదుపాయం Cont: 88866 26286.

నిడదవోలులో మానసిక వికలాంగుల పాఠశాలలో పనిచేయుటకు వార్డెన్స్ (స్త్రీలు), టీచర్స్, ఆయాలు, అడ్మినిస్ట్రేటర్ కావలెను. 94933 08199, 62817 04979.

భీమవరం ప్రముఖ లాడ్జిలో పనిచేయుటకు బాయ్స్ కావలెను, లోకల్ వారికి ప్రాధాన్యత Qly: 10వ తరగతి, జీతం: 10,500/- ఉచిత భోజన+వసతి, Cont: 88866 26286.

ట్యూషన్ టీచర్ కావలెను. 1st-3rd క్లాస్ చదువుతున్న వాళ్ళకు ట్యూషన్ చెప్పుటకు B.Ed చదివిన టీచర్ కావలెను. Cont: 91339 49999

ప్రముఖ ఆక్వాకల్చర్ మెడిసిన్ కంపెనీలో వర్క్ చేయుటకు ఏరియా మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, టెక్నీషియన్లు కావలెను. Exp. 5-10 సం॥ మార్కెటింగ్ sal+Ins+ ఫారెన్‌టూర్స్ ✆ 88971 20742.

MARKETING/SALES

Wanted Marketing Executives and Dealers for Polymers Products. Mail ID: saibabapolymers12@gmail .com. ✆ 9703080572.

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆదాయం కలిగిన మన సంస్థలోని కాపాడుకుంటూ అన్ని ఉత్పత్తుల వేదం ఆరోగ్యవంతమైన మీ సంతోషం తో పాటు వీడియోల ద్వారా పంపించండి. FB/ వాట్సాప్ షేర్ చేయండి. Ph: 9701763388

MEDICAL

Wanted M.S. Ortho Surgeon and B.Sc GNM or ANM Nurses for 50 Bed Multi Speciality Hospital Accommodation with Attractive Salary. Cont: 91820 95551.



Feb-5 కాశీ, మే-25 కామఖ్య యాత్ర 11 రో॥, మే-7 చార్‌ధామ్, జూన్-18 అమర్‌నాథ్, ఏప్రిల్-2 ముక్తినాథ్ రైలులో. JK టూర్స్ "N" ట్రావెల్స్, రాజమండ్రి, ✆ 94946 61112, 0883-2473562.

18/1 & 13/2 కాశీ 1/2 గం॥ సాగర్ & కామఖ్య 16/2 & 23/3 రామేశ్వరం 19/2 పంచ ద్వా॥ 20/2 & 6/3 ఊట్ల దే॥ 5/2 & 13/3 కేరళ + శబరి, 26/4 చార్‌ధా, సాయి వరుణ్ ✆ 93983 36779.

గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడీ+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 8న. ✆ 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ గోదావరి జోన్
రైతు ధర రూ. 3.56 పై॥
★ తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.56 పై॥

పరిశోధనలపై అవగాహన కల్పించాలి: డీఈవో రేణుక



ప్రదర్శనను తిలకిస్తున్న డీఈవో రేణుక

ఉల్లంపర్రు (పాలకొల్లు గ్రామీణ), న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతోపాటు శాస్త్ర సాంకేతిక పరిశోధనలపై ఇప్పటినుంచే అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని జిల్లా విద్యాశాఖాధికారిణి సీవీ రేణుక అన్నారు. మండలంలోని ఉల్లంపర్రు పాఠశాలలో నిర్వహిస్తున్న విద్య, వైజ్ఞానిక ప్రదర్శనను ఆమె శనివారం సందర్శించారు. విద్యార్థుల నుంచి ప్రదర్శనల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు బోధన సమయంలోనే సైన్సు పరిశోధన, వాతావరణ, ఆరోగ్య అంశాలపై వచ్చే మార్పులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. శాస్త్రీయ విభాగంలో విద్యార్థులను చైతన్యవంతులుగా తీర్చిదిద్ది పరిశోధనల అవసరాన్ని తెలియజేయాలన్నారు. చదువుతోపాటు వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి సృజనాత్మకతను గుర్తించి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. కార్యక్రమంలో భీమవరం ఉప విద్యాశాఖాధికారి మద్దూరి సూర్యనారాయణమూర్తి, ఎంఈవో ముదునూరి రంగరాజు, మాంటిస్సోరీస్ పాఠశాల ప్రతినిధులు మద్దాల రాంప్రసాద్, ఎం. ఎస్. వాసు, ప్రిన్సిపల్ ఎస్. వసంతలక్ష్మి పాల్గొన్నారు.

1న 'డయల్ యువర్ కలెక్టర్' రద్దు


ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జనవరి 1న 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు డీఆర్వో కె. హైమావతి తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంతో పాటు జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశాన్ని రద్దుచేసినట్లు చెప్పారు. ఉదయం 10.30 గంటలకు మీకోసం కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)


వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫాం ధర 91 రిటైల్ ధర -106, లైవ్ విత్ స్కిన్ - 148, లైవ్ స్కిన్‌లెస్ - 175

నిమ్మకాయల ధరలు



ఏలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం నిమ్మకాయల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

గరిష్ఠం	రూ.	1500
మోడల్ (సగటు)	రూ.	1200
కనిష్ఠం	రూ.	800



చేపల ధరలు (భీమవరంలో)


(కిలో రూపాయల్లో)

శీలవతి	- రూ. 100
బొచ్చె	- రూ. 105
మోసు	- రూ. 50
ఫంగస్	- రూ. 55
కొర్రమేను	- రూ. 340
పండుగప్ప	- రూ. 380
పీతలు	- రూ. 570

వనామీ రొయ్యలు

20 కౌంటు	- రూ. 700
30 కౌంటు	- రూ. 420
40 కౌంటు	- రూ. 400
50 కౌంటు	- రూ. 350
60 కౌంటు	- రూ. 300
70 కౌంటు	- రూ. 280
80 కౌంటు	- రూ. 250
90 కౌంటు	- రూ. 230
100 కౌంటు	- రూ. 210

బంగారం, వెండి ధరలు




10 గ్రాములు	30-12-17	29-12-17
22 క్యారెట్లు	రూ.28,245	రూ.28,025
24 క్యారెట్లు	రూ.30,200	రూ.29,930
వెండి కిలో	రూ.39,320	రూ.38,980

పాలకొల్లు కొబ్బరి మార్కెట్



కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్ద సైజు	8,500
పాత కాయ చిన్న సైజు	7 వేలు
పాత కాయ రాశి (పెద్ద,చిన్న సైజు)	8,000
కొత్త కాయ పెద్ద సైజు	7,600
కొత్త కాయ చిన్న సైజు	6,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్న సైజు)	7,000
గండేరా పెద్ద సైజు	6,600
గటగట పెద్ద సైజు	5,200



వసతి..
రూ.500: ఫిబ్రవరి 14, 15, 21, 22, 27, 28న ఖాళీలున్నాయి.
రూ.100: ఫిబ్రవరి 14, 15, 21, 22, 27, 28న ఖాళీలున్నాయి.
శ్రీనివాసం(రూ.200): ఫిబ్రవరి 14, 15, 21, 22, 27, 28న ఖాళీలున్నాయి.
రూ.300 (శీఘ్ర దర్శనం): జనవరి 9 నుంచి 12 వరకు, 19 నుంచి 22 వరకు, 28 నుంచి 30 వరకు, ఫిబ్రవరి 2 నుంచి 28 వరకు ఖాళీలున్నాయి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు
ఏలూరు: 08812-232073
(ప్రతి మంగళవారం సెలవు)
వెబ్‌సైట్: www.ttdsevaonline.com

వెనామి రొయ్యపిల్ల
నెల్లూరు, గూడూరు, చెన్నై, పాండిచ్చేరి కోస్తులోని హేచరీలలో వెనామి సీడ్ కోసం సంప్రదించండి.
91002 27277

జ్ఞాపకాల తడి.. ఆశల సవ్వడి



కొత్తగా రెక్కలొచ్చేనా..

కొత్త సంవత్సరానికి శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రధానమైనవి పూలగుత్తులు. ఈ ఏడాది ఏర్పడిన వర్షాభావం కారణంగా చాలా వరకు పూల దిగుబడి తగ్గడంతో ప్రస్తుతం మార్కెట్లో పూల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అయినప్పటికీ పూల వ్యాపారులు బెంగళూరు, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాల నుంచి వినూత్న రకాల పూలను తెప్పించి గుత్తులను తయారు చేసి మార్కెట్లో విక్రయించడానికి సిద్ధమవుతున్నారు. గతంలో నగరాలు, పట్టణాల్లో మాత్రమే నూతన సంవత్సర హడావుడి కనిపించేది. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి మారిపోయింది. గ్రామాల్లో కూడా నూతన సంవత్సర హడావుడి ఎక్కువగానే కనిపిస్తోంది. జనవరి ఒకటి కోసం అప్పుడే ఆపిల్స్, కేకులు, మిఠాయిలు క్రమంగా మార్కెట్‌కు వచ్చి చేరుతున్నాయి.


పూలు


అమ్మకానికి సిద్ధంగా వివిధ రకాల కేక్


గ్రీటింగ్

న్యూస్‌టుడే - నిడదవోలు

నూతన సంవత్సరం వచ్చిందంటే గ్రీటింగ్స్‌కు ఎంతో ప్రాధాన్యం ఉండేది. రానురాను కొత్త తరహా బహుమతుల కొనుగోలుకే ప్రజలు ప్రాధాన్యం. మనం ఎవర్నికైనా బహుమతి ఇస్తున్నామంటే అందులో తమ మనోభావాలు ప్రస్ఫుటమవుతాయంటారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలు తమ భావాలకు తగ్గ బహుమతులు కొనుగోలు చేస్తున్నారు. జీవితంలో జరిగే ప్రతీ సంఘటనను కాగితాలపై నిక్షిప్తం చేసుకునేందుకు ఉపకరించే దైనందినలు ఈ ఏడాది కొంత వరకు కొత్తదనాన్ని సంతరించుకున్నాయి. దైనందినలు రూ. 200 నుంచి రూ. 1500 వరకు ధర పలుకుతున్నాయి. అధికారులు, రాజకీయ నాయకులు, పెద్ద తరహా వ్యక్తులకు బహుమతిగా ఇవ్వడానికి డ్రైఫ్రూట్స్‌తో ప్రత్యేక ప్యాక్‌లుగా తయారు చేసిన నూతన సంవత్సర బహుమతులు ముచ్చట గొలుపుతున్నాయి. ప్లాస్టిక్ పూలు, వెదురుతో అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన కృత్రిమ పుష్పగుచ్ఛాలు, డ్రై బొకేస్‌లు దొరుకుతున్నాయి. కొత్త సంవత్సరం రాకను పురస్కరించుకుని పట్టణాల్లో హోటళ్లు, రెస్టారెంట్‌లను విద్యుత్తు దీపాలతో అందంగా ముస్తాబు చేస్తున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బిర్యానీ, ఐస్‌క్రీంలు, కేక్‌లకు ప్రత్యేక ఆఫర్లు ప్రకటిస్తున్నారు. అలాగే కేక్ కొన్నవారికి రూ.50 విలువ గల 500 మి.లీ ఫ్యామిలీ ప్యాక్ ఐస్‌క్రీంను ఉచితంగా అందించే ఏర్పాట్లు చేస్తున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని దేవాలయాలకు సొబగులు దిద్దారు. పలు చర్చిల్లో ఆదివారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు.

అంతంతమాత్రంగా గ్రీటింగ్స్ విక్రయాలు..

నూతన సంవత్సరానికి సంబంధించి చరవాణి, సామాజిక మాధ్యమాల ద్వారా సంక్షిప్త సందేశాలను పంపేందుకు ఎక్కువ మంది మక్కువ చూపుతుండటంతో గ్రీటింగ్‌ల విక్రయం అంతంతమాత్రంగానే ఉంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ నూతన సంవత్సర సందేశాలు తెలిపే సంక్షిప్త సందేశాలను ఒకరి నుంచి ఒకరికి పంపుతూ ముందస్తు శుభాకాంక్షలు చెబుతున్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం తెలిసిన వారైతే అంతర్జాలంలో ఎక్కువ సమయం కేటాయిస్తూ ఈ మెయిల్స్ పంపుతూ చాటింగ్ చేస్తూ కొత్త స్నేహాలకు హస్తం అందిస్తున్నారు. గ్రీటింగ్స్ ధరలు గతేడాది పోల్చితే 10 నుంచి 15 శాతం పెరిగినట్లు వ్యాపారులు అంటున్నారు. ఆదివారం రాత్రికి ఇప్పటి నుంచే పక్కా ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

నవవత్సరమా...

ఏదో కోల్పోతున్నామన్న ఆవేదన
మరేదో సాధించాలన్న తపనలో ఉన్న
మా కనులు ఆశగా నిరీక్షించే
అందమైన రూపానివి
మా ఊహల ప్రపంచానికి
అద్భుతమైన హరివిల్లువి
ఎవరి కోసం ఆగవు
ఎవరినీ రమ్మనవు
చిక్కటి చీకటి చీల్చుకుంటూ
జనుల జీవితాల్లో వెలుగులు
నింపాలని ఆకాంక్షిస్తూ
నీవు అడుగిడే వేళ
మా గుండెల్లో ఏదో తెలియని సవ్వడి
నీరాకతో సాగాలని అన్ని రోజులూ
నిత్య వసంతంలా
గడవాలి మా జీవితాలు
నిత్య సంతోష సరాగాలుగా...

- వేమూరి శ్రీనివాస్

భవితకు జవసత్వం

ఆలోచనలో నూతనత్వం..

ప్రకాశం చౌక్ (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే : మనం వేసే అడుగు లక్ష్యం వైపు ఉంటే భవిష్యత్తు అంతా వేడుకే అంటోంది యువత. ఎంచుకున్న లక్ష్యం ఏవిధంగా సాధించాలి? ఉపాధి ఎలా అందుకోవాలనేది? ఏడాది పొడవునా గుర్తు చేసుకోవాలి. కొన్నిసార్లు ప్రగతిని పునఃపరిశీలన చేసుకోవాలి అంటున్నారు. కొత్త ఏడాదికి ఆహ్వానం పలకడమే కాకుండా మన ఆశయానికి స్వాగతం పలకాలి అంటోంది.

ఒలింపిక్స్ లక్ష్యం



పరుగు పందెంలో 100 మీటర్ల విభాగంలో ఇప్పటికే జాతీయస్థాయిలో గుర్తింపు పొందా. పతకాలు సొంతం చేసుకున్నా. ఈ ఏడాది నిర్వహించే అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజేతగా నిలిచి ఒలింపిక్స్‌లో పాల్గొనాలనేది లక్ష్యం. ఇందుకు ఒక ప్రణాళికను ఇప్పటికే తయారు చేసుకున్నా. - సర్వజ్ఞ

కిరణ్‌బేడి అడుగు జాడల్లో



కిరణ్‌బేడీని ఆదర్శంగా తీసుకుని ఎందరో మహిళలు పోలీస్ శాఖలో చేరారు. సమాజానికి నా వంతు సేవ చేయాలనే తపనతో ఐపీఎస్ అవుతా. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న తరుణంలో నేను నా ప్రయత్నం ఈ ఏడాది నుంచే మొదలు పెడతా.

- చెరుకూరి కిరణ్మయి

సేవలతో ముందడుగు



పుట్టిన రోజు, వివాహ వేడుకల సమయాల్లో ఖర్చు తగ్గించి దాంట్లో కొంత పేదలకు ఖర్చు చేయాలని నా బంధువులకు, మిత్రులకు సూచిస్తుంటాను. వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాల్లో సేవలు మరింత విస్తరిస్తా. అది జనవరి ఒకటో తేదీ నుంచి మొదలు పెడతా. వృద్ధాశ్రమంలో వృద్ధులతో కేకు కోయించి వారి సంతోషాన్ని పంచుకుంటా.

- ఎస్.నిహారిక



2017లో కొన్ని పరిణామాలు

న్యూస్‌టుడే -ఏలూరు అర్బన్

- ఆర్టీసీ ఏలూరు డిపోలో నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్ తనిఖీలను జులైలో నిర్వహించారు.
- ఏడాది వ్యవధిలో ఇద్దరు డీఈవోలు మారారు.
- డ్వామాకు రెగ్యులర్ పీడీగా గణేష్‌కుమార్ నియమితులయ్యారు.
- ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సాధారణ బదిలీల ప్రక్రియలను నిర్వహించారు.
- ఖజానా చెల్లింపులపై ఏడాదికాలంలో నాలుగైదుసార్లు ఆంక్షలను ప్రభుత్వం విధించింది.
- ప్రభుత్వ ఉద్యోగులకు, కలెక్టర్‌కు మధ్య ఫిబ్రవరి మాసంలో కొద్దిరోజులపాటు వివాదం సాగింది.
- ఫిబ్రవరిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.
- జిల్లాలో శాశ్వత ప్రాతిపదికన 42 మంది ఎంఈవోలను నియమించారు.
- ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్లు నిర్వహించలేదని 931 మంది ప్రధానోపాధ్యాయులకు, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుచేయలేదని 334 మంది ప్రధానోపాధ్యాయులకు తాఖీదులు జారీచేయడం వివాదాస్పదం అయింది.
- పదో తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలు కొన్నిటిలో సీసీ కెమెరాలను ఏర్పాటుచేశారు. ఏలూరులోని ఒక పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాల కేబుళ్లను గుర్తుతెలియని వ్యక్తులు కత్తిరించారు.
- వృత్యంతర శిక్షణ నిమిత్తం సంయుక్త కలెక్టర్ ఢిల్లీ వెళ్లివచ్చారు.
- దూరవిద్య పరీక్షల్లో నకిలీ అభ్యర్థులు పరీక్షలు రాస్తుండగా గుర్తించారు.
- అంతర్జాతీయస్థాయి కరాటే పోటీల్లో కుక్కునూరు కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు బహుమతులు సాధించారు.
- హేతుబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా 62 ప్రభుత్వ పాఠశాలలను మూసేశారు.
- ఆంధ్ర, తెలంగాణ విభజన అనంతరం తొలిసారిగా జిల్లా నుంచి తెలంగాణ ప్రాంతానికి కొన్ని బస్సులను రద్దుచేశారు.
- జ్ఞానభూమి వెబ్‌పోర్టల్‌లో అన్ని విద్యాలయాల సమగ్ర సమాచారాన్ని నిక్షిప్తం చేశారు.
- సీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఇస్రో ప్రతినిధుల ఆధ్వర్యంలో నమూనా రాకెట్ల ప్రదర్శనను నిర్వహించారు.

ఏలూరు నగరం, నేరవార్తలు, న్యూస్‌టుడే

2017 సంవత్సరం మరికొన్ని గంటల్లో ముగియనుంది. ఈ ఏడాది ఎన్నో అనుభూతులు, తీపిగుర్తులు, మరెన్నో చేదు గుళికలు. ప్రధానంగా జిల్లా ప్రజలను నడిపించే వివిధ ప్రభుత్వశాఖల్లోనూ మంచి, చెడులు చోటు చేసుకున్నాయి. కొత్త సంవత్సరంలోకి అడుగిడుతున్నవేళ గత స్మృతులను ఒక్కసారి మననం చేసుకుందాం.

ఈ ఏడాది జిల్లాలో రోడ్డుప్రమాదాల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జనవరిలో జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. జిల్లాలో జాతీయ రహదారిలో ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక వాహనాలను కేటాయించారు. రహదారి వెంబడి ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటిని బ్లాక్‌స్పాట్‌లుగా సూచించి అక్కడ ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ విషయంలో జాతీయ రహదారి భద్రతా విభాగం, జిల్లా పోలీసులు, ఆర్టీఏ అధికారులు సంయుక్తంగా కృషి చేశారు. ఫలితాలు కూడా సాధించారు. దీనికారణంగా జాతీయ రహదారిలో మరణాలు తక్కువగా నమోదు అయ్యాయి.

చోరీల నివారణకు యాప్



చోరీలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు చేపట్టిన చర్యలు సఫలీకృతం అయ్యాయి. లాక్డ్‌హౌస్, మానిటరింగ్ సిస్టం యాప్‌ను ప్రత్యేకంగా రూపొందించి దొంగలను పట్టుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఊళ్లకు వెళ్లే ప్రజలు పోలీసులకు సమాచారం అందిస్తే వారి ఇళ్లవద్ద ప్రత్యేకంగా రూపొందించిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు. దాని మానిటరింగ్ సిస్టంను ఆయా పోలీస్ స్టేషన్లలో పొందుపరిచారు. ఈ నేపథ్యంలో తాళంవేసి ఉన్న ఇంటికి దొంగలు వెళితే సీసీ కెమెరాల ద్వారా సంబంధిత పోలీసు స్టేషన్‌కు సంకేతాలు వెళతాయి. దీంతో పోలీసులు అప్రమత్తమై త్వరితగతిన అక్కడికి చేరుకుని దొంగలను పట్టుకుంటారు. ప్రస్తుతం దీనిపై జిల్లాలోని ప్రజలకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు.

తాగునీటి కొరత లేకుండా



2017 వేసవి మూడునెలలు ముందస్తు చర్యలు చేపట్టడంతో ఎక్కడా తాగునీటి సమస్యలేకుండా చూడగలిగారు. గతంలో ప్రతీఏటా ఎక్కడోచోట తాగునీటి కేకలు వినిపించేవి. గత వేసవిలో మాత్రం అలాంటి సమస్య వచ్చిన దాఖలాలులేవు. అలాగే వివిధ ప్రాజెక్టులు అందుబాటులోకి రావడంతో అభివృద్ధి పనులు వేగిరం జరిగాయి. సత్య సాయి సిబ్బందికి జీతాలు ఇవ్వలేదని వారు ఆందోళనబాట పట్టినా తర్వాత నిధులు చెల్లించడంతో పరిస్థితి అందుబాటులోకి వచ్చింది.

డబుల్‌బెడ్‌రూంలకు ఆదరణ




జిల్లాలో మూడేళ్లలో గృహనిర్మాణం ప్రారంభమైంది. జిల్లాకు 56 వేల గృహాల వరకు మంజూరయ్యాయి. పాలకొల్లు, భీమవరం, తాడేపల్లిగూడెంలలో ప్రత్యేక పథకం కింద పక్కా ఇళ్లు నిర్మిస్తున్నారు. జిల్లాలో గతంలో ఇందిరమ్మ ఇళ్లు చిన్నచిన్న పెట్టెల్లా నిర్మించారు. అయితే ప్రస్తుతం నిర్మిస్తున్న ఇళ్లు కాస్త విశాలంగా డబుల్ బెడ్‌రూంలతో నిర్మిస్తుండటంతో ఒక చిన్నపాటి కుటుంబం నివసించడానికి అవసరమైనట్లుగా ఇళ్లు నిర్మితమవుతోంది. జిల్లాకు ఇప్పుడు ఎక్కువ సంఖ్యలో గృహాలు మంజూరు చేయడంతో ఎక్కువమంది లబ్ధిదారులకు న్యాయం చేయడానికి వీలు కలిగింది. గతంలో ఇందిరమ్మ పేరిట ఇల్లు ప్రారంభించి, సగంలో నిలిపేసినవాటికి రూ. 25వేల చొప్పున విడుదల చేయడంతో ఊపిరిపీల్చుకున్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతి



జిల్లాలో ఏలూరు గ్రామీణ మండలం వెంకటాపురం పంచాయతీలో మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతి చోటుచేసుకుంది. అప్పటికే కట్టేసిన మరుగుదొడ్లకు రూ. 56 లక్షలు మంజూరు చేయడం ద్వారా నిధులు పక్కదారి పట్టాయి. వీటిపై విచారణ నిర్వహించిన అధికారులు ఒక ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సహా, అప్పటి ఎంపీడీవో, ఆరుగురి కార్యదర్శులు సస్పెండ్ అయ్యారు. ఆచంట నియోజకవర్గంలోనూ ఇలాంటివి వెలుగుచూశాయి.

పూర్తిగా అందని రుణమాఫీ



జిల్లాలో వ్యవసాయశాఖ పరిధిలో ఈ ఏడాది రెండుదఫాలుగా రుణమాఫీ చేశారు. అయితే రుణమాఫీ వేళ బ్యాంకుల్లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. రుణమాఫీ ప్రకటించినా కొన్ని బ్యాంకులు రుణాల రికవరీకి రైతులను ఇబ్బందిపెట్టడంతో రైతులు ఆందోళన చెందారు. యాంత్రీకరణ పేరిట ట్రాక్టర్లు, ఇతర వాహనాలను రైతులకు అందచేశారు. వాటిలో అస్మదీయులకే అధికంగా ఇచ్చారన్న ఆరోపణలు ఎదురయ్యాయి. కౌలు రైతులకు రుణాలు ఇవ్వడంలో ఈ ఏడాది వెనకడుగు పడింది.

ఆదుకున్న పట్టిసీమ

జిల్లాలో పోలవరం కుడికాలువ మీద నిర్మించిన పట్టిసీమ ప్రాజెక్టు రాష్ట్రంలోని కృష్ణా, రాయలసీమ, కృష్ణా, ఏలూరు కాలువ కింద పొలాలకు నీరు అందించడానికి దోహదపడింది. అలాగే పోలవరం నిర్వాసితులకు మేలైన ప్యాకేజీ ఇచ్చి ఆదుకుంది. జిల్లాలో గత రబీలో వంతులవారీ విధానాన్ని సక్రమంగా అమలుచేసి నీటి ఇబ్బంది తలెత్తకుండా చేయగలిగారు. ఇటీవల ఈఈలకు ఎస్ఈలుగా పదోన్నతులు రావడం, ఇప్పుడు డీఈలకు ఈఈలకు పదోన్నతులు ఇవ్వడం హర్షించదగ్గ పరిణామం. జిల్లాలో నూతనంగా ఎంపీహెచ్‌ఈలను నియమించారు. వీరు గ్రామాల్లోకి వెళ్లి నివేదికలు తీసుకురావడం, ప్రకృతి వైపరీత్యాలవేళ క్షేత్రస్థాయిలోకి వెళ్లి నష్టాలు గణించడం, అక్కడ చిత్రాలను అప్‌లోడ్ చేయడం వంటివి చేయడంతో వ్యవసాయశాఖకు పక్కా సమాచారం వచ్చింది. రైతులకు సకాలంలో విత్తనాలు అందించడం ద్వారా రైతులకు మేలు చేశారు. రెండంకెల వృద్ధి సాధించారు.



చోరీలు... ఆత్మహత్యలు



జిల్లాలో ఆత్మహత్యల సంఖ్య పెరిగింది. అదే విధంగా చోరీలు జోరు కొనసాగింది. అంతకుముందు సంవత్సరాలతో పోల్చితే హత్యలు కొంత తగ్గినా హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. పట్టపగలే నరికి చంపడం వంటి ఘటనలు జిల్లా ప్రజలను కలవరపరిచాయి. యువతులు, బాలికల అదృశ్యం కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. వారు ఆచూకీ అంతుపట్టకపోవడంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లుతున్నారు. 2017లో 47 హత్యలు, 81 హత్యాయత్నాలు చోటుచేసుకోగా, 2016లో ఎక్కువగా 56హత్యలు జరిగాయి. 2017లో 181మంది పిల్లలు అదృశ్యమయ్యారు. 313మంది మహిళలు, 184మంది పురుషులు అదృశ్యమైనవారి జాబితాలో ఉన్నారు. 317మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వీరిలో ఈ సంవత్సరం మేనెలలో తంగెళ్లమూడి పంచాయతీలో బీడీకాలనీ సమీపంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మహిళలు, ఇద్దరు పిల్లలు విషం తీసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మూడ్రోజులకుగానీ ఈ విషయం వెలుగుచూడలేదు. కృష్ణాజిల్లా నూజివీడుకు చెందిన కొందరు దెందులూరు మండలం ఒక గ్రామంలో శుభకార్యానికి హాజరై తిరిగి వస్తుండగా డ్రైవరు మద్యం తాగి ఉండటంతో వాహనం అదుపు తప్పి రోడ్డుపక్కన ఉన్న చెరువులోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతిచెందారు. ఇటీవల వారంరోజుల క్రితం భీమడోలు మండలానికి చెందిన కూలీలు ఆటోలో వస్తుండగా, వెనక నుంచి ఆటో ఢీకొంది. ప్రమాదంలో ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు, ఒక బాలుడు చనిపోయారు. చింతలపూడి ఎస్సై సైదా నాయక్ కుటుంబం సహా ఆసుపత్రి పనినిమిత్తం ఏలూరు వస్తుండగా, మార్గమధ్యంలో కారు చెట్టును ఢీకొనడంతో సైదా నాయక్ ఘటనా స్థలంలోనే చనిపోగా, అతని భార్య ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసింది. ఈ ఏడాది 404 ఇంటి దొంగతనాలు జరిగాయి. రికవరీలు కూడా ఈ ఏడాది పెద్ద సంఖ్యలో పోలీసులు సాధించగలిగారు.

వైద్యుల నియామకం

జిల్లాలో వైద్యశాఖలో వైద్యుల కొరతను అధిగమించేందుకు జిల్లా యంత్రాంగం 56 మంది ఒప్పంద వైద్యులను నియమించింది. వీరిని ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నియమించారు. వైద్యశాఖలో బయోమెట్రిక్ విధానాన్ని అమల్లోకి తీసుకురావడం ద్వారా 30శాతం హాజరును పెంచగలిగారు. సేవలు కూడా కొంత వరకు మెరుగుపడ్డాయి.



నకిలీల గోల

జిల్లా వైద్యఆరోగ్యశాఖలో ఐదునెలల క్రితం ఒప్పంద పురుష ఆరోగ్య కార్యకర్తల నియామకాలు చేపట్టారు. డీఎంహెచ్‌వో సీక్రెట్ కీని ఉపయోగించి ఆరుగురికి నకిలీ ధ్రువీకరణ పత్రాలను ఇవ్వగా, వారు విధుల్లో చేరుతున్న దశలో దొరికిపోయారు. ఈ వ్యవహారంలో ముగ్గురు వ్యక్తుల హస్తం ఉందని గుర్తించిన అధికారులు పోలీసులకు కేసు అప్పగించగా, వారిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. విచారణ కొనసాగుతోంది.

జోరుగా హుషారుగా..!


ఏలూరులో వస్త్ర విక్రయాలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలకడానికి ఏలూరు నగరవాసులు సన్నద్ధమవుతున్నారు. యువత నూతన దుస్తులు, ఇతర సామగ్రి కొనుగోళ్లలో తలమునకలై ఉన్నారు. పెద్ద, చిన్న దుకాణాల నిర్వాహకులంతా వివిధ రకాల రాయితీలు ప్రకటించడంతో విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మొత్తానికి నగరంలో సందడి వాతావరణం నెలకొంది. దుకాణాలతో పాటు హోటళ్లు, కార్యాలయాలు, చర్చిలు, దేవాలయాల ప్రాంగణాలన్నీ రంగురంగుల విద్యుత్తు దీపాలతో కాంతులీనుతున్నాయి.

జిల్లా కేంద్రమైన ఏలూరులో ప్రస్తుతం వస్త్ర, చెప్పులు, అలంకరణ, గృహోపకరణ, ఆభరణాల దుకాణాలన్నీ కళకళలాడుతున్నాయి. వస్త్రాలపై 20 నుంచి 60శాతం వరకు రాయితీలు ఇస్తున్నారు. రూ.100కే టీషర్టు, రూ. 600కే జీన్స్‌ప్యాంట్, రూ.120కే ఫ్రాక్, 50 శాతం రాయితీతో పట్టుచీరలు.. ఇలా భారీ రాయితీలతో అమ్మకాలు జరుపుతున్నారు. కొన్ని దుకాణాల్లో అయితే ప్రతి కొనుగోలుపై గిఫ్ట్‌కూపన్లు, క్యాష్‌బ్యాక్ కూపన్లు ఇచ్చి వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. ఇక మహిళలు అలంకరణ సామగ్రి, గృహోపకరణాల కొనుగోళ్లపై దృష్టి పెట్టడంతో ఆ దుకాణాలు కూడా కిటకిటలాడుతున్నాయి. గాజులు, బొట్లు, గోళ్లరంగులు, గోరింటాకు వంటివి ఎక్కువగా అమ్ముడుపోతున్నట్లు వన్‌టౌన్‌కు చెందిన ఓ వ్యాపారి తెలిపారు. మరోపక్క గ్రీటింగ్‌కార్డులు, స్వీట్ ప్యాకెట్లు, కీచైన్‌లు, ఇతర బహుమతుల విక్రయాలు కూడా తదితరాలు జోరుగా ఉన్నాయి.


మార్కెట్‌లో విక్రయానికి ఉంచిన రంగులు


బంగారం దుకాణంలో అమ్మకాలు

నవ.. విజయీభవ

న్యూస్‌టుడే - దుర్గాపురం (భీమవరం పట్టణం)

నూతన సంవత్సరం అంటే కొత్త ఆశలు.. కొంగొత్త ఆలోచనలు. విద్యార్థుల్లో మాత్రం ఏడాది మొదటి నుంచి ఒకటే ఒత్తిడి. పరీక్షలు ఎలా రాస్తామో.. ఏ ర్యాంకు వస్తుందోనని ఆందోళన చెందుతారు. ప్రణాళికతో ముందడుగు వేసి కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించండి అంటున్నారు ఈ విద్యార్థినులు. పదో తరగతి, ఇంటర్మీడియట్ అనేవి ఉన్నత చదువులకు ప్రధాన మెట్లు. అక్కడ విజయం సాధిస్తే జీవితాన్నే విజయపథంలో నడిపించవచ్చు అంటున్నారు.

భయం వద్దు



పాఠశాల విద్యార్థుల్లో ఎక్కువ మందికి ప్రధాన పరీక్షలంటే భయం. పదో తరగతిలో నేను కూడా అలాగే భయపడ్డా. లెక్కలు, సైన్సు, సోషలు పరీక్షల సమయానికి భయం పోయింది. దాంతో ఆ సబ్జెక్టుల్లో మంచి మార్కులు వచ్చాయి. ఇంటర్‌లో భయాన్నే దూరం చేయడంతో మంచి ర్యాంకుతో ఉత్తీర్ణత సాధించి ఇంజినీరింగ్‌లో చేరా. - బొగ్గవరపు గౌతమి, దొర్నాల

ఉన్నత విద్యకు మార్గం



పదిలో అత్యధిక మార్కులకు లెక్కలు, సోషల్‌తో పాటు తెలుగు, హిందీపై దృష్టి ఉంచండి. చాలా మంది తెలుగులో వెనుకబడి పోతున్నారు. ఆ ప్రభావం ర్యాంకులపై కనిపిస్తుంది. రెండు నెలలు ఉంది కాబట్టి ఇప్పట్నుంచి కష్టపడి ఉన్నత విద్యకు మార్గాలు వేసుకోండి. - బి.శరణ్య, ఇంజినీరింగ్, రాజమహేంద్రవరం

ఒత్తిడికి గురికావద్దు



సమయం ఉన్నప్పుడు పట్టించుకోరు. పరీక్షలు సమీపించిన తర్వాత ఆందోళనతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అలా కాకుండా ఇష్టపడి చదివి మంచి ర్యాంకులతో కుటుంబ సభ్యులందరికీ కానుక ఇవ్వండి. - బి.అనూష, మార్కాపురం



హాయ్! బుజ్జీ!!

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

ఎన్నెన్నో గుర్తులు!

హాలీవుడ్ హీరో...



మెరిశాడు!

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నాలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.

జీవి కొంచెం... ఆయువు ఘనం!



ఆశ్చర్యపరిచింది!

శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!

కొత్త కొత్త చాక్లెట్!



ఊరించింది!

చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారుచేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.

గిరగిరా తిప్పేసింది!



ఆటాడించింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైందీ ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.

ఆకు కాదిది జీవి..



మాయ చేసింది!

ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.

పే...ద్ద ఫెర్రిస్ వీల్!



కిక్కిచ్చింది!

మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మనకెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.



అలరించింది!

ఎమోజీల సందడి..

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మేసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లేడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావభావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.

ఎంత పనిచేసింది!



భయపెట్టింది!

ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్క్‌లతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.

బంతి.. బంతికి ఉత్కంఠ

భీమవరంలో రసవత్తరంగా క్రికెట్ పోటీలు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: బంతి. . బంతికి ఉత్కంఠ. ఎవరు గెలుస్తారు? ఎవరెన్ని పరుగులు చేస్తారు. ఇదే ప్రస్తుతం భీమవరంలోని కేజీఆర్ఎల్ కళాశాల క్రీడా మైదానంలో నెలకొన్న క్రికెట్ సందడి. నారాయణ విద్యాసంస్థల సహకారంతో జరుగుతున్న 'ఈసీసీ- 2017' క్రికెట్ పోటీలు ఎంతో రసవత్తరంగా జరుగుతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి పాల్గొంటున్న క్రికెట్ జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. గెలుపు కోసం రెండు జట్లు పోటీపోటీగా తలపడుతున్నాయి. శనివారం మూడు మ్యాచ్‌లు జరిగాయి.

ఆరు ఓవర్లలోనే గెలుపు

మూడో మ్యాచ్‌లో జీవీఐటీ ఇంజినీరింగ్ కళాశాల (తుందుర్రు) జట్టుపై భీమవరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (పెన్నాడ) జట్టు విజయకేతనం ఎగురవేసింది. మొదట బ్యాటింగ్ చేసిన జీవీఐటీ జట్టు నిర్ణీత ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 62 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన భీమవరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు 6 ఓవర్లలో నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి 63 పరుగులు చేసి విజయం సొంతం చేసుకుంది.



విజయం సాధించిన భీమవరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు

ఏడు వికెట్ల తేడాతో జయభేరి

తొలి మ్యాచ్‌లో స్వర్ణాంధ్ర ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎస్ఐఈటీ) జట్టుపై స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఎస్‌సీఈటీ) జట్టు ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఎస్ఐఈటీ జట్టు నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 51 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన ఎస్‌సీఈటీ జట్టు 8.2 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 52 పరుగులు చేసి విజయం సాధించింది. గెలిచిన జట్టులో భాస్కరరాజు 2 ఓవర్లు బౌలింగ్ చేసి నాలుగు పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు తీశాడు. ఎం.ప్రవీణ్‌కుమార్ 2 ఓవర్లు వేసి 8 పరుగులు ఇచ్చి 2 వికెట్లు సాధించాడు.



విజయం సాధించిన స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ జట్టు

విష్ణు కళాశాలదే విజయం

రెండో మ్యాచ్‌లో ఎస్‌వీకేపీ డాక్టర్ కేఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల (పెనుగొండ) జట్టుపై విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (భీమవరం) జట్టు విజయం సాధించింది. ఎస్‌వీకేపీ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 55 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన విష్ణు కళాశాల జట్టు 8.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 60 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది.



గెలుపొందిన విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ

సీఆర్‌రెడ్డి డిగ్రీ కళాశాల జట్టు గెలుపు

ఉదయం జరిగిన పోటీల్లో ఏలూరు సీఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల జట్టు, తాడేపల్లిగూడెం శ్రీవాసవి డిగ్రీ, పీజీ కళాశాల జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన వాసవి జట్టు బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన సీఆర్ రెడ్డి జట్టు పది ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టానికి 95 పరుగులు చేసింది. పి.వివేక్ ఆరు ఫోర్లతో 42 పరుగులు, జివి రామసాయి రెండు ఫోర్లతో 25 పరుగులు చేశారు. బి.శివ మూడు వికెట్లు, ఎస్‌కె ఆల్తాఫ్, ఎన్.సాయికృష్ణలు చెరో రెండు వికెట్లు తీశారు. 96 పరుగులు విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన వాసవి జట్టు 5.3 ఓవర్లలో 28 పరుగులకు ఆల్ అవుట్ అయ్యింది.



సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జట్టు

ఉత్కంఠగా సాగుతున్న ఈసీసీ పోటీలు

దెందులూరు, న్యూస్‌టుడే: నారాయణ విద్యాసంస్థల సహకారంతో జరుగుతున్న 'ఈసీసీ- 2017' క్రికెట్ పోటీలు ఏలూరు ఆశ్రం క్రీడా ప్రాంగణంలో ఉత్కంఠగా సాగుతున్నాయి. శనివారం జరిగిన మ్యాచ్‌లలో సీఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల జట్టు, సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జట్టు, ఏలూరు ఇంజినీరింగ్ కళాశాల జట్లు విజేతలుగా నిలిచాయి.

విజయం సాధించిన సీఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జట్టు

రెండో మ్యాచ్‌లో ఏలూరు సీఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జట్టు, ప్రకాశరావుపాలెం విజిట్ ఇంజినీరింగ్ కళాశాల జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన విజిట్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. పది ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టానికి 50 పరుగులు చేశారు. ఎన్.అజయ్ 12, ఆర్ సునీల్ మూడు ఫోర్లతో 20 పరుగులు చేశారు. రవీంద్ర రెండు వికెట్లు తీశాడు. 51 పరుగులు విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన సీఆర్‌రెడ్డి కళాశాల జట్టు 6.4 ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టానికి 51 పరుగులతో విజయం సాధించింది. ప్రశాంత్ రెండు ఫోర్లతో 13, నీరజ్ 12, రవి కిరణ్ రెండు ఫోర్లుతో 10 పరుగులు చేశారు.



సీఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల జట్టు

ఉత్కంఠపోరులో ఏలూరు ఇంజినీరింగ్ కళాశాల జట్టు విజయం

మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో పెదతాడేపల్లి వాసవి ఇంజినీరింగ్ కళాశాల జట్టు, ఏలూరు ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన ఏలూరు ఇంజినీరింగ్ కళాశాల జట్టు పది ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 50 పరుగులు చేసింది. ఎస్‌జేపీ నారాయణ 14, బి.మనోజ్ 10 పరుగులు చేశారు. 51 పరుగులు లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన వాసవి జట్టు 10 ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టానికి 47 పరుగులు చేయగలిగింది. ఎం.పవన్ కళ్యాణ్ 10, హర్షవర్ధన్ 16 పరుగులు చేశారు. సతీష్ రెండు వికెట్లు తీశాడు. విజయం చివరి బంతి వరకు దోబూచులాడింది. మొదట్లో అంతగా పోటీ ఇవ్వని వాసవి కళాశాల జట్టు మధ్యలో స్కోరు పెరగడంతో విజయంపై ఆశలు పెరిగాయి. చివరి ఓవర్లో 8 పరుగులు చేయాల్సి ఉండగా వికెట్లు పడటంతో పాటు బ్యాట్స్‌మెన్‌లు రాణించలేదు. ఉత్కంఠగా సాగిన ఈ పోరులో చివరికి ఏలూరు ఇంజినీరింగ్ కళాశాల జట్టు విజయం సాధించింది.



ఏలూరు ఇంజినీరింగ్ కళాశాల జట్టు

మ్యాచ్‌ల వివరాలు

31-12-2017 (ఆదివారం) కేజీఆర్ఎల్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, భీమవరం గ్రౌండ్‌లో

ఉదయం 8 గం॥లకు: వి.వి.గిరి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, దుంపగడప X డి.ఎన్.ఆర్. డిగ్రీ కాలేజ్, భీమవరం
ఉదయం 11.00 గం॥లకు: ఆదిత్య డిగ్రీ కాలేజ్, పాలకొల్లు X ఎస్‌సీఐఎం గవర్నమెంట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, తణుకు
మధ్యాహ్నం 2 గం॥లకు: ఎస్‌డీ కాలేజ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, తణుకు X వీఎస్‌కే డిగ్రీ కాలేజ్, భీమవరం

1-1-2018 (సోమవారం) కేజీఆర్ఎల్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, భీమవరం గ్రౌండ్‌లో

ఉదయం 8 గం॥లకు: స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, సీతారాంపురం X విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, భీమవరం
ఉదయం 11.00 గం॥లకు: భీమవరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, పెన్నాడ X 31వ తేదీ ఉదయం 11గం॥లకు గెలిచిన టీమ్‌తో
మధ్యాహ్నం 2 గం॥లకు: కేజీఆర్ఎల్ పీజీ కాలేజ్, భీమవరం X శ్రీ వైఎన్ డిగ్రీ కాలేజ్, నరసాపురం

31-12-2017 (ఆదివారం) ఆశ్రం మెడికల్ కాలేజ్, ఏలూరు గ్రౌండ్‌లో

ఉదయం 8 గం॥లకు: సర్ సీఆర్ రెడ్డి డిగ్రీ కాలేజ్, ఏలూరు X ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఏలూరు
ఉదయం 11.00 గం॥లకు: ఏకేఆర్‌జీ ఇంజినీరింగ్ కాలేజ్, నల్లజర్ల X సర్ సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్, ఏలూరు
మధ్యాహ్నం 2 గం॥లకు: ఆశ్రం మెడికల్ కాలేజ్, ఏలూరు X సర్ సీఆర్ రెడ్డి ఎంబీఏ కాలేజ్, ఏలూరు

1-1-2018 (సోమవారం) ఆశ్రం మెడికల్ కాలేజ్, ఏలూరు గ్రౌండ్‌లో

ఉదయం 8 గం॥లకు: 31వ తేదీ ఉదయం 11గం॥లకు గెలిచిన టీమ్‌తో X 31వ తేదీ మధ్యాహ్నం 2గం॥లకు గెలిచిన టీమ్‌తో
మధ్యాహ్నం 2 గం॥లకు: 1వ తేదీ ఉదయం 8గం॥లకు గెలిచిన టీమ్‌తో X 31వ తేదీ ఉదయం 8గం॥లకు గెలిచిన టీమ్‌తో

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని ఎస్‌పీఎఫ్ డీఎస్పీ(రాజమహేంద్రవరం) డీకేఎస్ రాజు అన్నారు. ఈనెల 27న శ్రీకాకుళంలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణదళం ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ ర్యాలీ శనివారం ఏలూరు చేరుకుంది. ఆశ్రం ఆసుపత్రి వద్ద అదనపు ఎస్పీ వి.రత్న ర్యాలీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీకేఎస్ రాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య సంరక్షణ నినాదంతో ఈ యాత్ర చేపట్టామన్నారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు 1668 కిలోమీటర్ల మేర ఇది కొనసాగుతుందన్నారు. మన చుట్టూ ఉన్న పర్యావరణాన్ని ఎవరికివారే పరిరక్షించుకోవాలని.. దీనిపై చైతన్యం తెచ్చేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ యాత్ర జనవరి 7 వరకు సాగుతుందన్నారు. ఏలూరు చేరుకున్న బృందం ఈనెల 31న అగ్నిమాపక కేంద్రం నుంచి తిరిగి బయలుదేరుతుందని పేర్కొన్నారు. విజయవాడ జోనల్ కమాండెంట్ డాక్టర్ కేవీఎన్ రావు, ఏఆర్ అదనపు ఎస్పీ మహేష్‌కుమార్, ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏలూరు డీఎస్పీ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఉంగుటూరు వద్ద జాతీయ రహదారిలో సైకిల్ ర్యాలీ

పర్సులు దొంగిలించే మహిళలు అరెస్టు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో బస్సులు, ఆటోల్లో ప్రయాణిస్తూ తోటి ప్రయాణికుల బ్యాగులు, చిన్న పర్సుల జిప్‌లను చాకచక్యంగా తెరచి అందులోని నగలు, నగదును దొంగిలిస్తున్న నలుగురు మహిళలను విజయవాడ సీసీఎస్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నూకాలమ్మ, ఉయ్యాల బలుసలమ్మ, ఉయ్యాల మరియమ్మ, తూర్పు గోదావరి జిల్లాకు చెందిన నక్కా కొండమ్మలు కృష్ణా జిల్లా ఆగిరిపల్లిలో తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఆటోలు, బస్సుల్లో ప్రయాణిస్తూ బ్యాగులోని నగదు, నగలను దొంగలించేవారు. ఇలా వీరు విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 15 నేరాలు చేశారు. వీరు శనివారం గవర్నర్‌పేట బీసెంట్‌రోడ్డు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి రూ.5.45 లక్షల విలువ చేసే బంగారం, నగదు స్వాధీనం చేసుకున్నారు.

'యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి'

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని రాష్ట్ర కాపు సంస్థ ఛైర్మన్ సీహెచ్ రామానుజయ చెప్పారు. కాపు సంస్థ ద్వారా మంజూరైన వివిధ యూనిట్ల స్థాపనకు ఎంపికైన లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజయ మాట్లాడుతూ కాపు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం కాపు సంస్థ ద్వారా రుణాలను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. వాటిని సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.10 లక్షల వరకు రుణాలుగా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు యూనిట్లు నెలకొల్పే విధానంపై, తయారుచేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే విధానాలపై శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల ప్రోత్సాహక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ శ్రీనివాస్, బీసీ సంస్థ ఈడీ పుష్పలత తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రామానుజయ

కాపుల సంక్షేమానికి నిధులు: రాష్ట్రంలో కాపుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను కేటాయించిందని రామానుజయ చెప్పారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాపుల్లో చాలా మంది వ్యవసాయదారులుగా ఉన్నందున వారి సంక్షేమానికి కూడా ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతోందని తెలిపారు.

2.95 ఎకరాల్లో సాంస్కృతిక కేంద్ర నిర్మాణం

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో సాంస్కృతిక కేంద్రం పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ భాస్కర్ చెప్పారు. జిల్లా పర్యాటక అభివృద్ధి మండలి సమావేశాన్ని కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించారు. అధ్యక్షత వహించిన భాస్కర్ మాట్లాడుతూ ఏలూరులో రూ.2.95 ఎకరాల స్థలంలో సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు భూమిని గుర్తించినట్లు తెలిపారు. పేరుపాలెం బీచ్ అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక రూపొందించే బాధ్యతలను ప్రైవేటు సంస్థకు అప్పగించినట్లు చెప్పారు. ఎర్రకాల్వ రిజర్వాయర్ పరిసర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.3 కోట్లను మంజూరుచేయగా అందులో రూ.2 కోట్లు విడుదలైనట్లు తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మీ రికార్డింగ్ డాన్స్ ట్రూప్'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ.7:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 1:30, సా.6:30, రా.08:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
★ డా.ఈటీవీ (ఉ.9:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరుముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 º, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 º, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360º, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360º, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360º, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360º, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం-3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

జెమిని: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO: ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

స్టార్ మూవీస్: **ఉదయం:** 06-16 పెర్సీ జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

సోనీ PIX: ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, మధ్యాహ్నం: 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, రాత్రి: 09-14 లూసి, 11-00 హిట్స్.

StarGOLD: ఉదయం: 05-30 లిటిల్ కృష్ణా 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, మధ్యాహ్నం: 01-35 హౌజ్‌ఫుల్ 2, సాయంత్రం: 05-00 సన్ ఆఫ్ సర్దార్, రాత్రి: 07-55 సింగం, 11-00 బజరంగి బాయ్‌జాన్.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. రబీ వేరుశనగలో తిక్కా ఆకుమచ్చ తెగులు నివారణ
2. నాణ్యమైన బెల్లం తయారీ - అధిక బెల్లందిగుబడికి సూచనలు
3. పాలీహౌస్‌లో చామంతి సాగుతో లాభాలు పొందుతున్న రైతు దంపతులు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు



టొమాటోలో నులిపురుగుల నివారణ: డైకోఫాల్ 2 మి.లీ. నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేసుకోవాలి. నేల ద్వారా వ్యాపించే వ్యాధి కారకాలను నియంత్రించేందుకు.. నేలను ఒక నెల ముందు 37 శాతం ఫార్మాల్డిహైడ్‌తో సూక్ష్మజీవి రహితం (స్టెరిలైజేషన్) చేయాలి. మొజాయిక్ వైరస్ బారిన పడిన మొక్కలను వెంటనే పీకి కాల్చి వేయాలి.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

వ్యవసాయ పరిజ్ఞానం - క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
ఎ) మాంగనీసు బి) బోరాన్
సి) సోడియం డి) సున్నం

2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
ఎ) పంటల సాగుకు అవసరమైనవి
బి) పునరుత్పత్తి చేయలేనివి
సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు

3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
సి) అనంతపురం డి) జోధ్‌పూర్

4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
ఎ) వేసవి లోతు దుక్కులు చేసి రెండు, మూడు సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంటమార్పిడి చేయాలి సి) లోతు దుక్కులు చేయాలి డి) పంట విరామం పాటించాలి

5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
ఎ) బయో అక్క్యుమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్
డి) బయోమ్యాగ్నిఫికేషన్

6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు
బి) డిసెంబరు నుండి జనవరి
సి) జనవరి నుండి మార్చి డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు

7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
ఎ) వర్షాకాలం బి) మాఘీ పంట కాలం
సి) చలి కాలం డి) వేసవి కాలము

8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం

9. అగాకర జాతి మొక్కల వ్యాప్తి ప్రత్యుత్పత్తి ఎలా చేస్తారు?
ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా
డి) వీలును బట్టి అన్ని విధానాలలో

10. వేసవి పొద్దుతిరుగుడు పంటలో ముదురు ఆకులు లేత ఆకుపచ్చరంగులోఉండి– మచ్చలుఏర్పడితే సూక్ష్మ పోషక ధాతువు లోపాన్ని సూచిస్తుంది?
ఎ) యశదం బి) మాలిబ్డినం
సి) బోరాన్ డి) సున్నం

11. ఆపిల్ బేర్ ప్రవర్థనం ఎలా చేస్తారు?
ఎ) మొగ్గంట్లు ద్వారా బి) ఛేదనములు (కట్టింగ్స్) సి) విత్తనముల ద్వారా
డి) వేర్లద్వారా

సమాధానాలు:
1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి 6) బి 7) డి 8) బి 9) డి 10) బి 11) ఎ

– కూర్పు: గొంటుముక్కల రామయ్య, కర్నూలు

రబీ మొక్కజొన్న సాగులో మెలకువలు

జిల్లాలోని మెట్ట మండలాల్లో ఈ రబీలో దాదాపు 50 వేల హెక్టార్లలో మొక్కజొన్నను సాగు చేస్తున్నారు. అక్టోబరు నుంచి జనవరి రెండో వారం వరకు విత్తుతారని పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ పిజి.బుజ్జిబాబు తెలిపారు. మొక్కజొన్న విత్తే సమయంలో, పంటదశలో పాటించాల్సిన మెలకువలను వివరించారు.

సాధారణ రకానికి 7 కిలోలు, పాప్‌కార్న్ మాధురి రకాలకు 4 కిలోల విత్తనాలు విత్తనశుద్ధి చేసి ఎకరాలో విత్తాలి. 48 కిలోలు నత్రజని, 24 కిలోలు భాస్వరం, 20 కిలోలు పొటాష్‌ను ఎకరా పైరుకు వెయ్యాలి. పంట 45 రోజులప్పుడు కల్టివేటర్‌తో అంతరకృషి చేసి ఆ తర్వాత బోదె నాగలితో సాలు చేసుకోవాలి. రబీలో చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయి.

★ **గులాబీరంగు పురుగు:** ఇది పత్రహరితాన్ని తినేస్తుంది. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ గుళికలు ఎకరాకు మూడు కిలోలు వాడాలి.

★ **రసంపీల్చే పురుగులు:** 30 రోజులు పైబడిన పైరులో నల్లి, పేనుబంక పురుగు ఆశిస్తాయి. పంట ఎదిగే భాగం నుంచి ఇవి రసాన్ని పీల్చేస్తాయి. వీటి నివారణకు డైమిథోయేట్ లేదా మోనోక్రోటోఫాస్ 2 మి.లీ., నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.



★ **ఆకుమాడు తెగులు:** ఇది ఆశించిన ఆకులపై మచ్చలు కనిపిస్తాయి. నివారణకు 2.5 గ్రా. మాంకోజెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

★ **మసికుళ్లు:** నివారణకు.. పుష్పించే దశ నుంచి పంటకు నీటిఎద్దడి రాకుండా చూడాలి. పూతదశలో ముందుగా పొడతెడులు ఆశిస్తుంది. దీని నివారణకు.. ఒక గ్రాము కార్బెండిజమ్, లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చెయ్యాలి.

★ కండెపైగల పొరలు విడిపోయి గింజ మొదట్లో నల్లటి చారికలకు ఏర్పడటం పంట పరిపక్వతకు సూచన. ఈ దశలో కండెలను మొక్కల నుంచి వేరు చేసి 3, 4 రోజులు ఎండలో ఆరబెట్టాలి. తర్వాత విత్తనాలను యంత్రం సహాయంతో ఒలుచుకుంటే మేలు.

– న్యూస్‌టుడే, చింతలపూడి (ప.గో.జిల్లా)

హత్య చేసి, ఆపై ఆత్మహత్య

☛ పెళ్లి చేసుకోమని ఒత్తిడి చేసిన యువకుడు
☛ భయపడి తరగతి గదిలోకి వెళ్లిన యువతి
☛ బయటకు రాగానే కత్తితో దాడి

కుక్కునూరు, న్యూస్‌టుడే: కుక్కునూరులో విషాదం చోటుచేసుకుంది. శనివారం సాయంత్రం ఊహించని దుర్వార్త వినిపించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఓ యువకుడు యువతిని హత్య చేసి, ఆపై అతనూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇద్దరిదీ కుక్కునూరు కావటం, అందులోనూ సమీప బంధువులు కావటంతో గ్రామంలోని కాపుల బజారు విషాదంలో మునిగిపోయింది. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట పరిధిలోని నెమలిపేట గ్రామంలో జరిగింది. ప్రత్యక్ష సాక్షులు, అక్కడి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. కుక్కునూరుకు చెందిన ఊట్కూరు ప్రవల్లిక నెమలిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యావాలంటీరుగా పనిచేస్తున్నారు. శనివారం పాఠశాల ముగిసే సమయానికి వనమా శ్రీనివాసరావు అనే యువకుడు వచ్చాడు. తనను వివాహం చేసుకోవాలని కోరాడు. దీనిపై ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగినట్లు సమాచారం. అతనితో ప్రమాదం ఉందని గ్రహించిన ప్రవల్లిక పాఠశాల గదిలోకి వెళ్లిపోయి తలుపులు వేసుకుంది. ఆ గదిలో నుంచి తన సోదరుడికి ఫోన్ చేసి పరిస్థితిని వివరించింది. ఆమె సోదరుడు అశ్వారావుపేట నుంచి నెమలిపేటకు చేరుకుని ఆమెను పిలిచాడు. తన సోదరుడు వచ్చాడని ఆమె తలుపులు తీసుకుని బయటకు రాగానే అక్కడే ఉన్న శ్రీనివాసరావు కత్తితో గొంతులో పొడిచాడు. ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. ఆ వెంటనే తన వెంట తెచ్చుకున్న పురుగుల మందును శ్రీనివాసరావు తాగాడు. అతను కూడా క్షణాల్లో ప్రాణం విడిచాడు. ఇదంతా క్షణాల్లో జరిగిపోవటంతో అక్కడున్న వారికి ఏమీ అర్థం కాలేదు. మృతుడు శ్రీనివాసరావు ఐటీఐ చేసి హైదరాబాద్‌లో ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. హైదరాబాద్ నుంచి శనివారం అతను కుక్కునూరుకు వచ్చాడు. మధ్యాహ్నం వరకూ గ్రామంలోనే ఉన్న శ్రీనివాసరావు సాయంత్రం నెమలిపేటకు చేరుకుని ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ప్రవల్లిక తండ్రి కుక్కునూరు వాసి. ఉద్యోగ రీత్యా అశ్వారావుపేటలో ఉంటున్నాడు. ఇద్దరు సమీప బంధువులు కావటంతో ఆమెను పెళ్లి చేసుకోవాలనే కోరిక శ్రీనివాసరావులో ఉందని బంధువులు తెలిపారు. అయితే ప్రవల్లికకు ఇటీవలే వివాహం నిశ్చయమైంది. కొద్దిరోజుల్లో నిశ్చితార్థం జరగనున్న నేపథ్యంలో ఆమె తనకు దక్కదనే కారణంతో ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉంటాడని దమ్మపేట పోలీసులు భావిస్తున్నారు.


కుక్కునూరులో విషాదంలో బంధువులు

సమష్టిగా..శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేద్దాం

☛ కమిటీ ఛైర్మన్ మోహన్‌కుమార్

పట్టిసీమ (పోలవరం), న్యూస్‌టుడే: అఖండ గోదావరి నది మధ్యలో పట్టిసీమలోని వీరేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను సమష్టిగా విజయవంతం చేద్దామని జంగారెడ్డిగూడెం ఆర్డీవో, ఉత్సవ కమిటీ ఛైర్మన్ కె.మోహన్‌కుమార్ అన్నారు. పట్టిసీమలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 12 నుంచి 14 వరకు జరిగే ఉత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై శనివారం సాయంత్రం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరిలో వేసిన ఇసుక మేటలు రాకపోకలకు ప్రధాన అడ్డంకిగా ఉన్నాయని చెప్పారు. దీనిపై సంబంధిత అధికారులతో పాటు స్థానికుల నుంచి సూచనలు కోరారు. డ్రెడ్జింగ్ చేయాలని కొందరు, ఫంటులు ఏర్పాటు చేయాలని కోరారు. పోలవరం డీఎస్పీ ఏటీవీ.రవికుమార్ మాట్లాడుతూ దాదాపు వెయ్యి మంది సిబ్బందిని బందోబస్తు కోసం వినియోగిస్తున్నామని, ఏడు సెక్టార్లుగా విభజించి సెక్టారుకు ఒక డీఎస్పీని నియమిస్తామని పేర్కొన్నారు. ఫంటులు, లాంచీల రాకపోకలు ఎక్కడ నుంచి తిరుగుతాయన్న విషయంపై స్పష్టత వచ్చే సమావేశంలో ఇస్తే అందుకు తగిన విధంగా బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ప్రస్తుతం ఒక ఫంటు మాత్రమే ఉందని, నాలుగు ఫంటులు విజయవాడలో ఉన్నాయని, వాటిని తీసుకువస్తే తప్ప ఇక్కడ ఉత్సవాల నిర్వహణ కష్టమని బోటు పర్యవేక్షకులు జి.ప్రసన్నకుమార్ అన్నారు. నదిలో ఇసుక తొలగిస్తే తప్ప లాంచీలు తిరిగే పరిస్థితి లేదన్నారు. పట్టిసీమ ఉత్సవాలకు వంద బస్సులను రద్దీని బట్టి నడుపుతున్నామని కొవ్వూరు డిపో మేనేజర్ కృష్ణ చెప్పారు. దేవాలయంలో క్యూలైన్లు, పందిళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈవో యూవీ.రమణమూర్తి తెలిపారు. ఇసుక తిన్నెలపై చలువ పందిళ్లతో పాటు, మరుగుదొడ్లు, మహిళలు దుస్తులు మార్చుకునే గదులు, విద్యుద్దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి విజయదత్తు తెలిపారు. మద్యం వెంట తీసుకురాకుండా క్యూలైన్ల వద్దే సంచులు తనిఖీ చేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ సి.భార్గవ అన్నారు. ఉత్సవాల సందర్భంగా మూడు ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కోండ్రుకోట వైద్యాధికారి పి.మురళీకృష్ణ తెలిపారు. ఆర్అండ్‌బీ డీఈ అనిల్‌కుమార్ మాట్లాడుతూ 50 మంది గజ ఈతగాళ్లను నియమిస్తామని, వారికి వేతనాలు రెవెన్యూ అధికారులే ఇవ్వాలని మత్స్య శాఖ ఇన్‌స్పెక్టర్ పి.అబ్బులు చెప్పారు. మూడు రోజుల పాటు శివరాత్రి ఉత్సవాల్లో పనిచేసే అగ్నిమాపక సిబ్బందికి వసతి ఏర్పాటు చేయకపోవడంతో ఇసుక తిన్నెలపైనే పడిగాపులు పడాల్సి వస్తోందని అగ్నిమాపక అధికారులు వాపోవడంతో సౌకర్యాలు కల్పిస్తామని ఆర్డీవో తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్, ఏజీఆర్‌బీ, అటవీ శాఖ, ఎంవీఐ అధికారులు వారు చేసే ఏర్పాట్లు గురించి వివరించారు. సమావేశంలో ఆలయ ధర్మకర్త కేఆర్‌వీ కృష్ణారావు, సర్పంచి రెడ్డి వరలక్ష్మి, సీఐ ఎం.రమేష్‌బాబు, ఎస్సై కె.శ్రీహరిరావు, ఈవోపీఆర్డీ పి.సత్యనారాయణ పాల్గొన్నారు.


ఉత్సవ సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో మోహన్‌కుమార్

డీటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన వార్షిక కాలమానిని, దైనందినిని జడ్పీ ఛైర్మన్ ఎం.బాపిరాజు ఆవిష్కరించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.నరహరి తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషిచేస్తామని ఈ సందర్భంగా బాపిరాజు హామీ ఇచ్చారని చెప్పారు. డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సెలర్ కె.త్రినాథరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పి.శేషబ్రహ్మం, కార్యదర్శి బి.శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు.


కాలమానిని, దైనందిని ఆవిష్కరిస్తున్న జడ్పీ ఛైర్మన్ బాపిరాజు

ఎస్టీయూ ఆధ్వర్యంలో..

రాష్ట్రీయ ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) వార్షిక క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక ఆవిష్కరించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.సాయిశ్రీనివాస్, డీవీఏవీ ప్రసాదరాజు తెలిపారు. దీంతోపాటు ఎస్టీయూ కాన్సెప్ట్ కాలమానిని ఆవిష్కరించారని చెప్పారు. భీమవరం ఉపవిద్యాశాఖాధికారి ఎం.సూర్యనారాయణమూర్తి, పాలకొల్లు ఎంఈవో రంగరాజు, ఎస్టీయూ నాయకులు ఐఎస్ఎన్ రాజు, బ్రహ్మాజీరావు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.


కాలమానిని, దైనందిని ఆవిష్కరిస్తున్న జడ్పీ ఛైర్మన్ బాపిరాజు

పోలవరం సాధనే లక్ష్యం

☛ పీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పోలవరం సాధనే కాంగ్రెస్ లక్ష్యమని, అందుకోసం చేపట్టిన పాదయాత్రలో ప్రజలు భాగస్వాములు కావాలని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి పేర్కొన్నారు. పాదయాత్ర నేపథ్యంలో రాజమహేంద్రవరంలో ఉభయగోదావరి జిల్లాల పార్టీ ప్రతినిధులతో శనివారం సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరానికి కాంగ్రెస్ పార్టీ శంకుస్థాపన చేసిందని, తిరిగి అదే పార్టీ ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయంలోనే పోలవరానికి అన్ని అనుమతులు పొందిందన్నారు. పాదయాత్రను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకురావాలన్నారు. పోలవరంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని ఎత్తి చూపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వచ్చే నెల 2వ తేదీ నుంచి ఆయా నియోజకవర్గాల్లో మండలాల వారీగా పాదయాత్రపై విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. త్వరలో రూట్ మ్యాప్‌ను ప్రకటిస్తామన్నారు. మాజీ కేంద్ర మంత్రి పళ్లంరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం ఉందన్నారు. కృష్ణా, గోదావరి డెల్టాలు ఆంధ్రరాష్ట్రానికి ముఖ్యమని అన్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో చర్చించి, విభజన చట్టంలో ప్రాజెక్టును చేర్చడం జరిగిందన్నారు. మాజీ ఎంపీ బుచ్చి మహేశ్వరరావు మాట్లాడుతూ పోలవరంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసపూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు మాట్లాడుతూ పోలవరం బాధ్యతను కాంగ్రెస్ భుజాన వేసుకుందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ఇప్పటి నుంచి కేంద్రం నిధులు ఇచ్చినా 2022, 23 వరకూ కూడా పోలవరం పూర్తి చేయలేరన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి రఫి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తుందన్నారు. తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు పంతం నానాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి



యువత కళా ప్రదర్శనలు




వివిధ రకాల వేషధారణల్లో యువత



మహనీయుల జీవితాలే ఆదర్శం

☛ సందడిగా సాంస్కృతిక ఉత్సవం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: మహనీయుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్సీ రాము సూర్యారావు చెప్పారు. జిల్లా యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సాంస్కృతిక ఉత్సవాన్ని ఏలూరు ఇండోర్ స్టేడియంలో శనివారం సాయంత్రం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సూర్యారావు మాట్లాడుతూ స్వామి వివేకానంద చిన్నవయసులోనే విశేష ప్రతిభ కనబరచడం ద్వారా ప్రపంచ ఖ్యాతినొందారని తెలిపారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుందని.. దాన్ని వెలికితీయడం ద్వారా జీవితంలో రాణించవచ్చని పేర్కొన్నారు. అనంతరం యువతీ యువకులు పలురకాల నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. దేశంలో వివిధ రాష్ట్రాల సంప్రదాయ వస్త్రధారణలతో, గరగ నృత్యాలతో వీక్షకులను అలరించారు. సెట్‌వెల్ సీఈవో సీహెచ్ సుబ్బిరెడ్డి, మేనేజరు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

4 వరకు రైల్వేగేట్ల మూసివేత

ఏలూరు సాంస్కృతిక, న్యూస్‌టుడే: ట్రాక్ అత్యవసర మరమ్మతుల దృష్ట్యా వట్లూరు, కొక్కిరపాడు రైల్వేగేట్లను శనివారం నుంచి మూసివేశారు. జనవరి 4 వరకు ఈ రెండు గేట్లను మూసివేస్తున్నట్లు రైల్వే సెక్షన్ ఇంజినీర్ వై శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతిభ

2017 క్రీడలు

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్‌వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).


23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

15 జులై



వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).

29 అక్టోబరు



ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.

పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్(స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి

హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.



1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనలో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనలో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్‌ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్ఠాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహూరు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎల్సీ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు


13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ ప్యాట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్

భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.



30 మే

ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.



6 సెప్టెంబరు

ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.



5 అక్టోబరు

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడీస్ అబాబాలో చర్చలు జరిపారు.



Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.

5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.

6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.


7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో

Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

VOCABULARY



1. Expedite = Speed up. (వేగవంతం చేయడం)

Eg: The manager wanted the setting up of another branch of the company expedited.

✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).

Eg: The progress of the work on the bridge has slowed down.

2. Interrupt = To cause a break (అంతరాయం కలిగించడం).

Eg: To announce something, he interrupted the programme.

✪ Interrupt X Continue (కొనసాగించడం).

Eg: They continued the programme without any interruption.

3. Sedentary = Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)

Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).

✪ Sedentary X mobile (moving) (కదిలే).

Eg: A police constable's job is mobile.

4. Transparent = a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).

Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)

b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).

Eg: His ideas are very transparent

✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. Adequate = Enough (చాలినంత)

Eg: He has adequate money to buy a house.

✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).

Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

Wish strongly for something...

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something. Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.

6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English

ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా

Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.


4. Make a difference (వ్యత్యాసం చూపడం).

Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.

Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense: a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.) He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం.

తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.

ఎన్నాళ్లకు పూర్తి చేస్తారు..!

చింతలపూడి ఎత్తిపోతలపై అధికారులను నిలదీసిన కలెక్టర్


మాట్లాడుతున్న కలెక్టర్ భాస్కర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో మెట్ట ప్రాంతంతో పాటు కృష్ణా జిల్లాలో కొంత ఆయకట్టుకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ఎన్నాళ్లకు పూర్తిచేస్తారని కలెక్టర్ భాస్కర్ నీటిపారుదల శాఖాధికారులను నిలదీశారు. సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణ పనులపై వారాంతపు సమీక్షను కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ చింతపూడి ఎత్తిపోతల పథకానికి సంబంధించి వివిధ నిర్మాణ నమూనాలను దీర్ఘకాలం పెండింగులో ఉంచితే ఎన్నాళకు ఈ ప్రాజెక్టును పూర్తిచేయగలుగుతారని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు పనులు ఎక్కడ ఆగినా సంబంధిత ఇంజినీర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ ప్రాజెక్టులో కొంత అటవీ భూమి ఉందని.. దానిపై సమీక్ష జరపాలంటే అటవీశాఖాధికారులు ఈ సమావేశానికి గైర్హాజరయ్యారన్నారు. వారు సమావేశానికి ఎందుకు హాజరుకాలేదో వివరణ కోరాలని డీఆర్వో హైమావతిని ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఇళ్ల కాలనీల ఏర్పాటు పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. దీనికి టెండర్లను తెరిచి మూడువారాలైనా ఇంకా ఎందుకు ఆమోదం తెలపలేదని అధికారులను ప్రశ్నించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో చేపట్టిన కాల్వల ఆధునికీకరణ పనులను సకాలంలో పూర్తిచేయాలన్నారు. నరసాపురం-కోటిపల్లి రైల్వేలైనుకు సంబంధించి భూమిని సేకరించగా ఎలైన్‌మెంట్ సరి కాదని ప్రతిపాదించిన ఇంజినీర్లపై తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో అధ్వానంగా ఉన్న రహదారులను బాగుచేయించాలని ఆదేశించారు.

★ డీఆర్‌డీఏ, మెప్మా అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల మహిళలకు బ్యాంకుల ద్వారా ఇచ్చిన రుణాలను పూర్తిస్థాయిలో వసూలుచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 304 ఎస్‌హెచ్‌జీ బృందాలు సీ గ్రేడులో ఉన్నాయని వాటిని ఏ గ్రేడుకు తీసుకువచ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. అన్నసంజీవని దుకాణాల ద్వారా జనరిక్ మందులను పంపిణీచేసే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

★ జిల్లాలో ఎన్‌టీఆర్ గృహనిర్మాణ పథకం కింద ఇళ్లను నిర్మించేందుకు తగిన చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ భాస్కర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో సమావేశాన్ని అమరావతి నుంచి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ గృహనిర్మాణ పథకం కింద జిల్లాలో 7240 ఇళ్లు మంజూరుచేయగా ఇప్పటివరకు 4636 గృహాల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. కొంతమంది పేదలు ఆర్థిక స్తోమతలేక ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు రావడంలేదని తెలిపారు. దీనిపై దినేష్‌కుమార్ స్పందిస్తూ అలాంటి వారికి ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక ద్వారా నిధులను మంజూరుచేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఎన్‌టీఆర్ జలసిరి పథకం అమలు గురించి కలెక్టర్ భాస్కర్ వివరిస్తూ మొదటిదశలో 1372 బోర్లు మంజూరవగా వాటిలో 1266 పూర్తయ్యాయని తెలిపారు.



కోడిపందేలకు దూరంగా ఉండండి

వీడియో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు


వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు

ఏలూరు అగ్నిమాపకప్రాంతం న్యూస్‌టుడే: ప్రజలు ప్రభుత్వంపై ఎంతో విశ్వాసంతో ఉన్నారని.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమర్థవంతంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెదేపా జిల్లా ప్రజాప్రతినిధులకు, నాయకులకు సూచించారు. శనివారం ఆయన అమరావతి నుంచి వీడియో సమావేశం నిర్వహించారు. ఏలూరులోని పార్టీ జిల్లా కార్యాలయం నుంచి ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ సంక్రాంతి అంటే పశ్చిమగోదావరిలో కోడిపందేలు గుర్తువస్తాయన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తున్నందున జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు కోడిపందేలకు దూరంగా ఉండాలని సూచించారు. అంతా బాధ్యతగా వ్యవహరించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. జిల్లాలో నిర్వహించిన ఇంటింటికి తెదేపా ద్వారా అనేక సమస్యలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయని.. వాటిని పరిష్కరిస్తామన్నారు. మిగతా జిల్లాలతో పోలిస్తే బూత్ కమిటీల నియామకంలో సఫలత సాధించారన్నారు. తాడేపల్లిగూడెంతో పాటు మరికొన్ని చోట్ల 200 కమిటీలు పెండింగ్‌లో ఉన్నాయని.. ఈ నెలాఖరులోగా వాటిని కూడా పూర్తిచేయాలన్నారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు అందేలాచూడాలన్నారు. తెదేపా జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, మంత్రి కె.జవహర్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పాలి ప్రసాద్, ఏలూరు, పాలకొల్లు ఎమ్మెల్యేలు బడేటి బుజ్జి, నిమ్మల రామానాయుడు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెంటే పార్థసారథి, రాష్ట్ర కార్యదర్శి కొక్కిరగడ్డ జయరాజు, నరసాపురం పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకుడు చలమలశెట్టి రామానుజయ తదితరులు పాల్గొన్నారు.



సాగునీరు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు చేపట్టాలి


మాట్లాడుతున్న ఏవో సత్యానందం, తహశీల్దార్ శ్రీరమణి తదితరులు

పోడూరు, న్యూస్‌టుడే: ప్రస్తుత రబీకి సాగునీరు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు చేపట్టాలని ఏవో టి.సత్యానందం నీటి పారుదల శాఖాధికారులకు సూచించారు. పోడూరు తహశీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కె.శ్రీరమణి మాట్లాడారు. మండలంలో పోడూరు, పెనుమదం, రావిపాడు, వద్దిపర్రు తదితర గ్రామాల్లో శివారు ప్రాంతాల్లో సాగునీరు అందక దమ్ములు జరగలేదన్నారు. నారుమళ్లకు నీరు అందక నాట్లు ఆలస్యం అవుతుందని, దీంతో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. వ్యవసాయశాఖ అధికారులు ఏఏ ప్రాంతాల్లో నీటి సమస్య ఉందనేది నీటి పారుదల శాఖ అధికారులకు సిబ్బందికి వివరించారు. నీటి పారుదల శాఖ ఏఈఈ జి.జయశంకర్ మాట్లాడుతూ సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయాశాఖ ఏఈవో డి.శేషప్రసాద్, బాలత్రిపుర సుందరీదేవి, ఎంపీఈవోలు, నీటిపారుదల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వీరాంజనేయస్వామి ఉత్సవాలు


మాట్లాడుతున్న సినీనటి సీత, నటుడు భానుచందర్

వేడంగిపాలెం, వేడంగి (పోడూరు), న్యూస్‌టుడే: పోడూరు మండలంలోని వేడంగిపాలెంలో కొలువైన శ్రీ వీరాంజనేయస్వామి వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వామిని పూలతో విశేషంగా అలంకరించారు. శనివారం స్వామివారికి అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో సినీనటుడు భానుచందర్, నటి సీత పాల్గొని మాట్లాడారు. ప్రజలంతా ఆధ్యాత్మిక జీవనం సాగించినపుడు ప్రశాంతమైన సమాజం చూడవచ్చన్నారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఏటా అయిదు రోజులపాటు వైభవంగా మహోత్సవాలను నిర్వహిస్తారు. దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

రెండు లారీలు ఢీ.. ఒకరికి గాయాలు

జిన్నూరు(పోడూరు), న్యూస్‌టుడే: పోడూరు మండలంలోని జిన్నూరు అన్నపూర్ణమ్మ గుడి వద్ద మార్టేరు- పాలకొల్లు రహదారిపై ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొన్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మార్టేరు నుంచి పాలకొల్లు వైపు వెళ్తున్న సిమెంట్ బస్తాల లోడు లారీని మార్టేరు వైపు వెళ్తున్న క్వారీ లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరికి తీవ్రగాయాలు అయ్యాయి. రహదారిపై వాహనాలు అడ్డంగా నిలిచిపోవడంతో సుమారు గంటసేపు రాకపోకలకు అంతరాయం కలిగింది. పోడూరు పోలీసు స్టేషన్‌కు సంబంధించిన పోలీసు బృందం ఘటన స్థలానికి వెళ్లి లారీని పక్కకు తరలించి రాకపోకలను పునరుద్ధరించారు. రహదారిపై ఉన్న భారీ గోతుల కారణంగానే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రస్తుత సంఘటన స్థలంలో ఉన్నభారీ గొయ్యిని తప్పించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు, పోలీసులు చెబుతున్నారు. ప్రమాదాల నివారణకు అధికారులు స్పందించి వెంటనే ఈ రహదారికి మరమ్మతులు చేపట్టాలని వాహనచోదకులు కోరుతున్నారు.

సంపూర్ణ స్వచ్ఛతే లక్ష్యంగా పనిచేయాలి


విశ్వతేజ డిగ్రీ కళాశాల ఆవరణలో స్వచ్ఛభారత్

పెనుగొండ, న్యూస్‌టుడే: సమైక్యంగా సాగుతాం.. స్వచ్ఛత సాధిస్తామంటూ పెనుగొండ విశ్వతేజ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కె.సతీష్‌కుమార్, మండల అసోసియేట్ అధ్యక్షుడు కె.విజయకృష్ణ, మండల అధ్యక్షుడు వి.రవికుమార్ తదితరులు నినాదాలు చేశారు. విశ్వతేజ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన స్వచ్ఛభారత్‌లో భాగంగా కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. చీపుర్లు చేతబట్టి చెత్తను తొలగించారు. నూరు శాతం స్వచ్ఛతకు తమ వంతు కృషి చేస్తామంటూ నినాదాలు చేశారు.

మాజీ ఎమ్మెల్సీ పరామర్శ

జిన్నూరు,(పోడూరు), న్యూస్‌టుడే: జిన్నూరు గ్రామంలో శ్రీ సద్గురు నాన్నగారు అస్వస్థతతో శుక్రవారం మృతి చెందిన విషయం విదితమే. ఆయన భార్య అప్పలనర్సమ్మ, కుమారుడు సూర్యనారాయణరాజు, కుటుంబ సభ్యులను శనివారం మాజీ ఎమ్మెల్సీ, వైకాపా రాజకీయ సలహా మండలి సభ్యులు మేకా శేషుబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా నాన్నగారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఆచంట

నేడు సాధికార మిత్రలకు శిక్షణ తరగతులు

పెనుమదం, రావిపాడు, అప్పన్నచెరువు(పోడూరు), న్యూస్‌టుడే: పోడూరు మండలంలోని పెనుమదం, రావిపాడు, అప్పన్నచెరువు గ్రామాల్లో సాధికార మిత్రలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వెలుగు ఏపీఎం పి.భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమాలకు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడతారని ఏపీఎం చెప్పారు. ఈ కార్యక్రమానికి మిత్రలు, ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని తెలియజేశారు.

ఇలా వచ్చింది.. 2017 అలా వెళ్లింది


ఇంటింటికీ తెదేపాలో మంత్రి పితాని

☛ అన్ని రంగాల్లో మిశ్రమ ఫలితాలు

☛ 2017కు వీడ్కోలు

నియోజకవర్గ ప్రజలకు 2017 సంవత్సరం మిశ్రమ ఫలితాలను అందించింది. ప్రకృతి సహకరించడంతో అన్నదాతలకు వ్యవసాయం కలిసొచ్చింది. మంచి దిగుబడిని ఇచ్చాయి. గృహ నిర్మాణం, రుణాలు, అభివృద్ధి, ఇతర సంక్షేమ పథకాలకు ఆశించిన మేర నిధులు రావడంతో ప్రగతి పథంలో సాగింది. విద్యాపరంగా 10వ తరగతి ఫలితాలు కాస్త నిరాశను మిగిల్చాయి. ఏడాది మధ్యలో నవనిర్మాణదీక్ష, ఇంటికీ తెదేపా, వైకాపా ప్లీనరీ వంటి కార్యక్రమాలు రాజకీయ పార్టీల కార్యకర్తలకు ఉత్సాహాన్ని ఇచ్చాయి. జాతీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు, కాపు ఉద్యమం కాస్త వేడి పుట్టించింది. ఏడాది చివరిలో ఇసుక ర్యాంపులో అధికారుల దాడులు, మరుగుదొడ్లలో అవినీతి ఆరోపణలు రాజకీయం వేడిని పుట్టించాయి. స్థానిక శాసనసభ్యుడు పితాని సత్యనారాయణకు మంత్రి పదవి వరించడం నియోజకవర్గ ప్రజలకు ఆనందాన్ని తీసుకొచ్చింది. మొత్తం మీద ఏడాది కాలంలో చోటుచేసుకున్న తీపి, చేదు జ్ఞాపకాలను ఒకమారు నెమరువేసుకుందాం... -ఆచంట, న్యూస్‌టుడే

ఫలవంతమైన వ్యవసాయం

ఈ ఏడాది వ్యవసాయపరంగా అన్నదాతలకు కలిసొచ్చిందని చెప్పవచ్చు. వర్షాలు, తుపానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు దరిచేరకపోవడంతో రబీ, ఖరీఫ్ పంటలు లాభాలను తెచ్చిపెట్టాయి. అక్కడక్కడా దోమపోటు, ఏండాకు తెగులు కాస్త ఇబ్బంది పెట్టినా రబీలో సరాసరిన 48 బస్తాలు, ఖరీఫ్‌లో 36 బస్తాలు చొప్పున దిగుబడులు వచ్చాయి. రెండు పంటల్లో సుమారు 2.8 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి సాధించగా సుమారు రూ.300 కోట్లు ఆదాయం రైతులకు చేరింది. మరో పక్క ఆక్వా సాగు నాలుగు మండలాల పరిధిలో కలిపి 12 శాతం వరకు పెరిగింది. కూరగాయలు, ఇతర పంటలు కూడా ఆశించిన ఫలితాలను ఇచ్చాయి. యాంత్రీకరణ పరంగా రైతులకు మేలు చేకూరింది. రైతురథం పథకంలో 41 ట్రాక్టర్లు, యాంత్రీకరణ పథకంలో 156 పవర్‌ట్రిల్లర్లను ప్రభుత్వం రైతులకు అందించగా రాయితీ రూపంలో సుమారు రూ.1.90 కోట్లు లబ్ధి చేకూరింది. రైతు రుణమాఫీ పథకంలో 3వ విడతలో సుమారు రూ.20 కోట్లు అన్నదాతల ఖాతాలకు చేరాయి.


వైకాపా ప్లీనరి


సంక్రాంతి సంబరాలు


సిద్ధాంతం జాతీయ రహదారిపై ప్రమాదం

విద్య- క్రీడలు- రికార్డులు- అవార్డులు

పదో తరగతి ఫలితాలు పరంగా విద్యార్థులకు ఈ ఏడాది చేదును మిగిల్చాయి. ఏప్రిల్‌లో విడుదలైన పదో తరగతి ఫలితాలు ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులను విస్మయానికి గురిచేశాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా సరాసరిన 40 శాతం ఉత్తీర్ణత నమోదు కావడంతో 60 శాతం మంది విద్యార్థులు ఇంటర్‌లో చేరే అర్హతను కోల్పోయారు. మార్టేరులో అంతర్జాతీయ బాస్కెట్ బాల్, కబడ్డీ పోటీలు, పెనుగొండలో యువజన ఉత్సవాలు, కాస్త ఉత్సాహాన్ని నింపాయి. వల్లూరు, కరుగోరుమిల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు బాలికలు స్వచ్ఛభారత్ క్విజ్ పోటీల్లో ప్రథమంగా నిలవడంతో జిల్లా కలెక్టరు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఆచంట వేమవరం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని నెక్కంటి కృష్ణవేణి సావిత్రిబాయిపూలే జాతీయ అవార్డును అందుకున్నారు.

రాజకీయ వేడి- ఉద్యమాలు- ప్రముఖుల తాకిడి

ఈ ఏడాది ఎటువంటి ఎన్నికలు జరగకపోయిన రాజకీయంగా పలు సంఘటనలు ఆయా పార్టీల కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఏప్రిల్ 2న స్థానిక శాసనసభ్యుడు పితాని సత్యనారాయణ కార్మిక, ఉపాధి కల్పన, పరిశ్రమల శిక్షణ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. జూన్ 7న నవనిర్మాణదీక్ష, సెప్టెంబరు, అక్టోబరు నెలలో ఇంటింటికీ తెదేపా కార్యక్రమం, మే 29న వైకాపా ప్లీనరీ సమావేశం, గడపగడపకు వైకాపా, వైకాపా పల్లెనిద్ర వంటి కార్యక్రమాలు కార్యకర్తలను ఉత్తేజపరిచాయి. ఉద్యమాలు, పోరాటాలు కూడా అదే స్థాయిలో జరిగాయి. జూన్ 4న మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో మాదిగ కురుక్షేత్ర సన్నాహక సభ, ఆగస్టు 15 పెనుగొండ గాంధీ బొమ్మల సెంటర్‌లో జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటు, తొలగింపు, 20న కాపుల జలదీక్ష, సెప్టెంబరు 25న కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఆధ్వరంలో ఆత్మీయ పలకరింపు సభ కాస్త వేడి పుట్టించాయి.

దుర్ఘటనలు...

గడిచిన ఏడాది కాలంలో విషాదకర సంఘటనలు కాస్త అధికంగానే చోటుచేసుకున్నాయి. వల్లూరుకు చెందిన బాలిక తిరుపతిలో ఆత్మహత్య, ఇదే గ్రామానికి చెందిన బ్యూటీషియన్ శిరిష అనుమానస్పద మృతి, పెనుగొండ మండలం ఇలపర్రుకు చెందిన యువకుడు దారుణహత్య, జాతీయ రహదారిపై జరిగిన ఘోర ప్రమాదంలో తెలంగాణాకు చెందిన తండ్రి, కుమారుడు మృతి విషాదాన్ని మిగిల్చాయి. ఏడాది చివరలో ఆధ్యాత్మికవేత్త సద్గురు జిన్నూరు నాన్నగారు మృతి భక్తులను విషాదంలోకి నెట్టింది.

ఆధ్యాత్మికం.. వేడుకలు

ఏటా మాదిరిగానే ఈ ఏడాది జరిగిన మహాశివరాత్రి, కార్తీమ పౌర్ణమి, సంక్రాంతి పండుగలు ఆధ్యాత్మిక సందడిని మిగిల్చాయి. ఆచంటలో ప్రసిద్ధ రామేశ్వరాలయంలో పార్వతి అమ్మవారికి 20 కిలోల వెండి మండపం, స్వామివారికి అలంకరణ వస్తువులు, కొడమంచిలి వెంకన్నకు వెండి మకరతోరణం, టేకు రథంను భక్తులు అందించారు. అక్టోబరు 22న కోడేరు గోదావరితీరంలో జరిగిన కోటి రుద్రాక్షుల పూజ ఆధ్యాత్మికశోభను తెచ్చిపెట్టింది. నవంబరులో ఆచంట రామగుండం చెరువులో తెప్పోత్సవం, అఖండజ్యోతి వెలిగించిన కార్యక్రమం వేలాది మంది భక్తులకు కనువిందు చేశాయి. కొడమంచిలిలో నాగేశ్వరపార్శ్వనాథ్ విగ్రహ ప్రతిష్ఠాపన, ఆచంటలో జైన్‌దేవాలయం వార్షికోత్సవ వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుంచి జైనులు తరలివచ్చారు.


తెప్పోత్సవం

మార్టేరులో జోనల్ స్థాయి క్రీడా పోటీల నిర్వహణ



బాస్కెట్‌బాల్ పోటీలో జూనియర్స్ విభాగంలో తలపడుతున్న బాలికలు

మార్టేరు(పెనుమంట్ర గ్రామీణ), న్యూస్‌టుడే: తణుకు జోనల్ స్థాయి క్రీడా పోటీలు మార్టేరు శ్రీ వేణుగోపాల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం జరిగాయి. బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్ పోటీలను ఇక్కడ నిర్వహించగా తణుకు డివిజన్ పరిధిలోని వివిధ పాఠశాల విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. సీనియర్, జూనియర్స్ విభాగంలో బాలురు, బాలికలకు ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభా చూపిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. బాస్కెట్ బాల్ పోటీలు రసవత్తరంగా సాగాయి. బాస్కెట్‌బాల్‌లో బాలికలు సీనియర్స్, జూనియర్స్ విభాగంలో మార్టేరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శివజ్యోతి, పీడీలు కర్రి కృష్ణారెడ్డి, గొలుగులూరి సత్యనారాయణరెడ్డి, కె.వినాయకరెడ్డి, గంగధార్, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ



కాలమానిని చూపుతున్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఉపాధ్యాయులు

పోడూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ కీలకపాత్ర పోషిస్తుందని ఎంపీపీ గుంటూరు వాణీ పెద్దిరాజు తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం 2018 ఎస్టీయూ కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ బొక్కా నాగేశ్వరరావు, ఎంపీడీవో ఎంకె.ప్రసన్న, ఇన్‌ఛార్జి ఎంఈవో వి.శ్రీరామకృష్ణ, మాట్లాడారు.

ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

పెనుగొండ,న్యూస్‌టుడే: ఎస్టీయూ 2018 డైరీ, క్యాలెండర్‌ను ఎస్.వి.కె.పి విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు, ఉపాధ్యాయ సంఘ నాయకులతో కలసి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ఎస్టీయూ అధ్యక్షుడు వి.రవికుమార్, ప్రధాన కార్యదర్శి టి.వెంకట్రామయ్య, ఆర్థిక కార్యదర్శి ఎ.గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు



రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ ప్రభాకర్‌బాబు

బ్రాహ్మణచెర్వు (పెనుమంట్ర గ్రామీణ), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని నరసాపురం డీఎస్పీ టి.ప్రభాకర్ బాబు హెచ్చరించారు. బ్రాహ్మణచెరువులోని పోలీసు స్టేషన్‌ను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే వాహనాలను స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ద్విచక్రవాహనచోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. కోడి పందేల నిర్వహణపై నిఘా పెట్టినట్లు చెప్పారు. క్రికెట్ బెట్టింగ్, పందేలు, జూద క్రీడలను అరికట్టే విధంగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. పెనుగొండ సీఐ రాయుడు విజయకుమార్, ఎస్సై ప్రసాద్ పాల్గొన్నారు.

జన్మభూమిలో శిబిరాలు నిర్వహించాలి

సిద్ధాంతం(పెనుగొండ), న్యూస్‌టుడే: అయిదో విడత జన్మభూమి సభల్లో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య పథకాలపై అవగాహన కల్పించాలని సిద్ధాంతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి.మాలకొండయ్య తెలిపారు. సిద్ధాంతం పీహెచ్‌సీలో జన్మభూమి సభల్లో నిర్వహించే ఆరోగ్య శాఖ అంశాలపై జరిగిన అవగాహన సదస్సులో మాలకొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన తేదీల్లో ఆయా పంచాయతీల్లో శిబిరాలు నిర్వహించి కంటి సమస్యలు, కౌమరదశలో బాలికల ఆరోగ్య సమస్యలు, ఆరోగ్య పథకాలను, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించాలన్నారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి రమణ, ఆరోగ్యవిస్తరణాధికారి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జుత్తిగలో వేద పండితుల సభ నిర్వహణ

(పెనుమంట్ర గ్రామీణ), న్యూస్‌టుడే: జుత్తిగలో శ్రీ ఉమావాసుకి రవి సోమేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో శనివారం వేద పండితులు సభ నిర్వహించారు. వేద పండితులు చిర్రావూరి శ్రీరామశర్మ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుతోపాటు ఇతర అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి కావాలని, ప్రజలంతా ఆరోగ్యం ఉండాలనే సంకల్పంతో ఈ సభ జరిపినట్లు చెప్పారు. స్థానిక గ్రామంలో 20 సంవత్సరాల నుంచి ఈ వేద సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వేమూరి వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుళ్లపల్లి సీతారామచంద్ర ఘన పాఠి, గోవింద శాస్త్రి, వేమూరి ఫణి శర్మ, యజ్ఞశ్రీనివాసశర్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆచంట

వృద్ధులకు రగ్గుల పంపిణీ

కోడేరు(ఆచంట), న్యూస్‌టుడే: ఆనంద భైరవీ అంబా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోడేరు, ఆచంట పెదపేట ప్రాథమిక పాఠశాల వద్ద వృద్ధులకు రగ్గులు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టరు వి.అరుణకుమారి పాల్గొని సుమారు 60 మంది వృద్ధులకు రగ్గులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేశిరాజు కృష్ణ, ఎం.త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.



వద్దిపర్రు: గోతులు, రాళ్లులేచి అధ్వానంగా రహదారి.

అధ్వాన దారి.. అవస్థలే మరి..!

వద్దిపర్రు, (పోడూరు), న్యూస్‌టుడే: వద్దిపర్రు గ్రామం నుంచి కోనేరుగట్టుకు వెళ్లే రహదారి గోతులతో అధ్వానంగా ఉంది. దీంతో రహదారిపై నడక నరకంలా ఉందన గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాకపోకల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని వాహనచోదకులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కోతకు గురవుతున్న రహదారి



ప్రమాదకరంగా మారిన వెలగలవారిపాలెం-బ్రాహ్మణచెర్వు రహదారి

వెలగలవారి పాలెం(పెనుమంట్ర గ్రామీణ), న్యూస్‌టుడే: జీ అండ్‌వీ కెనాల్ గట్టు వెంబడి ఉన్న వెలగలవారిపాలెం-బ్రాహ్మణచెరువు రహదారి ప్రమాదకరంగా మారింది. ఈ రహదారి కెనాల్ నీటి ప్రవాహానికి కోతకు గురి అవుతుంది. కొన్ని చోట్ల రహదారి అంచులు సైతం కోతకు గురి కావడంతో ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు తప్పుకోవడానికి అవకాశం ఉండటం లేదు. ఈ మార్గాన్ని కొంత కాలం కిందట అభివృద్ధి చేశారు. అయితే రహదారి అంచులు కోతకు గురి కావడంతో సమస్య ఏర్పడింది. గతంలో కాల్వకు రివిట్‌మెంట్ నిర్మాణం చేయాలని ప్రతిపాదించారు. అది ఆచరణకు నోచుకోలేదు. దీంతో ఏక్షణాన ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని అంతా భయం పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రచారకర్తలుగా వ్యవహరించాలి

కవిటం(పోడూరు), న్యూస్‌టుడే: ప్రజల అభివృద్ధికి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా సాధికార మిత్రలు ప్రచారకర్తలుగా వ్యవహరించాలని వెలుగు ఏపీఎం పి.భాగ్యలక్ష్మి తెలిపారు. కవిటంలో సాధికార మిత్రల శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎంకె.ప్రసన్న, ఏవో టి.సత్యానందం, హౌసింగ్ ఏఈ కె.కె.డి.టి వరప్రసాద్, తదితర మండల అధికారులు శిక్షణ తరగతుల్లో పాల్గొని ప్రభుత్వ కార్యకలాపాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో సీఏలు, సాధికార మిత్రలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె కబుర్లు

పోడూరు, న్యూస్‌టుడే:

మినిమించిలిపాడు: పోడూరు నుంచి ఆచంట వేమవరం వెళ్లే ర.భ.శాఖ రహదారిలో పరకోడు మురుగు కాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. ఇరుకుగా ఉండడంతో వాహనచోదకులు రాకపోకలు సాగించేందుకు భయాందోళనకు గురవుతున్నారు.

జగన్నాథపురం: జగన్నాథపురం వంతెన సమీపంలో మార్టేరు- పాలకొల్లు ప్రధాన రహదారిపై ఏర్పడిన పెద్ద గొయ్యి ప్రమాదకరంగా మారింది. దీంతో రాత్రి సమయాల్లో గొయ్యి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పోడూరు: మండల కేంద్రమైన పోడూరు సంతబజారు వద్ద నిర్మించిన అలంకృత భవనం నాలుగేళ్లుగా ప్రారంభానికి నోచుకోవటం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వయం ఉపాధికి భరోసాగా కుట్టు శిక్షణను నేర్చుకునేలా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వద్దిపర్రు: గుమ్మలూరు- వల్లూరు ర.భ.శాఖ రహదారిపై వద్దిపర్రు నక్కల కాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉంది. దీంతో వంతెనపై రాకపోకలు సాగించేందుకు వాహనచోదకులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



పాలకొల్లు

అడబాల థియేటర్స్ స్క్రీన్1	ఎంసిఎ
అడబాల థియేటర్స్ స్క్రీన్ 2	జుమాంజీ
గీతా అన్నపూర్ణ	హలో
మారుతి	ఒక్క క్షణం
శ్రీనివాస డీలక్స్	2 కంట్రీస్
శ్రీనివాస మినీ	10
శ్రీనివాస డిజిటల్	ఇ ఈ
రంజని	అమ్మో మగాళ్లు

భీమవరం

పేకాడుతున్న ఏడుగురి అరెస్టు

రెస్ట్‌హౌస్‌రోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: ఒకటో పట్టణంలోని రెస్ట్‌హౌస్‌రోడ్డులో పేకాట ఆడుతున్న నలుగురి నుంచి రూ.2,770, పీపీ రోడ్డులో ముగ్గురి నుంచి రూ.4,550 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ డి.వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామన్నారు.

రామాలయానికి వెండి గిన్నెలు అందజేత

గునుపూడి (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: ధనుర్మాసం పురస్కరించుకుని గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామి ఆలయ సమీపంలోని రామాలయానికి శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు భార్య సత్యవాణి ఆరు తీర్థపు వెండి గిన్నెలను శనివారం అందజేశారు. ఆలయ అర్చకుడు సత్యవాణి కుటుంబ సభ్యులకు స్వామి వారి ఆశీస్సులు, ప్రసాదం అందించారు.


గిన్నెలు అందజేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు భార్య సత్యవాణి

అంతరిక్ష పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

డీఎన్నార్ రోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: సాంకేతికత ఎంతో వేగవంతమైందని, ప్రపంచ దేశాలకు ధీటుగా ఉపగ్రహాలను విజయవంతంగా కక్ష్యలోకి భారత శాస్త్రవేత్తలు ప్రవేశపెడుతున్నారని జాతీయ రిమోట్ సెన్సింగ్ డైరెక్టర్ డాక్టర్ వైవీఎస్ కృష్ణమూర్తి అన్నారు. అంతరిక్ష పరిజ్ఞానంపై భీమవరం పట్టణంలోని డీఎన్నార్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. అంతరిక్ష పరిజ్ఞానం సైనిక, వైమానిక, నావికా దళాలకు ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించారు. కళాశాల పాలకవర్గ కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు, ప్రధానాచార్యుడు పి.రామకృష్ణంరాజు, డాక్టర్ పీఏ రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

మెకానిక్ షెడ్డులో మంటలు

ఉండి రోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: భీమవరం రెండో పట్టణ పరిధి ఉండి రోడ్డులో శనివారం ఉదయం గణేశ్ మెకానిక్ షెడ్డులో విద్యుదాఘాతంతో మంటలు వ్యాపించినట్లు అగ్నిమాపకాధికారి షేక్‌జాన్ అహ్మద్ తెలిపారు. ఈ ప్రమాదంలో రూ.70 వేలు నష్టం వాటిల్లినట్లు చెప్పారు.

నిధులు నీళ్లలో పోశారు

- ఏళ్లుగా వినియోగంలోకి రాని చెరువు
- రూ.50 లక్షల దుర్వినియోగం

రాయకుదురు (వీరవాసరం), న్యూస్‌టుడే

రాయకుదురు గ్రామంలో ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంచినీటి పథకాలు లేక అనుకుంటున్నారా.. అయితే తప్పులో కాలేసినట్లే. గ్రామంలో 10 ఎకరాల విస్తీర్ణంలో తాగునీటి చెరువు ఉన్నా గ్రామస్థుల గొంతు తడవని పరిస్థితి. గత ప్రభుత్వ హయాంలో రూ.లక్షలు ఖర్చు చేసి చెరువు ఏర్పాటు చేసినా.. ఇంతవరకూ దానిని వినియోగంలోకి తీసుకురావడంలో పాలకులు, అధికారులు దృష్టి సారించకపోవడం విడ్డూరం. చేసేది లేక పంచాయతీ సరఫరా చేస్తున్న బోరు నీటినే ప్రజలు తాగుతూ రోగాల పాలవుతున్నారు.


చెత్త, నాచు పేరుకుపోయి దయనీయంగా ఉన్న చెరువు


ఫిల్టర్‌బెడ్ల దుస్థితి

గత ప్రభుత్వం తాగునీటి చెరువును రూ.50 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసింది. చెరువు గట్టు వెంబడి రివిట్‌మెంట్ నిర్మించారు. అలాగే ఫిల్టర్‌హౌస్ బెడ్ల అభివృద్ధి, పంప్‌హౌస్ నిర్మాణం, విద్యుత్తును ఏర్పాటు చేశారు. 2010 నుంచి 2014 మధ్య కాలంలో చెరువును పూర్తి చేసినా వినియోగంలోకి తెచ్చిన దాఖలాలు లేవు. 2014లో ఒకసారి చెరువులోకి నీటిని మళ్లించి ఫిల్టర్‌బెడ్ల ద్వారా ప్రజలకు నీటిని సరఫరా చేశారు. నీరు దుర్వాసన రావడంతో ప్రజలు వినియోగించేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు.


పంప్‌హౌస్‌లో మరమ్మతులకు గురైన విద్యుత్తు మోటర్లు

కలుషిత నీరే కారణం

గ్రామంలోని తూర్పు పంట కాలువ నుంచి చెరువుకు నీరు వస్తుంది. గత దశాబ్దకాలంలో ఈ కాలువ ఎగువ భాగంలో ఆక్వా సాగు పెరిగిపోయింది. ఆక్వా చెరువుల్లోని మురుగునీరు కొందరు రైతులు ఈ కాలువలోకి విడిచిపెడుతున్నారు. ఆ నీటిని చెరువుకు మళ్లించడం, దానినే ప్రజలకు సరఫరా చేయడం వల్ల దుర్వాసన వస్తుంది. చెరువును వినియోగంలోకి తీసుకురావాలంటే కాలువలోకి వ్యర్థాలు రాకుండా చర్యలు తీసుకోవాలి.

నిరుపయోగం..

రూ.50 లక్షల వ్యయంతో చెరువు చుట్టూ రివిట్‌మెంట్ నిర్మించారు. ప్రస్తుతం రివిట్‌మెంట్ చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. రూ.లక్షలు ఖర్చు చేసి అభివృద్ధి చేసిన ఫిల్టర్‌బెడ్లల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. ఇక పంప్‌హౌస్‌లోని మోటార్లు, విద్యుత్తు సామగ్రి పాడయ్యాయి. ఇలా రూ.లక్షలు ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నా అధికారులు, పాలకులు మూడేళ్లుగా చూస్తూ ఊరుకున్నారు.


చెరువు గట్లపై పెరిగిపోయిన పిచ్చి మొక్కలు

కాలువను ప్రక్షాళన చేయాలి



కొందరు రైతులు పంట కాలువలోకి ఆక్వా చెరువుల మురుగు నీటిని విడుదల చేస్తున్నారు. అదే నీటిని తాగునీటి చెరువుకు పెట్టడంతో కొద్ది రోజులకే పసర్లెక్కి దుర్వాసన వస్తుంది. అధికారులు స్పందించాలి.

- జి.వెంకటేశ్వరరావు, స్థానికుడు

అధికారుల దృష్టికి తీసుకెళ్తా



పంట కాలువలోకి ఆక్వా మురుగునీటిని విడుదల చేసే వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా జలవనరుల శాఖ అధికారులను కోరతా. త్వరలో చెరువులో వ్యర్థాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు వచ్చే వేసవికి చెరువును అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తా.

- ఎం.కనకారావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ

భీమవరం పురపాలక బడ్జెట్‌కు ఆమోదం

ప్రకాశంచౌక్ (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: భీమవరం పురపాలక సంఘం 2018-19 బడ్జెట్‌కు అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో కౌన్సిల్ ఆమోదం తెలిపింది. 2018-19కు ప్రారంభ నిల్వగా రూ.57,09,91,000 చూపారు. సాధారణ, మూలధన ఆదాయం రూ.71,79,39,000 కాగా ఇందులో రూ.126,86,40,000 ఖర్చులుగా అంచనా వేశారు. ఈ మేరకు రూ.2,02,90,000 మిగులుగా చూపారు. బడ్జెట్‌ను కమిషనర్ సీహెచ్.నాగనరసింహారావు చదివి వినిపించారు. సభ్యుడు మెంటే గోపి కొన్ని అంశాలపై ప్రశ్నించారు. వినోదపు పన్ను బడ్జెట్‌లో చూపకపోవడంపై వివరణ కోరగా జీఎస్టీ వల్ల రూ.1.70 కోట్ల వినోదపు పన్ను కోల్పోయినట్లు అధికారులు వివరించారు. ఉపాధ్యక్షుడు ముదునూరి సూర్యనారాయణరాజు, సభ్యులు పాల్గొన్నారు.



బడ్జెట్ వివరాలు పరిశీలిస్తున్న గోవిందరావు, హాజరైన కౌన్సిలర్లు

వైకాపా వాకౌట్

బడ్జెట్ సమావేశం అనేది సమయపాలన లేకుండా నిర్వహిస్తున్నారని వైకాపా సభ్యుడు భూసారపు సాయి సత్యనారాయణ ఆరోపించారు. అందుకు పురపాలక చట్టం 1965ను అనుసరించి ఉన్న నిబంధనలను అధికారులు వివరించారు. ప్రతిపక్ష నాయకుడు గాదిరాజు వెంకట సత్య సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ బ్యానర్ల విషయమై అడిగేందుకు వచ్చిన వైకాపా నాయకులు, కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసే విధంగా తెదేపా సభ్యుడు వ్యవహరించినా ఎవరూ పట్టించుకోలేదని అన్నారు. ఇందుకు నిరసనగా బడ్జెట్ సమావేశాన్ని వాకౌట్ చేస్తున్నామని చెప్పి ఆ పార్టీ సభ్యులంతా వెళ్లిపోయారు.

ఆపన్నులకు సహకారం అభినందనీయం

గునుపూడి (భీమవరం సాంస్కృతికం), న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న వారికి సహకారం చేయడం అభినందనీయమని పురపాలక సంఘం కో-ఆప్షన్ సభ్యుడు ఐజక్‌బాబు శనివారం అన్నారు. విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి ఆధ్వర్యంలో గునుపూడి పసుపులేటివారి వీధిలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన రెండు కుటుంబాలకు వంట సామగ్రి, వస్త్రాలు అందించారు. పట్టణానికి చెందిన హస్ముఖ్‌లాల్‌జైన్ దంపతుల సహకారం అందించారు. కార్యక్రమంలో జైన్ దంపతులు, కౌన్సిలర్లు ఉండి మారెమ్మ, ఎండీ.నౌషాద్, దాసాంజనేయస్వామి ఆలయ ధర్మకర్త మాదాసు కనక దుర్గ, ప్రభుత్వాసుపత్రి పాలకమండలి సభ్యురాలు నసీమా బేగం, ఈపీ శేషు పాల్గొన్నారు.


బాధితులకు సామగ్రి అందజేస్తున్న జైన్ దంపతులు



భీమవరం

విజయలక్ష్మీ	ఆక్సిజన్
మహాలక్ష్మి	మళ్లీ రావా
పద్మాలయఏ/సి	మిడిల్‌క్లాస్ అబ్బాయి
శ్రీపద్మాలయమినీ	హలో
నటరాజ్	---
కిషోర్	ఒక క్షణం
కిషోర్‌మినీ	ప్రాజెక్ట్
అన్నపూర్ణ	2 కంట్రీస్

విద్యా సామగ్రి అందజేత

మత్స్యపురి (వీరవాసరం), న్యూస్‌టుడే: మత్స్యపురిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాత పుస్తకాలు, విద్యాసామగ్రిని శనివారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన దాత అరవ శ్రీదేవి కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణమూర్తి చెప్పారు.

ఘనంగా యువజన క్రిస్మస్ వేడుకలు

దొడ్డనపూడి (కాళ్ల), న్యూస్‌టుడే: మండలంలోని దొడ్డనపూడి సీఎస్ఐ చర్చిలో 25వ వార్షిక యువజన క్రిస్మస్ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఏలూరుపాడు ప్యారిష్ పాస్టరు ఎం.జాషువా కేక్ కోసి క్రిస్మస్ సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో ప్యారిష్ కౌన్సిల్ సభ్యుడు ఎరిచెర్ల చాంబర్లిన్, యువజన సంఘం సభ్యులు సుధాకర్, అహరోను, అనిల్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల తొలగింపుపై వివాదం

మున్సిపాలిటీలో ఉద్రిక్త వాతావరణం

భీమవరం పట్టణం, గునుపూడి, న్యూస్‌టుడే: భీమవరం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పట్టణంలోని వార్డుల్లో ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలను పురపాలక అధికారులు కేవలం వైకాపా నాయకులు, అభిమానులవే తొలగిస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కార్యాలయానికి చేరుకుని ఆందోళన చేశారు. వైకాపా నాయకులు కామన నాగేశ్వరరావు, గూడూరి ఓంకార్, ఆర్.గోగురాజు, సుంకర బాబూరావు, గాదిరాజు సుబ్రహ్మణ్యరాజు, పాలవెల్లి మంగ, చికిలే మంగతాయారు, కోటిపల్లి బాబు, వీరవాసరం ఎంపీపీ కవురు శ్రీనివాస్, జడ్పీటీసీ సభ్యుడు మానుకొండ ప్రదీప్, పేరిచర్ల సత్యనారాయణరాజు, స్టాన్లీరాజు తదితరులు అధికారులతో చర్చించారు. కమిషనర్ సీహెచ్.నాగనరసింహారావు మాట్లాడుతూ పార్టీలతో సంబంధంతో అందరి ఫ్లెక్సీలు తొలగిస్తున్నామని, ఆ విషయంలో ఏ ఒక్కరిపై ప్రత్యేక అభిమానం చూపమని స్పష్టం చేశారు. ప్రస్తుతం పండుగల సమయం కావడంతో జనవరి 15 వరకూ తొలగించవద్దని కామన నాగేశ్వరరావు కోరగా కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్తానని కమిషనర్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఇదే సమయంలో తెదేపా కౌన్సిలర్ నందమూరి ఆంజనేయులు బడ్జెట్ సమావేశం ఆలస్యం అవుతుందని కమిషనర్‌ను తీసుకెళ్లే సమయంలో వైకాపా పట్టణాధ్యక్షుడు కోడే యుగంధర్‌ను చేతులతో నెట్టడంతో ఆ పార్టీ కార్యకర్తలు ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్‌తో మాట్లాడుతుండగా తమ పార్టీ నాయకుడ్ని నెట్టడం ఏమిటంటూ వాగ్వాదంతో పాటు ఆందోళన చేయడంతో కార్యాలయ ఆవరణలో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. సీఐ డి.వెంకటేశ్వరరావు, ఎస్సై పి.అప్పారావు, పోలీసు సిబ్బంది ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. పరిస్థితి చేయి దాటిపోతుండటంతో రెండో పట్టణ, గ్రామీణ సీఐలు ఎ.చంద్రశేఖర్, నాగరాజు, సిబ్బంది కూడా పురపాలక కార్యాలయానికి చేరుకున్నారు. పురపాలక సంఘాధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, ఉపాధ్యక్షుడు ముదునూరి సూర్యనారాయణరాజు, తెదేపా కౌన్సిలర్లు వైకాపా నాయకులతో చర్చించారు. కౌన్సిలరు నందమూరి ఆంజనేయులు చేసిన తప్పును ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. అందుకు అంగీకరించలేదు. పురపాలక బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభించేందుకు పురపాలక సంఘాధ్యక్షుడు గోవిందరావు తదితరులు కౌన్సిల్ హాలులోకి వెళ్లిపోయారు. అయినా ఆందోళన కొనసాగుతుండటంతో కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేసి జరిపిన చర్చలు విఫలమయ్యాయి. క్షమాపణ చెప్పకపోతే జనవరిలో నిర్వహించే కౌన్సిల్ సమావేశాన్ని అడ్డుకుంటామని వైకాపా నాయకులు హెచ్చరించి వెళ్లిపోయారు.



మాట్లాడుతున్న కమిషనర్ నాగనరసింహారావు



వైకాపా నాయకులతో మాట్లాడుతున్న గోవిందరావు

ఉచిత వైద్య సేవలు

శృంగవృక్షం (పాలకోడేరు) న్యూస్‌టుడే: కలిదిండి మురళీకృష్ణంరాజు సేవా సమితి ఆధ్వర్యంలో శృంగవృక్షంలో ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి.. ఉచితంగా మందులు అందజేసినట్లు సేవాసమితి అధ్యక్షుడు కలిదిండి కృష్ణంరాజు తెలిపారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికే సమయంలో నిబంధనలు పాటించాల్సిందేనని ఒకటో పట్టణ సీఐ డి.వెంకటేశ్వరరావు అన్నారు. మద్యం తాగి వాహనం నడిపినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే అన్ని కూడళ్లలో పోలీసు ప్రత్యేక బృందాలను నియమించామని చెప్పారు. బంధుమిత్రులతో ఆనందంగా వేడుక చేసుకునేలా తల్లిదండ్రులు తమ పిల్లలకు సూచించి పోలీసులకు సహకరించాలని కోరారు.

మద్యం తాగి వాహనం నడిపితే కేసులు

వీరవాసరం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వీరవాసరం ఎస్సై ఎస్.శ్రీనివాసరావు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ ఆదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా నూతన సంవత్సర వేడుకల్లో ధ్వని యంత్రాలు, నృత్య ప్రదర్శలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత వేడుకలు నిర్వహించరాదని సూచించారు.

సేవా కార్యక్రమాలను అడ్డుకోవద్దు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: యూత్ కల్చరల్ అసోషియేషన్ 27 ఏళ్లుగా సమాజ సేవా కార్యక్రమాలు చేస్తోందని, రాజకీయ దుర్దేశాలతో వాటిని అడ్డుకోవద్దని సంఘ కార్యదర్శి పేరిచర్ల శ్రీనివాసరాజు (సుభాష్) కోరారు. సంఘ ప్రతినిధులతో కలిసి శనివారం సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడారు. వెయ్యి మంది సభ్యులు గల తమ సంఘం ఏటా రూ.25 లక్షలు వెచ్చించి క్రీడా టోర్నీలు, పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఉచిత వైద్య శిబిరాలు, చలివేంద్రాల నిర్వహణ వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా మంచిపేరు పొందిందని వివరించారు. కొన్ని రోజులుగా కొంతమంది తమ సంఘంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. సంయుక్త కార్యదర్శి పండురాజు, కోశాధికారి భాస్కరవర్మ, గౌరవ అధ్యక్షుడు గోకరాజు వెంకటనర్సింహరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యూత్ కల్చరల్ అసోషియేషన్ కార్యదర్శి సుభాష్

యూత్ క్లబ్ పాలకవర్గంపై ఫిర్యాదు

చినఅమిరం (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధి చినఅమిరంలోని యూత్ కల్చరల్ క్లబ్‌లో 24వ తేదీ రాత్రి నిర్వహించిన వేడుకల్లో అశ్లీల నృత్యాలు ప్రదర్శించినట్లు ప్రసార మాధ్యమాల్లో చూశామని, ఇందుకు కారకులైన పాలకవర్గంపై చర్యలు తీసుకోవాలని చినఅమిరం వీఆర్వోలు షేక్ హుస్సేన్ లాల్, వి.శివనాగరాజు ఫిర్యాదు చేశారని ఎస్సై జేవీ వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

అరవై ఏళ్ల తర్వాత ఒకటై..

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం ఎంఆర్‌కే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మచిలీపట్నం మాజీ ఎంపీ బాడిగ రామకృష్ణ శనివారం సందర్శించారు. 1957-58 సంవత్సరంలో తాను ఈ పాఠశాలలో ఎస్ఎస్ఎల్‌సీ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థుల కోరిక మేరకు వచ్చిన ఆయన నందమూరుగరువు గ్రామంలో స్నేహితుడు సవరం సుబ్బారావు నివాసంలో కొద్దిసేపు గడిపారు. ఈ సందర్భంగా సుమారు 60 సంవత్సరాల తర్వాత స్నేహితులను కలసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాఠశాలలో దాత మద్దాల రామకృష్ణమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఆయన వెంట పాఠశాల పూర్వవిద్యార్థుల సంఘం సభ్యుడు గుండా రామకృష్ణ, ఆయన స్నేహితులు చెన్ను నాగేశ్వరరావు, రామకృష్ణ, ఆకెళ్ళ ఉదయ భాస్కరరావు, తెలగంశెట్టి సూర్యనారాయణ, కొట్టు భాస్కరరావు, మోపిదేవి సత్యనారాయణ, వసంతాల శేషగిరి, భుజంగరావు, యిర్రింకి శివన్నారాయణ తదితరులు ఉన్నారు.



రామకృష్ణమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

చింతలపూడి

పరిహారం పెంచండి.. లేదా భూములు వదిలేయండి..

చల్లావారిగూడెం(జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: మా భూములకు తగిన పరిహారం చెల్లించండి లేదా వాటిని వదిలేయండి అంటూ తాడువాయి, చల్లావారిగూడెం రైతులు ఐటీడీఏ పీవో ఎంఎన్. హరేంద్రప్రసాద్ వద్ద శనివారం తమ ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం కోసం తాడువాయి పంచాయతీ పరిధిలో భూముల సేకరణ చేపట్టారు. ఈ మేరకు శనివారం చల్లావారిగూడెం గ్రామంలోని భూముల పరిశీలనకు పీవో విచ్చేశారు. అయితే కొడవటి సత్యరాజ్, సత్రం లక్ష్మణరావు, బుద్దాల సత్యనారాయణ, పరిమి రాజ మరికొంత మంది రైతులకు చెందిన సుమారు 120 ఎకరాల భూములను ఇచ్చేందుకు నిరాకరిస్తూ పీవో వద్ద తమ సమస్యలను వివరించారు. భూములకు రూ. 26 లక్షలు పరిహారం ఇస్తేనే వాటిని వదుల కుంటామని పీవో వద్ద రైతులు స్పష్టం చేయడంతో ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం రూ. 22.50 లక్షలు మాత్రమే ప్రకటించారని దానికి అనుగుణంగానే పరిహారం చెల్లిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం తహశీల్దార్ జీవీవీ. సత్యనారాయణ, వీఆర్వోలు ఎస్‌కె. వలి, కె. కొండలరావు తాడువాయి, చల్లవారిగూడెం రైతులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపినందుకు జైలు

చింతలపూడి, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి చింతలపూడి న్యాయమూర్తి జి. రామకృష్ణ శనివారం శిక్ష విధించారు. స్థానిక ఎస్సై సీహెచ్. వెంకటేశ్వరరావు ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. శుక్రవారం రాత్రి పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం తాగి వాహనం నడుపుతున్న వారిని పట్టుకుని కేసులు నమోదు చేశారు. వీరిలో ఇద్దరిని శనివారం న్యాయస్థానంలో హాజరుపరిచారు. వీరిలో రావిశెట్టి భాస్కరరావుకు 48 గంటలు, సంకు వెంకట నారాయణకు 72 గంటలు జైలు శిక్షను న్యాయస్థానం రోజుల్లో కాకుండా గంటల్లో చెబుతూ ప్రకటించింది. దీనిపై ఎస్సై మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ఆది, సోమవారల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌ను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.

అల్లర్లు చేస్తే కఠిన చర్యలు



విష్ణువర్ధన్

జంగారెడ్డిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే: డిసెంబరు 31న మద్యం తాగి ఘర్షణలకు, ఇతర కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని జంగారెడ్డిగూడెం ఎస్సై విష్ణువర్ధన్ హెచ్చరించారు. ఆదివారం అన్ని ప్రదేశాలలో ప్రత్యేక తనిఖీలు చేపడతామని తెలిపారు. మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు, దాబాల వద్ద యజమానులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. యువకులు అర్ధరాత్రులు ద్విచక్రవాహనాల సైలెన్సర్లను పీకీ శబ్దాలతో తిరిగితే వాహనాలు సీజ్ చేసి కోర్టుకు పంపుతామని తెలిపారు. పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే సహించేది లేదని చెప్పారు. ప్రత్యేక బృందాలు ఆదివారం వస్తున్నాయని ఎస్సై వెల్లడించారు.

లక్కవరంలో గోపూజ

లక్కవరం(జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా లక్కవరం గ్రామంలో శనివారం గోపూజ, గీతా పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను జరిపించారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ కన్వీనర్ గోపాలరావు తెలిపారు.

పౌరహక్కులపై అవగాహన అవసరం

లింగపాలెం, న్యూస్‌టుడే: పౌరహక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, తద్వారా ప్రభుత్వ పథకాలపై అవగాహన ఉంటుందని ఎసీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు కర్రా రాజారావు తెలిపారు. మండలంలోని శింగగూడెం గ్రామంలో శనివారం ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జునరావు, అధికారులు కృష్ణకుమారి, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా కొత్తసంవత్సరం వేడుకలు

చింతలపూడి గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులు నూతన సంవత్సరంలో నూతన ఉత్తేజంతో దూసుకుపోవాలని కళాశాల ప్రిన్సిపల్ వెంకన్నబాబు తెలిపారు. శనివారం స్థానిక విజేత కళాశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 20 కిలోల కేక్‌ను కళాశాల బృందం కోసి విద్యార్థులకు పంచారు. కళాశాల విద్యార్థులు రెండు గంటల పాటు ప్రదర్శించిన సాంస్కృతికి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

మరుగుదొడ్డి తప్పనిసరి

ప్రగడవరం(చింతలపూడి గ్రామీణ),న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో ముఖ్యమని ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి వినియోగించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజాశ్రీనివాస్ తెలిపారు. శనివారం ప్రగడవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో సర్పంచి గొల్లపల్లి పుష్పతో కలిసి ఆయన పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బ్లెస్సింగ్ మోజెస్ పాల్గొన్నారు.

నిలకడగా అరటి గెలల ధరలు

మార్కండేయపురం, బుట్టాయగూడెం రోడ్డు (జంగారెడ్డిగూడెం నగర పంచాయతీ), న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెంలో శనివారం నిర్వహించిన వారపు మార్కెట్టులో అరటి గెలల ధరలు గతవారంతో పోలిస్తే దాదాపు నిలకడగా ఉన్నాయి. కర్పూరం, మామూలు అరటి రకాలు గెల ఒక్కింటికి వంద నుంచి అయిదు వందల రూపాయలు ధర పలికాయి. చక్రకేళి, అమృతపాణి, కూర అరటి రకాలు మూడొందల రూపాయల వరకు అమ్ముడుపోయాయి.

గెలుపు పొందు వరకూ అలుపులేదు...!

ఫుట్‌బాల్ క్రీడలో రాణిస్తున్న విద్యార్థులు

బాలుర ఉన్నత పాఠశాల, రాజులకాలనీ, (జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ), న్యూస్‌టుడే:

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తామని మెట్ట మండలాల విద్యార్థులు చెబుతున్నారు. క్రీడల్లో సత్తాచాటడం ద్వారా సమున్నత లక్ష్యాలను సాధిస్తామని ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు. జంగారెడ్డిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఈ నెల 29, 30 తేదీల్లో జరిగిన జోనల్‌స్థాయి బాలురు, బాలికల ఫుట్‌బాల్ పోటీల్లో వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన 264 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 22 మంది నిడదవోలులో జరిగే సెంట్రల్ జోన్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన కొంతమంది విద్యార్థులు తమ అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో ఇలా పంచుకున్నారు.



ఫుట్‌బాల్ పోటీల్లో తలపడుతున్న సీనియర్ విభాగం విద్యార్థులు

నిత్యం సాధనతోనే



మా పాఠశాలలో విశాలమైన ఆటస్థలం ఉంది. రోజూ కొంతసేపు తప్పనిసరిగా సాధన చేస్తున్నాం. ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించి ప్రోత్సహిస్తే మరింత రాణిస్తాం. కీలకమైన మెలకువలు తెలుసుకుని జాతీయస్థాయి క్రీడాకారులుగా రాణించాలని ఉంది. - **ఎం.గణేశ్, తొమ్మిదో తరగతి, బి.భాను, పదోతరగతి, జడ్పీ ఉన్నత పాఠశాల, పంగిడిగూడెం**

పోలీసు కావాలని...



చిన్నప్పటి నుంచి పోలీసు రంగంలో ఉద్యోగం సంపాదించాలనేది మా లక్ష్యం. చదువుతోపాటు క్రీడల్లో ప్రవేశం ఉంటే మానసిక స్థైర్యంతోపాటు శారీరక దారుఢ్యం ఉంటుంది. ఆర్మీ, పోలీసు విభాగాల్లో రాణించాలంటే క్రీడా స్ఫూర్తి ఎంతగానో దోహదం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే మాకు ఇష్టమైన ఫుట్‌బాల్ ఆటను నిత్యం సాధన చేస్తున్నాం.
- ఆర్.శ్రీదేవి, పదో తరగతి, ఎన్.దుర్గాప్రసన్న, పదో తరగతి, జడ్పీ ఉన్నత పాఠశాల, జంగారెడ్డిగూడెం

జాతీయ స్థాయి గుర్తింపే లక్ష్యం...




ఫుట్‌బాల్ అంటే మాకెంతో ఇష్టం. చదువుతోపాటు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయి గుర్తింపును పొందాలనేది మా కోరిక. పేదరికాన్ని జయించేందుకు క్రీడాకోటాలో అయినా మంచి ఉద్యోగం సాధించాలని ఉంది. - **టి.నవీన్, పదోతరగతి, ఎన్.సాయి అభిరాం, తొమ్మిదో తరగతి, జడ్పీ ఉన్నత పాఠశాల, జంగారెడ్డిగూడెం**

ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని...



చదువు, ఫుట్‌బాల్‌లో బాగా రాణించి ఏనాటికైనా ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడాలనుకుంటున్నాం. పేదరికాన్ని లెక్కచేయకుండా మమ్మల్ని చదివిస్తున్న మా తల్లిదండ్రులకు మా వంతు సహకారం అందించాలని ఉంది. వ్యాయామ ఉపాధ్యాయులుగా మంచి క్రీడాకారులకు తయారు చేయాలనేది మా అంతిమ లక్ష్యం.
- పి.దుర్గాప్రసాద్, ఆర్.వంశీ, ఎనిమిదో తరగతి, కన్నాపురం జడ్పీ ఉన్నత పాఠశాల

సివిల్స్ సాధనే లక్ష్యం...



జోనల్ పోటీల్లో ఎంపిక కావడం ఆనందంగా ఉంది. సెంట్రల్ జోన్ పోటీల్లో కూడా రాణిస్తాం. నిత్యం కొంతసేపు ఆటలకు కేటాయించడం వల్ల రోజంతా ఆహ్లాదకరంగా ఉంటోంది. చదువుతోపాటు, క్రీడల్లోనూ రాణించి సివిల్స్‌కు ఎంపిక కావటం మా లక్ష్యం. - **జి.స్వరూప, జి.సబిత, తొమ్మిదో తరగతి, జడ్పీ ఉన్నత పాఠశాల, పంగిడిగూడెం**

ఎలా పో'తారు'..!



అశ్వారావుపేట మార్గంలో విభాజకాల మధ్య నుంచి తీసిన తారు ముక్కలను జంగారెడ్డిగూడెం పట్టణంలోని టీచర్స్‌కాలనీలో రహదారుల అభివృద్ధి కోసమంటూ తెచ్చి అడ్డంగా కుప్పలు పోశారు. గుత్తేదారుని ఈ ఎత్తిపోతలతో జనాలకు కష్టాలు మొదలయ్యాయి.

- టీచర్స్ కాలనీ (జంగారెడ్డిగూడెంఅర్బన్), న్యూస్‌టుడే:

దర్పణం

త్రుటిలో తప్పిన ప్రమాదం

తాడిచర్ల(కామవరపుకోట), న్యూస్‌టుడే: కామవరపుకోట- ద్వారకాతిరుమల మార్గంలో తాడిచర్ల సమీపంలో శనివారం సాయంత్రం కారుబోల్తాపడింది. ద్వారకాతిరుమల బంధువుల ఇంటికి వెళ్లి జంగారెడ్డిగూడెం వైపు వెళ్తుండగా రోడ్డు అంచు సరిగాలేకపోవటంతో కారు బోల్తాపడి లోయలో పడిపోయింది. కారులో ఉన్న అయిదుగురు యువకులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

స్వచ్ఛతపై దృష్టి సారించాలి

లింగపాలెం, న్యూస్‌టుడే: గ్రామాల్లో స్వచ్ఛసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఎంపీపీ మల్లికార్జునరావు తెలిపారు. లింగపాలెం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని రంగాపురం, ములగలంపాడు గ్రామాల్లో డ్రెయిన్లు నిర్మించాలని పలువురు విన్నవించారు. గోకవరం తదితర గ్రామాల్లో తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సభ్యులు విన్నవించారు. వీటితోపాటు అంతర్గత రహదారులను సీసీరోడ్లుగా మార్చాలని, సాగునీటి చెరువుల అభివృద్ధిపై చర్చించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

సినిమా

చింతలపూడి

శ్రీరత్న	ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయ్)
శ్రీరత్నమినీ	హలో
శ్రీ శారద	ఒక్క క్షణం
శ్రీ గౌరీ	2 కంట్రీస్

జంగారెడ్డిగూడెం

లక్ష్మి	హలో...!
సౌభాగ్య	జ్యూ మంజి 3డి (వెల్కంటు జంగల్)
సౌభాగ్య మినీ	2 కంట్రీస్
శ్రీరాజరాజేశ్వరి	ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయ్)
శ్రీపద్మ	ఒక్క క్షణం

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	హలో
విజయలక్ష్మివిమ్యాక్స్2	మళ్లీరావా
అంబిక లిటిల్	టైగర్
అంబిక డీలక్స్	రాజా ది గ్రేట్
అంబికామినీ	జుమాంజీ
సత్యనారాయణ మినీ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్
సాయిబాలాజీ	2 కంట్రీస్
బాలాజీ	ఖాకి
క్రాంతి	ఒక్క క్షణం

చింతలపూడి

వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

కంఠమనేనివారిగూడెం(కామవరపుకోట),న్యూస్‌టుడే: కంఠమనేనివారి గూడెం గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఉదయం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఆడమిల్లి రామాలయం వద్ద భక్తులు భజన కార్యక్రమాలు చేశారు.

ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

కొత్తూరు(కామవరపుకోట), న్యూస్‌టుడే: మండలంలోని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం 2018 డైరీని కామవరపుకోట జడ్పీటీసీ సభ్యుడు ఘంటా సుధీర్‌బాబు చేతులమీదుగా శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్‌మనోజ్, ఎంపీటీసీ ఘంటా మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకుచాటు పూతమాయం

★ అనుకూలించని వాతావరణం ★ ఆందోళనలో మామిడి, జీడిమామిడి రైతులు

కామవరపుకోట, లింగపాలెం, న్యూస్‌టుడే: వాతావరణంలో మార్పుల కారణంగా మెట్ట ప్రాంతంలోని జీడిమామిడి, మామిడి తోటల్లో పూత కనిపించటం లేదు. ఏటా డిసెంబరు ప్రారంభంలోనే తోటలు పూతతో కళకళలాడేవి. ఈసారి ఉష్ణోగ్రతల్లో తేడాలుండటంతో ఆకు చాటు పూతమాయమవుతుంది. ఫలితంగా మామిడి, జీడి తోటల రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. జిల్లాలో 15 వేల ఎకరాల్లో మామిడితోటలు విస్తరించి ఉన్నాయి. జీడిమామిడి 48 వేల ఎకరాల్లో సాగవుతుంది. జనవరి నెల వచ్చేస్తున్నా పూతరాకపోవటంతో దిగుబడిపై ప్రభావం ఉంటుందని కర్షకులు వాపోతున్నారు. మామిడి తోటల ద్వారా ఏటా జిల్లాలో లక్ష మందికి పైగా వ్యవసాయ కూలీలకు వేసవిలో ఉపాధి దొరుకుతుంది. రూ.కోట్లలో వ్యాపారం సాగుతుంది. ఈ ప్రాంతం నుంచి ఎగుమతుల రూపంలో పరోక్షంగా చిరువ్యాపారులకు, రవాణా సంస్థలకు ఉపాధి లభిస్తుంది.



పూతకానరాని జీడిమామిడి

ఉష్ణోగ్రతలో తేడాలతో....

రాష్ట్రంలో పశ్చిమగోదావరి జిల్లా జీడి, మామిడి విస్తీర్ణంలో నాల్గో స్థానంలో ఉంది. వర్షాకాలంలో వర్షాలు ఎక్కువగా పడటంతోపాటు 15 రోజులుగా మంచు ప్రభావం, చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. పగటిపూట ఉష్ణోగ్రత తక్కువగా ఉండటమే పూత ఆలస్యమవటానికి కారణమని ఉద్యాన అధికారులు చెబుతున్నారు. సాధారణంగా డిసెంబరు నెలలో పూతవచ్చి ఉగాది నాటికి కాయలు రావాల్సి ఉంది. ఈసారి పూత జనవరి చివరిలో వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. దీంతో పంట దిగుబడి ఆలస్యమై వర్షాకాలంలో కాయలుకోసే పరిస్థితి ఏర్పడుతుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

కౌలు రైతుల పరిస్థితి దయనీయం...

మెట్ట ప్రాంతంలో మామిడితోటల పరిస్థితి ఎలా ఉన్నా, జీడిమామిడి తోటల విషయానికి వస్తే కౌలు రైతులే అధికం. సెప్టెంబరు నెలలోనే కౌలుకు తీసుకుని తోటలకు ఎరువులు అందిస్తుంటారు. గత ఏడాది జీడిమామిడి క్వింటాలు ధర రూ.15 వేలు వరకు పలికింది. దీంతో ఎకరం కౌలు ధర రూ.35 వేలు వరకు పలికింది. పోటీ పెరగటంతో ఆగస్టు నెలలోనే కౌలు సొమ్ము మొత్తం చెల్లించిన కౌలు రైతులే అధికం. ప్రస్తుతం పూత కానరాకపోవటంతో జీడిమామిడి రైతుల ఆందోళన అంతా ఇంతా కాదు.



పూతకనిపించని మామిడితోట

పూత ఆలస్యం...

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా పూత ఆలస్యమవుతుంది. పగటిపూట ఉష్ణోగ్రత, రాత్రిపూట ఉష్ణోగ్రతలో తేడాలుండటంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడిప్పుడే కొన్ని తోటల్లో పూత వస్తుంది. కొందరు రైతులు పాతపద్ధతిలో వేడి పుట్టేలా చర్యలు చేపడుతుంటారు. జీడితోటల్లో టీదోమ, మామిడి తోటలకు తేనె మంచు పురుగు ప్రభావం ఎక్కువగా ఉంది. వాటికి సస్యరక్షణ చర్యలు చేపడితే మేలు. - **దుర్గేష్, ఉద్యానశాఖ అధికారి, జంగారెడ్డిగూడెం**

ఈసారి నిత్యం సందడే

చింతలపూడి, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచే ప్రారంభం కానున్న జన్మభూమి కార్యక్రమాలలో గతంలో మాదిరిగా కాకుండా ఈసారి పదిరోజులూ ప్రతిరోజు ప్రతి గ్రామ పంచాయతీలోనూ ఏదో ఒక కార్యక్రమం జరుగుతూనే ఉంటుందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ, మండల ప్రత్యేక అధికారి పి.శ్రీనివాసులు చెప్పారు. చింతలపూడి ఎంపీపీ కార్యాలయంలో శనివారం ఆయన మండల గ్రామస్థాయి అధికారులతో జన్మభూమి కార్యక్రమంపై సమీక్షించారు. పది రోజులు గ్రామాలలో స్థానిక కళాకారులతో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలతో సందడి సంతరించుకోవాలన్నారు. ఎంపీడీవో నాయకత్వంలోని అధికారుల బృందం ఒకటి తహశీల్దార్ నాయకత్వంలోని అధికారుల బృందం ఒకటి నిత్యం రెండు గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తారని ఆయన వివరించారు.

పారిజాతగిరిలో ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే: గోకులతిరుమల పారిజాత గిరిలో శనివారం భక్తులు పోటెత్తారు. స్వామి వారికి వేకువ జామున సుప్రభాత సేవతోపాటు తిరుప్పావై సేవాకాలం, గోదా అష్టోత్తర పూజ, తీర్థప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలు ఆలయ ప్రధానార్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు నిర్వహించారు. కార్యక్రమంలో వికాస తరంగణి సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు పట్టణానికి చెందిన చిట్టూరి గణేశ్వరావు దంపతులు అన్నప్రసాద వితరణ చేశారని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బిక్కిన సత్యనారాయణ తెలిపారు.



ప్రత్యేక పూజలందుకుంటున్న పారిజాతగిరి శ్రీనివాసుడు

పట్టణంలో ఎక్కడ చూసినా ఆక్రమణలే

★ కౌన్సిల్ సమావేశంలో సభ్యుల గళం ★ సత్వర చర్యలపైనే చర్చ

నగర పంచాయతీ కార్యాలయం, వారపు సంత, బుట్టాయగూడెం రోడ్డు (జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ), న్యూస్‌టుడే: పట్టణంలో ప్రజా సమస్యలపై ఆయా వార్డు కౌన్సిలర్లు గళం విప్పారు. జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి ఛైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అజెండాలో పేర్కొన్న ఏడు అంశాలపై హాజరైన కౌన్సిలర్లు చర్చించారు. ఇతర సమస్యలను ప్రస్తావించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో రహదారుల వెంబడి మార్జిన్లు పూర్తిగా ఆక్రమణలకు గురయ్యాయని, ప్రధాన కూడళ్లలో ప్రయాణికులు నిలబడే స్థలం కూడా లేదని సమావేశం దృష్టికి తెచ్చారు. దీంతో ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు నిత్యం పలు అవస్థలు పడుతున్నారని వెల్లడించారు. పట్టణాభివృద్ధికి అక్రమణలు అడ్డంకి కాకూడదని చెప్పారు. ఈ సమస్య సత్వర పరిష్కారం కోసం అవసరమైతే పోలీసు, రెవెన్యూ, ఆర్టీసీ, తదితర శాఖల అధికారులను సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా ప్రయోజనం కోసం పనులు చేపట్టే సమయంలో సంబంధిత వార్డు కౌన్సిలర్ల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని పలువురు కోరారు. నగర పంచాయతీ పరిధిలోని కీశరచెరువు, కేశవ కుంట, రామయ్య చెరువు, రాముడు కుంట చెరువుల్లో చేపల పెంపకానికి ఉన్న అనుకూలతలపై మత్స్యశాఖ అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని సభ్యులు సూచించారు. రహదారులు, ప్రధాన కూడళ్లలో ఫుట్‌పాత్‌లకు తగిన స్థలం ఉండేలా చూడాలని, బసులు నిలిపేందుకు ప్రత్యేకంగా రహదారుల మార్జిన్లలో స్థలాలు కేటాయించాలని పేర్కొన్నారు. అజెండా అంశాలపై ముందుగానే ఓ ప్రత్యేక సమావేశం ద్వారా కౌన్సిలర్లందరికీ తెలియజేయాలని వైస్ ఛైర్మన్ అట్లూరి రామమోహనరావు, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, తూటికుంట దుర్గారావు, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, చింతలనాని, నంబూరి రామచంద్రరాజు, తదితరులు అడిగిన ప్రశ్నకు ఛైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి, కమిషనరు కొండలరావు, ఇతర సిబ్బంది సానుకూలంగా స్పందించారు.



సమావేశంలో పాల్గొన్న ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లు

రసవత్తరంగా సాగుతున్న ఫుట్‌బాల్ పోటీలు

బాలుర ఉన్నత పాఠశాల, రాజులకాలనీ (జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ), న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో కొయ్యలగూడెం డివిజన్ పరిధిలోని ఉన్నత పాఠశాలలకు చెందిన బాలురకు జోనల్ స్థాయి ఫుట్‌బాల్ పోటీలు శనివారం నిర్వహించారు. జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, వేదాంతపురం, పల్లంట్ల, దేవరపల్లి, తాడువాయి, కన్నాపురం, రాజవరం, పంగిడిగూడెం ప్రాంతాలకు చెందిన జడ్పీ ఉన్నత పాఠశాలల నుంచి 154 మంది విద్యార్థులు హాజరైనట్లు నిర్వాహకులు ఆర్.రంగయ్య, క్రీడల ఇన్‌ఛార్జి కె.వి.వి.ఎస్.అప్పారావు తెలిపారు.


ఏలూరు

> ✺ నేడు అమావాస్య వచ్చిందని బాధపడేకంటే రేపు పున్నమి వస్తుందని సంతోషపడటమే జీవితం
> - లాల్ బహదూర్‌శాస్త్రి

నమాజు వేళలు




ఫజర్	ఉదయం	5.50 గం.
జొహర్	మధ్యాహ్నం	1.30 గం.
అసర్	సాయంత్రం	4.15 గం.
మగరిబ్	సాయంత్రం	5.42 గం.
యిషా	రాత్రి	8.15 గం.



ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:

ప్రణాళికతోనే ఫలితం 'పది'లం

ఉపాధ్యాయులు, గత విద్యార్థుల సూచనలు



ప్రత్యేక శిక్షణలో విద్యార్థులు

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: పదో తరగతి వార్షిక పరీక్షల తేదీలు సమీపిస్తుండటంతో అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. నూరుశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా మరికొన్ని పాఠశాలలు కార్యాచరణతో ముందుకు సాగుతున్నాయి. విద్యార్థులు పాఠ్యాంశాలను ప్రణాళికాబద్ధంగా చదువుతూ అవగాహన పెంచుకుంటే ఉత్తమ గ్రేడు పాయింట్లు సాధించవచ్చని పలువురు ఉపాధ్యాయులు చెబుతున్నారు. దీంతో పాటు మంచి మార్కుల సాధనకు స్వల్పకాలంలో అనుసరించాల్సిన విధానాలపై గత ఏడాది ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులు తమ అనుభవాలను 'న్యూస్‌టుడే'కు వివరించారు.

సందేహాల నివృత్తితో మేలు..



పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు చదువుకోవడంతో పాటు ముఖ్యాంశాలను చూడకుండా రాసేవాడిని. సందేహాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకునేవాడిని. దీంతో పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ గ్రేడు పాయింట్లు సాధించగలిగాను. ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు పాటించి ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం తథ్యం.

-డి. దుర్గారావు, విద్యార్థి, పోణంగి

నిత్య సాధనతో సత్ఫలితాలు..



విద్యార్థి ప్రతి పాఠంలో కీలకాంశాలను గుర్తించి పట్టుసాధించాలి. నిత్యసాధనతోనే ఇది సాధ్యమవుతుంది. గత ఏడాది మా పాఠశాల నుంచి 29 మంది పదో తరగతి వార్షికపరీక్షలు రాసి నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 27 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా కార్యాచరణ చేపట్టాం. ఇప్పటికే సిలబస్ పూర్తయింది. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టిసారించాం. జిల్లా విద్యాశాఖాకారి సూచనల ప్రకారం రెమిడియల్ తరగతులు నిర్వహిస్తున్నాం. గతంలో ఏలూరు మండల విద్యాశాఖాధికారిగా కొనసాగినపుడు విద్యార్థులకు ఇళ్లకు స్వయంగా వెళ్లి వారు ఎలా చదువుతున్నది తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నాం. దీంతో అప్పుడు మంచి ఫలితాలు సాధించాం. అదేవిధంగా ఇప్పుడు కూడా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి మంచి ఫలితాల సాధనకు తోడ్పాటునందించేలా సూచనలు, సలహాలు ఇస్తున్నాం.

- పీవీ రామశర్మ, ప్రధానోపాధ్యాయుడు, ప్రత్తికోళ్లలంక జడ్పీ పాఠశాల

ప్రగతిని తెలియజేస్తున్నాం..



విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేస్తున్నాం. జవాబు పత్రాలను కూడా తల్లిదండ్రులకు చూపిస్తున్నాం. గతంలో కూడా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారు రాత్రివేళ ఏవిధంగా చదువుతున్నదీ పరిశీలించాం. విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా టీవీలు బంద్ చేయాలని తల్లిదండ్రులకు సూచించాం. ఇప్పుడు కూడా అదే చేస్తున్నాం. సిలబస్ పూర్తికావటంతో రివిజన్ నిర్వహిస్తున్నాం. ప్రత్యేక తరగతులు సక్రమంగా సాగుతున్నాయి. బీ గ్రేడులో ఉన్న వారిని ఏ గ్రేడులోకి, సీ గ్రేడులో వారిని బీ గ్రేడులోకి తీసుకొచ్చేలా ప్రణాళికలు రూపొందించాం. ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా ఉపాధ్యాయులమంతా సమష్టిగా కృషి చేస్తున్నాం. పరీక్షల్లో సమాధానాలను సులువుగా రాసే విధానాలను విద్యార్థులకు అర్థమయ్యేలా తెలియజేస్తున్నాం. గతేడాది 20 మంది పరీక్షలకు హాజరుకాగా నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 21 మంది పరీక్షలు రాయనున్నారు.

- బి.లీలాకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు, పోణంగి జడ్పీ పాఠశాల

అధ్యయనం చేయాలి..



ప్రతి పాఠ్యాంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. ప్రశ్నావళిని సిద్ధం చేసుకుని పాఠం చివరిలో ఇచ్చిన అభ్యాసాల ద్వారా సాధన చేయాలి. పట్టుదలతో చదివితే తప్పనిసరిగా ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తాం. పరీక్షల్లో ప్రశ్నలన్నింటికి సమాధానాలు రాయగలిగే విధంగా సిద్ధం కావాలి. తొలుత మాత్రం బాగా తెలిసిన ప్రశ్నలకు జవాబులు రావాలి. ఈ రెండు నెలలకు కాలపట్టిక రూపొందించుకొని దాని ప్రకారం సిద్ధం కావాలి. ఇలాంటి ప్రణాళిక ద్వారానే నేను 9.7 జీపీఏ సాధించాను.

- పవన్‌గణేశ్, ప్రత్తికోళ్లలంక



ధ్రువపత్రాలు అందుకుంటున్న జశ్వంత్‌సాయి, నితిన్

విద్యార్థులకు రాష్ట్రస్థాయి బహుమతులు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీలో స్థానిక శర్వాణీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఆ పాఠశాలకు చెందిన ఎన్.నితిన్ తెలుగుమాధ్యమ వక్తృత్వ పోటీలో ప్రథమ బహుమతిని, బి.జశ్వంత్‌సాయి ఆంగ్లమాధ్యమ వక్తృత్వ పోటీలో తృతీయ బహుమతిని సాధించారని పాఠశాల సంచాలకుడు కె.మదన్‌మోహన్‌రాజు తెలిపారు. విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నుంచి నితిన్ రూ.7 వేల నగదు బహుమతిని, జ్ఞాపికను, ధ్రువపత్రాన్ని అందుకున్నట్లు పేర్కొన్నారు. జశ్వంత్‌సాయి రూ.3 వేల నగదు బహుమతి, జ్ఞాపిక, ధ్రువపత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు.

మద్యం విక్రయాలను నియంత్రించండి

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా మద్యం దుకాణాలను ఆదివారం మూసేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రామ్మోహన్ డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ జిల్లాస్థాయి సమావేశాన్ని ఏలూరులో సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ నూతన సంవత్సరం పేరుతో రాష్ట్రంలో మద్యం ఏరులై పారకుండా ఉండాలంటే ఆ దుకాణాలను మూసేయాల్సిన అవసరం ఉందన్నారు. పాశ్చాత్య సంస్కృతికి యువత అలవాటు పడి మద్యానికి బానిసలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన సంవత్సర వేడుకలను పీడీఎస్‌యూ బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రవిచంద్ర, జిల్లా అధ్యక్షుడు కె.నాని, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.భూషణం తదితరులు పాల్గొన్నారు.

సినిమా

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	హలో
విజయలక్ష్మి విమ్యాక్స్2	మళ్లీ రావ..
అంబిక లిటిల్	టైగర్
అంబిక డీలక్స్	రాజా ది గ్రేట్
అంబికామినీ	జుమాంజీ
సత్యనారాయణ మినీ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
సాయిబాలాజీ	2 కంట్రీస్
బాలాజీ	ఖాకి
క్రాంతి	ఒక్క క్షణం

ప్రశాంతంగా ఉపసర్పంచి ఎన్నిక



ఎన్నికల అధికారి చిన్నారావు నుంచి ఎన్నిక ధ్రువపత్రం అందుకుంటున్న వీరంకి నాగస్వప్న, చిత్రంలో వార్డు సభ్యులు

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: వెంకటాపురం ఉపసర్పంచిగా వీరంకి నాగస్వప్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పంచాయతీ కార్యాలయంలో ఉపసర్పంచి ఎన్నిక శనివారం నిర్వహించారు. ఎన్నికల అధికారి, డీఎల్పీవో చిన్నారావు ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. సమావేశానికి 20 మంది వార్డుసభ్యులకుగాను 11 మంది హాజరయ్యారు. అధికార పార్టీకి చెందిన ఏడుగురు, వైకాపాకు ముగ్గురు సభ్యులు హాజరుకాలేదు. మాజీ సర్పంచి రెడ్డి అప్పలనాయుడు వర్గానికి చెందిన నాగస్వప్నను ఉపసర్పంచి అభ్యర్థిగా 14వ వార్డు సభ్యుడు బల్లవరపు తిరుపతిస్వామి ప్రతిపాదించగా, 18వ వార్డు సభ్యుడు జంగా కృపానందం బలపరిచారు. పోటీలేక పోవటంతో నాగస్వప్న ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చిన్నారావు ప్రకటించారు. అనంతరం ఆమెకు ఎన్నిక ధ్రువపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగస్వప్న మాట్లాడుతూ వార్డుసభ్యుల సమన్వయంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. తరువాత ఆమె మాజీ సర్పంచి రెడ్డి అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ అనురాధలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

పటిష్ఠ బందోబస్తు.. గతంలో ఉపసర్పంచి ఎన్నిక కోసం సమావేశం నిర్వహించగా ఘర్షణ చోటు చేసుకున్న నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏలూరు డీఎస్పీ ఈశ్వరరావు ఆధ్వర్యంలో సీఐ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం చుట్టూ 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ విధించారు. వీరితో పాటు ఏలూరు, పెదవేగి, పెదపాడు ఎస్సైలు నాగేంద్రప్రసాద్, క్రాంతిప్రియ, రామకృష్ణ, మరో 30 మంది బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు.

వసతి గృహానికి కంప్యూటర్ బహూకరణ

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: స్థానిక ఎన్‌ఆర్‌పేటలోని నెల్లూరు రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు సేవా నిరతిని చాటుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు స్థానిక ప్రభుత్వ బాలుర వసతిగృహానికి కంప్యూటర్‌ను బహూకరించారు. వసతిగృహంలోని బాలురమధ్య కేకు కోసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. పాఠశాల జోనల్ ఇన్‌ఛార్జి ఎ.శ్రీనివాస్, డీన్ సీహెచ్ సౌజన్య, ప్రధానాచార్యుడు ఏవీజీఎస్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



కంప్యూటర్‌ను బహూకరిస్తున్న విద్యార్థులు

ఏలూరు

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలివే..

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: అశోక్‌నగర్ 33/11కేవీ ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల నిమిత్తం ఈనెల 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు డీఈ కె.నాగేశ్వరరావు తెలిపారు. ఆర్ఆర్‌పేట, కొత్తపేట తదితర ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయం ఉంటుందని తెలిపారు.

ఐదుగురిపై బైండోవర్ కేసులు

ఏలూరు నేరవార్తలు న్యూస్‌టుడే: పందుల పెంపకంతో స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తున్న పలువురిపై త్రీటౌన్ పోలీసులు శనివారం రాత్రి బైండోవర్ కేసులు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రీటౌన్ పరిధి శనివారపుపేటలో కొందరు పందులు పెంపకం చేపడుతున్నారు. వాటిని ఊరుబయటికి తరలిస్తామని చెబుతూ కాలయాపన చేస్తున్నారు. దీంతో స్థానికుల ఫిర్యాదు మేరకు ఐదుగురు పందుల పెంపకందారులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



బదిలీపై వెళుతున్న నాగేశ్వరరావు, విష్ణుమూర్తిలకు జ్ఞాపికలు అందజేస్తున్న డీఎంహెచ్‌వో సుబ్రహ్మణ్యేశ్వరి

నూతనోత్సాహం..!

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలికేందుకు అన్నివర్గాలవారు తగు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ముఖ్యంగా యువత వేడుకల్లో మునిగి తేలేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో యువతతోపాటు వివిధ సామాజికవర్గాల వారు నూతన సంవత్సర వేడుకలను కలిసికట్టుగా చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ప్రధానంగా అపార్ట్‌మెంట్లలో నివసించేవారంతా కలిసి డిసెంబరు 31వ తేదీ రాత్రి ఆనందోత్సాహాల నడుమ వేడుకలు నిర్వహించుకోనున్నారు. భవనాలను విద్యుత్తు దీపాలతో అలంకరించడంతోపాటు ఆటపాటలతో గడిపేందుకు మైక్‌సెట్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. వేడుకల కోసం మిఠాయిలను, నోరూరించే పలురకాల వంటకాలను సిద్ధం చేసుకుంటున్నారు.



నూతన వత్సరానికి అందాల గోరింటాకుతో స్వాగతం

బిర్యానీల ఘుమఘుమలు..

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రెండు బిర్యానీలు కొన్నవారికి మరొకటి, ఉచితమని, శీతల పానీయాలు ఉచితమని.. ఇలా పలురకాల రాయితీలతో వ్యాపారులు ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు పండ్ల దుకాణాలు, మిఠాయిల దుకాణాల్లో శనివారం నుంచే రద్దీ మొదలైంది. పూల బొకేలకు బాగా డిమాండ్ ఉండటంతో వాటిని తయారుచేసే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇళ్ల ముందు రంగవల్లులను అందంగా వేయాలనుకునేవారి కోసం మార్కెట్‌లో వివిధ రకాల రంగులను విక్రయిస్తున్నారు. దీంతో పాటు అలంకరణ వస్తువులు, ఇతర సామగ్రి విక్రయాలతో మార్కెట్లలో సందడి వాతావరణం నెలకొంది.



సంక్షిప్త సందేశాలు పంపినా గ్రీటింగ్ కార్డుల ప్రత్యేకతే వేరు

నిబద్ధతతో పనిచేస్తే మంచి గుర్తింపు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: నిబద్ధతతో సేవలు అందించే వారికి ఎప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎ.సుబ్రహ్మణ్యేశ్వరి అన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారులు చదలవాడ నాగేశ్వరరావు, విష్ణుమూర్తిలు బదిలీ అయిన సందర్భంగా శనివారం ఏలూరులోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో సుబ్రహ్మణ్యేశ్వరి వారిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగేశ్వరరావు, విష్ణుమూర్తిలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేసి శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మోహనకృష్ణ, మెడికల్ ఆఫీసరు డాక్టర్ రాంబాబు, పీవోడీటీ నాగేశ్వరరావు, డిప్యూటీ డెమో శాస్త్రి, ఎపిడమాలజిస్టు డాక్టర్ రాంబాబు, ఎవో డాక్టర్ సురేష్, డాక్టర్ ఆనంద్, ఎపిడమిక్ సెల్ పర్యవేక్షకుడు ఆదినారాయణ, జగన్, నరేంద్ర, శిక్షణా విభాగం సీనియర్ అసిస్టెంట్ రామయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వాసుదేవస్వామికి విశేష పూజలు

పవర్‌పేట ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా పవర్‌పేటలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీవాసుదేవస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు చేశారు. అర్చకుడు కందుకూరి విజయకుమార్ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు విశేష అలంకారం, సహస్రనామార్చన చేశారు. స్వామి వారిని మత్స్యావతారమూర్తిగా అలంకరించారు. గోదాదేవికి కుంకుమపూజలు చేశారు. తిరుప్పావై దివ్యప్రబంధ పారాయణ చేశారు. ఆలయ ఈవో ఎ.రవిశంకర్, ఛైర్మన్ యర్రంశెట్టి సుమన్, ధర్మకర్తలు కార్యక్రమాలను పర్యవేక్షించారు.



మత్స్యావతారంలో శ్రీవాసుదేవస్వామి

కూర్మావతారంలో స్వామి దర్శనం: అగ్రహారంలోని శ్రీభూనీలా సమేత జనార్దనస్వామి ఆలయంలో స్వామిని శ్రీకూర్మావతారమూర్తిగా అలంకరించారు. తిరుప్పావై దివ్యప్రబంధ పారాయణచేశారు. మేళతాళాలతో గోదాదేవిని నగరంలో ఊరేగించారు.

వైభవంగా తిరుకల్యాణ మహోత్సవం

ఆర్ఆర్‌పేట ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆర్ఆర్‌పేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం శ్రీవారి తిరుకల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస సందర్భంగా ఉదయం తిరుప్పావై దివ్యప్రబంధ పారాయణ, విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. సాయంత్రం చల్లపల్లి లక్ష్మీనారాయణ వీణ కచేరి, తాడిమేటి శుభ గానం చేసిన శ్రీహరికీర్తనలు అలరించాయి. ప్రణవ పీఠాధిపతి వద్దిపర్తి పద్మాకర్ సప్తగిరుల మహత్యంపై ప్రవచనాలు చేశారు. డాక్టర్ బీఎస్ఆర్ సుబ్రహ్మణ్యం శ్రీరామ పట్టాభిషేకం హరికథ గానం చేశారు.



తిరుకల్యాణం జరిపిస్తున్న అర్చకులు

పన్ను చెల్లింపుపై వివాదం

✵ ఇరువర్గాల మధ్య తోపులాట ✵ బిల్ కలెక్టర్‌కు గాయాలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయం సమీపాన ఉన్న పిల్లంగోళ్ల కాంప్లెక్స్‌కు దాని యజమాని ఆరేళ్లుగా ఆస్తిపన్ను కట్టకపోవడం వివాదాస్పదమైంది. ఈ కాంప్లెక్స్‌లో షోరూం నిర్వహిస్తున్న చందనా బ్రదర్స్ నిర్వాహకులు నిబంధనల మేరకు పన్ను చెల్లించాలంటూ నగరపాలక సిబ్బంది శనివారం దుకాణం తెరవకుండా అడ్డుకోవడంతో వివాదం తలెత్తింది. కార్పొరేషన్, షోరూం సిబ్బంది మధ్య వాగ్వాదం, అనంతరం తోపులాట జరగడంతో బిల్‌కలెక్టర్ శివరామకృష్ణ గాయపడ్డారు. ఆయనను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు.



కాంప్లెక్స్ ఎదుట నిరసన తెలుపుతున్న షోరూం సిబ్బంది

మూడు నెలలుగా వివాదం..

మూడునెలలుగా ఈ వ్యవహారం నడుస్తుండగా శనివారం ఉదయం నగరపాలక రెవెన్యూ సిబ్బంది షోరూం వద్దకు వెళ్లి పన్నుచెల్లించాకే దుకాణం తెరవాలని పేర్కొన్నట్లు సమాచారం. షోరూం మేనేజరు జగదీష్ జోక్యం చేసుకుని తమకు రాత పూర్వకంగా ఉత్తర్వులు ఇస్తే నెలనెలా పన్ను చెల్లిస్తామని చెప్పినట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను శాంతింపచేశారు. తర్వాత ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని రూ.14 లక్షలు ఆస్తిపన్ను కట్టించేలా చర్యలు తీసుకున్నారు. దీనిపై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ షిరాజుద్దీన్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా..యజమాని పన్ను చెల్లించడంలో విఫలం కావడంతో నిబంధనల ప్రకారం అందులో దుకాణం నిర్వహించేవారు కట్టాల్సి ఉంటుందన్నారు. దీంతో చందనా బ్రదర్స్ నిర్వాహకులకు ఆక్యుపెన్సీ నోటీసు కూడా ఇచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో కార్పొరేషన్ సిబ్బంది అక్కడికి వెళ్లగా దుకాణం సిబ్బంది గొడవకు దిగినట్లు తెలిపారు. దీనిపై చందనాబ్రదర్స్ మేనేజరు జగదీష్‌ను వివరణ కోరగా.. భవన యజమాని రూ.28 లక్షలు కట్టాలని చెప్పారన్నారు. ఆయన ఇచ్చిన చెక్కు బౌన్స్ అయితే ఆ సొమ్ము కూడా మమ్మల్ని కట్టమంటే ఎలాగని ప్రశ్నించామని తెలిపారు. కార్పొరేషన్ సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్లే వివాదం తలెత్తిందన్నారు.

కేసు నమోదు..

ఏలూరు నేరవార్తలు న్యూస్‌టుడే: పన్ను చెల్లింపు వివాదం నేపథ్యంలో బిల్లు కలెక్టర్ శివరామకృష్ణ గాయపడటంతో చందన బ్రదర్స్ ఏలూరు శాఖ మేనేజర్, సిబ్బందిపై కేసు నమోదైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు మేనేజర్ జగదీష్, సిబ్బంది నయీమ్, ఉదయ్‌లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న శివరామకృష్ణను నగర డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, కోఆప్షన్ సభ్యుడు పెదబాబు పరామర్శించారు.

నగరంలో ఈనాడు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే:

✵ **ఉదయం 8 గంటలకు:** వేంగీ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కస్తూరిబా నగరపాలక బాలికోన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు.

✵ **ఉదయం 9 గంటలకు:** ఏయూ దూరవిద్య డిగ్రీ విద్యార్థులకు సీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో వారాంతపు తరగతులు.

✵ **ఉదయం 10 గంటలకు:** సెయింట్ థెరిసా బాలికోన్నత పాఠశాల ఆడిటోరియంలో పదో తరగతి విద్యార్థుల ఎన్ఆర్‌ల స్వీకరణ.

✵ **సాయంత్రం 6 గంటలకు:** వైఎంహెచ్ఏ హాలులో గోదా కల్యాణం కూచిపూడి నృత్యరూపకం.

నిబంధనలు మీరితే చర్యలు తప్పవు

ఏలూరు నేరవార్తలు న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అపశృతులు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టామని టూటౌన్ సీఐ మధుబాబు అన్నారు. టూటౌన్ స్టేషన్ వద్ద శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 31న రాత్రి ప్రత్యేక బృందాలతో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యకూడళ్లు అయిన తంగెళ్లమూడి, పాతబస్టాండ్, ఐంద్రికగూడెం, పవర్‌పేట తదితర ప్రాంతాల్లో పోలీసుపికెట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 31న రాత్రి 10 గంటల నుంచే వాహనదారులకు శ్వాసనిర్ధరణ పరీక్షలు చేస్తామన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యువతులు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సహాయం అవసరమైన వారు 100 నెంబరుతో పాటు 94407 96606 నెంబరుకు ఫోన్ చేయవచ్చన్నారు.

శృతి మించితే చర్యలు తప్పవు

నల్లజర్ల, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం పేరుతో ఎవరైనా అతిగా మద్యం తాగి అల్లర్లకు పాల్పడినా, యువత ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తీసేసి తిరిగినా ఊరుకునేది లేదని నల్లజర్ల ఎస్సై చంద్రశేఖర్ హెచ్చరించారు. లౌడ్‌స్పీకర్లు, నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి డీఎస్పీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని హెచ్చరించారు.



కేకు కోస్తున్న ఎంపీపీ వెంకట నరసింహారావు

నూతన సంవత్సర వేడుకలు

యర్నగూడెం (దేవరపల్లి), న్యూస్‌టుడే: యర్నగూడెంలోని ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వం పాఠశాల విద్యార్థులు శనివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. కార్యక్రమానికి ఎంపీపీ శ్రీకాకొళపు వెంకట నరసింహారావు ముఖ్యఅతిథిగా హాజరై కేకు కోసి విద్యార్థులకు పంచిపెట్టారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. క్రమశిక్షణతో చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. కృష్ణంపాలెె సర్పంచి కొంపెల్ల దుర్గాశ్రీనివాసు, రైతు నాయకుడు దుగ్గిరాల రత్నాజీరావు, ప్రగతి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్

దేవరపల్లి, న్యూస్‌టుడే: మండలంలో ఈనెల 31వ తేదీ రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని దేవరపల్లి ఎస్సై పి.వాసు తెలిపారు. తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. పోలీసు బృందాలు మఫ్టీలో తిరుగుతాయన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. అతిగా తాగి గొడవలు సృష్టిస్తే నూతన సంవత్సరం రోజు పోలీసుస్టేషన్లో ఉండాల్సి వస్తుందని హెచ్చరించారు.

అక్రమంగా విద్యుత్తు వాడుతున్న లైన్‌మెన్‌పై కేసు

దొరసానిపాడు (ద్వారకాతిరుమల), న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడులో స్థానిక లైన్‌మెన్ కోడి పుంజుల పెంపకానికి ఒక రైతుకు చెందిన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ నుంచి అక్రమంగా విద్యుత్తు వాడుతుండగా వైజాగ్ ఏపీ ట్రాన్స్‌కో విజిలెన్స్ అధికారులు గురువారం దాడి చేసి కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించిన నివేదికను భీమడోలు ఏడీఈ నరసింహకుమార్‌కు పంపించగా.. ఆయన లైన్‌మెన్‌కు నోటీసు జారీ చేసినట్లు తెలిసింది. ఈ విషయమై భీమడోలు ఏడీఈని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా విజిలెన్స్ అధికారులు దాడిచేసి కేసు నమోదు చేయడం వాస్తవమేనని, పూర్తి సమాచారం తన వద్ద లేదన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయానికి కుర్చీల అందజేత

నల్లజర్ల, న్యూస్‌టుడే: నల్లజర్లలోని ఐసీడీఎస్ కార్యాలయానికి రూ. 25 వేల విలువచేసే 50 కుర్చీలను సొసైటీ అధ్యక్షుడు అల్లాడ రాజారావు శనివారం సీడీపీఓ పద్మావతికి అందజేశారు. ఈసందర్భంగా రాజారావు మాట్లాడుతూ సొసైటీ ద్వారా సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలకు ఫర్నిచర్ అందజేశామన్నారు. కొత్తగా నిర్మించిన భవనంలో సిబ్బంది కూర్చునేందుకు ఇబ్బంది లేకుండా కుర్చీలు ఉపయోగపడతాయన్నారు. కార్యాలయానికి కుర్చీలు అందజేసిన రాజారావుకు సీడీపీఓ పద్మావతి, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. దూబచర్ల నెం.1 ప్రాథమిక పాఠశాలలో ఎనిమిదేళ్లు ఉపాధ్యాయునిగా పనిచేసి బదిలీపై వెళ్లిన ఇ.సుగుణమ్మ పాఠశాలకు ఆరు కుర్చీలను బహూకరించారు.



ఐసీడీఎస్ కార్యాలయానికి కుర్చీలు అందించిన రాజారావు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

దూబచర్ల (నల్లజర్ల), న్యూస్‌టుడే: నల్లజర్ల మండలం దూబచర్ల సంఘమిత్ర పాఠశాలలో శనివారం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. విద్యార్థుల సమక్షంలో పాఠశాల డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచి మతసామరస్యానికి ప్రతీకగా ఉండాలన్నారు. ప్రభువైన క్రీస్తు చెప్పిన విధంగా శాంతి, సమానతలతో జీవించాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అకడమిక్ డైరెక్టర్ నెక్కంటి వెంకటేష్, యోగాచార్యులు దూపకుంట్ల రాజారావు తదితరులు పాల్గొన్నారు.

అక్కరకు రాని ఆర్టీసీ!

- సమయానికి రాని బస్సులు
- ప్రజలకు ఆటోలే శరణ్యం
- ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

బస్సు ఆలస్యంగా రావడంతో తోసుకుని ఎక్కుతున్న విద్యార్థులు



నల్లజర్ల, న్యూస్‌టుడే

ఆర్టీసీ సమయపాలన ప్రజలను, కళాశాల విద్యార్థులను ఇబ్బంది పెడుతోంది. ఆర్టీసీలో ప్రయాణం.. సుఖవంతం.. అనే నినాదాన్ని ఆర్టీసీ అధికారులే అపహాస్యం చేస్తున్నారు. అనుకున్న సమయానికి బస్సులు రాకపోవడంతో ప్రజలు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. కొన్నిసార్లు ప్రమాదాలకు గురవుతున్నారు. ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటాం. సమయానికి బస్సులు నడుపుతాం.. అని చెప్పే అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడంలేదు. ప్రధాన కూడళ్లలో నిల్చొని ప్రైవేటు వాహనాలు ఎక్కే సమయంలో ప్రైవేటు వాహన దారులపై మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లతో కలిపి జరిమానాలు వేయించే ఆర్టీసీ అధికారులు తమ బస్సులను కచ్చిత సమయానికి నడిపించడంలో సఫలీకృతం కాలేకపోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

ఆదాయానికి గండి

ఆలస్యంగా బస్సులు రావడంతో ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల గురించి చూడకుండా ఆటోలు, లారీలు వంటి ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఆక్యుపెన్సీ పెంచండి.. ఆర్టీసీ ఆదాయాన్ని పెంచండి.. అని చెప్పే సూక్తులు బస్సులపై చూడటానికి మాత్రమేనని సిబ్బంది తీరు వెల్లడి చేస్తోంది. ఫలితంగా ఆర్టీసీ ఆదాయానికి గండిపడుతోంది.

విద్యార్థులకు ఇబ్బంది..

నియోజకవర్గంలోని నల్లజర్ల మండలంలో ఎనిమిది కళాశాలలు, దేవరపల్లి మండలంలో నాలుగు, గోపాలపురం మండలంలో మూడు, ద్వారకాతిరుమల మండలంలో ఐదు కళాశాలలు ఉన్నాయి. సుమారు రెండు వేల మందికిపైగా విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో ప్రతిరోజూ కళాశాలకు వచ్చి వెళ్తుంటారు. ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సులు ఆలస్యంగా రావడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం వేళ సమయానికి బస్సులు రాక ఆలస్యంగా ఇంటికి వెళుతూ విద్యార్థినులు అవస్థలు పడుతున్నారు.

తరచూ ప్రమాదాలు..

ఆటోవాలాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఏదో ఒకచోట నియోజకవర్గంలో ఆటో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. నాలుగు మండలాల్లో ఏడాది కాలంలో 10 మంది వరకు ఆటో ప్రమాదాల్లో చనిపోగా 100 మందికి పైగా గాయాల పాలయ్యారు.



ప్రమాదానికి గురైన ఆటో

సమయానికి బస్సులు నడుపుతాం

ప్రతి కూడలిలో సిబ్బందిని నియమించి బస్సుల సమయాలను పరిశీలిస్తాం. దానికి అనుగుణంగా సిబ్బందికి సూచనలు చేసి సమయానికి బస్సులు నడిచేలా చూస్తాం. నడత సరిగా లేని సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం.

- కె.డి.ఎం.ఎస్. కుమార్, ఏపీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్, తాడేపల్లిగూడెం

ఆటోవాలాల అధిక వసూళ్లు

ఆర్టీసీ బస్సుల తీరుతో ఆటోవాలాలు ప్రయాణికుల నుంచి ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఆటో ఎక్కి దిగితే రూ.10 అని డిమాండు చేస్తున్నారు. ఇదేమిటని అడిగితే ఆర్టీసీ బస్సుకే వెళ్లండి అని చెబుతున్న తీరు ప్రయాణికులకు అసహనం కలిగిస్తోంది. అయినా గమ్యస్థానం చేరాలనే తాపత్రయం వారిని ఆటోల్లో ప్రయాణించేలా చేస్తున్నాయి. ముఖ్యంగా మారుమూల గ్రామాలకు వెళ్లేందుకు ఆటోవాలాలు అధికంగా కిరాయి వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయినా తప్పక ప్రయాణికులు ఆటోవాలాలు అడిగింది ఇచ్చి వెళుతున్నారు.



నల్లజర్ల: ఒకేసారి వచ్చిన మూడు ఆర్టీసీ బస్సులు

అన్ని బస్సులు ఒకేసారి..

గోపాలపురం నియోజకవర్గంలో నడిచే ఆర్టీసీ బస్సులు ఏ ఒక్కరోజు సమయానికి రావని ప్రయాణికులు చెబుతున్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణం చేయాలని ఆర్టీసీ బస్సులపై ఆశలు పెట్టుకుని వస్తే ఇక అంతే సంగతులు. రోజులో చాలాసార్లు బస్సులన్నీ ఒకదాని వెనుక ఒకటిగా ఒకేసారి వచ్చి ఖాళీగా వెళ్లిపోతున్నాయి. గత రెండు నెలలుగా నల్లజర్ల- తాడేపల్లిగూడెం, నల్లజర్ల- జంగారెడ్డిగూడెం, నల్లజర్ల- ఏలూరు, నల్లజర్ల- కొవ్వూరు, భీమడోలు- ద్వారకాతిరుమల, దేవరపల్లి- జంగారెడ్డిగూడెం, గోపాలపురం- దొండపూడి, ద్వారకాతిరుమల- జంగారెడ్డిగూడెం తదితర రూట్లలో బస్సుల వేళలను పరిశీలిస్తే అమ్మో అని ముక్కున వేలేసుకోవడం మన వంతవుతుంది. రెండు, మూడు, ఒక్కోసారి ఒకే డిపోకు చెందిన నాలుగు బస్సులు ఒకదాని వెనుక ఒకటి వెళుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ముస్లిం సోదరుల శాంతి ర్యాలీ

గోపాలపురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం మసీదులో సేవలందిస్తున్న మత గురువును హత్య చేయడం దారుణమని పలువురు ముస్లింలు పేర్కొన్నారు. శనివారం స్థానిక జామియా మసీదు వద్ద ముస్లిం సోదరులు శాంతి ర్యాలీ నిర్వహించి చెక్ పోస్టు కూడలి వద్ద మానవ హారంగా ఏర్పాడ్డారు. అనంతరం తహశీల్దారు నరసింహమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లింలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా హిందూ ముస్లింలు సోదర భావంతో జీవిస్తున్నారని, వారి మధ్య చిచ్చు పెట్టడానికి కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్న దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. శాంతి ర్యాలీకి ఆయా పార్టీల నాయకులు మద్దతు తెలిపారు.



గోపాలపురం: శాంతి ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

తిరుమలంపాలెం (ద్వారకాతిరుమల), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో మౌజన్ దారుణ హత్య, ప్రార్థన స్థలానికి నిప్పు పెట్టడాన్ని నిరసిస్తూ ద్వారకా తిరుమల మండలం తిరుమలం పాలెంలో ముస్లిం సోదరులు శనివారం ధర్నా చేశారు. కార్యక్రమంలో ఎస్‌కే బాషా, గపూర్, ఉస్సేన్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నల్లజర్ల, న్యూస్‌టుడే: మౌజన్ మహ్మద్ షారూఖ్‌ను హత్య చేయడం దారుణమని.. నిందితులను కఠినంగా శిక్షించాలని జమాతే ఇస్లామీ హింద్ నాయకులు డిమాండుచేశారు. నల్లజర్లలో శనివారం వారు మాట్లాడుతూ జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ముస్లింలంతా నల్లజర్ల కూడలిలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ మండలాధ్యక్షుడు షేక్ ఇలియాజ్ షరీఫ్, నాయకులు ఎస్.ఎం.అలీసాహెబ్, షేక్ అల్లావుద్దీన్, ఎండీ మునాఫ్, షేక్ బాషా, ముక్తార్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా

దేవరపల్లి

రామ్‌నాథ్	ఒక్క క్షణం
శ్రీత్రినాథ్	ఎంసీఎ

తాడేపల్లిగూడెం

వెంకట్రామ	మిడిల్‌క్లాస్ అబ్బాయి
శేషమహల్	ఒక్క క్షణం
రంగమహల్	2 కంట్రీస్
చలపతి	మోసంగి
శ్రీపద్మజ	హలో
లక్ష్మీనారాయణ సినీమేక్స్	హలో
లక్ష్మీనారాయణస్క్రీన్స్2	జుమాంజీ

గోపాలపురం

విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీశ్రీనివాస జూనియర్, డిగ్రీ కళాశాలల్లో విష్ణు డెంటల్ కళాశాల వారి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా 200 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు.

చెత్త తరలదు.. పూడిక తొలగదు


గోపాలపురం శివారులో శ్మశాన వాటిక వద్ద పేరుకుపోయిన చెత్త

మొక్కుబడి కార్యక్రమాలతో ఆత్మగౌరవం లభించేనా?

దేవరపల్లి, న్యూస్‌టుడే: ఆత్మగౌరవం పేరుతో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నెల రోజుల పాటు ఆత్మగౌరవ సభలు, ప్రదర్శనలు నిర్వహించాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రతిజ్ఞలు చేయించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. ఎంతో ఉన్నతాశయంతో చేపట్టిన కార్యక్రమాలు చిత్తశుద్ధితో నిర్వహించడం లేదనే విమర్శ వినిపిస్తోంది. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించామని చెబుతూ జిల్లాను బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా ఉన్నతాధికారులు ప్రకటించారు. కానీ చాలాచోట్ల బహిరంగ మల విసర్జన సాగుతూనే ఉంది. బహిరంగ మల విసర్జన చేస్తే జరిమానా విధిస్తామంటూ పంచాయతీ సిబ్బంది హెచ్చరికలను ఎవరూ ఖాతరు చేయడంలేదు. చాలా గ్రామాల్లో చెత్తను తొలగించడం లేదు. డ్రెయిన్లను శుభ్రం చేయడం లేదు. కుళాయిలకు కార్కులు ఉండటం లేదు. నీటి శుద్ధి సరిగ్గా జరగడం లేదు. పాలకులు, అధికారులు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు చిత్తశుద్ధితో పనిచేస్తే తప్ప ఆత్మగౌరవం దక్కని పరిస్థితి కనిపిస్తోంది.


కుళాయికి బిరడా తొలగించడంతో రక్షితనీరు మురుగునీటి డ్రెయిన్‌లోకి చేరుతోంది

ఎక్కడికి వెళ్లినా ఇవే సమస్యలు

ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లినా మురుగు నీరు, చెత్త, వీధి దీపాలు వంటి సమస్యల పైనే ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని, పంచాయతీ సిబ్బంది చేసే పనులను సక్రమంగా చేయాలంటూ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సమావేశాల్లో తరచూ చెబుతున్నారు. ఉన్నతాధికారులు సైతం ఆదేశాలిస్తున్నా క్షేత్రస్థాయిలో కార్యాచరణకు నోచుకోవడం లేదు.


ఇది చెరువు కాదు. గోపాలపురం మండలం దొండపూడిలో మురుగునీటిలో పెరిగిన నాచు


గోపాలపురంలోని డ్రెయిన్‌లో పేరుకుపోయిన పూడిక..

విద్యుత్తు ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

మహాదేవపురం (ద్వారకాతిరుమల), న్యూస్‌టుడే: విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధమైన ఘటన ద్వారకా తిరుమల మండలం మహాదేవపురంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కంకిపాటి గంగరాజు, నాగమహాలక్ష్మి దంపతులు తాటాకు ఇంటిలో నివాసముంటున్నారు. వారితో పాటు వారి మనవరాలు, మనవడు శనివారం రాత్రి ఇంట్లో ఉండగానే విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు రేగాయి. దీంతో వారు బయటకు పరుగులు తీసి కేకలు వేశారు. గ్రామస్థులు వచ్చి మంటలు ఆర్పే యత్నం చేసినా ఫలితం దక్కలేదు. సమాచారం అందుకున్న భీమడోలు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పివేశారు. అప్పటికే ఇల్లు పూర్తిగా కాలిపోయింది.

'జన్మభూమి'ని విజయవంతం చేయాలి

దేవరపల్లి, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. గోపాలపురం నియోజక వర్గంలోని నాలుగు మండలాలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులతో దేవరపల్లిలోని తన నివాసం వద్ద శనివారం ఆయన సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి- మాఊరు కార్యక్రమం నూరు శాతం విజయవంతం అయ్యేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. మొక్కుబడిగా కాకుండా పండుగ వాతావరణంలా ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను ప్రతి ఒక్కరూ శిరసావహించాలన్నారు. అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన పూర్తిసమాచారంతో అధికారులు గ్రామసభలకు రావాలని కోరారు.

అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

కోమటికుంట (గోపాలపురం), న్యూస్‌టుడే: మాతంగమ్మ మెట్ట అటవీ భూములను ఆక్రమిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ సెక్షన్ అధికారి ఎం. నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని కోమటికుంట పంచాయతీ పరిధిలోని అటవీ భూములను ఆయన పరిశీలించారు. ఆ భూముల్లో నీరు-చెట్టు పథకం కింద అటవీ భూమి ఉన్నంతవరకు కందకాల తవ్వకంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనుల్లో నిమగ్నమై ఉన్నారు. కొందరు రైతులు అటవీ భూముల్లో వర్జీనియా వంటి పంటలు పండిస్తున్నారు. ఆ భూముల్లో అటవీ శాఖ అధికారులు పని చేస్తున్నప్పుడు కొందరు రైతులు అక్కడికి చేరుకొని ఎన్నో ఏళ్లుగా ఇవే పొలాల్లో పంటలు పండిస్తున్నామని, ఇప్పటికిప్పుడు పనులు చేయడం తగదన్నారు. పంట పూర్తయ్యే వరకు పనులు నిలుపుదల చేయాలని కోరారు. అందుకు అధికారులు నిరాకరించారు. చివరకు రైతుల అభ్యర్థన మేరకు నాలుగు రోజుల వ్యవధి ఇచ్చారు. ఈలోగా సమస్య పరిష్కరించుకోవాలని రైతులకు అధికారులు సూచించారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ జె. మధులత, బి. పోసయ్య, పీవీ అప్పారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


సర్వేయరుతో మాట్లాడుతున్న అటవీశాఖ సెక్షన్ అధికారి నాగేశ్వరరావు

అక్రమంగా పనులు చేస్తున్నారు

మా భూముల్లోకి చొరబడి అటవీ శాఖాధికారులు పంటలను నాశనం చేస్తున్నారని కొందరు రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో చేసిన సర్వే ప్రకారం అటవీ భూములను ఆక్రమించలేదని అన్నారు. అధికారులు ఇటీవల సర్వే నిర్వహించి తమ పొలాలను అటవీ భూములుగా చూపిస్తున్నారన్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని రైతులు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు జొన్నలగడ్డ సాయిబాబు, జుజ్జవరపు సత్యనారాయణ, ఆచంట రంగారావు, వసంతరాయుడు పాల్గొన్నారు.


ముప్పిడి వెంకటరామిరెడ్డి, ఝాన్సీలక్ష్మి దంపతులకు నిత్యాన్నదాన పత్రాన్ని అందజేస్తున్న ఏఈఓ రామాచారి

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి దాతలు రూ. లక్ష విరాళం అందజేశారు. తాడేపల్లిగూడెం మండలం బంగారుగూడేనికి చెందిన ముప్పిడి వెంకటరామిరెడ్డి, ఝాన్సీలక్ష్మి దంపతులు రూ. 50 వేలు విరాళాన్ని ఏఈఓ రామాచారికి శనివారం అందజేశారు. అలాగే భీమడోలుకు చెందిన కోనేరు వేణుగోపాల్, శ్రీదేవి దంపతులు రూ. 50 వేలు విరాళం చెక్కు రూపంలో ఇచ్చారు. ఏఈఓ దాతలను ప్రత్యేకంగా అభినందించారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు 516 పౌండ్లు..

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఓ దాత విదేశీ కరెన్సీని విరాళంగా అందజేశారు. తణుకుకు చెందిన జిత్తుగ చంద్రశేఖర్ తన కుమార్తె సాయి ప్రవీణ పేరున 516 పౌండ్లను ఈఓ వేండ్ర త్రినాథరావుకు శనివారం అందజేశారు. ఈసందర్భంగా ఈఓ దాతను అభినందించారు.


విదేశీ కరెన్సీ నోట్లు

6వ రోజు రైతుల దీక్ష

గోపాలపురం, న్యూస్‌టుడే: చింతలపూడి కాలువ నిర్మాణ పనులు నిలిపివేయాలంటూ రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం 6వ రోజుకు చేరుకుంది. ఈవిషయమై 150 ఎకరాలకు చెందిన 64 మంది రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా వచ్చేనెల 25వ తేదీ వరకు పనులు నిలిపివేయాలని స్టే ఇచ్చింది. కోర్టు ఉత్తర్వుల నకళ్లను కాలువ నిర్మాణ పనులకు సంబంధించిన అధికారులకు రైతులకు అందజేశారు. అలాగే తహశీల్దార్ నరసింహమూర్తికి అందజేశారు. కార్యక్రమంలో బాధిత రైతులు కొల్లూరి శ్రీనివాసరావు, బంగారు బాబు, తోట రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా ఫుట్‌బాల్ పోటీలు

బాలుర ఉన్నత పాఠశాల, రాజులకాలనీ (జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ), న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో కొయ్యలగూడెం డివిజన్ పరిధిలోని ఉన్నత పాఠశాలలకు చెందిన బాలురకు జోనల్ స్థాయి ఫుట్‌బాల్ పోటీలు శనివారం నిర్వహించారు. జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, వేదాంతపురం, పల్లంట్ల, దేవరపల్లి, తాడువాయి, కన్నాపురం, రాజవరం, పంగిడిగూడెం ప్రాంతాలకు చెందిన జడ్పీ ఉన్నత పాఠశాలల నుంచి 154 మంది విద్యార్థులు హాజరైనట్లు నిర్వాహకులు ఆర్. రంగయ్య, క్రీడల ఇన్‌ఛార్జి కె. వి. వి. ఎస్. అప్పారావు తెలిపారు.

పరిహారం పెంచండి.. లేదా భూములు వదిలేయండి

చల్లావారిగూడెం(జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: మా భూములకు తగిన పరిహారం చెల్లించండి లేదా వాటిని వదిలేయండి అంటూ తాడువాయి, చల్లావారిగూడెం రైతులు ఐటీడీఏ పీవో ఎంఎన్. హరేంద్రప్రసాద్ వద్ద శనివారం తమ ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం కోసం తాడువాయి పంచాయతీ పరిధిలో భూముల సేకరణ చేపట్టారు. ఈ మేరకు శనివారం చల్లావారిగూడెం గ్రామంలోని భూముల పరిశీలనకు పీవో విచ్చేశారు. అయితే కొడవటి సత్యరాజ్, సత్రం లక్ష్మణరావు, బుద్దాల సత్యనారాయణ, పరిమి రాజ మరికొంత మంది రైతులకు చెందిన సుమారు 120 ఎకరాల భూములను ఇచ్చేందుకు నిరాకరిస్తూ పీవో వద్ద తమ సమస్యలను వివరించారు. భూములకు రూ. 26 లక్షలు పరిహారం ఇస్తేనే వాటిని వదుల కుంటామని పీవో వద్ద రైతుల స్పష్టం చేయడంతో ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం రూ. 22.50 లక్షలు మాత్రమే ప్రకటించారని దానికి అనుగుణంగానే పరిహారం చెల్లిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం తహశీల్దార్ జీవీవీ. సత్యనారాయణ, వీఆర్వోలు ఎస్‌కె. వలి, కె. కొండలరావు తాడువాయి, చల్లవారిగూడెం రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గుర్తింపుకార్డుల పంపిణీ

వేగేశ్వరపురం(తాళ్లపూడి), న్యూస్‌టుడే: కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను తీర్చిదిద్దాలని ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ తెలిపారు. మండలంలోని వేగేశ్వరపురం జూనియర్ బేసిక్ పాఠశాల విద్యార్థులకు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ గుర్తింపుకార్డులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులకు టై, బెల్టు, షూస్ తదితర వసతులను దాతలు సమకూర్చాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మణికుమారి, అనితాపూర్ణిమ పాల్గొన్నారు.

సాధికారమిత్రలకు అవగాహన

చాగల్లు, తాళ్లపూడి, న్యూస్‌టుడే: చాగల్లు మండల కార్యాలయంలో సాధికార మిత్రలకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వెలుగు ఏపీఎం రత్నకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులకు అందించాలన్నారు. పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జన్మభూమి కార్యక్రమంలో కీలకపాత్ర పోషించాలన్నారు.

పేదల ఇళ్లలో ఉచిత వెలుగులు

☛ ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు విద్యుత్తు రాయితీ ☛ 75 యూనిట్ల వరకు లబ్ధి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే:

పేదల జీవితాల్లో ప్రభుత్వం కొత్త వెలుగులు నింపేందుకు చర్యలు తీసుకుంటోంది.. దీన్‌దయాళ్ గ్రామీణ జ్యోతి యోజన నిరుపేదలకు వరంగా మారుతోంది. గతంలో విద్యుత్తు కనెక్షను మీటరు సదుపాయానికి రూ.1,225 డిపాజిట్ చేయాల్సి రాగా కొత్త పథకంలో రూ.125 డిపాజిట్‌తోనే మీటరుతోపాటు పలు విద్యుత్తు పరికరాలను ఉచితంగా అందిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం ఆ వర్గాల వారికి నెలకు 75 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు ప్రకటించింది. ట్రాన్స్‌కో సిబ్బంది క్షేత్రస్థాయి ఎస్సీ, ఎస్టీ విద్యుత్తు వినియోగదారులను గుర్తించి 75 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించారు.

★ 75 యూనిట్ల లోపు వినియోగించిన లబ్ధిదారులల బిల్లులను ప్రభుత్వమే చెల్లించిందని దస్త్రాలు చెబుతున్నాయి. గతంలో ఈ వర్గాలు బిల్లులు చెల్లించనప్పుడు సర్వీసులను తొలగించిన సంఘటనలున్నాయి. సాధారణంగా ట్రాన్స్‌కో 50 యూనిట్ల విద్యుత్తు వరకు యూనిట్‌కు రూ.1.45 వసూలు చేస్తోంది. ఈ లెక్కన లబ్ధిదారుకు నెలకు రూ.123 లబ్ధి చేకూరుతోంది. కొందరు లబ్ధిదారులు నిరుపేదలు కావడంతో ఛార్జీలు చెల్లించి సర్వీసును పునరుద్ధరించుకోలేకపోయారు. పేదల సమస్యలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం వారికి చేయూతనందిస్తూ 75 యూనిట్ల విద్యుత్తు వాడకం ఉచితం చేయడంతో ఎస్సీ, ఎస్టీలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.



కొవ్వూరు ఉప విద్యుత్తు కేంద్రం

నియోజకవర్గంలో లబ్ధి ఇలా..

నియోజకవర్గ పరిధిలో ఎస్సీ, ఎస్టీ సర్వీసులు గల లబ్ధిదారులుగా 5,636 మందిని గుర్తించారు. అక్టోబరు, నవంబరు నెలల్లో 75 యూనిట్లు లోపు వాడి ఈనెలలో 2,614 మంది రాయితీ పొందారు.

మండలం	గుర్తించిన లబ్ధిదారులు	రాయితీ పొందినవారు
కొవ్వూరు పట్టణం(డీ1)	415	176
మండలం (డీ2)	1,620	773
తాళ్లపూడి	2,468	1157
చాగల్లు	1,133	508


నూతన సర్వీసులపై ఆసక్తి..

నియోజకవర్గంలో ఇప్పటివరకు వివిధ కారణాలతో విద్యుత్తు సర్వీసులు పొందని ఎస్సీ, ఎస్టీల వర్గాల వారు ఉచిత విద్యుత్తు కోసం కొత్త కనెక్షన్లు తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. నమోదు సర్వీసు, మీటరు ఉన్నవారికే ఉచిత విద్యుత్తు వర్తిస్తుందని ట్రాన్స్‌కో అధికారులు చెబుతున్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా నిరుపేద కుటుంబాలకు ఉచిత విద్యుత్తు సరఫరా, నాణ్యతలోనూ లోపాలు లేకుండా సరిదిద్దుకోవడానికి బాగుందని చెబుతున్నారు.



విద్యుత్తు సర్వీసులు

కొత్త కాంతులు



ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్తు ఇవ్వడం ఒక వరం. నెలకు ఒక్కో కుటుంబానికి రూ.123 వరకు ఆదా అవుతుండటంతో ఈ డబ్బులు ఇతర అవసరాలకు ఉపయోగించుకునే అవకాశం ఏర్పడింది. ప్రతీ ఎస్సీ లబ్ధిదారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ దిశగా విద్యుత్తు అధికారులు చైతన్యం తీసుకురావాలి.

- మరపట్ల కళాధర్, తెదేపా ఎస్సీ సెల్ నాయకుడు, వేములూరు

కొత్త వారికి కూడా లబ్ధి



నిరుపేదలకు దీన్‌దయాళ్ పథకం గొప్ప వరం. స్వల్ప ఖర్చుతో విద్యుత్తు సర్వీసును అందించి 75 యూనిట్లలోపు విద్యుత్తును వాడిన వారికి ప్రభుత్వమే బిల్లు చెల్లిస్తోంది. కొత్తగా సర్వీసులు తీసుకునే వారికి కూడా పథకం వర్తింపజేస్తాం. నియోజకవర్గ పరిధిలో పథకానికి లబ్ధిదారులను గుర్తించాం. కాలనీలో లోవోల్టేజీ సమస్య ఉంటే కొత్త నియంత్రికలు ఏర్పాటుచేసేలా ఉన్నతాధికారులకు నివేదించి చర్యలు తీసుకుంటాం.

- కృష్ణనాయక్, సబ్‌డివిజన్ విద్యుత్తు అధికారి

శ్రీరామచంద్రస్వామికి నోట్లతో అలంకరణ



అలంకరణలో స్వామివారు

చాగల్లు, తాళ్లపూడి, న్యూస్‌టుడే: చాగల్లులో సీతారామ సమేత శ్రీరామచంద్ర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అన్నసమారాధనలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీరామచంద్రస్వామిని రూ.3.60లక్షల నోట్లతో అలంకరించారు.

బూత్‌స్థాయి కమిటీలతో పథకాలపై ప్రచారం



మాట్లాడుతున్న భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరాజు

ప్రక్కిలంక (తాళ్లపూడి), న్యూస్‌టుడే: భాజపా రాష్ట్రకమిటీ పిలుపు మేరకు రానున్న ఎన్నికల్లో బూత్‌స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాసరాజు తెలిపారు. మండలంలోని ప్రక్కిలంకలో భాజపా మండల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేలా బూత్‌స్థాయి కమిటీలకు అవగాహన కల్పిస్తామన్నారు. రానున్న ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఇమ్మణి అనసూయ, ఉపాధ్యక్షుడు ఎం.మల్లిబాబు పాల్గొన్నారు.



తాగునీటి శుద్ధిపరికరాన్ని అందజేస్తున్న దృశ్యం

శుద్ధిచేసిన తాగునీరు సరఫరా

కుక్కునూరు(తాళ్లపూడి), న్యూస్‌టుడే: విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే శుద్ధిచేసిన తాగునీటిని ఇవ్వాలని విశ్రాంత ఎంఈవో, మానవత సంస్థ అధ్యక్షుడు ఆంజనేయులు తెలిపారు. తాళ్లపూడిలో మండల పరిషత్తు ప్రాథమిక(రెగ్యులర్) పాఠశాల విద్యార్థులకు మానవత సంస్థ ఆధ్వర్యంలో తాగునీటి శుద్ధి పరికరాన్ని శనివారం ఇచ్చారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేగేశ్వరపురంలో ఇటీవల మృతిచెందిన చల్లపల్లి అప్పారావు కుటుంబానికి చేయూతనిచ్చారు. కార్యక్రమంలో మానవత సంస్థ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

పశువైద్యాధికారిణి ప్రియాంక

అన్నదేవరపేట (తాళ్లపూడి), న్యూస్‌టుడే: గొర్రెలు, మేకల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని పశువైద్యాధికారిణి ప్రియాంక తెలిపారు. మండలంలోని అన్నదేవరపేటలో ఆత్మ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకల ఆరోగ్య పరిరక్షణ శిబిరాన్ని శనివారం నిర్వహించారు. వాటి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ ఎనిమిది వేల గొర్రెలకు నట్టల నివారణ మందులను ఇచ్చామన్నారు. ఆరోగ్యం బాగాలేని వాటికి కాల్షియం, ఇతర మందులను ఇచ్చామని తెలిపారు. బాహ్యపరాన్నజీవుల నిర్మూలనకు ప్రత్యేక దృష్టిసారిస్తున్నామని చెప్పారు. డీ-వార్మింగ్, పేల మందులను ఇచ్చామని తెలిపారు. వర్షాకాలం, చలికాలంలో వాటిని జగ్రత్తగా చూసుకోవాలన్నారు. అనంతరం పలువురు రైతులకు మందులను ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచి బీమయ్య, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కొఠారు వెంకట్రావు, జేవీవో వెంకట్రావు, రమేష్, వీఏ పోసిబాబు, శివానందం పాల్గొన్నారు.



ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

భావవ్యక్తీకరణ, నైపుణ్యంతో ఉజ్వల భవిత


కొవ్వూరుపట్టణం, న్యూస్‌టుడే: విద్యతోపాటు భావ వ్యక్తీకరణ, భాషా నైపుణ్యం, సృజనాత్మక ధోరణితో ఉన్నత శిఖరాలకు చేరవచ్చని ఏబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.వి.సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక కళాశాలలో శనివారం ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం గైట్ కళాశాలలో ఈనెల 29న క్రీడలు, నృత్యం, సినీ చిత్రీకరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్, వక్తృత్వం అంశాల సమాహారంగా ఆహ్వాన్ 2కే17 ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారన్నారు. కళాశాల విద్యార్థులు వాలీబాల్, ట్రెజర్‌హంట్, మహిళా బ్యాడ్మింటన్, క్విజ్‌లో ప్రథమ, సినీ చిత్రీకరణ, నృత్య పోటీల్లో ద్వితీయ స్థానాలను దక్కించుకున్నారన్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల యాజమాన్యంతో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించామని తెలిపారు.

సంవత్సరాది వేడుకల్లో శ్రుతిమించొద్దు

డీఎస్పీ వెంకటేశ్వరరావు



కొవ్వూరుపట్టణం, న్యూస్‌టుడే: ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రీతిలో ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని కొవ్వూరు డీఎస్పీ ఎస్.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుక సందర్భంగా శనివారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ఏడాది ముగింపు రోజైన డిసెంబరు 31వ తేదీ ఆదివారం రావడంతో సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని పట్టణాల్లో ప్రత్యేక బందోబస్తు నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించామన్నారు. రాత్రివేళలో మద్యం తాగి, సైలెన్సర్లు తొలగించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో అమిత వేగంతో ద్విచక్ర వాహనాలపై తిరిగితే పట్టుకుంటామన్నారు. ముఖ్య కూడళ్లలో బందోబస్తు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. బ్రీత్ ఎనలైజరు పరీక్ష చేసి పలువురిని కోర్టుకు హాజరపర్చగా అపరాధంతోపాటు శిక్ష కూడా పడిన సందర్భాలున్నాయన్నారు. నూతన సంవత్సర వేడుకలు ఎవరికీ ఇబ్బంది లేకుండా ఆనందంగా జరుపుకోవాలన్నారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో కోళ్లకు కత్తులు కట్టే వారిని ముందస్తుగా కేసులు నమోదు చేస్తున్నామని డీఎస్పీ వెంకటేశ్వరరావు తెలిపారు.



కొవ్వూరు

గాయత్రి	**ఒక్క క్షణం**
అనన్య	**ఎంసీఏ**

చాగల్లు

వెంకటకృష్ణ	**ఏంజెల్**
వెంకట్రామ	**రాజా ది గ్రేట్**

ఆటో డ్రైవరుపై కేసు నమోదు

కొవ్వూరు నేరవిభాగం, న్యూస్‌టుడే : ఆటోను అజాగ్రత్తగా నడిపి వ్యక్తి మృతికి కారకుడైన డ్రైవరుపై కేసు నమోదు చేసినట్లు గ్రామీణ ఎస్‌ఐ జాన సతీష్ శనివారం తెలిపారు. వివరాల ప్రకారం ఈనెల 29న వేగేశ్వరపురానికి చెందిన ముర్కుండ శేషారావు (60) పని నిమిత్తం వెళ్లి ఆటోలో తిరిగి వస్తుండగా ధర్మవరం గ్రామంలో జారిపడిపోయారు. ఈ ఘటనలో అతని తలకు తీవ్రగాయాలయ్యాయి. 108 వాహనంలో రాజమహేంద్రవరం తరలించారు. ఈ సమాచారం అందుకున్న శేషారావు కుమారుడు మంగరాజు కుటుంబ సభ్యులతో కలిసి రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి వెళ్లారు. చికిత్స పొందుతూ తండ్రి మృతిచెందాడని, డ్రైవరు నిర్లక్ష్యంతోనే ఆయన మరణించాడని గ్రామీణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఆటో డ్రైవరు సత్యనారాయణపై కేసు నమోదు చేశామని ఎస్.ఐ. సతీష్ తెలిపారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కుక్కునూరు(తాళ్లపూడి) న్యూస్‌టుడే: మండలంలోని కుక్కునూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం బాల్యమిత్ర పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1987-90 ఏడాదిలో చదివిన విద్యార్థులు విచ్చేస్తారన్నారు. వసుధా ఫౌండేషన్, పూర్వపు విద్యార్థుల ఆధ్వర్యంలో పాఠశాలకు రూ. 2లక్షలతో తాగునీటి శుద్ధిచేసే పరికరాన్ని ఇస్తున్నామని తెలిపారు. అనంతరం పలు కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

ప్రజాచైతన్యంతోనే స్వచ్ఛ పురస్కారం

★ పురపాలక అధ్యక్షురాలు రాధారాణి ★ పురపాలక సాధారణ సమావేశం

బస్టాండు కూడలి (కొవ్వూరుపట్టణం), న్యూస్‌టుడే: ప్రజాచైతన్యంతో స్వచ్ఛ సర్వేక్షణ్-2018 పురస్కార సాధనకు ప్రగతికర ప్రణాళికను అమలు చేస్తున్నామని పురపాలక అధ్యక్షురాలు జొన్నలగడ్డ రాధారాణి పేర్కొన్నారు. కొవ్వూరు పురపాలక సాధారణ సమావేశాన్ని ఆమె అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాధారాణి మాట్లాడుతూ ప్రాధాన్య క్రమంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. బస్టాండు కల్వర్టు నుంచి విజయవిహార్ కూడలి వరకు రోడ్డు ఆక్రమణలు తొలగించి బీటీ రోడ్డు, డ్రెయిన్లు, డ్రెయినుపై శ్లాబులు, వరద గోపాలస్వామినగర్‌లో పలుచోట్ల సీసీ రహదారుల నిర్మాణం, అనంగపాల్ వీధి నుంచి బస్టాండు కల్వర్టు వరకు, అనంగపాల్ వీధి కల్వర్టు సమీపానికి రోడ్డు నిర్మాణాలకు బైపాస్ రోడ్డు నుంచి టెలికం కార్యాలయం రోడ్డు వరకు తదితర నిర్మాణ పనుల ప్రతిపాదనలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. గోష్పదక్షేత్రం, కోర్టు ప్రాంగణంలోని ప్రజామరుగుదొడ్ల నిర్వహణను జనవరి నుంచి 2020 డిసెంబరు వరకు సులభ్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్‌కు అప్పగించేందుకు తీర్మానం చేశారు. వీటితోపాటు పలు అంశాలను కౌన్సిల్ ఆమోదించింది. మాజీ అధ్యక్షుడు సూరపనేని చిన్ని మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తయినా ఇంజినీరింగ్ అధికారులు వర్క్ఆర్డర్లు ఇవ్వడం లేదని, దీంతో ఏళ్ల తరబడి పనులు నిలిచిపోతున్నాయన్నారు. సాంకేతిక అనుమతుల పేరుతో జాప్యం చేయడంతో ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని నిలదీశారు. కౌన్సిల్ ఆమోదించిన పనుల ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ టి.నాగేంద్రకుమార్‌కు సూచించారు. ఏలూరు కార్యాలయంలో ఆలస్యం జరిగితే కౌన్సిల్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఉపాధ్యక్షుడు దుద్దుపూడి రాజారమేష్ మాట్లాడుతూ పనుల జాప్యానికి కారణాలను విశ్లేషించి కౌన్సిల్ తీర్మానం చేయాలని, ప్రాధాన్యం గల పనులు కూడా నిలిచిపోతున్నాయన్నారు. 21వ వార్డు కౌన్సిలర్ పొట్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ పనులు చేస్తామంటూ గుత్తేదారులు అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఆశీల పాట విషయమై బ్యాంకు గ్యారంటీని తీసుకుని డిపాజిట్ సొమ్మును పెంచడం వంటి సవరణలపై చిన్ని, రాజారమేష్ మాట్లాడుతూ పాటకు ఎవరూ రానపుడు షరతులను పెంచితే ఇంకా ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. గెజిట్ నోటిఫికేషన్, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించి పక్కాగా అమలు చేయాలన్నారు. చిన్ని మాట్లాడుతూ అందరికీ ఇల్లు పథకం అమలుకు సేకరించిన 7.51 ఎకరాలపై ప్రజల్లో అపోహలున్నాయని, ఈ స్థలంలో భద్రాచలం రైల్వేలైను రానుందని, స్థలం కోర్టు పరిధిలోకి వెళ్లిందన్న వాదన వినిపిస్తోందన్నారు. కమిషనర్ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ అందరికీ ఇల్లు పథకంలో 1,904 మందికి ఇళ్లు మంజూరయ్యాయన్నారు. అయితే ప్రస్తుతం సేకరించిన స్థలంలో జీ+7 విధానంలో 900 మందికి ఇళ్లు కట్టవచ్చన్నారు. ఇప్పటికే ఈ స్థలాన్ని ఏపీ టిడ్కోకు అప్పగించామని, త్వరలో లేఅవుట్ కానుందన్నారు. లబ్ధిదారుల అర్హతపై సర్వే జరుగుతోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు ఇలా అన్ని కార్పొరేషన్లకు సంబంధించిన రుణాలు అందడం లేదని, బ్యాంకు అధికారులు స్పందించడం లేదని చర్చ కొనసాగింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2018 కార్యాచరణలో భాగంగా పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, మార్కుల సాధన, ప్రజా సహకారంతో స్వచ్ఛ సంపూర్ణ సంకల్ప్ బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించి అవగాహన కల్పించారు. కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాధారాణి



సమావేశంలో పాల్గొన్న పాలకవర్గ సభ్యులు

స్వచ్ఛభారత్ సంకల్ప సైక్లోథాన్

కొవ్వూరుపట్టణం, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ సంకల్పంతో ప్రత్యేక ప్రొటక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ చేపట్టిన సైక్లోథాన్ శనివారం కొవ్వూరు చేరుకుంది. రాజమహేంద్రవరం నుంచి రోడ్‌కం రైలు వంతెన మీదుగా కొవ్వూరు ప్రవేశించి.. వాడపల్లి మీదుగా నిడదవోలు వైపు ప్రదర్శన వెళ్లింది. ఇచ్ఛాపురం నుంచి బయలుదేరిన ఈ సైక్లోథాన్ ప్రదర్శన జనవరి 7 నాటికి అనంతపురం చేరనుంది. డీజీ వెంట ఓఎస్జీసీ, ఎస్పీఎఫ్ బృందం ఉన్నారు.



సైక్లోథాన్‌లో కొవ్వూరులోకి ప్రవేశించిన ఎస్పీఎఫ్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్

వడ్డీ లేకుండా పన్ను చెల్లించండి

బస్టాండు కూడలి (కొవ్వూరు పట్టణం), న్యూస్‌టుడే: రెండో అర్ధ సంవత్సరానికి సంబంధించి పన్నులను చెల్లించి వడ్డీ మినహాయింపు పొందవచ్చని కమిషనర్ టి.నాగేంద్రకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ (ఆదివారం) సాయంత్రంలోగా ఖాళీ స్థలం, ఇంటి పన్నులను చెల్లించాలన్నారు. కార్యాలయంతోపాటు మీసేవా కేంద్రంలోనూ పన్ను కట్టవచ్చన్నారు. జనవరి 1 నుంచి వడ్డీతో సహా పన్ను చెల్లించాల్సి ఉంటుందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగేంద్రకుమార్ కోరారు.

పట్టణ కబుర్లు

కొవ్వూరుపట్టణం, న్యూస్‌టుడే : గోష్పద క్షేత్రం: క్షేత్రంలోని సుందరగోవిందుడు, పాతఊరు గోపాలస్వామి, బసివిరెడ్డిపేట వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయాలను దర్శించుకున్నారు.

బస్టాండు కూడలి: లాంచీలరేవు నుంచి మెరక వీధి వరకు ట్రాఫిక్ విపరీతంగా పెరిగిందని, ఈ రోడ్డులో ఆటోలు వేగంగా ప్రయాణించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు.

నరసాపురం

సహస్ర దీపాలంకరణ

కేపీపాలెంసౌత్ (మొగల్తూరు), న్యూస్‌టుడే: కేపీపాలెం సౌత్ ఉప్పులూరివారిమెరకలోని కోదండరామస్వామి ఆలయం వద్ద శనివారం సాయంత్రం అందే రంగారావు నాగమణి దంపతులు సహస్ర దీపాలంకరణ చేశారు. ముక్కోటి ఏకాదశి 64వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన శంకు చక్ర నామార్చన, పూజా కార్యక్రమాలకు గ్రామంలోని భక్తులు హాజరయ్యారు.

వృద్ధురాలి నేత్రాల దానం

కంత (మొగల్తూరు), న్యూస్‌టుడే: పాతపాడు పంచాయతీ పరిధి కంత గ్రామానికి చెందిన శ్రీదేవి వృద్ధుల ఆశ్రమంలో గత ఆరేళ్లుగా ఆశ్రయం పొందుతున్న గూడూరి రఘుపతమ్మ (80) శనివారం మృతి చెందారు. గ్రామస్థుల నిర్ణయం మేరకు ఆమె నేత్రాలను దానం చేశారు. భీమవరానికి చెందిన రమణరాజు ఆసుపత్రికి చెందిన ఏబీరాజు మెమోరియల్ ఐ డొనేషన్ సెంటరు సిబ్బంది వచ్చి నేత్రాలను సేకరించారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకుడు కనుమూరి వెంకటనరసింహరాజు, గ్రామాభివృద్ధి సంఘ పెద్దలు బొడ్డు శ్రీను, రేవు వెంకటేశ్వరరావు, కొల్లాటి నాగరాజు, మల్లాడి లక్ష్మీనారాయణ తదితరులు ఆమె మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

ఏటిగట్టు.. ప్రగతి తీసికట్టు!

✷ నేటికీ పూర్తికాని వెస్ట్‌కుక్కిలేరు పనులు ✷ పట్టించుకోని అధికారులు ✷ ఉప్పునీరు పోటెత్తితే తీరం చౌడుమయం



బియ్యపుతిప్ప వద్ద ఈస్ట్ కుక్కిలేరు వద్ద నిలిచిన పనులు

వరదలు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు గోదావరి, అనుసంధాన కాలువలు, డ్రెయిన్ల నుంచి ఆయా ప్రాంతాలకు ముప్పు వాటిల్లకుండా ఏటిగట్టు అభివృద్ధి పనులు చేపడతారు. ఆ పనులు సక్రమంగా జరిగి పూర్తయితే ఆ ప్రాంతాల్లో నివసించే వారికి ఇబ్బందులుండవు. అయితే ఏళ్లతరబడి పనులు నిలిచిపోవడంతో ఎప్పుడు ఏ ఇబ్బందులు తలెత్తుతాయనే భయాందోళనతో ప్రజలు జీవించాల్సి వస్తోంది.



రాజుల్లంక వద్ద అసంపూర్తిగా నిలిచిన ఏటిగట్టు పనులు

తూర్పుతాళ్లు, న్యూస్‌టుడే

వశిష్ఠ గోదావరికి ఎడమవైపు తూర్పుగోదావరి, కుడివైపు పశ్చిమగోదావరి జిల్లాలు ఉండగా.. గోదావరి వరదల నుంచి ఏటిగట్లు ప్రజలకు రక్షణగా ఉంటాయి. గోదావరి ఉగ్రరూపం దాల్చినప్పుడు వేలాది ఎకరాల్లో వరితోపాటు మిగిలిన పంటలు ముంచెత్తకుండా అడ్డుగా నిలుస్తాయి. బ్రిటీషు కాలంలో అభివృద్ధి చేసిన ఏటిగట్ల పటిష్టతకు 2008లో శ్రీకారం చుట్టారు. జిల్లాలోని కుడి ఏటిగట్టు పనులను రూ.102 కోట్లతో అయిదు ప్యాకేజీలుగా విభజించి ఆ బాధ్యతలను గుత్తేదారులకు అప్పగించారు. నరసాపురం పరిధిలో పాత నవరసపురం నుంచి బియ్యపుతిప్ప (68.2 కి.మీ నుంచి 90.2 కి.మీ) వరకు రూ.26.54 కోట్లతో పనులు చేపట్టారు. ఈ పనుల్లో 90 శాతం పూర్తవగా.. ముస్కేపాలెం, బియ్యపుతిప్ప అవుట్ స్లూయిజ్ నిర్మాణాలు, రాజుల్లంక వద్ద ఏటిగట్టు మళ్లింపు పనులు మిగిలాయి. 2014 నిపుణుల కమిటీ గోదావరి ఏటిగట్టు పనులను పరిశీలించి నిలుపుదల చేయాలని ఆదేశించారు.

బియ్యపుతిప్పలో కానరాని ఆధునికీకరణ

జిల్లాలో గోదావరి కుడిఏటిగట్టు పనులన్నీ ఏటిగట్ల పరిరక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తే, బియ్యపుతిప్ప వద్ద గోదావరి ఏటిగట్టు నుంచి వెస్ట్‌కుక్కిలేరు వెంబడి గట్ల పటిష్టతను అప్పటి నీటిపారుదలశాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. 2008లో ఈ పనుల నిర్వహణకు నిధులు కేటాయించి, టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. అప్పట్లో గుత్తేదారు వచ్చి హడావిడిగా పనులు ప్రారంభించారు. అప్పటి నుంచి నేటివరకు పనులు కదలలేదు. గుత్తేదారు జాడ లేదు. నేటికీ పనులు పూర్తి కానందున ఏదేని విపత్తు సంభవిస్తే పరిస్థితి ఏమిటని ఆ ప్రాంత ప్రజలు భయపడుతున్నారు. విపత్తులు సంభవించి డ్రెయిన్లు పొంగితే సమీప గ్రామాలు జలమయం కావడంతో పాటు వేలాది ఎకరాలు ముంపునకు గురై చౌడుబారిన పడే ప్రమాదముంది.



వెస్ట్ కుక్కిలేరు వెంబడి కోతకు గురైన గట్టు


రాకపోకలకు తప్పని ఇబ్బందులు

నరసాపురం మండలం తీరప్రాంత గ్రామమైనా బియ్యపుతిప్ప వెళ్లాలంటే వెస్ట్ కుక్కిలేరు వెంబడి ఉన్న గట్టు నుంచే ప్రయాణించాలి. ఆధునికీకరణ పనులు చేపట్టకపోవడంతో గట్లు కోతకు గురై రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రధానంగా గట్లు కోతకు గురై గండిపడితే డ్రెయిన్లు పొంగిపొర్లే ప్రమాదం ఉందంటున్నారు. ఇప్పటికీ గుత్తేదారు పనులకు సంబంధించి ఎటువంటి చర్యలు చేపట్టకపోయినా సంబంధిత శాఖాధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా తీరప్రాంత ప్రజలకు నిత్యం కాలినడకన కన్నీటి కష్టాలు తప్పడంలేదు.

ఫిషింగ్ ల్యాండ్ నిర్మాణంతో..

బియ్యపుతిప్పలో ఫిషింగ్ ల్యాండ్ నిర్మాణానికి రూ.13.84 కోట్లు మంజూరు కావడంతో వెస్ట్‌కుక్కిలేరు వెంబడి గట్టు పటిష్టతకు చర్యలు చేపడితే ఇబ్బందులు తప్పుతాయని స్థానికులు అంటున్నారు. ఫిషింగ్ ల్యాండ్ నిర్మాణంతోనైనా దశ మారితే రాకపోకలతో పాటు ముంపు ఇబ్బందులు తొలగే అవకాశం ఉంటుంది.

విపత్తులు సంభవిస్తే తప్పదు ముప్పు



బియ్యపుతిప్ప వద్ద వెస్ట్ కుక్కిలేరు వెంబడి గట్ల పటిష్టతకు చర్యలు చేపట్టకుండా నిలిపివేయడంతో ఏళ్లతరబడి ఎదురుచూపులు తప్పడంలేదు. ప్రకృతి విపత్తులు సంభవించి డ్రెయిన్ పోటెత్తితే ఉప్పునీటితో తీర ప్రాంత భూములు చౌడుబారి పోవడం ఖాయం. గట్లు పటిష్టంగా లేకపోవడంతో బియ్యపుతిప్ప గ్రామంలోకి వెళ్లడానికి ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు పనులు పూర్తిచేయడానికి చర్యలు చేపట్టాలి.

- కొండేటి శ్రీనివాసరావు, వేములదీవి పడమర

పొంచి ఉన్న ప్రమాదం



గతంలో చేపట్టిన ఏటిగట్ల పనులు అసంపూర్తిగా వదిలేయడంతో నేటికీ తీర ప్రాంతంలో ఇబ్బందులు తప్పడం లేదు. గతంలో రాజుల్లంక వద్ద వరద ఉద్ధృతికి ఏటిగట్టు లేకపోవడంతో రహదారి గండి పడి పలు గ్రామాలు ముంపుబారిన పడ్డాయి. ప్రధానంగా రాజుల్లంక వద్ద వేములదీవి పంట కాల్వ అవతల వైపునకు ఏటిగట్టు ఏర్పాటుచేయడానికి చర్యలు చేపట్టి కొంతమేర పనులు చేసి నిలుపుదల చేశారు. ఈకారణంగా ప్రమాదాలు పొంచి ఉంటాయి. అధికారులు చర్యలు చేపట్టి ఈ ప్రాంతంలో ఏటిగట్టు మళ్లింపు పనులు పూర్తి చేయాలి. **- మల్లాడి నర్సింహస్వామి, సర్పంచి, దర్భరేవు**

అధికారి ఏమన్నారంటే..

ఈ విషయమై నీటిపారుదల శాఖ డీఈఈ సీహెచ్ వెంకటనారాయణను వివరణ కోరగా బియ్యపుతిప్ప వద్ద వెస్ట్‌కుక్కిలేరు వెంబడి గట్టు పటిష్టత పనులు దక్కించుకున్న గుత్తేదారు కాంట్రాక్టు రద్దు చేసుకోవడానికి వచ్చారు. కాంట్రాక్టు రద్దయితే ఈ పనుల నిర్వహణకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు.

దశావతారంలో వెంకటేశ్వరస్వామి దర్శనం

వేములదీవిపడమర (తూర్పుతాళ్లు), న్యూస్‌టుడే: మండలంలోని వేములదీవిపడమర పరిధి కాపులకొడపలోని వేంకటేశ్వర స్వామి దశావతారంలో శనివారం భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారికి ప్రత్యేకాలంకరణ చేసి విశేష పూజలు జరిపారు. నిత్య పూజలతో పాటు సహస్ర నామార్చన, అష్టోత్తర శత నామావళి నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని, మొక్కుబడులు చెల్లించారు.

షిర్డీసాయిబాబా గ్రామోత్సవం

పేరుపాలెంసౌత్ (మొగల్తూరు), న్యూస్‌టుడే: పేరుపాలెంసౌత్ కనకదుర్గా బీచ్‌లోని షిర్డీసాయిబాబా ఆలయ ఉత్సవ మూర్తి గ్రామోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. వచ్చేనెల ఒకటిన నిర్వహించనున్న వార్షికోత్సవంలో భాగంగా పేరు పాలెంలో రెండు రోజులు బాబా గ్రామోత్సవం నిర్వహిస్తామని ఆలయ నిర్మాణకర్త ఓసూరి విజ్జబాబు తెలిపారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కళాశాల కార్యదర్శి సత్యనారాయణరావు

అంతర కళాశాలల హాకీ జట్టు ఎంపికలు

వైఎన్ కళాశాల వీధి (నరసాపురం పట్టణం), న్యూస్‌టుడే: స్థానిక వైఎన్ కళాశాలలో ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం పరిధిలోని అంతర్ కళాశాలల హాకీ జట్టు ఎంపికను శనివారం కళాశాల కార్యదర్శి డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఎంపికల్లో ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయ పరిధిలోని 69 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపిక కమిటీ సభ్యులుగా పీఏ కిషర్‌బాబు, కేవీఎస్ ప్రాసా, తోట జయకుమార్ వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఏఆర్ఎస్ కుమార్, పీజీ డైరెక్టర్ ఎన్. చింతారావు, వైస్ ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలని ముస్లింల ప్రదర్శన

పంజాసెంటరు (నరసాపురం పురపాలకం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో నూరాని మసీదు ఇమాంను హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ అంజుమన్ ఆధ్వర్యంలో నరసాపురం పట్టణ ముస్లింలు శనివారం ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన పంజాసెంటరు నుంచి ప్రారంభమై పలు వీధులగుండా సాగింది. అనంతరం సబ్‌కలెక్టరు కార్యాలయానికి వెళ్లి ఏఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బులిమస్తాన్, దావూద్‌ఖాన్, ఎంఏ వలీ, బషీర్‌ఖాన్, నాయబ్‌ఖాజి, రాషిద్, అస్మత్, పాషా, ఖాజా, అమీన్, మౌలాలీఖాన్, అయ్యూబ్‌ఖాన్, వజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



పంజా సెంటరులో ప్రదర్శన నిర్వహిస్తున్న ముస్లింలు

తాగు, సాగునీటి సమస్యను పరిష్కరిస్తా

శేరేపాలెం (మొగల్తూరు), న్యూస్‌టుడే: శేరేపాలెంలో తాగు, సాగునీటి సమస్యను పరిష్కరిస్తానని శాసనభ్యుడు బండారు మాధవనాయుడు హామీ ఇచ్చారు. శనివారం శేరేపాలెంలో ఇంటింటికీ తెదేపా కార్యక్రమం నిర్వహించారు. పలువురు ప్రజలు తాగు, సాగునీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఆయన సమస్యను ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ భాస్కర్ దృష్టికి తీసుకువెళ్లారు. మొగల్తూరు సీపీడబ్ల్యూ స్కీం నుంచి నేరుగా శేరేపాలెం వరకు పైపులైను నిర్మాణానికి అవసరమైన రూ.25 లక్షలు మంజూరుకు ఆయన హామీ ఇచ్చారు. జలవనరుల శాఖాధికారులతో ఫోన్లో మాట్లాడి పూర్తిస్థాయిలో సాగునీరందించాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అర్హులు అందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయిస్తానన్నారు. ఇటీవల పూడ్చిన ప్రభుత్వ స్థలంలో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు స్థలాలను కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ విశ్రాంత ఏడీ డాక్టరు నిప్పులేటి మాణిక్యాలరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ రాయుడు శ్రీరాములు, ఎంపీపీ కత్తిమండ ముత్యాలరావు, జడ్పీటీసీ సభ్యుడు నాగరాజు, ఉపసర్పంచి కుమార్‌బాబు, వైస్‌ఎంపీపీ రామన్న, నీటిసంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, త్రిమూర్తులు, రమేష్, సత్తిబాబు, ప్రసాద్, నాగేశ్వరరావు, నాగముని, దొరబాబు, కోటి, రామాంజనేయులు, రత్నంరాజు, రాంబాబు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న శాసనసభ్యుడు మాధవనాయుడు తదితరులు

'అర్హులకు ఇళ్లు మంజూరు చేయడం లేదు'

మొగల్తూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు ఆశయాలకు వ్యతిరేకంగా మొగల్తూరులోని గృహ నిర్మాణ శాఖాధికారులు వ్యవహరిస్తూ అర్హులకు ఇళ్లు మంజూరు చేయడంలేదని తెదేపా మండల శాఖ ప్రధాన కార్యదర్శి బళ్ళ శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం ఉదయం రామన్నపాలెంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పేదవాడికీ ఇల్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దీన్ని కూడా గృహ నిర్మాణ శాఖాధికారులు ఆదాయ వనరుగా మలుచుకుంటున్నారన్నారు. గతంలో ఎన్నడూ ఇల్లు పొందని పేదలకు ప్రభుత్వ ఇల్లు మంజూరు చేయడంలో ఆసక్తి చూపడంలేదన్నారు.



నరసాపురం	
కనకదుర్గ	ఎంసీఏ
అన్నపూర్ణ	----------
రాజరాజేశ్వరి	హలో
మొగల్తూరు	
శ్రీదేవి జానకి	ఎంసీఏ
శ్రీదేవి జానకిమినీ	హలో

నరసాపురం

అవగాహన సదస్సు రద్దు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం ఉదయం జరగాల్సిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అవగాహన సదస్సు అనివార్య కారణాలతో రద్దయిందని జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వి.ఆదిశేషు ఒక ప్రకటనలో తెలియజేశారు. మళ్లీ ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామని పేర్కొన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు గమనించాలని కోరారు.

ఆశయాలు, లక్ష్యాలు తరచూ మార్చుకునేవారు చివరికి ఏమీ సాధించలేరు.

జన్మభూమి నిర్వహణపై రగడ

వాడివేడిగా కౌన్సిల్ సాధారణ సమావేశం

నరసాపురం పురపాలకం, న్యూస్‌టుడే: జన్మభూమి - మాఊరు కార్యక్రమ నిర్వహణపై ఏర్పాటుచేసిన సమావేశం విషయమై కౌన్సిల్ సభ్యులకు సమాచారం అందించక పోవడంపై స్వపక్ష, విపక్ష సభ్యులు ధ్వజమెత్తారు. దీనిపై సమావేశంలో రగడ చోటు చేసుకుంది. పురపాలక సంఘం కౌన్సిల్ హాల్లో ఛైర్‌పర్సన్ పసుపులేటి రత్నమాల అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కౌన్సిల్ సభ్యులను పిలవకుండా శుక్రవారం సమావేశం నిర్వహించారని, జన్మభూమి కార్యక్రమంలో కౌన్సిలర్లకు ప్రాధాన్యం లేదని నిలదీశారు. ఇష్టానుసారంగా వార్డులను కలిపి సమావేశాలు నిర్వహించడానికి చర్యలు చేపట్టడమే కాకుండా కనీసం సమాచారం ఇవ్వకపోవడంపై మండిపడ్డారు. కౌన్సిల్ అంటే విలువ లేకుండా పోయిందని, సమావేశాలెందుకు అని ప్రశ్నించారు. ఈసందర్భంగా పలు సమస్యలపై కౌన్సిలర్లు ప్రశ్నించారు.

❖ 21వ వార్డు కౌన్సిలర్ కారిచర్ల ఈశ్వరరావు మాట్లాడుతూ మార్కెట్ ప్రాంతంలో మాంసం దుకాణాల నిర్మాణ పనులకు భూమిపూజ చేయడానికి వెళ్లిన ఛైర్‌పర్సన్ రత్నమాలను శంకుస్థాపన చేయకుండా అడ్డుకోవడానికి కారణమేమిటని ప్రశ్నించారు. కౌన్సిల్‌లో ఆమోదించిన తీర్మానానికి విలువ లేకుండా పోయిందా? ఈ విషయమై గతంలోనే ఆమోదం పొందిందన్నారు. శంకుస్థాపనను అడ్డుకోవడం సరైన విధానం కాదన్నారు. ఈ విషయమై కౌన్సిలర్లు ఆరేటి వేణు, కామన బాలసత్యనారాయణ, అబేదా సుల్తాన్ మాట్లాడారు. కామన బాలసత్యనారాయణ మాట్లాడుతూ పురపాలిక ఆదాయాన్ని పెంచే అంశాల్లో ఇతరుల ప్రమేయమేమిటని తక్షణం వర్క్ ఆర్డర్‌పై పనులు చేయాలన్నారు.



మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ రత్నమాల

❖ 24వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి నాని మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా పురపాలక పరిధిలో నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణాలతో ఇబ్బందులు తలెత్తుతాయని, పట్టణంలో అయిదు నుంచి ఏడు అడుగుల లోతులో డ్రైనేజీలు ఉంటే జాతీయరహదారికి ఇరువైపులా రెండు అడుగుల లోతున నిర్మాణాలు చేపడుతున్నారని, దీంతో పట్టణ పరిధిలోని 3 కిలోమీటర్లలో అనేక డ్రైనేజీలు మురుగు ప్రవహించడానికి అవకాశం లేక రహదారులపైనే మురుగు ఉంటుందన్నారు. దీనిపై గత కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించినా చర్యలు ఎందుకు చేపట్టలేదని నిలదీశారు. ఈ సమస్యపై కౌన్సిలర్లు సందక సురేష్, గోరు సత్తిబాబు తదితరులు మాట్లాడారు. అనంతరం పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తీర్మానం ప్రవేశపెట్టి కమిషనర్, ఛైర్‌పర్సన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తీర్మాన ప్రతిని అధికారులకు అందజేస్తానన్నారు.

❖ 31వ వార్డు కౌన్సిలరు బళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణాలను కౌన్సిల్ సభ్యుడు అడ్డుకున్నంత వరకు ఆగలేదంటే కౌన్సిల్‌కు విలువ ఏమిటని ప్రశ్నించారు. 1956 చట్టం ప్రకారం పురపాలక సంఘంలో జాతీయ రహదారి వెళ్లడానికి వీలులేదన్నారు. కనీసం సమస్యలు పరిష్కరించకుండా నిర్మాణాలు చేయడమేమిటని ప్రశ్నించారు.

❖ కౌన్సిలర్ వన్నెంరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులకు ఇళ్లు రాలేదని, రేషన్‌కార్డులు, పింఛన్ల విషయంలో సమస్యలున్నాయన్నారు. సక్రమంగా అర్హులకు పథకాలను అందించాలన్నారు. దరఖాస్తులు చేసినా ప్రయోజనం లేదని, వచ్చే జన్మభూమిలో ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలని నిలదీశారు.

❖ కోఆప్షన్ సభ్యుడు కోటిపల్లి సత్యానందరావు మాట్లాడుతూ గృహనిర్మాణాల్లో పురపాలిక పూర్తిగా విఫలమైందన్నారు. భీమవవరం, పాలకొల్లులలో ఇప్పటికే జరుగుతున్నాయన్నారు. ఇప్పటి వరకు కనీసం మంజూరైన ఇళ్ల నిర్మాణం జరగకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

❖ జన్మభూమి నిర్వహణపై సమావేశం పెట్టి కౌన్సిలర్లను పిలవక పోవడంపై కౌన్సిలర్లు బళ్ల వెంకటేశ్వరరావు, వన్నెంరెడ్డి, గోరు సత్తిబాబు, కారిచర్ల ఈశ్వరరావు, ఆరేటి వేణు, సందక సురేష్, అధికారి అనంతరామారావు తదితరులు మండిపడ్డారు.

❖ కౌన్సిలరు అధికార అనంతరామారావు మాట్లాడుతూ సమావేశాలు వాళ్ల ఇష్టప్రకారం చేసుకుంటున్నారని, కౌన్సిల్‌కు విలువ లేకుండా చేస్తున్నారని, ఎందుకు సమావేశాలకు రావడం అంటూ సభలో నుంచి వెళ్లిపోయారు.

❖ పురపాలక ఫ్లోర్‌లీడరు సాయినాథ్‌ప్రసాద్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించక, సమావేశాలకు సరైన విధానాలు లేకుండా చేయడం సరికాదని, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. ఛైర్‌పర్సన్ రత్నమాల సమాధానమిస్తూ జన్మభూమి సమావేశంపై కౌన్సిలర్లతో మాట్లాడి నిర్ణయం చేయాలని సూచించానన్నారు.

❖ కార్యక్రమంలో కమిషనర్ ఎస్.వెంకటరమణ, డీఈ జి.శ్రీకాంత్, ఆర్వో శివాజీ, టీపీఎస్ త్రినాథ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎన్ శ్రీమన్నారాయణ, జె.సత్యనారాయణరాజు, ఆర్ఐ బద్రీ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలపై ప్రశ్నిస్తున్న స్వపక్ష సభ్యులు

సాధికార సర్వేపై ప్రజావేదిక

మొగల్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో గత ఏడాది కాలంలో నిర్వహించిన ఉపాధి పనులపై ఇటీవల నిర్వహించిన సాధికార సర్వే నివేదికలను తెలియజేయడానికి శనివారం మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఎంపీడీఓ జి.రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ప్రజా వేదిక నిర్వహించారు. మొత్తం రూ.3 కోట్లు విలువైన పనులు చేశారు. వర్మీ కంపోస్టు బెడ్‌ల నిర్మాణానికి కంటే అదనంగా చెల్లించిన రూ.7 వేలు, కూలీల హాజరులో చోటుచేసుకున్న అక్రమాలకు సంబంధించి రూ.790లు తిరిగి రాబట్టాలని డ్వామా ఏపీడీ టి.నాగరాజు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కత్తిమండ ముత్యాలరావు, జడ్పీటీసీ సభ్యుడు గుబ్బల నాగరాజు, ఎంపీటీసీ సభ్యుడు పడవల త్రిమూర్తులు, ఎస్ఆర్‌పీ సూర్యచక్రం, విజిలెన్స్ అధికారి కె.శ్రీదేవి, టీఏ జె.వెంకటేశ్వరరావు, వెలుగు ఏపీఎం పార్వతి, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు సాయం

సీతారాంపురం సౌత్ (నరసాపురం గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని సీతారాంపురం సౌత్‌లోని నేతలవారిపేటలో శనివారం హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేదలు, వృద్ధులు, వితంతువులకు సాయం అందజేశారు. దుస్తులు, పింఛన్ల సొమ్ము అందజేశారు. ఈసందర్భంగా దైవ సేవకుడు బిషప్ గంటా సుమంత్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలోని పేదలు, వృద్ధులు, వితంతువులకు సంస్థ చేపడుతున్న దైనందిన కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు రూపవాణి, మాజీ సర్పంచి నేతల సూర్యారావు, స్థానికులు కాటిక చిట్టిబాబు, నేతల కొండయ్య, రేవుల గడ్డ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి'ని బాధ్యతాయుతంగా నిర్వహించాలి

థామస్ బ్రిడ్జి ఏరియా (నరసాపురం గ్రామీణ), న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి నిర్వహించనున్న 'జన్మభూమి మా-ఊరు' కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఎంపీడీఓ కె.కన్నమనాయుడు అన్నారు. కార్యక్రమంలో భాగంగా శని వారం మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు అందే రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మూడేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామసభల్లో వివరించడంతో పాటు ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులు, ఫిర్యాదులను స్వీకరించాలన్నారు. గ్రామ సభలకు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని, సభలకు హాజరుకాని వారి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపుతామన్నారు. గ్రామ సభలకు గైర్హాజరు అయ్యే అధికారులు, సిబ్బందిపై తదుపరి చర్యలు ఉంటాయన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, జన్మభూమి కమిటీ సభ్యులు సమన్వయంలో ముందుకు సాగాలని కోరారు. జన్మభూమి చివరిరోజైన జనవరి 11న మండలంలోని సీతారాంపురం సౌత్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ముగింపు కార్యక్రమం ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు.

నూతన సంవత్సరం సందడి



పూలు కొనుగోలు చేస్తున్న ప్రజలు



అమ్మకానికి సిద్ధంగా మిఠాయిలు



రంగుల అమ్మకాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: కోటి ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు నరసాపురం పట్టణం సిద్ధమైంది. ముందురోజు నుంచే పట్టణంలో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. వస్త్ర దుకాణాలు, పూల దుకాణాలు, గ్రీటింగ్ కార్డులు, మిఠాయి విక్రయశాలలు, పండ్ల దుకాణాలు కొనుగోలుదారులతో రద్దీగా మారాయి. నూతన సంవత్సరం మొదటి రోజు అందించేందుకు పెద్దసంఖ్యలో కేకులను బేకరీ యజమానులు సిద్ధం చేశారు. శివాలయం సెంటర్ నుంచి స్టీమర్‌రోడ్డు వరకు దుకాణాల వద్ద యువత, కొనుగోలుదారుల సందడి కనిపించింది.

రాయపేట (నరసాపురం పురపాలకం), న్యూస్‌టుడే: పట్టణంలోని భాష్యం స్కూల్లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ వి.ఆంజనేయులు చిన్నారులతో కేకు కోయించి మాట్లాడారు. కొత్త సంవత్సరంలో విద్యార్థులందరూ క్రమశిక్షణతో మెలిగి చదువులో మంచి స్థానం పొందాలన్నారు. గురువులు, తల్లిదండ్రులను గౌరవించడం అలవర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో ప్రైమరీ ఇన్‌ఛార్జి బి.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం అందించాకే నిర్మాణం

మొగల్తూరు, న్యూస్‌టుడే: ఇళ్లు, భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించాకే రహదారి విస్తరణ పనులు చేస్తామని జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ పీడీ హరికృష్ణ హామీ ఇచ్చారు. శనివారం 216 జాతీయ రహదారి విస్తరణలో భూములు, ఇళ్లు కోల్పోయిన బాధితులు దారతిప్పలో శిబిరాన్ని ఏర్పాటుచేసి రహదారిపై బైఠాయించారు. జాతీయ రహదారి అభివృద్ధి శాఖ రీజినల్ అధికారి శ్రవణ్‌కుమార్‌తో కలిసి పీడీ నిర్మాణ పనులను పరిశీలించడానికి వచ్చారు. ఈసందర్భంగా బాధితులు అధికారులను చుట్టుముట్టారు. తమకు న్యాయం జరిగే వరకు రహదారి పనులను జరగనివ్వమని తేల్చిచెప్పారు. దీనిపై స్పందించిన ఆయన మాట్లాడారు. సేకరించిన భూములకు పరిహారాన్ని రెవెన్యూ అధికారులకు అందించామన్నారు. సమస్య పరిష్కారమైన తర్వాతే పనులు చేస్తామని ఆందోళన చెందవద్దని ఆయన రైతులకు సూచించారు. దారతిప్ప ప్రాంతంలో రహదారి విస్తరణలో కాలువను పూడ్చి కొత్తకాలువ తవ్వే క్రమంలో మార్జిన్లో ఉన్న ఇళ్లు, భవనాలు కోల్పోతున్న వారికి కూడా పరిహారం ఇవ్వాలని సొసైటీ అధ్యక్షుడు ఇందుకూరి శ్రీనివాసరాజు పీడీని కోరారు. కార్యక్రమంలో నడింపల్లి రామకృష్ణంరాజు, సరిపల్లి సుబ్బరాజు, ఇందుకూరి కృష్ణంరాజు, కొప్పినీడి మధు, నీటిసంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు కడలి నాగేశ్వరరావు, విప్పర్తి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు జోగి పండు, మల్లాడి ఘంటయ్య, సొసైటీ మాజీ అధ్యక్షుడు కవురు సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు, శ్రీరాములు, వెంకన్న, రంగారావు, రాధాకుమారి, నాగలక్ష్మి, పెద్దిలక్ష్మి పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న జాతీయరహదారుల అభివృద్ధి సంస్థ అధికారులు

నిడదవోలు

నడకతోనే ఆరోగ్యం

రామ్‌నగర్ (నిడదవోలు), న్యూస్‌టుడే: నడకతోనే ఆరోగ్యం సిద్ధిస్తుందని వాకర్స్ జిల్లా గవర్నర్ సుంకర నరసింహం అన్నారు. నిడదవోలు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నడక పోటీలు నిర్వహించారు. పోటీల్లో 50 ఏళ్ల లోపు విభాగంలో పొడుగు నరేష్, కె.శ్రీను, సింగంశెట్టి సత్యసాయిరామ్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. 65 ఏళ్లలోపు విభాగంలో నీలం రామారావు, కాళ్ల రాంబాబు, సానెపు వెంకటసుబ్బారావు, 65 ఏళ్లు పైబడిన వారిలో ఆరుగొల్లు వెంకటేశ్వర్లు, కాళ్ల సిద్ధయ్య, కేవీవీపీ రంగారావు మొదటి మూడు స్థానాలు సాధించారు. మహిళా విభాగంలో తీర్థాల లక్ష్మీఅనురాధ, మాముడూరి సాయమ్మలు విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గునుపూడి సర్వేశ్వరరావు, కార్యదర్శి ఆరుగొల్లు వెంకటేశ్వర్లు, కోశాధికారి కేఎన్‌వీపీ కుమార్, సహాయ కార్యదర్శి పొడుగు నరేష్, నిప్పులేటి వెంకటరమణ, సాయిరాం, బొల్లం నాగేశ్వరరావు, మాముడూరి వెంకట్రావు, నఅలం నాగేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.

కైలాస భూమి అభివృద్ధికి విరాళాలు

తిమ్మరాజుపాలెం (నిడదవోలు), న్యూస్‌టుడే: పట్టణంలో నిర్మాణంలో ఉన్న తుమ్మలపల్లి రామాంజనేయులు, వెంకట సీతారామలక్ష్మమ్మ మున్సిపల్ రోటరీ కైలాస భూమి అభివృద్ధికి నిడదవోలు మండల వైకాపా అధ్యక్షుడు అయినీడి పల్లారావు ప్రోత్సాహంతో తిమ్మరాజుపాలేనికి చెందిన పలువురు దాతలు శనివారం విరాళాలు అందించారు. మొత్తం రూ.81,111 విరాళాన్ని అందించారు. మురమళ్ల కృష్ణారావు రూ.20 వేలు, దేవులపల్లి రామసుబ్బరాయశాస్త్రి రూ.11,111, సింగినీడి నాగరాజు రూ.10 వేలు, అయినీడి వెంకటకృష్ణ రూ.10 వేలు, యాళ్ల రామారావు రూ.10 వేలు, పడాల రంగారావు రూ.10 వేలు, ఆచంట త్రినాథరావు రూ.10 వేలు అందించారు. కార్యక్రమంలో భూపతి ఆదినారాయణ, గోపిరెడ్డి శ్రీనివాస్, గాజుల రంగారావు, యాళ్ల రామారావు, మద్దిపాటి ఫణీంద్ర, పడాల శ్రీనులు పాల్గొన్నారు.



విరాళాలు అందిస్తున్న దాతలు

రాజగోపుర నిర్మాణానికి..

తిమ్మరాజుపాలెం (నిడదవోలు), న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న తొమ్మిది అంతస్తుల రాజగోపుర నిర్మాణానికి నిడదవోలుకు చెందిన దాపర్తి రాజేశ్వరరావు- విశాలాక్షి దంపతులు రూ.10,116 విరాళాన్ని శనివారం అందించారు. నిడదవోలు మండలం కోరుమామిడికి చెందిన సింహాద్రి రామకృష్ణ రూ. 10,116, పెపకాయల రామకృష్ణ రూ.5,116, మట్టపర్తి చంద్రరావు రూ.5 వేలు, మట్టపర్తి కృష్ణమూర్తి రూ.5 వేలు, పాతూరి సుబ్బారావు రూ.5 వేలు, బోళ్ళ శ్రీరామారావు(బుజ్జి) రూ.5 వేలు, కరుటూరి చౌదరి రూ.5 వేలు, విశాఖపట్టణానికి చెందిన దొమ్మేటి భాస్కరరావు రూ.5 వేలు అందించారు.

'ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జన్మభూమి కమిటీ మండలశాఖ అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ తెలిపారు. స్థానిక డ్వాక్రాభవనంలో సాధికార మిత్రలకు శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మండలంలో సుమారు 800 మంది మిత్రలకు ఈ విధంగా శిక్షణనిచ్చినట్టు ఏపీఎం ఏసురత్నం తెలిపారు.

'బైబిలును అనుసరించాలి'

వెలగదుర్రు (ఉండ్రాజవరం), న్యూస్‌టుడే: పవిత్రగ్రంథమైన బైబిలును అనుసరించాలని సంఘకాపరి డి.జాన్‌మోజెస్ తెలిపారు. మండలంలోని వెలగదుర్రులో హెబ్రోను బైబిలుమిషను చర్చి వద్ద క్రిస్మస్ వేడుకను వైభవంగా నిర్వహించారు. క్రిస్మస్ కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు, యువతీ, యువకుల ఆధ్వర్యంలో నాటికలు ప్రదర్శించి, గానాలాపన చేశారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

సమస్యల పరిష్కారానికే న్యాయ సేవా కేంద్రం

పెరవలి, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోసమే ఉచిత న్యాయ సేవా కేంద్రాలున్నాయని ఉచిత న్యాయ సేవా కేంద్రం న్యాయవాది హరిదాసోహం నాగార్జునదాసు పేర్కొన్నారు. పెరవలి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ఉచిత న్యాయసేవ కేంద్రంలో సమస్యల పై వినతులు స్వీకరించారు. పలు సమస్యలపై ఆయనను కలిసి వారి సమస్యలను విన్నవించుకున్నారు. వీటిని త్వరలో పరిష్కరిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.



వినతి పత్రం స్వీకరిస్తున్న న్యాయవాది

అధ్వాన రహదారితో అవస్థలు

కానూరు అగ్రహారం, నడుపల్లి (పెరవలి), న్యూస్‌టుడే: రహదార్లు అధ్వానంగా తయారవడంతో ప్రయాణికులు తీవ్రఅసౌకర్యానికి గురవుతున్నారు. మండలంలోని కానూరుఅగ్రహారం, నడుపల్లి గ్రామాలకు వెళ్లాలంటే నిడదవోలు-నరసాపురం రోడ్డునుంచి ఈగ్రామాలకు వెళ్లాలి. గ్రామాలకు వెళ్లడానికి ఈరహదారి నుంచి మూడుకిలోమీటర్ల దూరం ప్రయాణం సాగించి వెళ్లాలి. ఈరహదారి రోడ్డుపై రాళ్లులేయిపోయి..అధ్వానంగా తయారయ్యింది. కానూరుఅగ్రహారం గ్రామంలో 2800వరకు జనాభా ఉన్నారు. ఇక్కడ 500 కుటుంబాల వారు ఉన్నారు. వీరు నిత్యం తణుకు, తదితర పట్టణాలకు తరలి వెళ్లేలంటే ప్రధాన రహదారి ఇదే. ఈ రహదారి 3 కిలోమీటర్లు ఉంది ఇది గోతులుపడి రాళ్లుపైకిలేచి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తోంది. దీనిని 6 సంవత్సరాల క్రితం రూ.19 లక్షలతో నిర్మించారు. నేడు ఈరోడ్డు శిధిలమై గ్రామస్థులకు ఇబ్బంది ఏర్పడింది. గ్రామానికి వెళ్లేవారు రహదారితో పడరాని పాట్లుపడుతున్నారు. నడుపల్లి నుంచి నిత్యం తణుకు, నిడదవోలు గ్రామాలకు ప్రయాణం చేస్తుంటాంఁ. వీరు నిత్యం తణుకు తదితర పట్టణాలాకు వెళ్లడానికి వాహనలపై ఈ ప్రధానరహదారిపై నుంచే తరలి వెళుతుంటారు. ఆటోలు, వాహనాలపై నిత్యం తరలివెళుతుంటారు. వీరి నిత్యం ప్రయాణం చేసే రహదారి గోతులమయంతో అధ్వానంగా తయారవడంతో నానా అవస్థలకు గురవుతున్నారు. గ్రామంలో 3400 మంది జనాభా...600 కుటుంబాలు ఉన్నాయి. ఈ రహదారి నిర్మించి 6 ఏళ్లు అయ్యింది. దీనిని పూర్తిస్థాయిలో నిర్మించి తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామాల ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. దీనిపై సంబంధిత ఇంజినీరింగు అధికారి రమణను వివరణ కోరగా వీటికి అంచనాలు తయారు చేసి పంపామని వెల్లడించారు.



కానూరుఅగ్రహారం ప్రధాన రహదారి దుస్థితి

భూసేకరణ ఆపాలి

అజ్జరం (పెరవలి గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రభుత్వం రైతుల వద్ద బలవంతంగా భూసేకరణ చేస్తే తాము ఆత్యహత్యలు చేసుకుంటామని రైతులు హెచ్చరించారు. మండలంలోని అజ్జరం గ్రామానికి చెందిన రైతులు పురుగు మందుల డబ్బాలతో శనివారం రోడ్డెక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తణుకు పట్టణానికి తాగునీరు అందించేందుకు పెరవలి అజ్జరం సరిహద్దులో మంచినీటి చెరువును ఏర్పాటు చేయడానికి 150 మంది రైతుల వద్ద నుంచి 62 ఎకరాల భూమిని తీసుకోవడానికి ప్రభుత్వం 2006నే నోటిసులు ఇచ్చిందని దీనిపై కోర్టుకు వెళ్లామన్నారు. ప్రస్తుతం మరలా నోటీసులు ఇచ్చారని బలవంతంగా లాక్కుంటే పురుగులమందు తాగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జయవరపు సత్యనారాయణ, ఎ.సుజాత, ద్వారంపూడి నాగలక్ష్మీ, ఎ.రంగారెడ్డి, సత్తి సత్యనారాయణ, నల్లిమెల్లి నాగిరెడ్డి, సుబ్బారెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న అజ్జరం రైతులు

ఆభరణాల బహూకరణ

అన్నవరప్పాడు (పెరవలి), న్యూస్‌టుడే: వెంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. జిల్లానలుమూలల నుంచి స్వామివారి దర్శనానికి పెద్దఎత్తున తరలి వచ్చారు. ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. వీరిలో స్వామివారికి కొంతమంది తలనీలాలు సమర్పించుకున్నారు. కోర్కెలు తీర్చే స్వామిగా భక్తులుగా అన్నవరప్పాడు వెంకటేశ్వరస్వామిని కొలుస్తుంటారు. స్వామికి హైదరాబాద్‌కు చెందిన మింగ సత్యనారాయణ, విజయలక్ష్మీ దంపతులు, అన్నవరప్పాడు గ్రామానికి చెందిన పులపర్తి పరుశురాముడు, వెంకటలక్ష్మి దంపతులు రెండున్నకేజీల వెండి ఆభరణాలు బహూకరించారు. గడుగొయ్యిల రాంబాబు, మంగతాయారులు 16 గ్రాముల బంగారు వస్తువులు ఆలయ మేనేజర్ కెవీవీ బ్రహ్మారెడ్డి, ఆలయఛైర్మన్ గటికొప్పు గంగాధరకుమార్ సమక్షంలో వీటిని అందించారు.



ఆభరణాలు బహూకరిస్తున్న దాతలు

వెంకటేశ్వరస్వామికి వైభవంగా పూజలు

పాలంగి, వెలగదుర్రు, వేలివెన్ను, మోర్త, పసలపూడి (ఉండ్రాజవరం), న్యూస్‌టుడే: మండలంలోని వెలగదుర్రులో కొలువైన భూదేవీ, శ్రీదేవీ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో లక్షపత్రి పూజ వేదమంత్రాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు చేశారు. అలాగే మోర్త, ఉండ్రాజవరం, తాడిపర్రు గ్రామాల్లోని వేణుగోపాలస్వామి ఆలయాల్లో స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. గీతా, విష్ణు, లలిత సహస్రనామ పారాయణం చేశారు.



వెంకటేశ్వరస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

సూర్యారావుపాలెం (ఉండ్రాజవరం), న్యూస్‌టుడే: ఇటీవల నిర్వహించిన మండల స్థాయి ఆటల పోటీల్లో సూర్యారావుపాలెం ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. పరుగుపందెం, లాంగ్‌జంప్, ఇతర ఆటల పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయుడు రాజగోపాల్ తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు.

సైకిల్ యాత్రకు స్వాగతం

నిడదవోలు, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ- ఆరోగ్య సంరక్షణ అనే నినాదంతో ప్రజలను చైతన్యపరిచేందుకు ఏపీ ప్రత్యేక రక్షణ దళం ఆధ్వర్యంలో డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ నిర్వహిస్తున్న సైకిల్ ర్యాలీ శనివారం ఉదయం నిడదవోలు చేరుకుంది. ఈసందర్భంగా నిడదవోలు సీఐ ఎం.బాలకృష్ణ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు 1168 కిలోమీటర్ల మేర సాగే ఈ యాత్ర నిడదవోలు మండలం విజ్జేశ్వరం వద్ద మండలంలోకి ప్రవేశించింది. అక్కడి నుంచి గోపవరం, సమిశ్రగూడెం, నిడదవోలు, శెట్టిపేట, తాళ్లపాలెం మీదుగా తాడేపల్లిగూడెం చేరుకుంది.



డైరెక్టర్ జనరల్‌కు స్వాగతం పలుకుతున్న సీఐ బాలకృష్ణ

ఆంధ్రప్రదేశ్ జట్టు కోచ్‌గా గంగధరరావు

కానూరు (పెరవలి గ్రామీణ), న్యూస్‌టుడే: వచ్చే సంవత్సరం జనవరి 3 నుంచి 9వ తేది వరకు దిల్లీలో జరిగే జాతీయస్థాయి రోప్‌స్కిప్పింగ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టుకు కోచ్‌గా కానూరు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కొయ్యే గంగధరరావును నియమితులయ్యారని ప్రధానోపాధ్యాయుడు ఐ.వి.ఎస్ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అండర్-19 బాలురు, బాలికల రోప్‌స్కిప్పింగ్ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు కోచ్‌గా ఎంపిక కావడం పట్ల అభినందనీయం అన్నారు. గంగధరరావును పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.



గంగధరరావు

శశి పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన

విద్యానగర్ (నిడదవోలు), న్యూస్‌టుడే: నిడదవోలు పట్టణంలోని శశి ఆంగ్ల పాఠశాలలో శనివారం వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. ప్రదర్శనను విద్యాసంస్థల ఉపాధ్యక్షుడు బూరుగుపల్లి రవికుమార్ ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన సీఐ ఎం.బాలకృష్ణ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకునే వీలుంటుందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ఎన్నో రకాల ప్రదర్శనలను ప్రదర్శించడమే కాకుండా వాటి గురించి వివరిస్తున్నారన్నారు. తద్వారా విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందన్నారు. అనంతరం ప్రదర్శనలను తిలకించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పీవీ పాపారావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సీహెచ్ కనకరాజు, ప్రధానోపాధ్యాయుడు వీఎస్ఆర్ స్వామి, ప్రధానాచార్యుడు వి.బసవలింగం, సుశీలలు పాల్గొన్నారు.



విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు

నిడదవోలు	
శ్రీగణపతి	ఒక్క క్షణం
రాధాకృష్ణ	ఎంసీఏ
వీరభద్ర	---------
తణుకు	
వెంకటేశ్వర	హలో
శ్రీచిత్ర	ఇఈ
నరేంద్ర	గరుడ వేగ
మినీ నరేంద్ర	మాతంగి
ప్రత్యూష	ఎంసీఏ
ప్రత్యూష మినీ	ఎంసీఏ
ప్రత్యూష డిజిటల్	జవాన్
లక్ష్మి	ఒక్కక్షణం
లక్ష్మి మినీ	టూ కంట్రీ

నిడదవోలు

ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్ర

కాటకోటేశ్వరం (నిడదవోలు), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న 40 సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రను నియమించినట్లు వెలుగు సీసీ కరీమాబీ తెలిపారు. నిడదవోలు మండలం కాటకోటేశ్వరంలో సాధికార మిత్రలుగా ఎంపికైన వారికి శిక్షణ తరగతులు శనివారం నిర్వహించారు. కరీమాబీ మాట్లాడుతూ సాధికార మిత్రలు తమకు కేటాయించిన 35 కుటుంబాల వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచి పి.వీరాస్వామి, జన్మభూమి కమిటీ సభ్యుడు బండారు రామం పాల్గొన్నారు.

విద్యార్థుల శ్రమదానం

రామ్‌నగర్ (నిడదవోలు), న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే ప్రతిఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాలు అలవర్చుకోవాలని స్థానిక మోడరన్ రూఫింగ్స్ బాలికల జూనియర్ కళాశాల ప్రధానాచార్యురాలు పి.సరళ అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు శనివారం పరిసరాలను శుభ్రం చేశారు. పిచ్చిమొక్కలు తొలగించి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలకు నీరు పోశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారిణి ఎం.నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.



కళాశాల పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

నిడదవోలులో ముస్లింల ప్రదర్శన

నిడదవోలు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని లాలాచెరువు నూరాని మసీదు మౌజన్‌ను హతమార్చిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరుతూ నిడదవోలులో ముస్లింలు శనివారం భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన గణపతి కూడలి నుంచి ప్రారంభమై సంత మార్కెట్, బస్టాండు మీదుగా తహశీల్దారు కార్యాలయానికి చేరుకుంది. అక్కడ ధర్నా నిర్వహించి ఉప తహశీల్దారు నాగేశ్వరరావుకు వినతిపత్రాన్ని అందించారు. అక్కడినుంచి ప్రధాన రహదారి మీదుగా ఆర్వోబీ, గణేష్‌చౌక్‌కూడలి వరకు ప్రదర్శన సాగింది. కార్యక్రమంలో మహ్మద్ నౌషాద్, అజీజ్‌బాషా, షాజహాన్, వజీరుద్దీన్, ఎండీ అక్రం, ఎండీ జిలానీ, ఎస్‌కే బాషా, ఎస్‌కే లాల్‌బహుదూర్, జువ్వల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

★ రాజమహేంద్రవరంలో మసీదు మౌజన్‌ను హత్య చేసిన వారిని గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జువ్వల రాంబాబు, గంటి కృష్ణ, ఎస్‌కే ఖాసిం, మొజాహిద్దీన్, ఎస్‌కే జిలాని, ఎస్‌కే ఖాజమోహిద్దీన్, ఎస్‌కే మస్తాఫా, మహబూబ్ జానీ, ఇస్మాయిల్‌లు పాల్గొన్నారు.



ప్రదర్శనలో ముస్లిం సోదరులు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: మౌజన్‌ను హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం మండల కన్వీనర్ కామన మునిస్వామి తెలిపారు. రాజమహేంద్రవరంలో మతగురువు హత్యకు నిరసనగా ఉండ్రాజవరం బిలాల్ మసీదు ముస్లిం సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ధర్నా చేశారు. అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. అబ్దుల్‌అజీజ్, రహ్మతుల్లా, హైదర్, ఇతర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

స్వచ్ఛస్ఫూర్తితో ముందుకు సాగాలి

సత్యవాడ, కె.సావరం, వడ్లూరు, చివటం, చిలకపాడు, కాల్దరి, మల్రిపాలెం (ఉండ్రాజవరం) న్యూస్‌టుడే: స్వచ్ఛస్ఫూర్తితో ముందుకు సాగాలని సర్పంచి గన్నమని వెంకటసుబ్రహ్మణ్యం తెలిపారు. ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమంలో భాగంగా ఉండ్రాజవరం పంచాయతీ వద్ద గ్రామసభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, మురుగు మార్గాల ఏర్పాటు, చెత్త సేకరణ తదితర విషయాలపై మాట్లాడారు. శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు. సత్యవాడ, కె.సావరం, వడ్లూరు, చిలకపాడు, చివటం తదితర గ్రామాల్లో ఈ సందర్భంగా ప్రదర్శన చేశారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆటస్థలం అభివృద్ధికి నిధులు

కానూరుఅగ్రహారం, నడుపల్లి (పెరవలి), న్యూస్‌టుడే: కానూరుఅగ్రహారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి ఉపాధిహామీ పథకం నిధులు రూ. 86 వేల నిధులు విడుదల చేశారు. దీనిలో భాగంగా పాఠశాల ఆటస్థలం ప్రాంగణం అభివృద్ధిచేయడానికి ఉపాధిహామీ సాంకేతిక సిబ్బంది రాజులపాటి వెంకటరాజేష్ ఆటస్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు హరిదాసు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'సేవలతోనే గుర్తింపు'

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ఉద్యోగికి చేసిన సేవల వల్లే గుర్తింపు లభిస్తుందని జడ్పీటీసీ సభ్యుడు కోమట్లపల్లి వెంకటసుబ్బారావు తెలిపారు. మండలంలోని పసలపూడికి చెందిన పంచాయతీ కార్యదర్శి కోళ్ల తులసీరావు ఉద్యోగవిరమణ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో శనివారం వీడ్కోల సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తులసీరావు దంపతులను ఘనంగా సత్కరించారు. సర్పంచి మొగళ్లపు సువర్ణ, జన్మభూమి కమిటీ మండలశాఖ అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వేడుకల్లో శృతి మించితే చర్యలు తప్పవు

నిడదవోలు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిడదవోలు సర్కిల్ పరిధిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని నిడదవోలు సీఐ ఎం.బాలకృష్ణ తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. మహిళలు, యువతులను వేధింపులకు గురిచేసినా, ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తొలగించి శబ్దాలు చేస్తూ తిరిగినా చర్యలు తప్పవన్నారు. నిడదవోలు సర్కిల్ పరిధిలోని 11 ప్రాంతాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటుచేస్తున్నట్టు తెలిపారు. నిడదవోలులో ఎనిమిది చోట్ల, సమిశ్రగూ.డెంలో మూడు చోట్ల, చాగల్లులో అయిదు ప్రాంతాల్లో పికెట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఆరు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగరాదన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట నిడదవోలు ఎస్‌ఐ జి.సతీష్ ఉన్నారు.



సీఐ బాలకృష్ణ

సామాజిక భవనం నిర్మాణానికి విరాళం

నిడదవోలు, న్యూస్‌టుడే: పట్టణంలో నిర్మాణంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామాజిక భవనానికి పుదుచ్చేరిలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న జీడిగుంట చలపతిరావు, బాలాంజలిదేవి దంపతులు వారి కుమారుడు మిలింద్ చేతుల మీదుగా రూ. 10,116 విరాళాన్ని భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు బయ్యే వెంకట్రావుకు శనివారం అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నూతులపాటి వెంకటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి డాక్టర్ నక్కా వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎలిపిన సత్యనారాయణ, సభ్యులు బైపే రాజేశ్వరరావు, మల్లివలస అప్పలరాజు, నత్తా రాజు, మెంటే జోసఫ్‌లు పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న చలపతిరావు దంపతులు

పాలకొల్లు

సొగసు చూడతరమా..!


- న్యూస్‌టుడే, యలమంచిలి

ప్రతి చెట్టుకు కొమ్మలుండటం.. ఆకులుండటం సర్వసాధారణం. కానీ అవేమి కనిపించకుండా చెట్టంతా పువ్వులే పూస్తుంటే ప్రత్యేకమే. యలమంచిలి శివాలయం దగ్గర విశ్రాంత ఉద్యోగి యలమంచిలి సత్యనారాయణ మూర్తి ఇంటి ముందున్న పూల చెట్టు నిండుగా పూలు పూస్తుంది. అబ్బురపరిచే పూల సోయగాన్ని అటుగా వెళ్లేవారు కనులార్పకుండా చూస్తున్నారు.

కేరళ అందం.. యలమంచిలిలో మంచు బంధం!



ఈ దృశ్యం చూస్తుంటే కేరళ అందాలు గుర్తుకురావడం లేదు. గమనించడం లేదు కానీ మన చెంతనే మనసును మురిపించే అందాలు కోకొల్లలు. యలమంచిలి గోదావరి తీరం ఇటువంటి అందాలకు శీతాకాలంలో నెలవవుతోంది. స్థానికంగా ఏటిగట్టు దాటగానే సమీపించే చిన గోదావరిలో పేరుకుపోయిన తూడు పచ్చగా కనిపిస్తుండగా దాని మీద కురుస్తున్న మంచు సోయగం ఇలా నయనానందకరంగా మారింది. శనివారం ఉదయాన కనిపించిన హిమసోయగమిది.

- న్యూస్‌టుడే, యలమంచిలి

నాన్నా.. ఎన్నాళ్లీ ప'రిక్షా'!

యలమంచిలి ప్రాంతంలో పాత సామగ్రి ఏరుకునే వ్యక్తి తనతో పాటే తన కుమార్తెను సైతం రిక్షాపై తిప్పుతూ ఉపాధి సాగిస్తున్నాడు. దీంతో ఆ చిన్నారి 'నాన్న మనకు ఎన్నాళ్లీ పరీక్ష.. చదువుకుని నే తప్పిస్తాలే నీకు శిక్ష..' అన్నచందాన కుశలప్రశ్నలు వేస్తున్నట్లు తోచే ఈ చిత్రాన్ని 'న్యూస్‌టుడే' కెమెరా ఇలా బంధించింది.


- న్యూస్‌టుడే, యలమంచిలి

ని'యంత్ర'ణకు వచ్చా



కొండలా పెరిగిపోతున్న చెత్తను, మనిషి దిగబడిపోయే లోతులో కూరుకుపోతున్న బురదను తొలగించాలంటే మానవులకు సాధ్యం కాదు కదా. అందుకే పురపాలక అధికారులు బుల్లి యంత్రాన్ని బరిలోకి దించారు. పట్టణం నలుమూలలా తిరిగి చెత్తను ఊడ్చేయడం దీని విధి. స్వచ్ఛంగా పట్టణాన్ని ఉంచేందుకు వచ్చానుగా అన్నట్లు ఫోజిస్తున్న ఈ యంత్రాన్ని 'న్యూస్‌టుడే' తన కెమెరాలో బంధించింది. **- న్యూస్‌టుడే, పాలకొల్లు పట్టణం**

బాల దరువు.. వారికి వారే గురువు!

ఇటీవల తీన్‌మార్ డప్పుల వాయిద్యాలు ప్రతిచోట వీనుల విందుచేస్తున్నాయి. గురువు లేకున్నా చించినాడ ఉన్నతపాఠశాల విద్యార్థులు తీన్‌మార్ డప్పులను బజాయించి సెలవుల్లో ఉపాధి పొందుతున్నారు. ఇటీవల ఓ వేడుకలో వీరు తీన్‌మార్ వాయిస్తుండగా 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

- న్యూస్‌టుడే, చించినాడ(యలమంచిలి)



సమాజ హితం.. అదే సమ్మతం

- భళా బాలశాస్త్రవేత్తలు
- విభిన్న ప్రయోగాల ఆవిష్కరణ
- వైజ్ఞాన ప్రదర్శనలో సత్తా

ఉల్లంపర్రు (పాలకొల్లుగ్రామీణ), న్యూస్‌టుడే

ఏ పనిచేసినా.. అది సమాజానికి హితంగా ఉండాలని ఈ బాలలు తమ ప్రయోగాలు, ప్రాజెక్టుల ద్వారా చాటారు. స్థానిక ఉల్లంపర్రు మాంటిస్సోరీస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలో తమ ప్రాజెక్టులను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయుల సహకారంతో చేసిన వీరి ప్రాజెక్టులపై 'న్యూస్‌టుడే' కథనం.

ఆదివారం ప్రత్యేకం

సులువుగా నెట్టింటికీ...


ఫైబర్‌నెట్ ప్రదర్శన

కాకిలేరు పాఠశాల విద్యార్థిని ఆసు లావణ్యజ్యోతి ఉపాధ్యాయుడు బి.లక్ష్మీనర్సింహమూర్తి సహకారంతో రూ. 1,500 వ్యయంతో ఫైబర్‌నెట్‌పై ప్రాజెక్టు రూపొందించారు. ఇంటింటా ఫైబర్‌నెట్‌తో తక్కువ ఖర్చుతో ఎన్నో సౌకర్యాలు లభిస్తాయి. పాతచెక్కను వినియోగించి నెట్ సౌకర్యాన్ని తీసుకోవడం వల్ల తక్కువ సమయంలో అనుకున్న పనులు పూర్తి చేసుకోవచ్చని తన ప్రదర్శన ద్వారా విద్యార్థిని చూపింది. ప్రభుత్వం త్వరలో రూ. 150కు ఇంటింటా ఫైబర్‌నెట్ ఇవ్వాలని ప్రణాళిక రూపొందించిన నేపథ్యంలో దీన్ని ప్రదర్శించింది.

మట్టి లేకుండా సాగు


వినూత్న పద్ధతిలో వ్యవసాయం

గోపాలపురం విద్యార్థులు సీహెచ్ అనూష, వి.బాబు మట్టిలేకుండా వినూత్న సాగుపై ఉపాధ్యాయురాలు హెజీ సహకారంతో ప్రాజెక్టు తయారు చేశారు. కొబ్బరిపొట్టు, పుట్టగొడుగుల వ్యర్థాలు, యూరియా నిల్వ ఉంచితే తయారయ్యే మట్టిలో పంటల సాగును వివరించారు.

వ్యర్థానికి కొత్త అర్థం


వ్యర్థాలతో థర్మల్ విద్యుత్‌కేంద్రం

పరిశ్రామిక వ్యర్థాలు, కలుషిత నీటి వల్ల ప్రజలు జీర్ణకోశ వ్యాధుల బారిన పడుతున్నారని తెలుసుకొని.. కలుషిత నీటిని సద్వినియోగం చేసుకునే అంశంపై సీసలి జడ్పీ పాఠశాల విద్యార్థులు సోమాని వరలక్ష్మి, జి.దివ్యకాంత్ ప్రాజెక్టు రూపొందించారు. పరిశ్రమలనుంచి వచ్చే వ్యర్థనీరు, బొగ్గునుండి వచ్చే పొగను వినియోగించి తక్కువ ఖర్చుతో థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని నిర్మించవచ్చని ప్రయోగం చేశారు

దీపకాంతి నియంత్రణకు..


ప్రాజెక్టును వివరిస్తున్న విద్యార్థి

భీమవరం ఆదిత్య పాఠశాల విద్యార్థులు సాత్విక్, జి.అనంత విద్యుత్తు కాంతి వల్ల వచ్చే వ్యాధుల నివారణపై ఉపాధ్యాయులు మణికంఠ, ఫణికుమార్‌ల సహకారంతో ప్రాజెక్టు తయారు చేశారు. విద్యుత్తు కాంతి వల్ల ఎముకల సాంద్రత తగ్గటం, చర్మ క్యాన్సర్, కంటిచూపు తగ్గడం వంటివి అధికమవుతున్నాయి. తక్కువ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్స్, డ్రామెట్స్‌ను తీగలతో అనుసంధానంచేసి దీపాలకు విద్యుత్తు సరఫరా చేస్తే.. సూర్యుని కాంతిని బట్టి దీపకాంతిని నియంత్రించవచ్చని ప్రయోగం చేశారు.

పొదుపు రథం.. ఉపాధి పయనం

అదే లక్ష్మీవిమల తారక మంత్రం

పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే: పొదుపు పాటిస్తే అదే మన అభివృద్ధికి మార్గమవుతుంది. గుత్తులవానిపేటలో పెచ్చేటి లక్ష్మీవిమల పొదుపు మంత్రంతో కుటుంబాన్ని ఒంటిచేత్తో నెట్టుకొస్తున్నారు. డ్వాక్రా రుణం తీసుకొని అసలు, వడ్డీ సక్రమంగా కట్టడంతోపాటు పదిమందికి ఉపాధి కల్పిస్తున్నారు.

ఇరవై ఏళ్ల క్రితం లక్ష్మీవిమల కుటుంబం రోజు గడవడమే కష్టమన్నట్లు కాలం వెల్లదీశారు. అలాంటి సమయంలో ఆమె దేశాలమ్మ డ్వాక్రా సంఘంలో సభ్యురాలిగా చేరారు. బ్యాంకులో రుణం తీసుకొని ముందుగా పీచుమిఠాయి వ్యాపారం ఆరంభించారు. ఆ తర్వాత ఇంట్లోనే ప్లాస్టిక్ పువ్వుల తయారీతోపాటు వస్త్ర వ్యాపారం చేశారు. ఆర్థిక ఇబ్బందులన్నీ తొలగాయి. ఆపై ఇద్దరు పిల్లలను చదివించి పెళ్లి చేశారు. ప్రస్తుతం పదిమందికి ఉపాధి చూపుతున్నారు. ఇదంతా డ్వాక్రా సంఘంలో చేరి పొదుపు చేయడం ద్వారానే సాధ్యమైందని లక్ష్మీవిమల ఆనందంగా చెబుతున్నారు.


పెచ్చేటి లక్ష్మీవిమల

రంగవల్లులకు.. ఆహ్వానము




ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో, ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు : 96186 78906

నాట్య'శర్వాణి'..!

ఎనిమిదేళ్లకే చిన్నారి ప్రతిభ

యలమంచిలి, న్యూస్‌టుడే: పిల్లల్లో ప్రతిభను చూసి తల్లిదండ్రులు ఆయా విద్యలను నేర్పిస్తుంటారు. కానీ దృశ్యశ్రవణ మాధ్యమాల్లో నృత్యప్రదర్శనలను చూసి తాను నట్యకళాకారిణి కావాలని భావించే పిల్లలు అరుదుగా ఉంటారు. యలమంచిలికి చెందిన తమ్మినీడి మురళీకృష్ణ, నీతూ దంపతుల కుమార్తె శర్వాణి ఇదే చేసింది. శర్వాణికి నృత్యంపై ఉన్న మక్కువను గమనించిన ఆమె తల్లిదండ్రులు పాలకొల్లుకు చెందిన అబ్బులు మాస్టారు దగ్గర నాట్యం నేర్పిస్తూ ప్రోత్సహిస్తున్నారు. దీంతో అయిదేళ్ల వయసు నుంచే నృత్యరీతులను నేర్చుకుంటూ శర్వాణి వివిధ ప్రదర్శనలు ఇస్తుంది. పాఠశాల స్థాయిలో పలు బహుమతులు పొంది అందరి దృష్టినీ ఆకర్షించిన ఈ చిన్నారి గత కృష్ణాపుష్కరాల నేపథ్యంలో ప్రదర్శనలు చేసింది. విజయవాడలో నిర్వహించిన అంతర్జాతీయ కూచిపూడి నాట్యసమ్మేళనంలో పాల్గొని శర్వాణి ప్రశంసలు పొందింది. కూచిపూడి నాట్యంతోపాటు మరికొన్ని కళలను అభ్యసించి పలు వేదికలపై తన ప్రదర్శనలు చేయాలనేది లక్ష్యమని శర్వాణి చెబుతోంది.


శర్వాణి

పాలకొల్లు

నూతన సంవత్సరం కాలమానిని ఆవిష్కరణ

మావుళ్లమ్మపేట, (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో అందరూ ఆనందంగా గడపాలని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త గుణ్ణం నాగబాబు అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో చందక సత్తిబాబు, విప్పర్తి ప్రభాకర్; గుణ్ణం సర్వారావు, వీరా శ్రీను, పాలపర్తి ఇమ్మానియేలు, మోకా నరసింహారావు పాల్గొన్నారు.

రామానుజన్ గణిత పోటీపరీక్షలో ప్రతిభ



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో రాఘవరెడ్డి

పాలకొల్లు, న్యూస్‌టుడే: రామానుజన్ గణిత అకాడమి నిర్వహించిన గణిత ప్రతిభా ప్రధాన పోటీ పరీక్షలో పాలకొల్లు ఆదిత్య పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో ర్యాంకులు సాధించినట్లు ఆ విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్.వి.రాఘవరెడ్డి తెలిపారు. పదోతరగతి విద్యార్థులు గొలుగూరి సాహితి, సబ్బెళ్ళ షణ్ముఖ్‌తేజరెడ్డి జిల్లా ద్వితీయ ర్యాంకును పొందారన్నారు. విద్యార్థులను, శిక్షణనిచ్చిన ఉపాధ్యాయులను రాఘవరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.అయ్యపరాజులు అభినందించారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్సీ అంగర

విజ్ఞానంతోనే విశ్వవ్యాప్త ఖ్యాతి: ఎమ్మెల్సీ అంగర

ఉల్లంపర్రు (పాలకొల్లుగ్రామీణ), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువులో ప్రతిభ సాధిస్తూ, విజ్ఞానంలో నైపుణ్యం పెంచుకుంటే విశ్వవ్యాప్త ఖ్యాతి పొందవచ్చని శాసనమండలి సభ్యుడు అంగర రామమోహన్ అన్నారు. మండలంలోని ఉల్లంపర్రు మాంటిస్సోరీస్ పాఠశాలలో రెండురోజులుగా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి విద్య, వైజ్ఞానిక ముగింపు కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. భీమవరం ఉప విద్యా శాఖాధికారి మద్దూరి సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఆరు విభాగాల్లో ప్రథమస్థానంలో ఎంపికైన వారిని జనవరి 4, 5 తేదీల్లో జరుగు రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనే అవకాశం లభించిందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ముదునూరి రంగరాజు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవాస్తవాలు.. అవగాహన లేమి

☛ ప్రతిపక్ష, పాలకవర్గాల వాదోపవాదాలు ☛ పురపాలక ఆర్థిక ప్రణాళికపై రభస



సమావేశంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాదన

పురపాలకసంఘ కార్యాలయ ప్రాంతం (పాలకొల్లు), న్యూస్‌టుడే: పాలకొల్లు పురపాలక సంఘ 2018-19 సంవత్సర ఆర్థిక ప్రణాళిక (బడ్జెట్)ను రూ.62 లక్షల మిగులుతో శనివారం జరిగిన పురపాలక పాలకవర్గ ప్రత్యేక సమావేశం ఆమోదించింది. ప్రణాళికలో కేటాయింపు అంశాలు వాస్తవానికి దూరంగా, తప్పుల తడకగా ఉన్నాయంటూ వైకాపా సభ్యులు ఆరోపించగా.. వాస్తవాలేనని అవగాహన లేకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారంటూ అధికార తెదేపా సభ్యులు ఎదురుదాడికి దిగారు. స్థానిక పురపాలక కార్యాలయంలో జరిగిన సమావేశానికి అధ్యక్షుడు వల్లభు నారాయణమూర్తి అధ్యక్షత వహించారు. రాబోయే ఆర్థిక ప్రణాళికకు సంబంధించి మొత్తంగా ఆదాయం రూ.55.31 కోట్లు, ఖర్చు రూ.54.69 కోట్లుగా ఆమోదించింది. పురపాలక నిధులు రూ.18.33 కోట్లు, ప్రభుత్వ నిధులు రూ.27.59 కోట్లతో పట్టణంలో అభివృద్ధి, ప్రజావసర పనులు చేపట్టేందుకు సమావేశం నిర్ణయించింది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సవరణ ఆర్థిక ప్రణాళికకు ఆమోదం లభించింది.

★ పురపాలక ఫ్లోర్‌లీడర్ యడ్ల తాతాజీ మాట్లాడుతూ కొత్త ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్నులు రూ.6.30 కోట్లు చూపారని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.4.50 కోట్లు డిమాండ్ అయినప్పుడు ఒక్కసారిగా రూ.2 కోట్లు ఏవిధంగా పెరుగుతుందని, పన్నులు పెంచుతారా అంటూ ప్రశ్నించారు. పన్నుల పెంపు లేదని, పట్టణంలో ఇళ్ల పన్ను సక్రమంగా లేని వాటిని గుర్తించేలా సర్వే జరుగుతుందని, దీనివల్ల 20 శాతం ఆదాయం పెరిగే అవకాశం ఉందని గణాంకాల విభాగ ఉద్యోగి వెంకటరమణ సమాధానమిచ్చారు. ఆర్థిక ప్రణాళికలో చూపినవన్నీ వాస్తవాలేనని రెండు, మూడు పేజీలు కాకుండా అన్ని పేజీలు చదివితే అర్థమవుతుందని అధికారపక్ష సభ్యులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు అన్నారు. పురపాలక కమిషనర్ ఎ.రామమోహన్‌రావు మాట్లాడుతూ ఆర్థిక ప్రణాళిక అనేది ఊహాజనితంగా ఉన్నా.. అవాస్తవాలు మాత్రం కాదని చెప్పారు. ఇంకా అనేక అంశాలపై తాతాజీ అనుమానాలు లేవనెత్తగా అధికారులు సమాధానమిచ్చే ప్రయత్నం చేసినా సంతృప్తి చెందక సభ్యులతో కలిసి సమావేశాన్ని బహిష్కరించారు.

★ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేసవిలో తాగునీటి అవసరాలకు సంబంధించి అడ్డుకట్టకు కేటాయించిన నిధులు ఏవిధంగా సరిపోతాయని అధికారులను నిలదీశారు. సమావేశంలో కొత్తగా చేరిన ఇంజినీర్ కనకారావును పురపాలక అధ్యక్షుడు పరిచయం చేశారు. సమావేశంలో ఉపాధ్యక్షురాలు కర్నేన రోజారమణి, పట్టణ ప్రణాళిక అధికారి వెంకటరెడ్డి, ఇతర అధికారులు, కౌన్సిలర్లు బేరం శ్రీరామచంద్రమూర్తి, ధనాని సూర్యప్రకాష్, మల్లంపల్లి ఫకీర్‌బాబు, డాక్టర్ ఆర్.వి.సుబ్బారావు, మహ్మద్ జానీ, బొబ్బిలి శ్రీనివాస్, పడమటి మావుళ్ళమ్మ, సోడదాసి అశోక్‌కుమార్, బిరుదుకోట దుర్గామల్లేశ్వరి, చందక ఉమాశైలజ, బీరా వెంకటరమణ, అనిశెట్టి సూరమ్మ, యలకల వరలక్ష్మి పాల్గొన్నారు.

వృద్ధులను ఆదరించాలి

మావుళ్లమ్మపేట, (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: వృద్ధుల పట్ల సమాజం బాధ్యత కలిగి ఉండాలని ఆనందభైరవి అంబా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ వి.అరుణకుమారి అన్నారు. స్థానిక 22వ వార్డు కొత్తపేట ప్రత్యేక పురపాలక ప్రాథమిక పాఠశాలలో వృద్ధులకు రగ్గులను ఆమె శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వి.గణేష్, ఉప ఖజానా అధికారి జి.వి.రామారావు, ప్రధానోపాధ్యాయుడు ఆర్.వి.ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

జీఓ 279 రద్దు విషయంలో రాజీలేని పోరాటం

రైల్వేగేటుప్రాంతం (పాలకొల్లు), న్యూస్‌టుడే : పురపాలక సంఘాల్లో జీవో 279 రద్దు విషయంలో ఏఐటీయూసీ రాజీలేని పోరాటం చేస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి, పురపాలక కార్మికుల సంఘం గౌరవాధ్యక్షుడు కిర్ల కృష్ణారావు అన్నారు. పాలకొల్లు మాతాశిశు సంక్షేమ భవనంలో శనివారం జరిగిన జిల్లా ఏఐటీయూసీ పురపాలక శాశ్వత, ఒప్పంద కార్మికుల సంఘ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. జీవో 279ను రద్దుపరుస్తామని ప్రగల్భాలు పలికిన సీఐటీయూ ఏమి సాధించలేకపోయిందని కృష్ణారావు విమర్శించారు. సంఘ రాష్ట్ర నాయకుడు నెక్కంటి సుబ్బారావు, నాయకులు కిలారి మల్లేశ్వరరావు, బొద్దాని నాగరాజు, తాడికొండ శ్రీనివాస్, బజంత్రి శ్రీనివాస్, నీలాపు నరసింహారావు, ధనాల శ్రీనివాస్, అల్లం సాయిబాబా, ఆకుల అప్పారావు పాల్గొన్నారు.

సమరసత సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ

ఉల్లంపర్రు (పాలకొల్లుగ్రామీణ), న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా సమరసత సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో తితిదే ఆదేశాల మేరకు పలు ఆలయాల్లో పూజలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. మండలంలోని ఉల్లంపర్రు రామాలయం వద్ద పూజలు చేసి గ్రామవీధుల్లో నగర సంకీర్తన జరిపారు. కార్యక్రమంలో సమరసత సేవాఫౌండాొషన్ ధర్మ ప్రచారక్ కె.వి.సుబ్బారావు, ఆలయ కమిటీసభ్యులు కవురు అన్నపూర్ణ, కొర్రా విజయలక్ష్మి, కరకాయల కాంత పాల్గొన్నారు.

ఆటో నుంచి జారిపడి వృద్ధురాలి మృతి

తిల్లపూడి (పాలకొల్లుగ్రామీణ), న్యూస్‌టుడే: తిల్లపూడి గ్రామానికి చెందిన దిడ్ల సుందరమ్మ(58) ఆటో నుంచి జారిపడి తీవ్రగాయాలై, పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. పోలీసుల వివరాల మేరకు.. సుందరమ్మ దగ్గులూరు ఆంధ్రాబ్యాంకులో పని ముగించుకుని తిరిగి వస్తుండగా, శివదేవునిచిక్కాలలో బస్సుదిగి తిల్లపూడి వెళ్లేందుకు ఆటో ఎక్కింది. మలుపులో ఆటో వేగంగా వెళ్లడంతో కిందపడి తలకు గాయాలై మృతిచెందింది. మృతురాలి భర్త చిన సూర్యారావు ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసినట్లు ఏఎస్ఐ పి.రామకృష్ణ తెలిపారు.

సినిమా

పాలకొల్లు

అడబాల థియేటర్స్ స్క్రీన్1	ఎంసిఎ
అడబాల థియేటర్స్ స్క్రీన్ 2	జుమాంజీ
గీతా అన్నపూర్ణ	హలో
మారుతి	ఒక్క క్షణం
శ్రీనివాస డీలక్స్	2 కంట్రీస్
శ్రీనివాస మినీ	10
శ్రీనివాస డిజిటల్	ఇ ఈ
రంజని	అమ్మో మగాళ్లు

కష్టపడిన వారికి గుర్తింపు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: వైకాపా కోసం కష్టపడిన వారికి ప్రాధాన్యం లభిస్తుందని వైకాపా రాజకీయసలహాదారుడు మేకా శేషుబాబు తెలిపారు. పూలపల్లిలో శనివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన యడ్ల తాతాజీని ఆయన సత్కరించారు.

శతాధిక వృద్ధురాలి మృతి



పాపాయమ్మ (పాతచిత్రం)

రామారావుపేట (పాలకొల్లు), న్యూస్‌టుడే: పాలకొల్లు రామారావుపేటకు చెందిన వృద్ధురాలు మహంతి పాపాయమ్మ (102) శనివారం మృతి చెందారు. ఆమెకు ఒక కుమారుడు, అయిదుగురు కుమార్తెలు, 25 మంది మనుమలు, 25 మంది మునిమనుమలు ఉన్నారు.

గట్టిగా అనుకోండి 'పదై'పోద్దీ



నమూనా ప్రశ్న పత్రాలిస్తున్న జడ్పీటీసీ

కాజ(యలమంచిలి), న్యూస్‌టుడే: పదో తరగతిలో మంచిమార్కులు రావాలని గట్టిగా అనుకుంటే పనిపూర్తవుతుందని జడ్పీటీసీ సభ్యుడు బోణం నాని అన్నారు. మండలంలోని కాజ తూర్పు ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు నమూనా ప్రశ్నావళితో కూడిన పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు ఇ.డి.వి.ప్రసాద్, గోటేటి రాంబాబు ఆర్థికసాయంతో వీటిని సమకూర్చారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాని మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశలను నిలబెడుతూ లక్ష్యంవైపు దూసుకుపోయేలా విద్యార్థులు కష్టపడాలని సూచించారు. సర్పంచి సత్తినీడి రాజా అధ్యక్షత వహించి మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యుడు కొప్పినీడి సర్వేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీతల శ్రీను, ప్రధానోపాధ్యాయిని పాలేశ్వరి పాల్గొన్నారు.

మహిళాభ్యుదయమే తెదేపా ధ్యేయం

కొంతేరు, కాజ (యలమంచిలి), న్యూస్‌టుడే: మహిళాభ్యుదయమే లక్ష్యంగా తెదేపా పనిచేస్తుందని శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు అన్నారు. మండలంలోని కొంతేరు, కాజ గ్రామాల్లో శనివారం జరిగిన సాధికార సభల్లో రామానాయుడు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతీ కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశంతోనే సాధికార మిత్రలను నియమిస్తున్నామన్నారు. సాధికార మిత్రలకు ప్రత్యేకంగా వేతనాలు లేకున్నా సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటామని హామీ ఇచ్చారు. జడ్పీటీసీ సభ్యుడు బోణంనాని మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా పేదలంతా సంతోషంగా ఉండాలనే క్రిస్మస్, సంక్రాంతి కానుకలను ప్రభుత్వం అందజేస్తున్నట్లు చెప్పారు. ఎంపీపీ బొప్పన సుజాత మాట్లాడుతూ సంతోషాంధ్రప్రదేశ్ నిర్మాణమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తూ కిందిస్థాయి నాయకులను అదేవిధంగా నడిపిస్తున్న విషయాన్ని గుర్తించాలని కోరారు. సర్పంచులు నిమ్మలకాయల హిమబిందు, గుబ్బల నాగత్రిమూర్తులు, తెదేపా నాయకులు ఆరిమిల్లి చిన్ని, చిట్టూరి ఆంజనేయులు, మాతా రత్నంరాజు, బొప్పన హరికిషోర్, మామిడిశెట్టి పెద్దిరాజు పాల్గొన్నారు.

పోలవరం

రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: వైకాపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఆళ్ల నాని పుట్టిన రోజు సందర్భంగా కొయ్యలగూడెంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 50మంది రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు కొండ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా సర్పంచుల ఛాంబర్ ఉపాధ్యక్షురాలు దేవి, సాయి, శివాజీ, షరీఫ్, దుర్గారావు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరంలోని వీవీఎస్ కేంద్ర ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమంలోని వృద్ధులకు వైకాపా జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని పుట్టినరోజును పురస్కరించుకుని శనివారం అన్నదానం చేశారు. ఆ పార్టీ పోలవరం మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ ముందుగా కేకు కోసి కార్యకర్తలకు పంచారు. ఎంపీటీసీ సభ్యుడు ఆకుల సత్యనారాయణ, దత్తి రాంబాబు, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



ఇది కొయ్యలగూడెంలోని సాయిబాబా గుడి సమీపంలోని రహదారి. దీనికి 14వ ఆర్థిక సంఘ నిధులు రూ.5 లక్షలు మంజూరు చేశారు. గతంలో వేసిన రహదారులకే బిల్లులు చెల్లింపులు జరగకపోవడంతో గుత్తేదారుడు ఈ రహదారి నిర్మాణాన్ని చేపట్టడానికి ముందుకు రావడం లేదు. ఇలాంటి రహదారులు కొయ్యలగూడెంలో పది వరకు ఉన్నాయి.

ఈ రహదారి కొయ్యలగూడెంలోని పరింపూడి ప్రాంతంలో ఆరు నెలలు క్రితం నిర్మించింది. నేటికీ బిల్లు మంజూరు కాలేదు. దాంతో గుత్తేదారు మిగిలిన పనులు చేయడానికి ముందుకు రావడం లేదు. వాటి విలువ సుమారు రూ.20 లక్షలు పైమాటే. బిల్లులు రాకపోతే ఎంతవరకు పెట్టుబడి పెట్టగలమని గుత్తేదారుడు పేర్కొన్నారు.



పల్లె మెడపై ఆంక్షల కత్తి

✷ బ్యాంకుల్లోనే 14వ ఆర్థిక సంఘం నిధులు ✷ నియోజకవర్గంలో నిలిచిపోయిన ప్రగతి ✷ కొండలా.. విద్యుత్తు బిల్లుల బకాయిలు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే

పోలవరం నియోజకవర్గంలోని ఏడు మండలాలకు రెండు నెలల కిందట 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.6.49 కోట్లు పంచాయతీల ఖాతాలకు జమ అయ్యాయి. ఈ నిధులతోనే ఆయా గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది. అదే సమయంలో ఈ నిధులు వినియోగంపై ప్రభుత్వం ఆంక్షలను విధించింది. దాంతో నిధులు ఉన్నా ఉపయోగం లేకుండా పోయింది. ఒకవేళ ఆంక్షలు ఎత్తివేసినా పంచాయతీల్లో పేరుకుపోయిన విద్యుత్తు బిల్లులు చెల్లించాల్సి ఉంటుందనే ఆందోళనలో సర్పంచులు ఉన్నారు. ఇప్పటికే సంబంధిత అధికారుల నుంచి ఒత్తిళ్లు పెరిగిపోయాయి. అవసరమైతే కనెక్షన్లు తొలగిస్తామంటున్నారు. పంచాయతీల్లో జరిగే రహదారులు, డ్రైయినేజీల వంటి పనులకు ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు అవుతున్నాయి. ఆ నిధులకు తోడు పంచాయతీలు మ్యాచింగ్ గ్రాంటు కలపాలి. అంతేకాకుండా తాగునీటి పైపులైన్ల విస్తరణ వంటి పనులు 14వ ఆర్థిక సంఘ నిధులతో చేపట్టాలి. ఇదిలా ఉండగా కొయ్యలగూడెం, బుట్టాయగూడెం, పోలవరం మండలాల్లోని పంచాయతీల విద్యుత్తు బిల్లులు రూ.9.63 కోట్లు ఉన్నాయి. ఆయా మండలాలకు వచ్చిన ఆర్థిక సంఘం నిధులు కేవలం రూ.3.49 కోట్లు కావడం గమనార్హం.

నియోజకవర్గం	:	పోలవరం
మండలాలు	:	ఏడు
ఆర్థిక సంఘ నిధులు	:	రూ.6.49 కోట్లు
విద్యుత్తు బకాయిలు	:	రూ.9.63 కోట్లు
(పోలవరం, బుట్టాయగూడెం, కొయ్యలగూడెం)		

గ్రామ సచివాలయాలను నిధులు కొరత వెంటాడుతోంది. కొద్దిపాటి ఆదాయం ఉన్న పంచాయతీలకు తప్పితే మిగిలిన వాటికి కేవలం ఆర్థిక సంఘం నిధులే గత్యంతరం అవుతున్నాయి. ఇతర నిధులేమీ లేని చిన్న పంచాయతీల అభివృద్ధికి విఘాతం కలుగుతోంది.

పనులకు నిధులు చెల్లింపులు చేయడానికి ఖజానాకు వెళ్తే ఆంక్షలు ఉన్నాయని అధికారులు చెప్పడంతో అవాక్కయ్యారు. అప్పటికే మంజూరైన సీసీ రహదారులు చాలా వరకు గుత్తేదారులు నిర్మించారు. వాటికి బిల్లుల చెల్లింపు నిలిచిపోయాయి. దాంతో మంజూరు అయిన పనుల్లో చాలా వరకు చేసినా ఇంకా కొన్ని గ్రామాల్లో చేపట్టలేదు. కొయ్యలగూడెంలో రూ.20 లక్షలు విలువైన సీసీ రహదారులను నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

ఎల్‌ఈడీలతో కాస్త నయం

గ్రామ పంచాయతీల్లో ఎల్‌ఈడీ బల్బులను వినియోగిస్తే విద్యుత్తు బిల్లుల మోత తగ్గించవచ్చు. కానీ నియోజకవర్గంలోని చాలా పంచాయతీల్లో ఎల్‌ఈడీ బల్బుల ఏర్పాటు సంపూర్ణం కాలేదు. కొయ్యలగూడెం వంటి మేజర్ పంచాయతీల్లో చాలా వరకు ఎల్‌ఈడీలు ఉన్నా ఇంకా మామూలు బల్బులు వాడకం తగ్గలేదు. దీని వల్ల నెలవారీ విద్యుత్తు బిల్లులు పెరిగిపోతున్నాయి. వాటిని చెల్లించాలంటే 14వ ఆర్థిక సంఘం నిధులే దిక్కు. విద్యుత్తు బిల్లుల మోత తగ్గితే పంచాయతీల్లో ఆర్థిక సంఘం నిధులు ఇతర అభివృద్ధి పనులకు వాడవచ్చు.

ఇటీవలే రూ.12 లక్షలు చెల్లించాం

ఇటీవలే రూ.12 లక్షలు విద్యుత్తు బిల్లులు చెల్లించాం. ఇంకా చాలా బకాయి ఉంది. వచ్చిన ఆర్థిక సంఘం నిధులు ఎక్కువ మొత్తంలో విద్యుత్తు బిల్లులకే సరిపోతుంది. అభివృద్ధి పనులకు నిధులు చాలడం లేదు. **- గంజిమాల దేవి, సర్పంచి, కొయ్యలగూడెం**

అక్టోబరులో వచ్చినా..

ఆర్థిక సంఘం నిధులు వినియోగంపై ఉన్న ఆంక్షలు వల్ల అన్ని చెల్లింపులు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్నామని సర్పంచులు అంటున్నారు. అక్టోబరు నెలలో ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు కేటాయించగా మొదట్లో కొన్ని రోజులు మాత్రమే నిధులను వినియోగించుకునే అవకాశం ఉంది. కొన్ని పంచాయతీలకు ఆలస్యంగా ఖజానాలో జమ అయ్యాయని సర్పంచులు పేర్కొన్నారు. తీరా అభివృద్ధి

మండలం		విద్యుత్తు బకాయి (రూ.కోట్లు)
కొయ్యలగూడెం	-	5.67
బుట్టాయగూడెం	-	2.48
పోలవరం	-	1.48

మండలం		14వ ఆర్థిక సంఘం నిధులు
కొయ్యలగూడెం	-	1,54,34,691
బుట్టాయగూడెం	-	1,03,89,572
పోలవరం	-	90,80,800
టి.నరసాపురం	-	1,13,16,466
జీలుగుమిల్లి	-	60,31,655
వేలేరుపాడు	-	47,02,121
కుక్కునూరు	-	73,76,014

మొదట బిల్లులు కట్టాల్సిందే

పంచాయతీలకు జమ అయిన 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి విద్యుత్తు బిల్లులు చెల్లించాలని ఆదేశాలు ఉన్నాయి. ఖజానా ఆంక్షలు అనేవి ప్రభుత్వ నిర్ణయం. విద్యుత్తు బకాయిలు చెల్లించాకే మిగిలిన మొత్తాన్ని అభివృద్ధి పనులకు కేటాయించుకోవాలి.

- కె.అమ్మాజీ, డీఎల్‌పీవో, జంగారెడ్డిగూడెం

ఏప్రిల్ నుంచి ఉన్నాయి

మా పరిధిలోని మూడు మండలాల్లో రూ.9.63 కోట్ల మేర విద్యుత్తు బకాయిలు ఉన్నాయి. ఏప్రిల్‌కు ముందు ఉన్న బిల్లులు ఎలా ఉన్నా ఆ తర్వాత నుంచి వచ్చే బిల్లుల బకాయిలు లేకుండా చెల్లించాలి. ఈ మేరకు పంచాయతీలను కోరుతున్నాం.

-కె.రాంబాబు, ఏడీఈ, కొయ్యలగూడెం

ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా అలీముద్దీన్

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా ఎస్‌కే అలీముద్దీన్ నియమితులయ్యారు. ప్రస్తుతం ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న ఇ.విల్సన్‌బాబు ఈనెల 31 వ తేదీతో పదవీ విరమణ చేస్తున్నారు. ఖాళీ అవుతున్న పోస్టులో ఫిజిక్స్ అధ్యాపకులుగా పనిచేస్తున్న అలీముద్దీన్‌ను ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని కళాశాల గ్రంథ పాలకులు ఎ.విశ్వనాథశర్మ తెలిపారు.

ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

బొర్రంపాలెం (టి.నరసాపురం), న్యూస్‌టుడే: బొర్రంపాలెంలో వల్లంపట్లకు చెందిన బాలిన రాంప్రసాద్ కోడి మాంసం దుకాణం నడుపుతున్నాడు. ఈ నెల 29న అతను లేని సమయంలో బొర్రంపాలెం గ్రామానికి చెందిన గుండే గణపతి, గుండే భరత్‌కుమార్, చావా మురళి కలసి ఆ దుకాణాన్ని గొడ్డలితో ధ్వంసం చేశారు. అక్కడికి వచ్చిన యజమాని రాంప్రసాద్‌ను కొట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.రాంబాబు తెలిపారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

కుక్కునూరు, న్యూస్‌టుడే: పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయికిరణ్ కోరారు. కుక్కునూరులో జరిగిన ఆ సంఘం సమావేశంలో సాయికిరణ్ మాట్లాడారు. 2012లో నిర్ణయించిన మెనూ ధరలనే నేటికీ అమలు చేస్తున్నారని వివరించారు. అప్పటికీ, ఇప్పటికీ నిత్యావసరాల ధరలు భారీగా పెరిగాయని అన్నారు. పాత ధరలతోనే వసతిగృహాలు నిర్వహించటం వల్ల అర్ధాకలితో విద్యార్థులు అలమటిస్తున్నారని వాపోయారు. విలీనమండలాల్లో సమస్యలు మరింత ఘోరంగా ఉన్నాయనీ, వాటి పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు తెల్లం హేమంత్, వేల్పుల సాయి, నవీన్, అనూష పాల్గొన్నారు.

2 నుంచి 'జన్మభూమి-మాఊరు'

టి.నరసాపురం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జనవరి 2వ తేదీ నుంచి మండలంలోని 15 పంచాయతీల్లో ఎనిమిది రోజుల పాటు 'జన్మభూమి - మాఊరు' గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో ఎస్.వేణుగోపాలరెడ్డి తెలిపారు. టి.నరసాపురంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2న అప్పలరాజుగూడెం, బండివారిగూడెం, 3న మర్రిగూడెం, మక్కినవారిగూడెం, 4న కేతవరం, బంధంచర్ల, 5న రాజపోతేపల్లి, తెడ్లెం, 6న బొర్రంపాలెం, వల్లంపట్ల, 8న ఏపుగుంట, తిరుమలదేవిపేట, 9న వెలగపాడు, 10న టి.నరసాపురం, అల్లంచర్లరాజుపాలెం పంచాయతీల్లో సభలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం మండలంలో జనవరి 2వ తేదీ నుంచి జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎం.రాజు శనివారం తెలిపారు. 2న రామానుజపురం, నరసన్నపాలెం, 3న సరిపల్లి, వేదాంతపురం, 4న దిప్పకాయలపాడు, బోడిగూడెం, 5న అచ్యుతాపురం, కన్నాపురం, 6న గవరవరం, యర్రంపేట, 8న రాజవరం, సీతంపేట, 9న పొంగుటూరు, మంగపతిదేవిపేట, 10న పరింపూడి, బయ్యనగూడెం గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద ఉదయం 10 గంటలకు సభలు జరుగుతాయని చెప్పారు.

సినిమా

పోలవరం	
గంగాభవాని	ఎంసీఏ
కొయ్యలగూడెం	
మహాలక్ష్మి	ఎంసీఏ
శ్రీ రామదుర్గ	ఒక్కక్షణం
దుర్గామహల్	ఒక్కక్షణం
చింతలపూడి	
శ్రీరత్న	ఎంసీఏ
శ్రీరత్నమినీ	హలో
శ్రీ శారద	మిస్టర్ కార్తీక్
శ్రీ గౌరీ	మళ్లీ రావా
జంగారెడ్డిగూడెం	
లక్ష్మీ	హలో
సౌభాగ్య	ఆక్సిజన్
సౌభాగ్య మినీ	కేరాఫ్ సూర్య
శ్రీరాజరాజేశ్వరి	ఎంసీఏ
శ్రీపద్మ	ఒక్కడు మిగిలాడు

మంచినీటి పథకాలకు సౌర విద్యుత్తు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో గిరిజనులకు తాగునీటి సదుపాయం కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్న మంచినీటి పథకాలకు సోలార్ యూనిట్లు బిగిస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామకృష్ణ చెప్పారు. కొండల్లో ఉన్న మెత్తప్పకోట గ్రామంలో రూ.19 లక్షలతో బోరు వేసి ట్యాంకు నిర్మించామని, రెండు రోజుల్లో దానికి సోలార్ యూనిట్ బిగిస్తామని చెప్పారు. ఉడతపల్లిలో రూ.13 లక్షలతో రెండు బోర్లు వేసి వాటికి అమరుస్తామని అన్నారు. అలాగే గెడ్డపల్లి పంచాయతీ పరిధిలోని గిన్నెపల్లి, చిలకలూరు, తంగేడికొండ గ్రామాల్లో జనాభా ప్రాతిపదికన రెండో ట్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు ఏఈ తెలిపారు.

అధ్యాపకుల సేవలు వెలకట్టలేం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: అధ్యాపకుల సేవలను వెలకట్టలేమని కొయ్యలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథపాలకులు ఎ.విశ్వనాథశర్మ పేర్కొన్నారు. ఈ నెలాఖరును పదవీ విరమణ చేయనున్న కళాశాల ప్రిన్సిపల్ ఇ.విల్సన్‌బాబుకు అభినందన సభ ఏర్పాటు చేశారు. సభకు అధ్యక్షత వహించిన విశ్వనాథశర్మ మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో ఎందరో బాలలను తీర్చిదిద్దిన వారిలో విల్సన్‌బాబు ప్రథముడని కొనియాడారు. అధ్యాపకునిగా, ప్రిన్సిపల్‌గా సుదీర్ఘకాలం పనిచేసిన విల్సన్‌బాబును సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్‌కే అలీముద్దీన్, కె.హరికృష్ణ, కె.శ్రీనివాసరావు, కె.వెంకట్రావు, కె.హరిబాబు పాల్గొన్నారు.



ప్రిన్సిపల్ విల్సన్‌బాబును సన్మానిస్తున్న అధ్యాపకులు

పోలవరం

ఆశయాలు, లక్ష్యాలు తరచు మార్చుకునేవారు చివరికి ఏమీ సాధించలేరు.

మన్యంలో వైద్య సేవలను మెరుగుపర్చాలి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యం గ్రామాల్లో వైద్యసేవలను ప్రభుత్వం మరింత మెరుగుపర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ కోరారు. పార్టీ మండల 6వ మహాసభను బుట్టాయగూడెంలో శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తుందని ఆరోపించారు.

హోరాహోరీగా ఫుట్‌బాల్ సెమీఫైనల్స్

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఫుట్‌బాల్ సెమీఫైనల్స్ శనివారం హోరాహోరీగా జరిగాయి. పోటీలను ఫుట్‌బాల్ లీగ్ ఆఫ్ వెస్ట్ గోదావరి ఛైర్మన్ కోటగిరి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ప్రారంభించారు. తొలి మ్యాచ్‌లో ఏలూరు, భీమవరం జట్లు తలపడగా 2-1 గోల్స్ తేడాతో ఏలూరు జట్టు, రెండో మ్యాచ్‌లో నరసాపురం, జంగారెడ్డిగూడెం జట్లు తలపడగా 2-0 గోల్స్ తేడాతో నరసాపురం జట్టు విజయం సాధించి ఫైనల్‌కు చేరుకున్నాయి. ఏలూరు జట్టు నుంచి రామారావు, నరసాపురం జట్టు నుంచి హరి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు ఎంపికయ్యారు. ఈ నెల 6న ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియంలో ఏలూరు, నరసాపురం జట్ల మధ్య తుది పోరు జరుగుతుందని కోటగిరి శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో కొయ్యలగూడెం పీఏసీఎస్ అధ్యక్షుడు మంతెన సోమరాజు, మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, కరాటం కృష్ణస్వరూప్, ఇళ్ల భాస్కరరావు, సంకుకొండ, గొడ్డటి నాగేశ్వరరావు, దుగ్గిన శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఫుట్‌బాల్ క్రీడాకారులతో నిర్వాహకులు

జూదాలకు పాల్పడితే సహించం

టి.నరసాపురం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని జూదాలకు, అల్లర్లకు పాల్పడే వారిని ఉపేక్షించమని జంగారెడ్డిగూడెం డీఎస్పీ మురళీకృష్ణ అన్నారు. టి.నరసాపురం పోలీస్‌స్టేషన్‌లో తనిఖీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తమ పరిధిలో డిసెంబరులో 14 చోట్ల కోడి పందేల స్థావరాలపై దాడి చేసి 91 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.56,695, 38 కోడి పుంజులను, 52 ద్విచక్ర వాహనాలను, 60 కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే 11 పేకాట స్థావరాలపై దాడి చేసి 63 మందిని అరెస్టు చేసి వారి నుంచి ఆరు ద్విచక్ర వాహనాలతో పాటు రూ.1.96 లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ మురళీకృష్ణ

అగ్నిప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

రూ.50 వేలు నగదు దగ్ధం

కొమ్ముగూడెం (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని కొమ్ముగూడెంలో ఎస్సీ కాలనీలో శనివారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో తాటాకిల్లు కాలిపోయింది. ఈ ప్రమాదంలో కాలనీకి చెందిన తాళ్లూరి శ్రీను కుటుంబం కట్టుబట్టలతో మిగిలింది. స్థానికులు, వీఆర్వో షరీఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీను కుటుంబం కూలి పనులతో జీవనం సాగిస్తోంది. ఉదయం వంట చేసుకుని పనిలోకి వెళ్లారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో అగ్నిప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. పొయ్యిలోని నిప్పులే ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు. బీరువాలో దాచుకున్న రూ.50 వేల నగదు, రెండు కాసుల బంగారు వస్తువులు, ఇంటి దస్త్రాలు, సామగ్రి కాలిబూడిదయ్యాయి. నష్టం విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని వీఆర్వో షరీఫ్ తెలిపారు. తక్షణ సహాయంగా 20 కిలోల బియ్యాన్ని అందించారు. తెదేపా సీనియర్ నాయకుడు ఆలపాటి ఫణికిషోర్ బాధితులను పరామర్శించి రూ.2 వేల నగదు, 25 కిలోల బియ్యం, దుస్తులు ఇచ్చారు. తెదేపా జిల్లా మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి యంత్రప్రగడ శ్రీనివాసరావు రూ.1,000 నగదు, దుస్తులు వితరణ చేశారు.



దగ్ధమైన నగదు



ప్రమాదంలో కాలిపోయిన తాటాకిల్లు

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

రెడ్డిగణపవరం (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: మన్యం గ్రామాల్లో గిరిజనులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని మాజీ శాసనసభ్యుడు, వైకాపా ఎస్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు తెల్లం బాలరాజు కోరారు. రెడ్డిగణపవరంలో శుక్రవారం రాత్రి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజనేతర పేదలకు నివాస స్థలాలకు ఎంజాయ్‌మెంట్ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయక ప్రభుత్వం మంజూరు చేస్తున్న గృహాలను నిర్మించుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని బాలరాజు దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు గద్దే వీరకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు అల్లూరి రత్నాజీరావు, సర్పంచి కొర్సా బాలకృష్ణ, నాయకులు ఆరేటి సత్యనారాయణ, సయ్యద్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం పంచాయతీ సిబ్బందికి స్పందన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కానుకగా శనివారం దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక అపోలో పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సై సూర్యభగవాన్ చేతుల మీదుగా అందజేశారు. ఎస్సై మాట్లాడుతూ స్పందన సంస్థ సభ్యులు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. స్పందన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బలుసు నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలనే వ్యాపారులే సభ్యులతో దశాబ్దం కిందట సంస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అపోలో ప్రవీణ్, సభ్యులు కంభంపాటి మోహనరావు, గుళ్లపూడి సత్యనారాయణ, బొమ్మా కృష్ణ, చోడిశెట్టి నాగరాజు, వలీ, వీసం జీవన్‌కుమార్ పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎస్సై సూర్యభగవాన్

బహుజన ప్రజానిక సంఘం ఏర్పాటుతో చైతన్యం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: బహుజనులు రాజ్యాధికారానికి దూరం కావాల్సి వస్తోందని జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఘంటసాల వెంకటలక్ష్మి పేర్కొన్నారు. శనివారం ఆమె ఏపీ మహిళా ఆర్థిక సహకార సంస్థ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘలాదేవి ఇంటి వద్ద విలేకరులతో మాట్లాడారు. ఇటీవలే బహుజన ప్రజానిక సంఘాన్ని స్థాపించామని, సంఘం ద్వారా ప్రతి గ్రామంలోని మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా చైతన్యపర్చడం, బహుజనులను ఏకం చేసేందుకు అవగాహన సదస్సులను నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. బహుజన ప్రజానిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మేఘలాదేవికి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఘంటసాల వెంకటలక్ష్మి

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో అన్నపాలీన

ములగలంపల్లి (జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీడీవో విప్పర్తి అన్నపాలీన సూచించారు. ములగలంపల్లిలో స్త్రీశక్తి భవన నిర్మాణం కోసం సేకరించిన స్థలంలో ఉన్న శిథిల భవనాన్ని జేసీబీతో శనివారం తొలగించారు. ఈ పనులను ఎంపీడీవో పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. త్వరగా స్త్రీశక్తి భవనం పూర్తిచేసి గ్రామసమాఖ్యకు అప్పగిస్తామన్నారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని కుటుంబానికి ఆర్థికంగా ఆసరాగా నిలవాలని కోరారు. మంగళవారం నుంచి మండలంలో జరిగే జన్మభూమి గ్రామసభలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, గంగిరెడ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం



కుండీల్లో మొక్కలు నాటి ఇంటి గోడలకు వేలాడదీస్తున్న దృశ్యం

రండి రండి.. చూడండి..!

- మొక్కల పలకరింత.. మది పులకింత
- చూపరులను ఆకట్టుకుంటున్న పచ్చదనం

పీఅండ్‌టీ కాలనీ, సుబ్బారావుపేట (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: పట్టణంలో కిక్కిరిసిన కాంక్రీటు భవనాల మధ్య కాలుష్యం నిరంతరం వెంటాడుతోంది. పచ్చదనం ప్రకృతిలో విలసిల్లే పల్లెలకు దూరమయ్యామనే భావన అందరిలో ఉంటుంది. మొక్కలు పెంచాలనే ఉద్దేశం పట్టణవాసుల్లో ఉన్నా వాటికంటూ ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించలేని పరిస్థితి. కొంతమంది పర్యావరణ ప్రేమికులు మాత్రం ఇంటి ముందు ఖాళీ స్థలం లేకున్నా మొక్కలను పెంచేందుకు ఆసక్తి చూపుతున్నారు. మనిషి తలుచుకుంటే చేయనిది ఏముంది.. కుండీల్లో రకరకాల పూల మొక్కలు నాటి ఇంటి ముందు, టెర్రస్, గోడల మీద ఏర్పాటు చేస్తున్నారు. ప్రాణంగా వాటిని పెంచుతూ ప్రకృతిపై తమకు ఉన్న ప్రేమను చాటుతున్నారు. ఎవరైనా వారి ఇంటికి వెళ్తే మొదటిగా పలకరించేవి మొక్కలే. సుమీ..!

గాల్లోనే మొక్కల పెంపకం



ఎక్కడైనా మొక్కలను పెరట్లోనో, కుండీల్లోనే పెంచుతాం. పట్టణంలోని ఎఫ్‌సీఐ కాలనీలో ఉంటున్న కర్రి భాస్కర రావు మాత్రం మొక్కలను గాల్లో పెంచుతున్నారు. చిన్నప్పటి నుంచి ప్రకృతిపై మక్కువ ఉన్న ఆయన తన ఇంటి వద్ద ఖాళీ స్థలం లేకపోవడంతో చిన్నపాటి కుండీల్లో పలు పూల, అలంకరణ మొక్కలు నాటి పెంచుతున్నారు. వాటిని ఇంటి గోడలపై వేలాడదీసి ఆకర్షణీయంగా అలంకరించారు. పచ్చదనం పరచుకున్నా ఈ ఇళ్లు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.



పచ్చదనపు హరివిల్లు

భూపాల్‌నగర్‌లో ఉన్న ఓ ఇంటి చుట్టూ పచ్చదనం పరవళ్లు తొక్కుతోంది. రకరకాల మొక్కలు నాటి స్వచ్ఛమైన వాతావరణాన్ని నెలకొల్పారు. ఎవరైనా ఇంటికి వస్తే ముందుగా స్వాగతం పలికేలా ఇంటి యజమానులు మొక్కలను నాటారు. ప్రకృతి రమణీయంగా మొక్కలను ఏర్పాటు చేశారు. పలువురికి ఆదర్శంగా నిలిస్తున్నారు.

ఆదివారం ప్రత్యేకం

ఔను వాళ్లిద్దరూ.. క్రీడా నేస్తాలు



బాస్కెట్‌బాల్ క్రీడలో రాణిస్తున్న ఆణిముత్యాలు

కడకట్ల (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: చిన్నప్పటి నుంచి ఒకే పాఠశాలలో కలిసి చదివిన వారిద్దరూ స్నేహ మాధుర్యంలోనే కాదు క్రీడల్లోనూ వారి అభిరుచి ఒక్కటే. చిన్నతనం నుంచి వీరిద్దరూ బాస్కెట్‌బాల్ క్రీడపై మక్కువ పెంచుకుని అందులో మేటిగా రాణిస్తున్నారు. ప్రత్యర్థులను దీటుగా ఎదుర్కొని పతకాల మోత మోగిస్తున్నారు. వారే కడకట్లలోని కోడె వెంకట్రావు పురపాలక ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న వై. లక్ష్మీప్రసన్న, అత్తిలి ఝాన్సీ.

పట్టణంలోని పూర్ణిమా పాఠశాలలో ప్రసన్న, ఝాన్సీ కలిసి చదువుకున్నారు. అనంతరం ఏడో తరగతిలో కడకట్ల పాఠశాలలో చేరారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చింతకాయల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం బాస్కెట్‌బాల్ క్రీడలో కఠోర సాధన చేయడంతోపాటు మెలకువలు నేర్చుకుని ప్రత్యర్థులకు దీటుగా రాణిస్తున్నారు.

సాధించిన విజయాలు

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురంలో అక్టోబరులో నిర్వహించిన అండర్ 14 రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పసిడి, నవంబర్‌లో గుంటూరు జిల్లా వినుకొండలో నిర్వహించిన జూనియర్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రజత పతకాలు కైవసం చేసుకున్నారు.



జాతీయ స్థాయిలో రాణించడమే ధ్యేయం

జాతీయస్థాయిలో రాణించటమే ధ్యేయంగా **లక్ష్మీప్రసన్న** ముందుకెళ్తోంది. ఈమె తండ్రి సోమయ్య కూలీ, తల్లి వరలక్ష్మి గృహిణి. క్రీడలో నిత్యం సాధన చేస్తూ నైపుణ్యాన్ని సాధించింది. తల్లితండ్రులు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా క్రీడల్లో రాణిస్తోంది.

పోలీసు కొలువు సాధించాలని



పోలీసుశాఖలో ఉద్యోగాన్ని సాధించి ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా **ఝాన్సీ** దూసుకెళ్తోంది. ఈమె తండ్రి శ్రీనివాసరావు లారీ డ్రైవర్, తల్లి పెద్దింట్లు గృహిణి. బాస్కెట్‌బాల్ క్రీడలో మెలకువలు పాటిస్తూ పతకాలను కైవసం చేసుకుంటోంది.

వినూత్న ప్రచారం

సుబ్బారావుపేట (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: పట్టణ ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించేందుకు పురపాలక అధికారులు వినూత్న పద్ధతిని ఎంచుకున్నారు. బుర్రకథ చెప్పే కళాకారులతో ఇంటి పరసరాలను శుభ్రంగా ఉంచుకోకుంటే కలిగే అనర్థాలు ఎలా ఉంటాయో హాస్యాన్ని జోడించి బుర్రకథ రూపంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. బహిరంగ మలవిసర్జన అరికట్టడం, తడి పొడి చెత్త వేరు చేయడం వంటి అంశాలను వివరిస్తున్నారు.



బుర్రకథ చెబుతున్న దృశ్యం

రంగవల్లులకు.. ఆహ్వానము



ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు : 96186 78906

గొయ్యి.. ఆగవోయి..!

పోలీస్ ఐలాండ్ (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణంలోని తణుకు బస్టాండ్ వద్ద రహదారి కుంగిపోయి మధ్యలో పెద్ద రంధ్రం ఏర్పడింది. వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా సంబంధిత అధికారులు గొయ్యి చుట్టూ రక్షణ ఏర్పాటు చేశారు. రహదారి అంతర్భాగంలో మంచినీటి పైపులైను లీకయ్యి మట్టి కరిగిపోవడంతో ఈ ప్రాంతంలో గొయ్యి ఏర్పడింది.



గొయ్యి చుట్టూ రక్షణ ఏర్పాటు చేసిన దృశ్యం

హాలం పట్టగలం.. కళాపోషణ చేయగలం

- ఒకరు నృత్యంలో.. మరొకరు నటనలో
- కళారంగంలో రాణిస్తున్న విద్యార్థులు



కూచిపూడి నృత్యం చేస్తున్న హరిత

వెంకట్రామన్నగూడెం, పెదతాడేపల్లి (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: విద్యార్థి అంటే కేవలం చదువుకే పరిమితం కాకూడదు. చదువుతోపాటు కళలు, క్రీడలు తదితర అంశాల్లో కూడా పరిణతి సాధిస్తే వారి భావిజీవితం బంగారుమయం అవుతుంది. వీటికి తామేమీ మినహాయింపుకాదని చెబుతున్నారు ఈ విద్యార్థులు. ఒకరు నృత్యంలో చక్కని అభినయం ప్రదర్శిస్తూ మైమరిపిస్తుంటే.. మరొకరు నటనా కౌశలంతో మంత్రముగ్ధుల్ని చేస్తున్నారు. వీరే ఏపీ నిట్‌లో బయోటెక్నాలజీలో తృతీయ సంవత్సరం చదువుతున్న మురుగకని హరిత, వెంకట్రామన్నగూడెం ఉద్యాన కళాశాల విద్యార్థి పరుచూరి సాయివంశీ.

వ్యాపారరంగంలో రాణించాలని



కూచిపూడి నృత్యంలో చక్కని అభినయం ప్రదర్శిస్తూ ప్రముఖుల ప్రసంశలందుకుంటున్న **హరిత** స్వస్థలం చెన్నై. తండ్రి ఎస్. మురుగకని వ్యాపారి. తల్లి అముదాలక్ష్మి గృహిణి. చిన్నతనం నుంచి నాట్యంపై మక్కువ పెంచుకుని నృత్యం నేర్చుకుంది. కళాశాల వార్షికోత్సవాల్లో ప్రదర్శనలిచ్చి బహుమతులతోపాటు ప్రముఖుల ప్రశంసలు అందుకుంటోంది. ఈమె నృత్యం చేస్తుంటే ఎవరైనా కళ్లార్పకుండా తిలకించాల్సిందే. అంతలా మైమరిపిస్తోంది తన నృత్యంతో. దీనితోపాటు ఈత, స్కేటింగ్ వంటి క్రీడల్లో కూడా ప్రావీణ్యం సాధించింది. వ్యాపార రంగంలో రాణించడమే తన ధ్యేయమని హరిత చెబుతోంది.

నటుడిగా స్థిరపడాలని



కళారంగంలో రాణిస్తున్న **సాయివంశీ** స్వస్థలం గుంటూరు జిల్లా నరసారావుపేట మండలం జొన్నలగడ్డ. ఇతని తండ్రి శ్రీనివాసమూర్తి గ్రామీణ వైద్యుడు. తల్లి విజయలక్ష్మి గృహిణి. సాయివంశీ తన నటనతో ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. 'ఏమంటివి ఏమంటివి' అంటూ తన గంభీరస్వరంతో దుర్యోధునుడి డైలాగ్‌లను పలుకుతూ ఆహూతులను కట్టిపట్టేస్తున్నాడు. వెంకట్రామన్నగూడెంలో ఇటీవల నిర్వహించిన ఏడో అంతర కళాశాలల క్రీడా, సాంస్కృతిక, సాహిత్య పోటీల్లో పాల్గొని దుర్యోధన పాత్రతో అందర్ని మెప్పించి పసిడి పతకాన్ని కైవసం చేసుకున్నాడు. చదువుతోపాటు కళారంగానికి కూడా కొంత సమయాన్ని వెచ్చించి నిరంతరం సాధన చేస్తున్నాడు. ఇందుకు తల్లిదండ్రులు కూడా ప్రోత్సహిస్తున్నారు. నటుడిగా స్థిరపడాలన్నదే ఇతని జీవితాశయం.



దుర్యోధనుడి వేషధారణలో సాయివంశీ

తాడేపల్లిగూడెం



రవాణా శాఖ అధికారులతో మంత్రి

దమ్ము చక్రాల ట్రాక్టర్ల యజమానులపై చర్యలు తీసుకోవాలి

రామారావుపేట (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: దమ్ము చక్రాలతో ట్రాక్టర్లను నడుపుతూ రహదారులు ధ్వంసం కావడానికి కారణమవుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం రవాణా శాఖ ఉప కమిషనర్ ఎస్.సత్యనారాయణమూర్తి, పట్టణ సీఐ ఎంఆర్ఎల్ఎస్ మూర్తిలతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దమ్ము చక్రాలకు పట్టాలు అమర్చకుండా ట్రాక్టర్లను నడపడం వల్ల పెంటపాడు, గూడెం మండలంలోని పలు గ్రామాల రహదారులు దెబ్బతిన్నాయన్నారు. కార్యక్రమంలో ఎంవీఐ విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

రబీలో సాగునీటి కొరత రానివ్వద్దు

రామారావుపేట (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: రబీ సాగుకు నీటి కొరత రానివ్వకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, డెల్టా అభివృద్ధి, వంతెన కట్టడాల పనులు వచ్చే మే నాటికల్లా పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక్క ఎకరాకు కూడా తాగునీటి సమస్య రాకూదన్నారు. మెరక కాల్వలు, శివారు ప్రాంత భూములకు ఇబ్బంది లేకుండా డీజిల్ ఇంజిన్లు, విద్యుత్తు మోటార్ల ద్వారా నీటిని అందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జనవనరుల శాఖ ఈఈలు జీ శ్రీనివాస్, జి.గోపాల్, డీఈఈ డి.వెంకటేశ్వర్లు, అప్పారావు, వెంకటేశ్వరరావు, నాయక్ పాల్గొన్నారు.

ఏజెన్సీలకు సంపద కేంద్రాల నిర్వహణ

సుబ్బారావుపేట (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణ బాధ్యతలను ఏజెన్సీలకు అప్పగించాలని డీఎల్పీవో సీహెచ్.చిన్నారావు సూచించారు. స్థానిక మండల కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం సర్పంచులకు, కార్యదర్శులకు ఎంపీడీవో వి.వి.రామాంజనేయశర్మ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి చిన్నారావు మాట్లాడుతూ కేంద్రాల నిర్వహణను ఏజెన్సీలకు అప్పగించటం వల్ల బాధ్యతగా పనిచేస్తాయని, పంచాయతీల్లో పరిశుభ్ర వాతావరణం నెలకొంటుందని వివరించారు. పంచాయతీలే నిర్వహణ బాధ్యతలను చూసుకుంటామని ముందుకొచ్చినా పర్లేదన్నారు. ఎంపీపీ గన్నమని దొరబాబు మాట్లాడుతూ చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల షెడ్లను గ్రామాల్లో త్వరితగతిన పూర్తి చేసేలా సర్పంచులు, కార్యదర్శులు చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ పాశం నాగమణి, ఈఓపీఆర్డీ కె.వెంకట్రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎల్పీవో చిన్నారావు

భూగర్భ మురుగు కాలువల పరిశీలన

పుల్లాయిగూడెం (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: గూడెం మండలం పుల్లాయిగూడెంలో నిర్మిస్తున్న భూగర్భ మురుగు కాలువల నిర్మాణ పనులను జడ్పీ అధ్యక్షుడు ముళ్లపూడి బాపిరాజు శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో పెంటపాడు జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్ దాసరి అప్పన్న, సర్పంచుల ఛాంబర్ గౌరవ అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ, సర్పంచి కల్కిమూర్తి పాల్గొన్నారు.

అడ్డదారిలో పన్ను మార్పిడి

- అధికారుల ప్రమేయం లేకుండా ఎలా సాధ్యం
- పురపాలక అధ్యక్షుడు బొలిశెట్టి శ్రీనివాస్

సొలిపేట (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: పురపాలక అధికారుల ప్రమేయం లేకుండా పన్ను మార్పిడి ఎలా జరుగుతుందని పురపాలక అధ్యక్షుడు బొలిశెట్టి శ్రీనివాస్ రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. పట్టణంలోని పురపాలక కార్యాలయంలో శనివారం సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. కౌన్సిలర్ పట్నాల రాంపండు మాట్లాడుతూ స్థానిక విమానాశ్రయ భూములను ఒకరి నుంచి మరొకరు కొనుగోలు చేస్తే పన్ను మార్పు జరగదని మూడేళ్లపాటు రెవెన్యూ అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. కొందరు దళారులు ప్రజల నుంచి సొమ్ము తీసుకుని పన్ను మార్పిడి చేస్తున్నారన్నారు. ఈవిధంగా బయటి వ్యక్తులకు లంచమిచ్చి పేరుమార్పిడి చేసుకున్న ఓ వ్యక్తికి సంబంధించిన ఆధారాలను ఆయన బహిర్గతం చేశారు. రెవెన్యూ అధికారులకు సాధ్యం కాని పని బయట వ్యక్తులకు ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. గ్రామీణ వైద్యుడు, విశ్రాంత పురపాలక అధికారి, ప్రస్తుతం రెవెన్యూ శాఖలో ఉన్నవారు కలిసి నిబంధనలకు విరుద్ధంగా పన్ను మార్పిడి చేస్తున్నారని వెల్లడించారు. దీనిపై రెవెన్యూ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ పేరు మార్పిడి విషయం తన దృష్టికి రాలేదన్నారు. దీనిపై కమిటీ వేసి పరిశీలించి వివరాలు సేకరిస్తామన్నారు. ఈ రకమైన చర్యల వల్ల పురపాలక ఆదాయానికి గండిపడుతోందని అధ్యక్షుడు శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సైబర్ కేసు పెట్టి విచారించాలని ఇన్‌చార్జ్ కమిషనర్ బ్రహ్మాజీని ఆదేశించారు.



సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు, మాట్లాడుతున్న పురపాలక అధ్యక్షుడు బొలిశెట్టి శ్రీనివాస్

✺ పురపాలక పరిధిలోని శ్మశాన వాటికలో సిబ్బంది లేకపోవడంతో బయటి వ్యక్తులు అడ్డగోలుగా దండుకుంటున్నారని కౌన్సిలర్ యెగ్గిన నాగబాబు అన్నారు. దీనిపై ఛైర్మన్ మాట్లాడుతూ శ్మశానవాటికల్లో సిబ్బందిని ఏర్పాటు చేసి వారికి జీతాలు ఇచ్చే స్థోమత పురపాలికకు లేదన్నారు. ఆక్రమణలకు గురైన వాటిని స్వాధీనం చేసుకుంటామన్నారు.

చెరువుపై రగడ

పురపాలక సంఘం ఆధీనంలో ఉన్న బట్టువానిగుంట చెరువును నామమాత్రపు పన్నుతో పట్టణ రజక సేవా సంఘానికి అప్పగించేందుకు కౌన్సిల్ తీర్మానంలో పెట్టగా కొందరు కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై చర్చ జరగకుండా కౌన్సిల్ ఎలా ఆమోదం తెలుపుతుందన్నారు. వచ్చే సమావేశానికి వాయిదా వేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కిలాడి ప్రసాద్, మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెల శ్రీధర్, సహాయ కమిషనర్ సంగీతరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విలియమ్ సేవలు ప్రశంసనీయం

పెంటపాడు, న్యూస్‌టుడే: పాఠశాల అభివృద్ధికి విలియమ్ చేసిన సేవలు ప్రశంసనీయమని ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ పోస్టుబేసిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.విలియమ్ ఉద్యోగవిరమణ సందర్భంగా శనివారం వీడ్కోలు సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ పాఠశాలకు సీసీ కాలువ, సభావేదిక నిర్మాణానికి, పాతభవనాలు తొలగించడానికి విలియమ్ విశేషకృషి చేశారని కొనియాడారు. జడ్పీటీసీ సభ్యుడు కిలపర్తి వెంకట్రావు మాట్లాడుతూ డీవైఈవోగా పనిచేసినకాలంలో విలియమ్ పలు పాఠశాలల్లో విద్యాభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు. ఎంఈవో ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల పరిశుభ్రంగా ఉండటానికి సొంతనిధులు సైతం వెచ్చించారని పేర్కొన్నారు. అనంతరం విలియమ్, సూర్యరత్నకుమారి దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యురాలు దాసరి కృష్ణవేణి, ఎంపీడీవో మల్లికార్జునరావు, తహశీల్దార్ రమణ, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు కె.విజయభాస్కర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విలియమ్ దంపతులకు సన్మానం

అధికారుల దృష్టికి తీసుకురావాలి

యానాలపల్లి (పెంటపాడు), న్యూస్‌టుడే: అంటరానితనం, కులవివక్ష వంటి సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని తహశీల్దార్ అల్లాడి రమణ సూచించారు. యానాలపల్లిలో సర్పంచి కుర్తింటి నాగేశ్వరరావు అధ్యక్షతన శనివారం సాయంత్రం పౌరహక్కుల దినం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని, చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిధులు పక్కదారి పడుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, వీఆర్వో వరలక్ష్మి, న్యాయవాదులు ఇజ్రాయేల్, తాడి శ్రీను, సీపీఎం నాయకుడు మరపట్ల దానయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

తాడేపల్లిగూడెం, న్యూస్‌టుడే: జువ్వలపాలెంలోని విద్యుత్తు డీఈ కార్యాలయంలో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు విద్యుత్తు రెవెన్యూ కార్యాలయ(ఈఆర్‌వో) కౌంటరు తెరచి ఉంటుందని డీఈ జి.శ్యాంబాబు తెలిపారు. విద్యుత్తు బిల్లులు చెల్లించాల్సిన వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నెలకొల్పాలి

జువ్వలపాలెం (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను నెలకొల్పేందుకు ప్రజలు శారీరకంగా కష్టపడితేనే సాధ్యమవుతుందని ప్రత్యేక రక్షణ దళం(ఎస్‌పీఎఫ్) డీజీ మాదిరెడ్డి ప్రతాప్ అన్నారు. మంచి ఆరోగ్యం, సమాజ నిర్మాణం కోసం శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు ప్రత్యేక రక్షణ దళం అధికారులతో నిర్వహించిన సైకిల్ ప్రదర్శన శనివారం పట్టణం చేరుకుంది. స్థానిక జువ్వలపాలెంలో ఏర్పాటుచేసిన బసకు డీజీ పత్రాప్ సైకిల్‌పై చేరుకున్నారు. పురపాలక అధ్యక్షుడు బొలిశెట్టి శ్రీనివాస్ డీజీకి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన సభలో డీజీ మాట్లాడారు. కార్యక్రమంలో డీఎస్పీ డీకేఎస్ రాజు, కమాండెంట్ బాషా, పురపాలక ఇన్‌ఛార్జ్ కమిషనర్ బ్రహ్మాజి, పురపాలక ఉపాధ్యక్షుడు కిలాడి ప్రసాద్, మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెల శ్రీధర్, పట్టణ సీఐ మూర్తి, కౌన్సిలర్ పట్నాల రాంపండు పాల్గొన్నారు.



సైకిల్‌పై వస్తున్న డీజీ మాదిరెడ్డి ప్రతాప్

సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవాబ్‌పాలెం (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: జిల్లాలో లాభాల్లో నడుస్తున్న సొసైటీల్లో నవాబ్‌పాలెం సొసైటీ ఒకటని ఎంపీపీ గన్నమని దొరబాబు పేర్కొన్నారు. స్థానిక సొసైటీ ఆవరణలో 2018 సంవత్సర క్యాలెండర్‌ను ఆయన శనివారం ఆవిష్కరించారు. సొసైటీ అధ్యక్షులు పరిమి వీరభద్రరావు మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు కె.శేషగిరి, డైరెక్టర్లు తానింకి శ్రీనివాసరావు, కుందేటి రాంబాబు, నారాయణ, వెంకాయమ్మ, నందియ్య, మద్దుకూరి రాము, మెరిపే మోసే, కార్యదర్శి పంగిడి గాంధీ, మల్లికార్జునరావు, రామలక్ష్మి పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం

వెంకట్రామ	ఎంసీఏ
శేషమహల్	ఒక్క క్షణం
రంగమహల్	2 కంట్రీస్
చలపతి	మోసంగి
శ్రీపద్మజ	హలో
లక్ష్మీనారాయణ సినీమేక్స్	హలో
లక్ష్మీనారాయణ స్క్రీన్స్2	జుమాంజీ

గణపవరం

మహాలక్ష్మి	ఎంసీఏ
కుమారి	హలో

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి దాతలు రూ.లక్ష విరాళం అందజేశారు. తాడేపల్లిగూడెం మండలం బంగారుగూడేనికి చెందిన ముప్పిడి వెంకటరామిరెడ్డి, ఝాన్సీలక్ష్మి దంపతులు రూ.50 వేలు విరాళాన్ని ఏఈఓ రామాచారికి శనివారం అందజేశారు. అలాగే భీమడోలుకు చెందిన కోనేరు వేణుగోపాల్, శ్రీదేవి దంపతులు రూ.50 వేలు విరాళం చెక్కు రూపంలో ఇచ్చారు.



నిత్యాన్నదాన పత్రాన్ని అందజేస్తున్న ఏఈఓ రామాచారి

కోడిపందేలను నిర్వహిస్తే కఠిన చర్యలు

కొమ్ముగూడెం (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: గ్రామాల్లో ఎవరైనా కోడిపందేలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామీణ ఎస్సై బాదం శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలంలోని కొమ్ముగూడెంలో సర్పంచి సూర్పని వెంకట్రావు అధ్యక్షతన శనివారం రాత్రి స్థానికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కోడిపందేలు నిర్వహించే వారు ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని, యువత కోడిపందేలు, జూదానికి దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై కృష్ణాజీ, ఆర్ఐ దుర్గాప్రసాద్, హెడ్‌కానిస్టేబుల్ విజయ్‌కుమార్, తెదేపా నాయకుడు ఉప్పలపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తణుకు

అన్నసమారాధన

ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఏకాదశి సందర్భంగా శనివారం అన్నసమారాధన చేశారు. నడింపల్లి శ్రీరామరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామిని దర్శించుకుని, అన్న ప్రసాదం స్వీకరించారు.

శిక్షణకు వెళ్లిన రైతులు

ఇరగవరం, న్యూస్‌టుడే: ప్రకృతి సాగు విధానాలపై నాగార్జున విశ్వవిద్యాలయంలో సుభాష్ పాలేకర్ ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణకు మండలం నుంచి ఐదుగురు రైతులు వెళ్లినట్లు వ్యవసాయాధికారి రాజేంద్రప్రసాదు శనివారం చెప్పారు ఈనెల 31 నుంచి జనవరి 8వరకు శిక్షణ ఉంటుందన్నారు. కె.కుముదవల్లి, కావలిపురం, కొత్తపాడు, రేలంగి, యర్రాయి చెర్వు గ్రామాల వారు వెళ్లినట్లు వివరించారు.

అభివృద్ధి నిధుల మంజూరుకు ఆమోదం

తణుకు, న్యూస్‌టుడే: తణుకు పురపాలక సంఘ పరిధిలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి రూ. 6.79 కోట్ల నిధుల మంజూరుకు ఆమోదం తెలిపినట్లు మునిసపల్ ఛైర్మన్ పరిమి వెంకన్నబాబు తెలిపారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. కొత్తగా రూ.1.44 కోట్లు విలువ చేసే పలు అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్లకు ఆమోదం తెలిపామన్నారు. అర్బన్ గృహనిర్మాణ పథకంలో 2,920 మందికి ఇళ్లు నిర్మించే నిమ్మిత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 9.56 ఎకరాల భూమిని సేకరించినట్లు చెప్పారు. ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు గోస్తనీ కాలువపై వేల్పూరు రోడ్డు వైపు మరో వంతెన నిర్మాణం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆటో నగర్ నిర్మాణ నిమిత్తం స్థల సేకరణ చేపడతామన్నారు. రూ.2 కోట్లతో కొండాలమ్మ పుంత రహదారి విస్తరణ పనులు చేపట్టి.. ప్రధాన రహదారికి అనుసంధానం చేస్తామని వెల్లడించారు. వేల్పూరు రహదారి విస్తరణ, సెంట్రల్ విద్యుదీకరణ, పట్టణ ప్రజలకు 365 రోజులు గోదావరి జలాలను సరఫరా చేసేందుకు అవసరమైన 60.06 ఎకరాల భూమిని కేటాయించినందుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణకు కృతజ్ఞతలు ఛైర్మన్ తెలిపారు. అనంతరం 65 అంశాలతో ఎజెండా ప్రవేశపెట్టి ఆమోదించారు. కౌన్సిలర్లు మల్లిన రాధాకృష్ణ, బొద్దాని నాగరాజు పలు సమస్యలను లేవనెత్తారు. జనవరి 2 నుంచి వార్డుల్లో ఐదో విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలు నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు చెప్పారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.194 కోట్లతో ప్రతిపాదనలు పెట్టామని వివరించారు.



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ పరిమి



సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి: ఎంపీపీ

మండల పరిషత్ సమావేంలో సమస్యలపై పలువురి గళం

ఇరగవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకందేలా చూడాలని ఇరగవరం మండల పరిషత్తు అధ్యక్షురాలు గొర్తి లక్ష్మి అన్నారు. ఇరగవరంలో శనివారం నిర్వహించిన మండల పరిషత్తు సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. పథకాలు ప్రజలకు చేరువైతే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. జడ్పీటీసీ సభ్యుడు చుక్కా సాయిబాబు మాట్లాడుతూ సాగునీటి విషయంలో రైతులకు అధికారులు అండగా ఉండాలన్నారు. జనవరి 2నుంచి జరిగే జన్మభూమి సభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి కోరారు. అందరూ మరుగుదొడ్లు నిర్మించుకునేలా చేసి.. స్వచ్ఛభారత్‌కు సహకరించాలన్నారు.

✷ తూర్పువిప్పర్రు-నారాయణపురం పంట కాలువ పూడికకు గురైంది. దీంతో రైతులు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తూర్పువిప్పర్రు సర్పంచి నరసింహారావు తెలిపారు. పేకేరు ఛానల్ పరిధిలోనూ ఇదే పరిస్థితి ఉందన్నారు. వెంటనే పరిష్కరించాలని కోరారు.

✷ మండలంలో కొత్తగా 441 రేషన్‌కార్డులు మంజూరైనట్లు డిప్యూటీ తహశీల్దార్ కోట శ్రీరామచంద్రమూర్తి చెప్పారు. వీటిని జన్మభూమి సభల్లో లబ్ధిదారులకు అందిస్తామన్నారు.

✷ వ్యవసాయాధికారి రాజేంద్రప్రసాదు మాట్లాడుతూ ఇప్పటివరకు 50శాతం రబీ నాట్లు పూర్తయినట్లు చెప్పారు. రేలంగి శివారు బొజ్జరాజపాలెం ఛానల్ పరిధిలో కొన్ని చోట్ల నీటి ఎద్దడి ఉందని, అందరి సహకారంతో అధిగమించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

✷ రొయ్యల చెరువుల మురుగును పంట బోదెల్లోకి వదలడం వల్ల ఆ నీటిని తోడి పంటలు పండించాలంటే ఇబ్బందిగా ఉందని కాకిలేరు ఎంపీటీసీ సభ్యుడు గుడాల భాస్కరరావు తెలిపారు. జలవనరుల శాఖ ఇంజినీరింగ్ అధికారి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గోదావరిలో నీటి లభ్యత తక్కువ ఉన్నందున.. ప్రతీ నీటి బొట్టు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బోర్లు ఉన్న ప్రాంతాల్లో త్వరితగతిన నాట్లు వేసుకోవాలని సూచించారు.

✷ ఇరగవరం మండలంలో 3500 మీటర్ల మేర ప్రధాన రహదారులను సీసీలుగా అభివృద్ధి చేశామని ర.భ శాఖ ఇంజినీరింగ్ అధికారి తోట ప్రసాదు చెప్పారు. తణుకు-ఇరగవరం రహదారికి మరమ్మతులు చేస్తామన్నారు.

✷ మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో 10 పాఠశాలల్లో ఆటస్థలాలు అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. గ్రామ సర్పంచి, ఇతర ప్రజాప్రతినిధులు చొరవ చూపి క్రీడా మైదానాలు పిల్లలకు ఉపయోగపడేలా మార్చాలని కోరారు.

✷ విద్యుత్తు సమస్యల పరిష్కారానికి వేసవి నాటికి 15 ప్రాంతాల్లో పరివర్తకాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఏఈ నరసయ్య వెల్లడించారు. కావలిపురంలో రెండు స్తంభాలు పాడైపోయాయని, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని సర్పంచి వాసంశెట్టి సింహాచలం కోరారు.

✷ రేలంగి నుంచి పాలి మీదుగా ఆర్టీసీ బస్‌సర్వీసు నడిచేలా చూడాలని రేలంగి ఎంపీటీసీ సభ్యుడు కామన ఏడుకొండలు కోరారు. కె.ఇల్లిందలపర్రులో పందుల బెడద ఎక్కువగా ఉందని, వీటిని తరలించేందుకు మండల స్థాయి అదికారులు సహకరించాలని సర్పంచి రెడ్డి వరలక్ష్మి కోరారు. సమావేశంలో పీహెచ్‌సీ వైద్యాదికారి బంగారురాజు, ఇంజినీరింగ్ అధికారులు విశ్వనాథ్, రమేష్‌కుమార్, ఈవోపీఆర్డీ వెంకటేష్, సర్పంచులు తానేటిదాసు, జుత్తిగ వెంకటేశ్వర్లు, బృందావనం రత్నమాణిక్యం, మైనం పాము, గృహనిర్మాణశాఖ ఏఈ సత్యనారాయణమూర్తి, ఐకేపీ సమన్వయకర్త సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. సమావేశానికి ముందుగా మండల పరిషత్తు కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మి



విదేశీ కరెన్సీ నోట్లు

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు 516 పౌండ్లు..

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఓ దాత విదేశీ కరెన్సీని విరాళంగా అందజేశారు. తణుకుకు చెందిన జిత్తుగ చంద్రశేఖర్ తన కుమార్తె సాయిప్రవీణ పేరున 516 పౌండ్లను ఈఓ వేండ్ర త్రినాథరావుకు శనివారం అందజేశారు. ఈసందర్భంగా ఈఓ దాతను అభినందించారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

తణుకు, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జి డిమాండ్ చేశారు. స్థానిక ఎన్జీవో హోమ్‌లో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పిల్లి విష్ణుమూర్తి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బోధనేతర ఒత్తిడి పెరిగిపోయి విద్యార్థులకు గుణాత్మక విద్యను ఉపాధ్యాయులు అందించలేకపోతున్నారన్నారు. కార్యక్రమంలో తణుకు డివిజన్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



వెంకటేశ్వరస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

వెంకటేశ్వరస్వామికి వైభవంగా పూజలు

పాలంగి, వెలగదుర్రు, వేలివెన్ను, మోర్త, పసలపూడి (ఉండ్రాజవరం), న్యూస్‌టుడే: మండలంలోని వెలగదుర్రులో కొలువైన భూదేవీ, శ్రీదేవీ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో లక్షపత్రి పూజ వేదమంత్రాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు చేశారు. అలాగే మోర్త, ఉండ్రాజవరం, తాడిపర్రు గ్రామాల్లోని వేణుగోపాలస్వామి ఆలయాల్లో స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. గీతా, విష్ణు, లలిత సహస్రనామ పారాయణం చేశారు.

సినిమాలు

తణుకు

వెంకటేశ్వర	హలో
శ్రీచిత్ర	ఇఈ
నరేంద్ర	గరుడవేగ
మినీ నరేంద్ర	మాతంగి
ప్రత్యూష	ఎంసీఏ
ప్రత్యూష మినీ	ఎంసీఏ
ప్రత్యూష డిజిటల్	జవాన్
లక్ష్మి	ఒక్క క్షణం
లక్ష్మి మినీ	టూ కంట్రీ

అత్తిలి

వెంకట్రామ	ఎంసీఏ
కనకదుర్గ	హలో

జోన్ పరిధిలో 60 చెక్ పోస్టుల ఏర్పాటు

ఇరగవరం, న్యూస్‌టుడే: శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని నరసాపురం డీఎస్పీ ప్రభాకరబాబు సూచించారు. వార్షిక తనిఖీలో భాగంగా ఇరగవరం పోలీసుస్టేషన్‌ను ఆయన శనివారం సందర్శించారు. ఈసందర్భంగా దస్త్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకల్లో అతిశబ్దం కలిగిన మైకులు వినియోగించవద్దన్నారు. నరసాపురం జోన్ పరిధిలో ఈనెల 31న 60 చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పెనుగొండ సీఐ విజయకుమార్, ఎస్సై శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఇరగవరం స్టేషన్‌లో దస్త్రాలు పరిశీలిస్తున్న నరసాపురం డీఎస్పీ ప్రభాకరబాబు

సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలి

తణుకు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సేవలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు చెప్పారు. తెదేపా నాయకత్వ శిక్షణ తరగతుల్లో సామాజిక మాధ్యమ కార్యశాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలో అత్యధికంగా ఫేస్‌బుక్‌ను వినియోగిస్తున్న దేశం భారతదేశమన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర బృంద సభ్యులు కనకమేడల వీర, బి.శివనాగేంద్ర, బూరుగుపల్లి సత్యదేవ, చంద్రశేఖర్, గూడపాటి హర్ష, ఆలపాటి హరీష్, శిక్షణ శిబిరం డైరెక్టర్ ఎం.వెంకటరాజు, కో ఆర్డినేటర్ భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జిల్లాపరిషత్ ఛైర్మన్ బాపిరాజు

తణుకు

ఆధార్ కేంద్రం ప్రారంభం

తణుకు, న్యూస్‌టుడే: స్థానిక ఇండియన్ బ్యాంక్‌లో ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు బ్యాంక్ చీఫ్ మేనేజర్ పూలపల్లి వెంకటరమణారావు తెలిపారు. ఆధార్‌లో చేర్పులు, మార్పులు చేసుకొనే సదుపాయం కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఖాతాదారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సజ్జాపురం శివాలయంలో సహస్రదీపాలంకరణ

వైభవంగా సహస్ర దీపాలంకరణ

తణుకు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ముక్కోటి సందర్భంగా సజ్జాపురం శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు శనివారం నిర్వహించారు. అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన అనంతరం సహస్ర దీపాలంకరణ చేశారు.

అలరించిన నృత్య ప్రదర్శన

తణుకు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ముక్కోటి సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలోని శ్రీదేవి భూదేవి వేంకటేశ్వరస్వామి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శన అలరించింది. సంస్కృతి, సంప్రదాయలను ప్రతిబింబించేలా చిన్నారులు నృత్యాలు చేశారు. అనంతరం వీరికి కమిటీ సభ్యులు బహుమతులిచ్చి అభినందించారు.



నృత్యం చేస్తున్న చిన్నారులు

అధ్వానంగా సామాజిక భవనాలు!

తణుకు పాతూరు, న్యూస్‌టుడే: సమాజ ఐక్యతకు దోహదపడే సామాజిక భవనాలు అధ్వానంగా తయారయ్యాయి. పట్టణంలోని పలు కాలనీలలో వీటిని నిర్మించారు. ఆయా ప్రాంతాల ప్రజలు శుభకార్యాలు, వివాహాలు, సమావేశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఇవి ఉపయోగపడుతాయి. అంతటి ప్రాధాన్యం ఉన్నవి.. నిర్వహణ లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీ, కనకవర్ష నగర్‌లో నిర్మించిన వాటి నిర్వహణ కొంత మెరుగ్గానే ఉంది. 6వ వార్డులోని అరుంధతీ కాలనీలో మాత్రం అసౌకర్యాలు నెలకొన్నాయి. భవనం శిథిలావస్థకు చేరి.. శ్లాబు పెచ్చులూడుతోంది. తలుపులు విరిగిపోయాయి. విద్యుత్తు సౌకర్యం కూడా లేదు. ఇక్కడ ఉన్న రెండు ఇనుప గేట్లు దెబ్బతిన్నాయి. దీంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారి.. అపరిశుభ్రత నెలకొంది.



విరిగిన తలుపులు



జవహర్‌లాల్ నెహ్రూ సామాజిక భవనం

అభివృద్ధి చేస్తే అనేక ఉపయోగాలు

అధ్వానంగా తయారైన సామాజిక భవనాన్ని అభివృద్ధి చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పురపాలక సంఘం ఆధ్వర్యంలో మహిళలను గుర్తించి వారికి కుట్లు, అల్లికలు వంటి వాటిని ఇక్కడ నేర్పించవచ్చు. యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇవ్వవచ్చు. డ్వాక్రా మహిళలు సమావేశాలను నిర్వహించుకునేందుకు అనువుగా ఉంటుంది. తక్షణమే మరమ్మతులు చేపట్టి.. వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.



మరమ్మతులకు గురైన గేట్లు

ఇదిగో నారు.. ఏది నీరు!

అత్తిలి, న్యూస్‌టుడే: రబీ వరి సాగుకు సాగునీరు అందటం లేదని ఆరోపిస్తూ శనివారం రైతులు ఆందోళన చేపట్టారు. సుమారు 100 మంది అత్తిలి పాలూరు డ్యాం వద్దకు చేరుకుని నినాదాలు చేశారు. అనంతరం ఎండిపోయిన నారుతో ప్రదర్శనగా తహశీల్దారు కార్యాలయం వద్దకు చేరి నిరసన తెలిపారు. తక్షణమే అధికారులు సాగు నీటి పంపిణీపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యపై రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు.



అధికారుల వద్దకు వరి నారుతో వెళుతున్న రైతులు

ఎఫ్‌ఆర్‌డీఐ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

నరేంద్ర కూడలి(తణుకు పాతూరు), న్యూస్‌టుడే: బ్యాంకుల్లో డిపాజిట్ల రూపంలో దాచుకున్న ధనాన్ని ఎఫ్‌ఆర్‌డీఐ(ఫైనాన్సియల్ రిజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్) పేరుతో దోచుకోవడం ఆపాలని అఖిలపక్ష నాయకులు డిమాండు చేశారు. ఎఫ్‌ఆర్‌డీఐ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో స్థానిక నరేంద్ర కూడలిలో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయా ప్రతులను దగ్ధం చేశారు. అనంతరం పలు రాజకీయ పార్టీల నాయకులు గార రంగారావు, కౌరు వెంకటేశ్వరరావు, పొట్ల సురేష్, అనుకుల రమేష్, డి.రామకృష్ణ మాట్లాడారు. ఎఫ్‌ఆర్‌డీఐ చట్టం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. కార్యక్రమంలో ఆకుల కిరణ్, కామన మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఎఫ్‌ఆర్‌డీఐ ప్రతులతో నిరసన తెలుపుతున్న అఖిలపక్ష నాయకులు

రేలంగి క్రీడాకారుల ప్రతిభ

రేలంగి(ఇరగవరం), న్యూస్‌టుడే: కె.ఇల్లిందలపర్రులో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో రేలంగి ఉన్నత పాఠశాలకు చెందిన 27 మంది క్రీడాకారులు విజేతలుగా నిలిచి జోనల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఐ.రాంబాబు శనివారం తెలిపారు. కబడ్డీ సీనియర్స్ విభాగంలో బాలుర, బాలికలు, బాలికల విభాగంలో ఖో-ఖో పోటీల్లో ప్రతిభ చూపినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విజేతలను కామేశ్వరరావు, షకీల్, వెంకట్, వ్యాయామ ఉపాధ్యాయులు నీలవేణి,సుమలత అభినందించారు.



రేలంగిలో క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

అత్తిలి, న్యూస్‌టుడే: సంక్రాంతి ముసుగులో కోడిపందేలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తణుకు సీఐ కె.ఎ.స్వామి హెచ్చరించారు. అత్తిలి గంటావారిపుంతలో కోడి పందేలు నిర్వహించే ప్రాంతాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రజలు సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించారు. కోడి పందేలు, జూదం, గుండాట వంటివి ఆడితే సహించేది లేదన్నారు. అనంతరం ఆయన కొండలరాయుడిని దర్శించుకున్నారు. తహశీల్దారు జి.కనకరాజు, ఎస్సై వీఎస్ వీరభద్రరావు ఉన్నారు.

గ్యాస్ సమాచారం

హౌసింగ్‌బోర్డు కాలనీ (తణుకు), న్యూస్‌టుడే:



★ దుర్గా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 26, 26 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకొన్నవారికి ఈనెల 31న డెలివరీ ఇస్తారు. ఫోన్: 224330 ★ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 24, 25 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకొన్నవారికి ఈనెల 31న డెలివరీ ఇస్తారు. ఫోన్: 229776 ★ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 24న గ్యాస్ నమోదు చేసుకొన్నవారికి ఈనెల 31న డెలివరీ ఇస్తారు. ఫోన్: 222144, 222534, 227544★ శ్రీ లలితాదేవి హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 26న గ్యాస్ నమోదు చేసుకొన్నవారికి ఈనెల 31న డెలివరీ ఇస్తారు. ఫోన్: 223469, 8333019066

నిధులు కేటాయించాలంటూ వినతి

ఆకివీడు, న్యూస్‌టుడే: స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని దివ్యాంగుల సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని విసాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లాడి నటరాజ్ కోరారు. ఈమేరకు ఇంటింటికీ తెదేపాలో భాగంగా ఆకివీడు వచ్చిన ఎమ్మెల్యే శివరామరాజుకు శనివారం వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.

నేడు ఇంటింటికీ తెదేపా


ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో ఇంటింటికీ తెదేపా కార్యక్రమం ఆదివారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు జుత్తిగ శ్రీనివాస్ తెలిపారు. ప్రధాన కూడలిలో పార్టీ పతాకావిష్కరణ, వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, అనంతరం అబ్బాయిరాజు ఉద్యానవనంలో సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పంచాయతీల్లో ఎల్‌ఈడీ వెలుగులు!

✷ ఉండి నియోజకవర్గంలో 80-90 శాతం మేర పూర్తి ✷ బిల్లుల ఆదా దిశగా అడుగులు

ఉండి, న్యూస్‌టుడే

మండలంలోని పెదపుల్లేరు చిన్న పంచాయతి. ఆదాయం అంతంతమాత్రం. విద్యుత్తు బిల్లులు చెల్లించలేని పరిస్థితి. వీధి దీపాల నిర్వహణకే నెలకు రూ.40వేల వరకు చెల్లించాలి. ఇందుకు 14వ ఆర్థిక సంఘం నిధులు వెచ్చిస్తున్నారు. ఇదంతా గతం.. ప్రస్తుతం నెడ్ క్యాప్ సహకారంతో అందిస్తున్న ఎల్‌ఈడీ దీపాలను గ్రామంలో 150 వరకు ఏర్పాటుచేశారు. మరో 70 అవసరమవుతాయని ప్రతిపాదించారు. ఈవన్నీ వాడకంలోకి వస్తే బిల్లుల భారం సగానికి పైగా తగ్గుతుందనేది ఆశ. ఆ మొత్తాన్ని ఇతర అభివృద్ధి పనికి కేటాయించాలని చూస్తున్నారు. ఇదే తరహాలో అనేక పంచాయతీల వారు ఆలోచన చేస్తున్నారు.



వాంద్రంలో..

పంచాయతీల్లో ప్రభుత్వ కార్యాలయాలు, వీధి దీపాలు, రక్షిత మంచినీటి పథకాలకు సంబంధించిన విద్యుత్తు బిల్లులు అనేక పంచాయతీలకు భారంగా మారాయి. కొన్ని చోట్ల పాత బకాయిలు వెంటాడుతూనే ఉన్నాయి. గత వర్షాకాలం ముందు వరకు చిన్న పంచాయతీలు సైతం రూ.5-10 లక్షల మధ్య బకాయిపడ్డాయి. దీంతో సరఫరా ఎప్పుడు నిలిపివేస్తారో తెలియని ఆందోళన నెలకొనేది. కొన్ని చోట్ల ట్రాన్స్‌కో అధికారులు ఫీజులు తీసేయడంతో రెండు, మూడు రోజుల పాటు అంధకారంలో కొట్టుమిట్టాడిన పరిస్థితులున్నాయి. ఈనేపథ్యంలో ఓవైపు 14వ ఆర్థిక సంఘం నిధులను బకాయిల చెల్లింపునకు వినియోగిస్తూ.. మరోవైపు నెడ్ క్యాప్‌తో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం మేరకు ఆయా పంచాయతీలు ప్రత్యేక తీర్మానాల ద్వారా ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు చేస్తూ ఉపశమన చర్యలు చేపట్టాయి.

దశాబ్దం పాటు నిర్వహణ బాధ్యత : ఎల్‌ఈడీ దీపం ఖరీదు రూ.2వేలకు మించి ఉంది. ఈ మొత్తాన్ని ఒకేసారి చెల్లించక్కర్లేదు. ఒక్కో దీపం సుమారు 50వేల గంటలు పనిచేస్తుందని, పదేళ్ల వరకు నిర్వహణ బాధ్యత నెడ్‌క్యాప్‌దేనన్న హామీతో పలు పంచాయతీ పాలకవర్గాలు ముందుకొస్తున్నాయి. ఆ సమయంలో ఏ దీపం దెబ్బతిన్నా కొత్తది ఏర్పాటు చేస్తారు. ఈమేరకు గత అగస్టు నుంచి కసరత్తు ప్రారంభించారు. అక్టోబరు నెలాఖరుకే గడువు అయినప్పటికీ అన్నీ పంచాయతీలు తగిన తీర్మానాలివ్వడం, ఆతరువాత దీపాలు బిగించే ప్రక్రియ ఆలస్యం మవటంతో ప్రస్తుతం 80-90 శాతం మేర దీపాల ఏర్పాటు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. 24 వాట్స్ సామర్థ్యమున్న ఎల్‌ఈడీ దీపాలు కొత్త కాంతులిస్తున్నాయి. ఉండి నియోజకవర్గంలోని 70 గ్రామాల్లో ఈ వెలుగులు ప్రసరించనున్నాయి.

వరమనే చెప్పాలి

ఎల్‌ఈడీ దీపాలు వరమనే చెప్పాలి. విద్యుత్తు భారం తగ్గుతుంది. గతం కంటే వెలుగు ఎక్కువగా ఉంటుంది. సంక్రాంతి లోపు అన్నిచోట్లా దీపాలు ఏర్పాటు చేసేలా రెండు బృందాలు మా గ్రామంలో పనిచేస్తున్నాయి.

-ముదునూరి విజయ, గ్రామ సర్పంచి, ఉండి



పెదపుల్లేరులోని ఓవీధిలో ఎల్‌ఈడీ దీపాల వెలుగు

అవివాహితులకు సువర్ణవకాశం

'ఆదివారం (31-12-2017) 'అన్ని 'కులముల వధూవరుల ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో 'అన్ని 'కులముల అవివాహితులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతర అవుతుంది. ఆసక్తి 'గల యువతీ/యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవటం కోసం ఈ నెల 31వ తేదీ ఆదివారం ఉదయం 9 'గం॥ల నుంచి సాయంత్రం 5 'గం॥ల వరకు ఈ 'దిగువ చిరునామాలో సంప్రదించగలరు.

గుమ్ములూరు: వేణుగోపాలస్వామివారి దేవాలయం, గుమ్ములూరు, ఆకివీడు మండలం. సంప్ర: 8008550136

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చినప్పుడు వధువు/వరుడుల **Biodata, ID Proof (Aadhar/PAN/Passport/Driving Licence/Voter ID) & Photo** వెంటతీసుకురాగలరు లేదా మా **WhatsApp Number: 9100058122** కు పంపగలరు.

నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజిలు కూడా లభ్యమవుతాయి.

రిజిస్ట్రేషన్స్ లైన్‌లో కూడా చేసుకోవచ్చు.

www.eenadupellipandiri.net

అపరిష్కృత సమస్యలకు త్వరలోనే పరిష్కారం: ఎమ్మెల్యే

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. గ్రామంలో ఇంటింటికీ తెదేపా కార్యక్రమ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రూ.1.80కోట్లతో మళ్లింపు మార్గం, రైల్వే ఫీడర్ రహదారికి రూ.1.20కోట్లు, దుంపగడప మార్గానికి రూ.30లక్షలు, అందేవారి, గంగానమ్మ, నూతలకోడుల అభివృద్ధికి రూ.8.40కోట్లు నిధులు సిద్ధంగా ఉన్నాయని. . త్వరలోనే ఆయా పనులు ప్రారంభిస్తామని చెప్పారు. జన్మభూమి కార్యక్రమంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి పింఛను, విద్యుత్తు, తాగునీటి కుళాయి, ఆరోగ్యరక్ష, చంద్రన్నబీమా వంటి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం పెదపేటకు వెళ్లే సీసీ రహదారికి శంకుస్థాపన చేశారు. హైడాక్టర్ వీధి నుంచి చినపేటకు, సంతమార్కెట్‌లోని ఇల్లాపువారివీధి, పడాలవారి వీధి, నక్కానివారి వీధిలో సీసీ రహదారులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మోటుపల్లి రామవరప్రసాద్, పట్టణ తెదేపా అధ్యక్షుడు బొల్లా వెంకట్రావు, సర్పంచి గొంట్లా గణపతి, ఎంపీపీ నౌకట్ల రామారావు, జడ్పీటీసీ సభ్యురాలు మన్నే లలితాదేవి, డీసీ ఛైర్మన్ తోట ఏడుకొండలు, సీహెచ్‌సీ ఛైర్మన్ చుండూరి సత్యనారాయణ, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు బచ్చు సరళకుమారి, నాయకులు గొట్టుముక్కల వెంకటసత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివరామరాజు

గొరగనమూడి, (పాలకోడేరు), న్యూస్‌టుడే: గొరగనమూడిలో ఇంటింటికీ తెదేపా కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు రూ.4లక్షలతో అభివృద్ధిచేసిన ఆలం ట్రీట్‌మెంట్ ఫిల్టర్‌బెడ్‌ను ఎమ్మెల్యే శివరామరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచి పాపారావు, పీఆర్ డీఈ రఘపతిరాజు, ఏఈ విజయ్‌కుమార్‌రాజు తెదేపా నాయకులు కలిదిండి కృష్ణంరాజు, మల్లుల శ్రీనివాసు, బళ్ల పరమేశ్వరరావు, ఇళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

విస్సాకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: మహిళలు తమ ఇంటిని ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుతారో అంగన్‌వాడీ కేంద్రాలను కూడా అలాగే నిర్వహించాలని ఎమ్మెల్యే శివరామరాజు విజ్ఞప్తి చేశారు. రూ.53లక్షలతో విస్సాకోడేరులో నిర్మించిన ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టిందన్నారు. నియోజకవర్గంలో 267 కి గాను 180 కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాల్సి ఉందన్నారు. జిల్లాలో 18 ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాలకు సొంత భవనాలు సమకూరాయని పీడీ విద్యావతి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శివరామరాజు, సర్పంచి పెన్మత్స శ్రీనివాసరాజు, ఉపసర్పంచి బొల్లా శ్రీనివాసులను విస్సాకోడేరు ఐసీడీఎస్ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణకుమారి, జడ్పీటీసీ సభ్యురాలు బేబి, తెదేపా మండల అధ్యక్షుడు గోపాలకృష్ణంరాజు, సీడీపీవో వాణీవిజయరత్నం, మాజీ ఎంపీపీ వెంకటచలపతి, పాలకోడేరు సహకార సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ రాజు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.



శృంగవృక్షంలో గర్భిణులకు మందులు అందజేస్తున్న కృష్ణంరాజు

ఉచిత వైద్య సేవలు

శృంగవృక్షం (పాలకోడేరు) న్యూస్‌టుడే: కలిదిండి మురళీకృష్ణంరాజు సేవా సమితి ఆధ్వర్యంలో శృంగవృక్షంలో ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి.. ఉచితంగా మందులు అందజేసినట్లు సేవాసమితి అధ్యక్షుడు కలిదిండి కృష్ణంరాజు తెలిపారు.

కోడి పందేల స్థావరంపై దాడి

ఆకివీడు, న్యూస్‌టుడే: మండలంలోని చినకాపవరంలో కోడిపందేల స్థావరంపై శుక్రవారం రాత్రి దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఆకివీడు ఎస్సై సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా కోళ్లు, కత్తులు, రూ.2,200 స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.



ఆకివీడు	
విజయ	ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయి)
విజయమినీ	హలో!
వెంకటలక్ష్మి	ఒక్క క్షణం
సంగీత	లండన్ బాబులు
భీమవరం	
విజయలక్ష్మి	ఆక్సిజన్
మహాలక్ష్మి	మళ్లీ రావా
పద్మాలయఎ/సి	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
శ్రీపద్మాలయమినీ	హలో
కిషోర్	ఒక్క క్షణం
కిషోర్‌మినీ	ప్రాజెక్ట్
అన్నపూర్ణ	2 కంట్రీస్

ఘనంగా యువజన క్రిస్మస్ వేడుకలు

దొడ్డనపూడి (కాళ్ల), న్యూస్‌టుడే: మండలంలోని దొడ్డనపూడి సీఎస్ఐ చర్చిలో 25వ వార్షిక యువజన క్రిస్మస్ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఏలూరుపాడు ప్యారిష్ పాస్టరు ఎం.జాషువా కేక్ కోసి క్రిస్మస్ సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో ప్యారిష్ కౌన్సిల్ సభ్యుడు ఎరిచెర్ల చాంబర్లిన్, యువజన సంఘం సభ్యులు సుధాకర్, అహరోను, అనిల్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ కేక్ కోస్తున్న పాస్టర్ జాషువా

డీఈవో దృష్టికి ప్రధానోపాధ్యాయుడి వ్యవహారం

కాలింగపాలెం (ఆకివీడు గ్రామీణ), న్యూస్‌టుడే: ఆకివీడు మండలం చినమిల్లిపాడు పంచాయతీ పరిధిలోని కాలింగపాలెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనాథ్‌రావు విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని అందిన ఫిర్యాదుపై ప్రాథమిక విచారణ చేసి నివేదికను డీఈవో రేణుకకు అందజేసినట్లు ఎంఈవో రవీంద్ర శనివారం తెలిపారు.

ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందాం

చిలుకూరు (ఉండి), న్యూస్‌టుడే: ఐక్యంగా కదులుదాం .. ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందామని ఉండి మండల డిప్యూటీ తహశీల్దార్ శ్యామ్‌ప్రసాద్ అన్నారు. ఆత్మ గౌరవ దీక్షలో భాగంగా చిలుకూరులో శనివారం నిర్వహించిన ప్రదర్శనను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతీఒక్కరు వినియోగించుకోవాలన్నారు. పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. గ్రామ సర్పంచి రుద్రరాజు బంగార్రాజు, ఉపసర్పంచి సూర్యనారాయణరాజు, కార్యదర్శి ఫణికుమార్, ప్రధానోపాధ్యాయుడు డేవిడ్‌రాజు పాల్గొన్నారు.



చిలుకూరులో ప్రజాప్రతినిధులు, విద్యార్థుల ప్రదర్శన

పతకాల 'నెట్' కడుతున్నారు!

జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులు

కాళ్ల, న్యూస్‌టుడే: ఉత్తరాది రాష్ట్రాల్లో పేరొందిన నెట్‌బాల్ క్రీడలో ప్రస్తుతం దక్షిణ భారతదేశ క్రీడాకారులు కూడా రాణిస్తున్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చూపుతూ రాష్ట్రానికి మంచి పేరు తీసుకొస్తున్నారు. శిక్షకుల సహకారంతో రోజురోజుకీ తమ నైపుణ్యాలను పెంచుకుంటున్నారు.



✳ ఈ ఏడాది దిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి నెట్‌బాల్ సీనియర్ విభాగం పోటీల్లో పెదఅమిరం అభ్యాస్ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు **ఎన్.సాయిదినేష్, కె.హిమజ, జి.మహిత** తమ సత్తాచాటారు. వీటితో పాటు 2016, 2017 సంవత్సరాల్లో విజయవాడ, కడపలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో వరుసగా ద్వితీయస్థానం సాధించిన జట్టులో వీరు సభ్యులుగా ఉన్నారు. చదువులో కూడా రాణిస్తున్నారు.



ఎన్.సాయిదినేష్



కె.హిమజ



జి.మహిత

✳ జైపూర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి నెట్‌బాల్ జూనియర్ విభాగం పోటీల్లో పదో తరగతి విద్యార్థులు **పి.మౌనిక, ఎం.మధులికాగీతంరాజ్** ప్రతిభ కనబరిచారు. వీటితో పాటు కడప, రావులపాలెం, విజయవాడల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన జట్లలో సభ్యులుగా ఉండి సత్తా చాటారు. అలాగే టార్గెట్‌బాల్ క్రీడలోనూ రాణిస్తున్నారు.





✳ హరియాణలో జరిగిన జాతీయస్థాయి సబ్‌జూనియర్ నెట్‌బాల్ పోటీల్లో పదో తరగతి విద్యార్థులు **పి.భవ్యజయశ్రీ, కె.నిహారిక** రాష్ట్రజట్టుకు ప్రాతినిధ్యం వహించారు. వీటితో పాటు రావులపాలెం, కడప, కర్నూలు, విజయవాడల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించిన జట్లలో వీరూ ఉన్నారు. గోల్ చేయటంలో వీరు అత్యంత నేర్పరులు.






ఆదరణ పెరుగుతోంది



దేశంలో నెట్‌బాల్ క్రీడకు రోజురోజుకీ ఆదరణ పెరుగుతోంది. 2010 నుంచి దీనిని కామన్వెల్త్ క్రీడల్లో చేర్చారు. జిల్లాలో మంచి క్రీడాకారులను తయారు చేసి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించేలా తర్ఫీదుఇస్తున్నాం. జిల్లా నెట్‌బాల్ సంఘం తరఫున తగిన ప్రోత్సాహమిస్తున్నాం.

- ఎన్.విజయలక్ష్మి, జిల్లా నెట్‌బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి.

ఘనంగా పూజలు



అలంకరణలో శివలింగం

కోళ్లపర్రు (ఆకివీడు గ్రామీణ), న్యూస్‌టుడే: స్థానిక శివాలయంలో స్వామివారికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. కోళ్లపర్రు గ్రామానికి చెందిన 37 మంది దంపతులు కాశీ యాత్రకు వెళ్లివచ్చారు. ఈ సందర్భంగా వారంతా స్వామివారికి అభిషేకాలు చేశారు. సామూహిక కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు.

అంతరిక్ష పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

డీఎన్నార్ రోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: సాంకేతికత ఎంతో వేగవంతమైందని, ప్రపంచ దేశాలకు ధీటుగా ఉపగ్రహాలను విజయవంతంగా కక్ష్యలోకి భారత శాస్త్రవేత్తలు ప్రవేశపెడుతున్నారని జాతీయ రిమోట్ సెన్సింగ్ డైరెక్టర్ డాక్టర్ వైవీఎస్ కృష్ణమూర్తి అన్నారు. అంతరిక్ష పరిజ్ఞానంపై భీమవరం పట్టణంలోని డీఎన్నార్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. అంతరిక్ష పరిజ్ఞానం సైనిక, వైమానిక, నావికా దళాలకు ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించారు. కళాశాల పాలకవర్గ కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు, ప్రధానాచార్యుడు పి.రామకృష్ణంరాజు, డాక్టర్ పీఏ రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటరత్నప్రసాద్

జన్మభూమి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

కాళ్ల, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి జరగనున్న 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాల విజయవంతానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషిచేయాలని ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్ అన్నారు. కాళ్ల మండల పరిషత్తు సర్వసభ్య సాధారణ సమావేశం స్థానిక కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ పథకాల అమలుపై శాఖలవారీగా సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్వీ శివప్రసాద్‌యాదవ్, మండల పరిషత్తు ఉపాధ్యక్షురాలు కాలవ లక్ష్మి, వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఉండి, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో వీరమల్లు రెడ్డియ్య శనివారం తెలిపారు. 2న కలిగొట్ల, ఆరేడు, 3న ఉణుదుర్రు, యండగండి, 4న ఉప్పులూరు, పాందువ్వ, 5న కోలమూరు, పాములపర్రు, 6న వెలివర్రు, చిలుకూరు, 8న మహదేవపట్నం, ఎన్నార్పీఅగ్రహారం, 9న చినపుల్లేరు, పెదపుల్లేరు, 10న అర్తమూరు, చెరుకువాడ, 11న వాండ్రం, కలిసిపూడి, ఉండిలో సభలు జరుగుతాయని పేర్కొన్నారు.

వైకాపా యువజన అధ్యక్షుడిగా లక్ష్మీపతిరాజు

జువ్వలపాలెం (కాళ్ల), న్యూస్‌టుడే: వైకాపా యువజన విభాగం కాళ్ల మండల అధ్యక్షుడిగా జువ్వలపాలెం గ్రామానికి చెందిన కఠారి లక్ష్మీపతిరాజును నియమించినట్లు ఉండి నియోజకవర్గ కన్వీనరు పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. పెదఅమిరంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లక్ష్మీపతిరాజుకు జిల్లా అధ్యక్షుడు మంతెన యోగీంద్రకుమార్‌వర్మ నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు, కనకరాజు సూరి, ఆకివీడు, ఉండి మండలాల కన్వీనర్లు సుందరరామినాయుడు, గులిపల్లి అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులు హక్కులు తెలుసుకోవాలి

ఆకివీడు, న్యూస్‌టుడే: జరిగిన నష్టం గురించి బాధపడేకంటే హక్కుల గురించి తెలుసుకుని.. వాటిని సాధించేందుకు వినియోగదారులు ప్రయత్నించాలని భీమవరం ఆర్టీవో రమేష్‌కుమార్ అన్నారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా స్థానిక సాంఘిక న్యాయవేదిక ఆధ్వర్యంలో విద్యావికాస్ కళాశాలలో అధికారులతో చర్చాగోష్ఠి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు వాహనం నడిపేందుకు అర్హులని అయితే ఈ విషయాన్ని పక్కనబెట్టి నడపడం వచ్చిన వారల్లా రోడ్లపైకి వచ్చి ఇబ్బందులు సృష్టిస్తున్నారని తెలిపారు. 100 మంది విద్యార్థులు దాటిన కళాశాలల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి.. ఎల్ఎల్ఆర్‌లు ఇస్తామని చెప్పారు. తహశీల్దార్ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కులతో పాటు బాధ్యతలు తెలుసుకోవాలన్నారు.



చర్చాగోష్ఠిలో మాట్లాడుతున్న ఆర్టీవో రమేష్‌కుమార్

ఎక్సైజ్ సీఐ జయరాంసతీష్, ఆరోగ్యశాఖాధికారి శ్రీనివాస్, సాంఘిక న్యాయవేదిక కన్వీనర్ డీవీ రమణమూర్తి, ఆంధ్రా బ్యాంకు మేనేజర్ కోటేశ్వరరావు, ఎస్బీఐ మేనేజర్ వెంకటసుబ్బయ్య, సహాయ ఎంవీఐ వెంకటరమణ, ఏడీఏ అనిల్‌కుమారి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులో శనివారం జరిగిన ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన చేపేయిన శ్రీను సైకిల్‌పై వెళుతుండగా స్థానిక ఎస్బీఐ వద్ద ద్విచక్రవాహనం ఢీకొట్టింది. దీంతో శ్రీను తలకు బలమైన గాయమైంది.

పేకాడుతున్న ఏడుగురి అరెస్టు

రెస్ట్‌హౌస్‌రోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: ఒకటో పట్టణంలోని రెస్ట్‌హౌస్ రోడ్డులో పేకాట ఆడుతున్న నలుగురి నుంచి రూ.2,770, పీపీ రోడ్డులో ముగ్గురి నుంచి రూ.4,550 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ డి.వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామన్నారు.

ముమ్మరంగా రబీ పనులు

చినమిల్లిపాడు, అయిభీమవరం, చెరుకుమిల్లి (ఆకివీడు గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో దాళ్వాసాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. చినమిల్లిపాడు, సిద్ధాపురం, మందపాడు, అయిభీమవరం, చెరుకుమిల్లి గ్రామాల్లో ఏవో నిమ్మల శ్రీనివాసు శనివారం పర్యటించి రైతులకు పలు సూచనలు చేశారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయన వెంట ఎంపీఈవోలు, రైతులున్నారు.



రైతులకు సూచనలు చేస్తున్న ఏవో శ్రీనివాస్

వృద్ధులకు దుస్తుల పంపిణీ

కోరుకొల్లు (పాలకోడేరు), న్యూస్‌టుడే: కోరుకొల్లు గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు పి.పోలినాయుడు గ్రామంలోని 150 మంది వృద్ధులకు శనివారం దుస్తులు పంపిణీ చేశారు. క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వైకాపా నియోజకవర్గ కన్వీనర్ పీవీఎల్ నరసింహరాజు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు యోగీంద్రకుమార్‌ల చేతుల మీదుగా అందించినట్లు పేర్కొన్నారు.